


# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక:79:- ఆదివారం 2 నవంబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు25:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్

## ప్రజా సంక్షేమమే పరమావధి



- సుస్థిర ప్రభుత్వంతోనే సుపరిపాలన, అభివృద్ధి
- ఇప్పటి వరకు పింఛన్లకు రూ.50,764 కోట్లు వ్యయం
- ఆధ్యాత్మిక కేంద్రంగా పుట్టపర్తి అభివృద్ధి
- సత్యసాయి శతజయంతి ఉత్సవాలకు ప్రభుత్వం ఏర్పాట్లు
- కదిరి నియోజకవర్గం, పెద్దన్నవారిపల్లె ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- కాశిబుగ్గ తొక్కిసలాట దుర్ఘటనపై ముఖ్యమంత్రి విచారం
- సభలో 2 నిముషాల పాటు మౌనం పాటించి మృతులకు సంతాపం



**కదిరి నవంబర్ 1: ( మనసులో మాట):** ప్రజా సంక్షేమమే పరమావధిగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని సుస్థిర ప్రభుత్వంతోనే సుపరిపాలన, అభివృద్ధి సాధ్యమని

మిగతా 2



# ఘోరం







- కాశీబుగ్గ వేంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట
- 9 మంది మృతి, పలువురికి గాయాలు
- భక్తుల రద్దీతో రెయిలింగ్ కూలి ఘటన
- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పీఎం, సీఎం, డిప్యూటీ సీఎం
- సహాయక చర్యలకు ఆదేశం
- పరిస్థితిని సమీక్షించిన మంత్రి అచ్చెంనాయుడు, ఎమ్మెల్యే గౌతు శిరీష, జిల్లా అధికారులు

**పవిత్ర ఏకాదశి పర్వదినాన భగవన్నామ స్మరణ చేసుకుంటూ ఆలయంలోకి అడుగుపెట్టిన భక్తులు..గోవిందా గోవిందా నామం మార్మోగే చోట..తొక్కిసలాట, ఆర్తనాదాదాలు, ఆలయ ప్రాంగణంలో రక్తపాతం..ఎంత ఘోరం. ఎంత దారుణం. ఆ సంఘటన విన్న వారికే హృదయం ద్రవించిపోతుంటే..ఇక అక్కడ ప్రత్యక్షంగా చూసిన వారి పరిస్థితి ఎలా ఉంటుందో వేరే చెప్పనవసరం లేదు. హే భగవాన్ ఏమిటీ దారుణం?, ఏమిటీ రక్తపాతం..**

**ఇదే మాట, ఇదే ఆవేదన అందరి నోటా.**

**అమరావతి /శ్రీకాకుళం (మనసులో మాట) :** హిందువులు పవిత్రంగా భావించే కార్తీక మాసంలో ఏకాదశి నాడు శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ లో వేంకటేశ్వర ఆలయానికి భారీగా భక్తులు తరలివచ్చారు. కలియుగ దైవం శ్రీవారిని దర్శించుకోవాలన్న తపన ఒక వైపు, ఆలయ ద్వారం ఒకటే ఉండటం, భక్తుల సంఖ్య అధికంగా ఉండటం, ఒక క్రమ పద్ధతిలో భక్తులను పంపే వ్యవస్థ లేకపోవడం.. మరో వైపు భక్తుల పెనుగులాట, రెయిలింగ్ కూలిపోవడం..తొక్కిసలాట ఇన్ని లోపాల కారణంగా ఈ ఉపద్రవం ముంచుకొచ్చింది. దేవస్థాన నిర్వాహకుల నిర్లక్ష్యం ప్రధాన కారణం వల్ల తొమ్మిది మంది నిండు ప్రాణాలు అర్థాంతరంగా గాలిలో కలిసిపోయాయి. మృతుల్లో ఒక చిన్నారి సహా ఎనిమిది మంది మహిళలు ఉన్నారు. ఇంత పెద్ద ఘోరం జరిగిన తరువాత తప్పు ఎవరిదనే చర్చ పక్కన పెడితే.. హిందువులకు అత్యంత పవిత్రమైన ఏకాదశి, అందులోనూ కార్తీక మాసం.. తప్పనిసరిగా అశేష సంఖ్యలో భక్తులు వస్తారనే అంచనాతో అటు ఆలయ నిర్వాహకులు, ఇటు ప్రభుత్వం అందుకు తగ్గ భద్రతా చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే 'నిర్లక్ష్యం' స్పష్టంగా కనిపిస్తోంది. ఆలయం ఎప్పుడు నిర్మించారు, ఎవరు నిర్మించారని శోధన కాకుండా..ఆలయ విశిష్టత, దర్శన పవిత్రత ఆధారంగా పోలీసుల సహకారం తీసుకోవాల్సిన అవసరం ఉంది. సామాజిక మాధ్యమాలలోను, వివిధ వార్త ఛానల్స్ లో ప్రసారమవుతున్న దృశ్యాలు చూస్తే..అసంఖ్యాకంగా వచ్చిన భక్తులు, తొక్కిసలాట..తమని తాము రక్షించుకోవడానికి మహిళా భక్తులు కకావికలమై మెట్ల మీదకు దూసుకు రావడం..అంతా కొద్ది నిమిషాలలో జరిగిపోయింది.

మిగతా 2





## బాధించింది : ప్రధాని మోదీ

తొక్కిసలాట మరణాలు తనను బాధించాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50వేలు చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానన్నారు.

దుర్ఘటనపై గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ విచారం వ్యక్తం చేస్తూ, గాయపడిన వారికి మెరుగైన సంరక్షణ అందించాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.

దేవాలయంలో తొక్కిసలాట ఘటనలో 9మంది భక్తులు చనిపోవడం తీవ్రంగా కలిచివేసింది. భవిష్యత్తులో ఏ ఆలయంలోనూ ఇటువంటి దుర్ఘటనలు జరగకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాలి.

**కంచర్ల అచ్యుతరావు**
**ఎండీ. కంచర్ల మీడియా గ్రూప్**



## క్షతగాత్రులకు 15 లక్షలు
## మృతుల కుటుంబాలకు 15 లక్షలు

క్షతగాత్రులను పరామర్శించిన మంత్రి లోకేష్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, హోంమంత్రి అనిత



2

## కన్న కొడుకే కాలయముడు

పక్షవాతంతో ఉన్న తండ్రిని కిరాతకంగా నరికి చంపిన తనయుడు



2

## నక్సల్స్ హింస నుంచి అభివృద్ధికి చిరునామాగా ఛత్తీసగఢ్ :మోదీ



**ఛత్తీస్‌గఢ్, అక్టోబర్ 1( మనసులో మాట):** మావోయిస్టుల హింస, వెనుకబాటుతనానికి మారు పేరుగా ఉన్న ఛత్తీస్‌గఢ్ . ప్రస్తుతం అభివృద్ధి, భద్రత, స్థిరత్వానికి చిహ్నంగా నిలుస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. గడిచిన 25 ఏళ్ల రాష్ట్ర ప్రస్థానం స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు. నవ రాయ్‌పుర్‌లో

మిగతా 2

## వైన్ షాప్ వచ్చింది...! ఉద్యోగం పోయింది..!!



2

## బిజెపి నేతలు గతం, భవిష్యత్తు తప్ప..
## వర్తమానం గురించి మాట్లాడరు

- ఎన్నికల్లో ఓట్లను కొనేందుకు రూ.10,000 పంచుతున్నారన్న ప్రియాంక
- డబ్బులు తీసుకున్నా మీ ఓటును అమ్ముకోవద్దని ప్రజలకు పిలుపు
- బీజేపీది డబుల్ ఇంజిన్ కాదు.. ఢిల్లీ నుంచి నడిచే సింగిల్ ఇంజిన్ అని విమర్శ
- నిరుద్యోగం, వలసలపై మోదీ, నితీశ్ సర్కార్ల వైఫల్యం
- 65 లక్షల ఓట్లను అక్రమంగా తొలగించారని తీవ్ర ఆరోపణ
- కులగణన అంశాన్ని బీజేపీ పక్కదారి పట్టిస్తోందని ఫైర్

2



## ఊహించలేదు : హరిముకుంద్‌పండా



కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట ఘటనపై ఆలయ నిర్వాహకుడు హరి ముకుంద్‌పండా స్పందించారు. " భక్తులకు ప్రసాద విత రణ చేసి పంపిస్తాను. ఇలా జరుగుతుందని ఊహించలేదు. ఆలయానికి సాధారణంగా 2 వేలు లేదా మూడు వేల మంది భక్తులు వస్తుంటారని.. కానీ ఈ రోజు అనూహ్యంగా ఇంత పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చారని హరిముకుంద్ పండా చెప్తున్నారు. ఇంత భారీ సంఖ్యలో భక్తులు వస్తారని ఊహించలేదని.. అందుకే పోలీసులకు సమాచారం ఇవ్వలేద న్నారు. ఐదారువేల మంది భక్తులు వస్తారని అనుకున్నామని.. ఇలా జరుగుతుందని ఊహించలేదంటున్నారు. తొక్కిసలాట ఘటన అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీ.. హరిముకుంద్ పండాతో మాట్లాడారు.

**రెయిలింగ్ ఊడిపడడంతో ప్రమాదం : హెూంమంత్రి అనిత**

.శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూంమంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై జిల్లా ఎస్పీ, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లా డా రు. ప్రమాదంపై సమగ్ర విచారణకు ఆదే శించారు. సహాయ చర్యలను ముమ్మరం చే యాలని అధికారులకు సూచించారు. ఈ ఆలయానికి ప్రతి వారం 1500 నుంచి 2 వేల మంది భక్తులు దర్శనం కోసం వస్తారని తెలిపారు. ఆలయం మొదటి అంతస్తులో ఉంటుందని, 20 మెట్లు ఎక్కి పైకి వెళ్లే క్రమంలో రెయిలింగ్ ఊడి పడిందని వివ రించారు. దీంతో ఒకరిపై ఒకరు పడి తొక్కిసలాట చోటుచేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో మహిళ భక్తులు మృతి చెందడం బాధాకరమన్నారు. క్షతగాత్రులకు ప్రాణపాయం లేదని తెలుస్తోందన్నారు.

# ఘోరం

**మొదటి పేజీ తరువాయి**

ఏదైతే జరగకూడదని అంతా అనుకున్నారో ఆ ఘోరమే తమ కళ్ళెదుటే జరిగిపోయిందని భక్తులు గుండెలు బాదుకుని రోదిస్తున్న తీరు చూపరుల హృదయాలు బరువెక్కేలా చేసింది. కళ్ళు చెమర్చాయి. అప్పటి వరకూ ఆధ్యాత్మిక చింతనలో ఉన్న భక్తులు ప్రాణభయంతో పరుగెత్తడం..ఆ వెనువెంటనే జీవచ్ఛవంలా పడి ఉండటాన్ని ఎవరూ జీర్ణించుకోలేకపోతున్నారు. అక్కడ పని ఉన్న మృతుల్లో తమవారు లేకుంటే బాగుండునని భగవంతుని కోరుకోని వారు లేరు. ఈ లోపు ఎక్కడ నుంచో హృదయవిదారకమైన ఏడుపు. ఒక మూలలో..గాయపడిన ఒక మహిళ విపరీతంగా ఏడుస్తూ కనిపించింది. గాయపడిన వారికి సహాయం చేయడానికి చాలా మంది పరుగెత్తారు, కొందరు జన సమూహంలో ఊపిరి పీల్చుకుంటున్న ఇతరులను బయటకు తీయడానికి ప్రయత్నించారు. కుప్పకూలిన కొంతమంది మహిళలను అంబులెన్స్‌లకు తరలించారు. వైద్య సిబ్బంది వారిని తిరిగి బ్రతికించడానికి ప్రయత్నించారు. అనంతరం పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. 'మినీ తిరుపతి'గా పిలుచుజునే ఆలయానికి ఒకే ప్రవేశం–నిష్క్రమణ ఉండడం నిర్మాణ లోపాలను చూపిస్తోంది. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఆలయ నిర్వాహకులు గుర్తించాలి. 'మినీ తిరుపతి'గా పిలువబడే కాశీబుగ్గ ఆలయం, రాష్ట్రంలోని వేలాది దేవాలయాలను నిర్వహించే ప్రభుత్వ దేవదాయ శాఖ పరిధిలోకి రాదు. ఏకాదశి నాడు ఇంత భారీ రద్దీ ఉంటుందని ఆలయ అధికారులు స్థానిక పరిపాలనకు తెలియజేయలేదని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. తొక్కిసలాట జరిగిన ప్రాంతంలో నిర్మాణ పనులు జరుగుతున్నాయి. దానికి ఒకే ఒక ఎంట్రీ–ఎగ్జిట్ పాయింట్ ఉంది. గాయపడిన వారికి సరైన చికిత్స అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. సీఎం ఆదేశాలతో మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే గౌతు శిరీష ఆలయ ప్రాంగణానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. దైవ దర్శనానికి వచ్చి ఇలా మృత్యువాత పడటం బాధాకరమని, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా నిచ్చారు. గాయపడిన వారిని ఆసుపత్రిలో పరామర్శించారు. మెరుగైన వైద్యం కోసం అధికారులను ఆదేశించారు.

**దిగ్భ్రాంతిని కలిగించింది : సీఎం చంద్రబాబు**

తొక్కిసలాట సంఘటన దిగ్భ్రాంతిని కలిగించింది. ఈ విషాద సంఘటనలో భక్తుల మరణం చాలా హృదయ విదారకం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడిన వారికి త్వరితంగా, నాణ్యమైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించాను" అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. స్థానిక అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు ఆ స్థలాన్ని సందర్శించి సహాయక చర్యలను పర్యవేక్షించాలని సీఎం చంద్రబాబు నాయుడు కోరారు.

**విచారణ జరిపిస్తాం : పవన్**

ఈ సంఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా అధికారులను తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని, బాధిత కుటుంబాలకు పూర్తి సహాయాన్ని అందిస్తామన్నారు. ప్రైవేట్ అధికారులు నిర్వహించే ఆలయంలో జరిగిన ఈ విషాద సంఘటనపై విచారణ నిర్వహించబడుతుంది" అని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కార్తీక మాసంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆలయ ప్రాంగణంలో తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నప్పుడు, భక్తుల భద్రతను నిర్ధారించడానికి పోలీసు మోహరింపు మరియు వైద్య శిబిరాలను నిర్వహించాలన్నారు.

**నిర్లక్ష్యం, పాలనా వైఫల్యం**

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ దుర్ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విచారకరం. మీడియాలో సమాచారం మేరకు 10 మంది మరణించారని తెలుస్తోంది. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి. గాయపడ్డవారికి మెరుగైన చికిత్స అందించాలి. సహాయ కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని మా పార్టీకి చెందిన నాయకులను ఆదేశించాను. తిరుపతిలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా తొక్కిసలాటలో 6గురు భక్తులు మరణించారు. అలాగే సింహాచలంలో జరిగిన దుర్ఘటనలో మరో ఏడుగురు మరణించారు. ఇప్పుడు కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట కారణంగా ఇప్పటివరకూ 10 మంది మరణించారని మీడియా ద్వారా సమాచారం వస్తోంది. ఈ 18 నెలల కాలంలో వరుసగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వం సరైన జాగ్రత్తలు తీసుకోవడం లేదన్నది అర్థం అవుతోంది.పూర్తి నిర్లక్ష్యంతో వ్యవహరిస్తూ భక్తుల ప్రాణాలను బలితీసుకుంటున్నారు. చంద్రబాబు అసమర్థ పాలనకు నిదర్శనం ఇది. ఇకనైనా కళ్లు తెరిచి తప్పులను సరిదిద్దుకోవాలి. వైఎస్ జగన్మోహన్ రెడ్డి

**ప్రాణనష్టం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది : అమిత్ షా**

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళంలోని కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో ప్రాణనష్టం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ప్రాణాలు కోల్పోయిన భక్తుల కుటుంబాలకు నా సానుభూతి తెలియజేస్తున్నాను. గాయపడినవారు వీలైనంత త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు.తొక్కిసలాట ఏకాదశి రోజున మమ్మల్ని తీవ్ర దుఃఖంలో ముంచెత్తింది. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. తొక్కిసలాటలో గాయపడిన వారికి ప్రభుత్వం మెరుగైన వైద్య చికిత్స అందిస్తోందబిని మంత్రి లోకేష్ అన్నారు

# కన్న కొడుకే కాలయముడు

బాడంగి (విజయనగరం జిల్లా):విజయనగరం జిల్లాలో దారుణమైన పితృహత్య సంఘటన చోటు చేసుకుంది. బాడంగి మండలం, గొల్లాది గ్రామంలో పక్షవాతంతో బాధపడుతూ మంచానికే పరిమితమైన ఓ వృద్ధుడిని కన్న కొడుకే అత్యంత కిరాతకంగా హత్య చేశాడు. వివరాల వెళితే బాడంగి మండలం ?గొల్లాది గ్రామానికి చెందిన మామిడి సత్యం (62) గత కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతూ మం చం పట్టారు. ఆయన కుమారుడు, భవన నిర్మాణ పనులు చేస్తూ జీవనం సాగించే మామిడి రాము శనివారం పదునైన కత్తిని తీసుకుని, తన తండ్రిపై దాడి చేసి, పీక కోసేశాడు., సత్యం తల మొండెం నుంచి వేరుపడింది. ఈ దారుణాన్ని చూసిన గ్రామస్తులు భయభ్రాంతులకు గురయ్యారు .

సమాచారం అందుకున్న ఎస్సై తారకేశ్వరరావు పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. నిందితుడు మామిడి రామును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ ప్రారంభించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నిందితుడు రాము మద్యానికి బానిసైనట్లు తెలుస్తోంది. ఈ హత్యకు గల కారణాలు, మద్యం మత్తులో జరిగిందా లేదా ఇతర కుటుంబ సమస్యలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు కూపీ లాగుతున్నారు. హత్యకు సంబంధించిన కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కన్నతండ్రినే ఇంత దారుణంగా హత్య చేసిన సంఘటనపై గ్రామంలో తీవ్ర విషాదం, భయాందోళనలు నెలకొన్నాయి.

# నిలకడగా క్షతగాత్రుల ఆరోగ్యం

అమరావతి (మనసులో మాట) : శ్రీకాకుళం జిల్లా పలాస–కాశీబుగ్గ శ్రే వేంకటేశ్వర స్వామి దేవాలయంలో తొక్కిసలాటలో గాయపడిన వారిలో 32 మంది ప్రభుత్వాసుపత్రుల్లో చికిత్స పొందు తు న్నారని, వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, చికి త్సలో ఎటువంటి లోపంలేకుండా చర్యలు తీసు కున్నామని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ కు అధికారులు వివరించారు. క్షతగా త్రులకు అందుతున్న చికిత్సపై మంత్రి శనివారం నాడు ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. క్షతగాత్రులకు చికిత్స అందించ డంలో ఎటువంటి లోపం ఉండకూడదని అధి కారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. తొక్కి సలాటలో జరిగిన మరణాలపట్ల మంత్రి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. పలాస సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న 17 మంది క్షతగాత్రుల్లో ఇద్దరు డిస్చార్జ్ అయ్యారని సెకండరీ హెల్త్ అధికారులు తెలిపారు. అలాగే పలాస కిడ్నీ రీసెర్చ్ సెంటర్లో 15 మంది క్షతగాత్రులు చికిత్స పొందుతున్నారని, వీరిలో ముగ్గురికి మెరుగైన చికిత్సకోసం మంత్రికి వివరించారు. పలాసలో సిహెచ్‌సి, బారువ సిహెచ్‌సి, టెక్కలి జిల్లా ఆసుపత్రి, ఇతర చోట్ల నుండి 20 మంది స్పెషలిస్టు వైద్యుల్ని హుటాహుటిన పంపించామని తెలిపారు.

# వైన్ షాప్ వచ్చింది...! ఉద్యోగం పోయింది..!!

మహబూబ్‌నగర్ జిల్లా రాంనగర్ బాలికల ఉన్నత పాఠశాలలో పీఈటీ గా పనిచేస్తున్న పుష్ప పేరుతో ఆమె భర్త ఇటీవల మద్యం టెండర్ వేయగా వారికి ధర్మపూర్ వైన్‌షాప్ లక్కీ డిప్‌లో దక్కింది. ఇందుకు సంబంధించి పుష్ప అధికారుల సమక్షంలో సంతకం చేసి తదనంతర ప్రక్రియను సైతం పూర్తి చేశారు. అయితే ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు మద్యం టెండర్లు దక్కించుకోవడానికి అర్హులు కాదని నిబంధనలు ఉండడంతో ఓ వ్యక్తి టెండర్ల ఖరారు రోజునే అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ అంశం మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ నేపథ్యంలో అధికారులు ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకొని విచారణ జరిపారు. పీఈటీ పుష్ప మద్యం టెండర్ల దాఖలు నుంచి షాపు దక్కేవరకు చేసిన ప్రక్రియలకు సంబంధించి అన్ని ఆధారాలు సేకరించి నివేదించగా పరిశీలించిన జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్‌కుమార్ ఇవాళ పీఈటీని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## నక్సల్స్ హింస నుంచి అభివృద్ధికి చిరునామాగా ఛత్తీసగఢ్ :మోదీ

**మొదటి పేజీ తరువాయి**

శాసనసభ నూతన భవనాన్ని ప్రారంభించిన ఆయన . అసెంబ్లీ నుంచి వచ్చే ఆలోచన ప్రజాసేవను ప్రతిబింబించేలా ఉండాలన్నారు. మావోయిస్టు హింస నుంచి విముక్తి పొందే దిశగా ఛత్తీస్‌గఢ్ అడుగులు వేస్తోందన్నారు"అసెంబ్లీ అనేది కేవలం చట్టాలను రూపొందించే వేదిక కాదు.. రాష్ట్ర భవితవ్యాన్ని నిర్ణయించే శక్తిమంతమైన కేంద్రం. సభ నుంచి వచ్చే ప్రతి ఆలోచన ప్రజాసేవ స్ఫూర్తి, అభివృద్ధి పట్ల నిబద్ధత, దేశాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లగలమనే విశ్వాసాన్ని చాటాలి" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉగ్రవాదం, వామపక్ష తీవ్రవాదాన్ని ఎదుర్కోవడంలో భారత్ విజయం సాధించిందని ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు. ఉగ్రవాదం వెన్నెముకను భారత్ విరిచినట్లే.. మావోయిస్టు హింస నుంచి విముక్తి పొందే దిశగా ఛత్తీస్‌గఢ్ అడుగులు వేస్తోందన్నారు. రాష్ట్రంలో గడిచిన రెండున్నర దశాబ్దాల్లో ఎంతో మార్పు వచ్చిందని, ఈ ఘనత రాష్ట్ర ప్రజల కృషి, భాజపా ప్రభుత్వాల నాయకత్వాలకే చెందుతుందన్నారు.

# బిజెపి నేతలు గతం, భవిష్యత్తు తప్పు.. వర్తమానం గురించి మాట్లాడరు

పాట్నా : బిజెపి నేతలు గతం, భవిష్యత్తు తప్పు.. వర్తమానం గురించి మాట్లాడరు అని కాంగ్రెస్ నేత, వయనాడ్ ఎంపి ప్రియాంకగాంధీ వాద్రా ఎద్దేవా చేశారు. త్వరలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో శనివారం ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. శనివారం బీహార్‌లోని బెగుసరారులోని బచ్వారాలో జరిగిన బహిరంగ సభలో ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్‌డిఎ ప్రభుతాన్ని తీవ్రంగా విమర్శించారు. బీహార్‌కు ఘనమైన చరిత్ర, సాంస్కృతిక వారసత్వం ఉంది. కానీ రాష్ట్రంలో అభివృద్ధే లేదని ఆమె విచారం వ్యక్తం చేశారు. బిజెపి విభజన రాజకీయాలు చేస్తోందని, తప్పుడు జాతీయతను ప్రోత్సహిస్తోందని, దేశ సంస్థలను బలహీనపరుస్తోందని ఆమె ఆరోపించారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి వాస్తవ సమస్యల నుండి ప్రజల దృష్టి మళ్లించడానికి బిజెపి విధానాలుంటాయని ఆమె అన్నారు. ఈ పవిత్రత భూమి నుండే గాంధీజీ బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమం మొదలుపెట్టారు. ఈ దేశం గొప్ప అధికారులను, నాయకులను, దేశభక్తులను, కవులను ఇలా ఎంతోమందినిచ్చింది. అయినప్పటికీ అభివృద్ధి జరగడం లేదు. మహాత్మాగాంధీ రాజ్యాంగం కోసం పోరాటం చేశారు. రాజ్యాంగం మనకు స్వేచ్ఛ, అభివృద్ధి, హక్కులను ఇచ్చింది. ఇంకో అతిపెద్ద హక్కు ఓటు. అది మిమ్మల్ని దేశ పౌరులుగా చేసింది అని ఆమె అన్నారు.

బిజెపి ప్రభుత్వం ప్రజలను బలహీనపరిచింది. వాళ్ల ఇరవై ఏళ్లు అధికారంలో ఉన్నారు. మీ ప్రభుత్వం బలంగా లేదు. చాలా బలహీనంగా మారింది. వాళ్లు మీ ఓటును ప్రమాదంలో పడేశారు. వారు విభజన రాజకీయాలు చేస్తారు. దీంతో మతాలు, కులాల మధ్య శతృత్వం ఏర్పడుతుంది. దేశవ్యాప్తంగానూ.. ఇక్కడ కూడా తప్పుడు జాతీయవాదం ప్రదర్శితమవుతుంది. మీ దృష్టిని మరల్చడానికి వారు ఏదో ఒక సమస్యను లేవనెత్తుతారు. వారు అనుకున్నట్లుగానే ఎస్‌ఐఆర్ పూర్తి చేశారు. దీని ఫలితం 65 లక్షల ఓట్లు కోత పడ్డాయి. మీ హక్కులు తగ్గించబడ్డాయి. మీ హక్కుల నుంచి తొలగిస్తున్నారు. మీరు పొందుతున్న అన్ని ప్రభుత్వ పథకాలకు, ప్రయోజనాలకు దూరం చేస్తున్నారు. నిరుద్యోగాన్ని పరిష్కరించడంలో నితీష్ కుమార్ ప్రభుత్వం విఫలమైంది. అందుకే ఇక్కడి ప్రజలు వేరే రాష్ట్రాలకు వలస వెళుతున్నారు అని ఆమె అన్నారు.

బిజెపి నేతలు కానీ, ముఖ్యమంత్రులు కానీ కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రధాని మోడీలు గతం, భవిష్యత్తు తప్పు.. వర్తమానం గురించి మాట్లాడరు. నెహ్రూ, ఇందిరాగాంధీ అది నాశనం చేశారు.. ఇది నాశనం చేశారు అని పదేపదే చెబుతారు. మీరు ప్రస్తుతం గురించి మాట్లాడరా? అని ఆమె ప్రశ్నించారు. మిమ్మల్ని వారు వర్తమానం గురించి అడుగుతారా? ఈ ద్రవ్యోల్బణంలో మీరు ఎలా బతుకుతున్నారని అడుగుతారా? బీహార్‌లో ఉద్యోగాలు లేవు. ఉపాధి లేదు. బీహార్ ప్రజలు దేశవ్యాప్తంగా వలస వెళుతున్నారు. కేరళ నుంచి కాశ్మీర్ వరకు బీహార్ ప్రజలు వలస వెళ్లడాన్ని నేను చూశాను. కాశ్మీర్‌లో రోడ్డు వేసే కార్మికులను మీరు ఎక్కడి నుంచి వచ్చారని అడిగితే.. బీహార్ నుంచి అని వాళ్లు సమాధానమిస్తారు అని ఆమె అన్నారు.

# ప్రజా సంక్షేమమే పరమావధి

**మొదటి పేజీ తరువాయి**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యా నించారు. గత పాలకుల్లా ఇంట్లో కూర్చుని బటన్ నొక్కే అవకాశం ఉన్నా.. ప్రజా నాయకుడిగా ప్రజల్లో ఉండేందుకే ప్రతీ నెలా స్వయంగా వచ్చి పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రజల మధ్య ఉండే మనిషిగా పరదాలు కట్టుకుని పర్యటనలు చేయడం తమకు రాదని ఆయన స్పష్టం చేశారు. సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గంలోని పెద్దన్నవారిపల్లి లో ముఖ్యమంత్రి పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రజావేదిక సభకు హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. 94 శాతం స్ట్రైక్ రేట్ తో ప్రజలు గెలిపించిన కూటమి ప్రభుత్వం వారి సంక్షేమానికే పెద్దపీట వేస్తూ సుపరిపాలన అందిస్తోందని అన్నారు. గత పాలకులు ఒక్క పెన్షన్ ఇవ్వడానికే 2.65 లక్షల మంది వాలంటీర్లను పెట్టుకున్నారని, వారి కంటే మెరుగ్గా ఇప్పుడు మూడు గంటల్లోనే పెన్షన్ అందజేస్తున్నామని అన్నారు. గతంలో హెలికాప్టర్ లో వెళ్తూ కింద చెట్లు నరికేసిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడా పరిస్థితి లేదని అన్నారు. అప్పటి పాలనకు, ఇప్పటికీ ప్రజలు తేడా గమనించాలని అన్నారు. అభివృద్ధి అజెండాతో పనిచేస్తున్న బీజేపీ ప్రభుత్వం గత 25 ఏళ్లుగా గుజరాత్ లో అధికారంలో ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని గత పాలకులు ధ్వంసం చేశారని అన్నారు. ఇప్పుడు మళ్లీ చేసిన వాటినే మొదలు పెట్టాల్సి వస్తోందని వ్యాఖ్యానించారు. అభివృద్ధి చేసిన పనులు ధ్వంసం అయితే మళ్లీ వాటినే పునరు ద్ధరించటం కష్టతరం అవుతుందని..ప్రజలంతా ఆలోచించి ప్రభుత్వానికి సహకరిస్తేనే శాశ్వ తంగా మంచి జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**పింఛన్లపై చేసిన వ్యయం దేశంలోనే అతిపెద్ద డీబీటీ**

"మనదేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో పింఛను ఇవ్వడం లేదు. పింఛన్ల పంపిణీ బాధ్యతగా చేపట్టాం. వయోవృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, చేనేతలు, గీత కార్మికులు... ఇలా 28 వర్గాలకు పింఛన్ అందిస్తూ న్యాయం చేస్తున్నాం. ఇందుకోసం ఏడాదికి రూ.33 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. కూటమి ప్రభుత్వం వచ్చాక ఇప్పటి వరకు పింఛన్లపై రూ.50,764 కోట్లు ఖర్చు చేశాం. ఇది దేశంలోనే ఒక రికార్డు. ఇందులో ఒక్క మహిళలకే 59 శాతం అంటే రూ.29, 951 కోట్లు పింఛన్లు అందిస్తున్నాము. రాష్ట్రంలో 4.93 కోట్ల మంది జనాభా ఉంటే...అందులో 13 శాత మందికి పెన్షన్లు ఇస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వం లో వృద్ధాప్య పింఛనుదారు చనిపోతే అతని భార్యకు వితంతు పింఛను ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక వెంటనే మంజూరు చేస్తోంది. ఈ నెలలోనే కొత్తగా 8,151 మందికి వితంతు పింఛన్లు ఇస్తున్నాం. 2 నెలలుగా పింఛను తీసుకోని 1,55,398 మందికి రూ.127 కోట్లు, 3 నెలలుగా పెన్షన్ తీసుకోని 13,026 మందికి రూ.16 కోట్లు విడుదల చేశాం" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**టెక్నాలజీతో తుఫానును నష్టాన్ని గణనీయంగా తగ్గించాం**

"టెక్నాలజీ సాయంతో తుఫాను నష్టాన్ని గణనీయంగా తగ్గించాం. ముందస్తుగా హెచ్చరికలు జారీ చేయ గలిగాం. మొంథా తుపాను కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా రూ.5,244 కోట్ల ఆస్తి నష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేశాం. ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో సేవలు అందించారు. ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసింది. చీఫ్ సెక్రటరీ నుంచి క్షేత్రస్థాయిలో ఉన్న సిబ్బంది వరకూ తుఫానుపై ప్రజలను అప్రమత్తం చేశారు. విపత్తుపై ముందుగానే ప్రజలను హెచ్చరించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. నేను, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ మంత్రి లోకేష్ లు ఆర్టీజీఎస్ ద్వారా క్షేత్రస్థాయికి ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇచ్చి అప్రమత్తం చేశాం. తుపాను వల్ల జరిగిన నష్టం తాలూకు ప్రాథమిక అంచనాలను కేంద్రానికి నివేదిక రూపంగా పంపించాం. "అని ముఖ్యమంత్రి తెలిపారు.

**కాశీబుగ్గ దుర్ఘటన అత్యంత బాధాకరం**

"శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాట ఘటన కలచి వేసింది. తొక్కిసలాట ఘటనలో 9 మంది మరణించడం బాధను కలిగించింది. మొంథా తుపాను వల్ల ప్రాణనష్టం కలగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నాం. కానీ కొందరు ప్రైవేటు వ్యక్తుల నిర్లక్ష్యం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. ఆలయ నిర్వాహకుడు ముందుగానే సమాచారం ఇచ్చి ఉంటే పోలీసులు పటిష్ట చర్యలు తీసుకునేవారు. తొక్కిసలాటకు కారణమైన వారిని కస్టడీలోకి తీసుకొని విచారిస్తాం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం" అని సీఎం అన్నారు. ప్రజావేదిక సభ ఆరంభం అవుతూనే ఈ ఘటనపై రెండు నిముషాలు మౌనం పాటించాలని ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహా బహిరంగ సభకు హాజరైన ప్రజలంతా మృతులకు సంతాపంగా లేచి నిల్చుని మౌనం పాటించారు.

**ఫేక్ పార్టీతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

"అభివృద్ధి ,సంక్షేమంలో రాష్ట్రం ముందుకు వెళ్తుంటే ఫేక్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోంది. వారి జీవితమే ఫేక్. మనం పులివెందులకు కూడా నీరిస్తే వారు గొడ్డలి వేటుతో రక్తపాతం సృషించారు. నాడు సొంత బాబాయిని గొడ్డలితో చంపి సీఎంగా ఉన్న నాపై నేరం నెట్టేశారు. వివేకా కుమార్తె ఫిర్యాదు చేసిన తర్వాత అప్పుడు గొడ్డలి పోటని ప్లేటు ఫిరాయించారు. అలాంటి వాళ్లకు రాజకీయాలు చేసేందుకు అర్హత ఉందా.? అసలు వారికి రాజకీయ పార్టీగా ఉండే అర్హత ఉందా.? రాయలసీమ ఫ్యాక్షన్ ను, హైదరాబాద్ లో మత విద్వేషాలు, నక్సల్స్ సమస్యనూ అణచి వేశాను. అందుకే అలిపిరిలో నాపై క్లైమోర్ మైన్స్ పేల్చారు. ప్రజల ప్రయోజనాలకు నష్టం జరుగుతుందని అనుకుంటే ఎంతటి వారినైనా ఢీ కొంటానని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. కర్నూలులో బస్సు ప్రమాదం జరిగినా నీచంగా శవ రాజకీయం చేశారు. బైక్ పై వెళ్లిన వ్యక్తి బెల్ట్ షాపులో కల్తీ మద్యం తాగడం వల్లనే ప్రమాదం జరిగిందని సాక్షి పేపర్, చానల్లో ప్రచారం చేశారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన వ్యక్తి ఒడిశాలో బస్సు రిజిస్ట్రేషన్ చేసి హైదరాబాద్ నుంచి బెంగుళూరు మధ్య నడుపుతున్నారు. ఏపీలో ప్రమాదం జరిగితే దానిపై కూడా ఫేక్ ప్రచారం చేస్తున్నారు. వాహనాల రిజిస్ట్రేషన్ల అంశంపై కేంద్రానికి త్వరలో ఓ లేఖ రాస్తాను. ఇలాంటి ఫేక్ వ్యక్తులు దుష్ప్రచారం చేస్తుంటే ప్రతీ రోజూ చెప్పుకోవాలా అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. మరో ఘటనలో రెండు కులాల మధ్య వివాదంగా మార్చి విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. వివేకా హత్య ఘటనలో ఏమరుపాటుకు గురయ్యాం. కోడికత్తి డ్రామా, గులకరాయి డ్రామాలు ఆడారు. అమాయకులను మోసం చేస్తూ కులం, మతం, ప్రాంతం పేరుతో చిల్లర రాజకీయాలు చేస్తున్నారు"అని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఆలస్యమైనా న్యాయమే గెలుస్తుంది**

"పదేళ్ల క్రితం జరిగిన చిత్తూరు మాజీ మేయర్ దంపతుల మర్డర్ కేసులో 5 గురికి ఉరిశిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది. న్యాయం జరగడానికి ఆలస్యం అయినా.. తప్పు చేసిన వారికి శిక్ష పడుతుంది అన్న దానికి ఈ తీర్పు అతిపెద్ద ఉదాహరణ. రాష్ట్రంలో ఏ వ్యక్తి తప్పు చేసినా ప్రభుత్వ నిఘా నుంచి తప్పించు కోలేరు. ఆడబిడ్డలపై అత్యాచారాలకు పాల్పడితే వారికి అదే చివరి రోజు అవుతుంది. అడుగడుగునా సీసీ కెమెరాలు, ఆధారాలు ఉన్నాయి. ఇకపై ఏమాత్రం ఉపేక్షించేది లేదు. అన్నిటినీ బయట పెడతాం. అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తున్నాం. ఎన్డీఏ ప్రభుత్వంపై నమ్మకంతోనే గూగుల్ సంస్థ విశాఖలో రూ.1.33 లక్షల కోట్లతో డేటా సెంటర్ పెడుతోంది. విశాఖలో జరగబోయే సదస్సుతో పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తాయి. గతంలో టీడీపీ ప్రభుత్వంపై విశ్వాసంతోనే కియా పరిశ్రమ కూడా అనంతపురం జిల్లాకు వచ్చింది. రాయలసీమను ఎవరూ బాగు చేయలేరని అందరూ ఆశలు వదిలిపెట్టారు. కానీ సీమను రతనాల సీమగా మార్చి చూపించాం. రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ప్రవేశపెట్టాం. ఆనాడు అనంతపురం జిల్లాలో ఒక్క పచ్చని చెట్టు కనపడేది కాదు. ఇప్పుడు ప్రతి చెరువు కళకళలాడుతోంది. పులివెందులకు కూడా నీరు ఇవ్వలేకపోయిన వ్యక్తులు రాజకీయ లబ్దికోసం విమర్శలు చేస్తున్నారు." అని ముఖ్యమంత్రి అన్నారు.

**ఆధ్యాత్మిక కేంద్రంగా పుట్టపర్తి**

"పుట్టపర్తిని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. గతంలో సత్యసాయి బాబా అనంతపురం జిల్లాకు నీటి సరఫరా విషయంలో నా దగ్గర మాట తీసుకున్నారు. పుట్టపర్తి చుట్టుపక్కల గ్రామాల్లో నీటి సమస్య తీర్చేందుకు ప్రాజెక్టులు నేను కట్టిస్తాను...వాటి నిర్వహణ బాధ్యత తీసుకోవాలని సత్యసాయి బాబా నన్ను కోరారు. ఎల్ అండ్ టీ ద్వారా ఆ పనులు చేయించాను. కానీ గత పాలకులు వాటిని నిలిపి వేశారు. సత్యసాయి శత జయంతి ఉత్సవాలను 13 నుంచి 23వ తేదీ వరకూ నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. సవిత, కందుల దుర్గేష్, సత్యకుమార్ యాదవ్ లతో కమిటీ వేశాం. సత్యసాయి ట్రస్టుతో కలిసి మంత్రుల కమిటీ శతజయంతి ఉత్సవాలను పర్యవేక్షిస్తుంది. అలాగే అభివృద్ధి పనులతో కదిరి నియోజకవర్గ స్వరూపాన్నే మారుస్తున్నాం. కదిరి శ్రీ లక్ష్మీ నర్సింహ క్షేత్రంలో మాఢ వీధుల అభివృద్ధితో పాటు దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసి దివ్య క్షేత్రంగా మార్చుతాం." అని ముఖ్యమంత్రి అన్నారు. అనంతరం ప్రజావేదిక సభలో పీ4 కార్యక్రమానికి సంబంధించి బంగారు కుటుంబాలను, మార్గదర్శులను సీఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్, ఎంపీ బీకే పార్థసారధి, మాజీ మంత్రి పరిటాల సునీత, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# క్షతగాత్రులకు 15 లక్షలు మృతుల కుటుంబాలకు 15 లక్షలు

నవంబర్ 01(మనసులో మాట ) : పలాస – కాశీబుగ్గ లోని వెంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన శ్రీకాకుళం జిల్లాలో విషాదం నింపింది. ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి భోపాల్ లో తన పర్యటనను ఆకస్మికంగా రద్దు చేసుకుని ఘటనా స్థలానికి చేరుకున్నారు. విశాఖ విమానాశ్రయంలో మంత్రులు నారా లోకేష్, హోంమంత్రి అనితలతో కలసి కాశీబుగ్గ చేరుకుని తొలుత ఘటన జరిగిన ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఘటనకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులను ఆదేశాలు జారీ చేశారు. అసువులు బాసే స్థాయికి ఘటన జరగడం పట్ల విచారం వ్యక్తం చేస్తూ.. సమగ్ర దర్యాప్తుకు అదేశించారు. అనంతరం పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంత్రులు అచ్చెన్నాయుడు, కొండపల్లి శ్రీనివాస్, జిల్లా ఎమ్మెల్యే లతో కలసి పరామర్శించారు. వేగంగా కోలుకోవాలని ధైర్యం చెప్పి మెరుగైన వైద్యం అందించాలని అక్కడి వైద్యాధికారులను అదేశించారు. కేంద్ర రాష్ట్ర మంత్రుల బృందం ఇచ్చిన ఓదార్పుతో అక్కడి వారు ధైర్యం తెచ్చుకున్నార

అనంతరం మీడియా తో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరుపున అందిస్తున్న సాయాన్ని తెలిపారు. మృతుల కుటుంబాలకు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నుండి రెండు లక్షల రూపాయలను, క్షతగాత్రులకు ఏభై వేల రూపాయలను ప్రకటించిందనీ గుర్తు చేసిన నారా లోకేష్.. రాష్ట్ర ప్రభుత్వం తరుపున మృతుల కుటుంబాలకు 15 లక్షలు, క్షతగాత్రులకు మూడు లక్షలు

# శ్రీమద్విరాట్ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి మహోత్సవాలు

**రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలి**
**రూ. 2వేలు కళ్యాణ రుసుము పై పునరాలోచించాలి**
**ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పావులూరు హనుమంతరావు విజ్ఞప్తి**

గుంటూరు: నవంబర్ 01 : నవంబరు ఒకటవ తేదీ నుండి 3వ తేదీ సోమవారం వరకు కడప జిల్లా కంది మల్లాయపల్లి గ్రామంలో జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 417 జయంతి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో విశ్వ బ్రాహ్మణ బంధువులందరూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో కూడా ఈ వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పావులూరి హనుమంతరావు పిలుపునిచ్చారు. శనివారం పావులూరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ జాయింట్ యాక్షన్ కమిటీ తరుపున బ్రహ్మంగారి మఠంలో శంఖారావం పూరించిన తర్వాత 2018 లో అప్పటి రాష్ట్ర



ముఖ్యమంత్రి చంద్రబాబు ను కలిసి పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి వారి జయంతి మహోత్సవాలకు, స్వా మివారి కళ్యాణ మహో త్సవాలకు ప్రభుత్వపరంగా పట్టు వస్త్రాలు సమర్పించాలని ప్రభుత్వాన్ని కోరగా ఆయన దేవ దాయ శాఖకు ఆదేశించడం జరిగింది. వెంటనే అప్పటినుండి ప్రభుత్వ పరంగా శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి జయంతి మహోత్సవాలకు ప్రభుత్వపరంగా పట్టు వస్త్రాలు సమర్పించడం జరుగుతుంది. ఈ సంవత్సరం స్వామివారి జయంతి ఉత్సవాల సందర్భంగా మహానంది నుండి పట్టు వస్త్రాలు ప్రభుత్వం తరపున సమర్పించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం తరపున కూడా ఈ సంవత్సరం ప్రధాన కార్యదర్శి దువ్వూరు నరసింహరాచారి కుటుంబం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరుగుతుంది. స్వామి వారి జయంతి మహోత్సవాలు వైభవంగా జరుగు తున్న నేపథ్యంలో స్వామివారి కళ్యాణంలో పాల్గొనే భక్తులకు 2వేల రూపాయలు రుసుముతో టికెట్ ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో 500 రూపాయలు ఉన్న దాన్ని 2000 రూపాయలకు పెంచటం భక్తులకు భారమైన నేపథ్యంలో దీనిపై పునరాలోచన చేసి రుసుము తగ్గించే విధంగా నిర్ణయం తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం తరఫున విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర స్థాయి కమిటీలు, నాయకులందరూ కూడా స్వామి వారి జయంతి మహోత్సవాలు వారి వారి ప్రాంతాల్లో ఘనంగా నిర్వహిస్తూ స్వామి వారి కల్యాణాలు, శాంతి హోమాలు నిర్వహించాలని దానిలో స్థానిక ప్రజాప్రతిని ధులను, ఎమ్మెల్యే, మంత్రులను భాగస్వాములను చేసి విశ్వబ్రాహ్మ ణులకు సమస్యలు పరిష్కార వేదికగా దాని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు

## మళ్లీ సీఎం కాలేనని నీతీశ్‌కు తెలుసు: విపక్షాల విమర్శలు



**బీహార్ అక్టోబర్ 1 (మనసులోమాట):** ఈసారి బిహార్ ముఖ్యమంత్రి పదవిని తాను చేపట్టలేనని నీతీశ్ కుమార్‌కు తెలుసని కాంగ్రెస్ సీనియర్ నేత అశోక్ గహ్లోత్ అన్నారు. “ఆయనకు ఆ విషయం తెలు సు. అందుకే ఆయన ప్రజలకు ఎలాంటి హామీలు ఇవ్వడం లేదు. ఎన్నికల తర్వాత కొత్త సీఎం ఎవరో తెలుస్తుంది. మ్యానిఫెస్టో విడుదల సమయంలో భాజపా ఆయన్ను అవమానించింది. మహాగఠ్‌బంధన్ ఈసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది” అని వ్యాఖ్యలు చేశారు. బిహార్‌లో ఎన్డీయే కూటమి శుక్రవారం మ్యానిఫెస్టోను విడుదల చేసిందిఇటీవల ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ కూడా ఇదే తరహా విమర్శలు చేశారు. ప్రస్తుత ఎన్నికల్లో ఎన్డీఏ విజయం సాధించినా నీతీశ్ ను మళ్లీ సీఎం పదవిని చేపట్టనివ్వరని పేర్కొన్నారు. ఆయనను భాజపాలోని గుజరాత్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు హైజాక్ చేశారంటూ ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై పరోక్షంగా విమర్శలు సంధించారు. బిహార్‌ను నియంత్రిస్తోంది వారిద్దరేనంటూ ఆక్షేపించిన సంగతి తెలిసిందేనవంబర్ 6, 11 తేదీల్లో బిహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి . నీతీశ్ నాయకత్వంలోనే ఎన్నికల వెళ్తామని ప్రధాని మోదీ చెప్పారు. కానీ..ఎన్డీయే గెలిస్తే ఆయనే సీఎం అవుతారా లేదా అనే దానిపై మాత్రం భాజపా నుంచి ఎలాంటి స్పష్టతా లేదు. ఈ తరుణంలో బిహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌధరీను ఉద్దేశించి కేంద్ర మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో సామ్రాట్‌కు ఓటు వేసి గెలిపించాలని, రానున్న రోజుల్లో ఆయన్ను ప్రధాని మోదీ “బిగ్ మ్యాన్, వెరీ బిగ్ మ్యాన్” చేస్తారని చెప్పారు. నీతీశ్ కుమార్‌ను తప్పించి, భాజపా అభ్యర్థికి సీఎం బాధ్యతలు అప్పగించేందుకు ఎన్డీయే ప్రయత్నాలు చేస్తోందని విపక్షాలు విమర్శలు చేస్తోన్న నేపథ్యంలో అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

## దిల్లీ పేరు మార్పునకు పెరుగుతోన్న డిమాండ్లు



**దిల్లీ,అక్టోబర్ 1 (మనసులోమాట):** దేశ రాజధాని దిల్లీ పేరును మార్చాలనే డిమాండ్లు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఇటీవల దాని పేరును ‘ఇంద్రప్రస్థ’గా మార్చాలంటూ విశ్వహిందూ పరిషద్ (వీహెచ్‌పీ) డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ అంశంపై భాజపా ఎంపీ ప్రవీణ్ ఖండేల్‌వాలా కూడా కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు లేఖ రాశారు. దిల్లీ పేరును ‘ఇంద్రప్రస్థ’గా మార్చడం ద్వారా అది చారిత్రక, సాంస్కృతిక, నాగరికత మూలాలను ప్రతిబింబిస్తోందన్నారు. ఈక్రమంలో పాత దిల్లీ రైల్వేస్టేషన్, అంతర్జాతీయ విమానాశ్రయాల పేర్లను కూడా మార్చాలని డిమాండ్ చేశారు. దేశ రాజధానిలో పాండవుల విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. దేశంలోని ఇతర చారిత్రక నగరాలైన ప్రయాగ్‌రాజ్, అయోధ్య, ఉజ్జయిని, వారణాసి వంటివి వాటి మూలాలకు అనుగుణంగా ఉన్నాయన్నారు. అలాంటప్పుడు దిల్లీ ఎందుకు అలా ఉండకూడదని ఆయన ప్రశ్నించారు. ఈ మార్పు భావితరాల వారికి భారత చరిత్ర, సంస్కృతి, పాండవుల నీతి, ధర్మాన్ని తెలియజేస్తుందన్నారు. ఈ లేఖను అమిత్ షాతో పాటు దిల్లీ సీఎం రేఖాగుప్తా, ఇతర మంత్రులకు కూడా పంపించినట్లు ప్రవీణ్ పేర్కొన్నారువీహెచ్‌పీ గత నెలలో ఇలాంటి డిమాండే చేసింది. పురాతన చరిత్ర సంస్కృతితో అనుసంధానించేందుకు గాను దిల్లీ పేరును ‘ఇంద్రప్రస్థ’గా మార్చాలని కోరింది. దిల్లీ సాంస్కృతిక శాఖ మంత్రి కపిల్ మిశ్రాకు వీహెచ్‌పీ దిల్లీ విభాగం కార్యదర్శి సురేంద్రకుమార్ గుప్తా ఈ మేరకు లేఖ రాశారు. ఈ పేరు మార్పు భారతీయ చరిత్ర, మహాభారత యుగంలోని మూలాలను ఆవిష్కరిస్తోందన్నారు.

## సీఎం లేదా నేను చెబితేనే..: నాయకత్వ మార్పుపై డీకే



**కర్ణాటక,అక్టోబర్ 1 (మనసులోమాట):** కర్ణాటకలో కొంతకాలంగా సీఎం మార్పుపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇటీవల తన తండ్రి రాజకీయ భవిష్యత్తుపై సీఎం సిద్ధరామయ్య కొడుకు చేసిన వ్యాఖ్యలతో ఈ వార్తలు మళ్లీ తెరపైకి వచ్చాయి. దీంతో నవం బరులో సీఎం మార్పు ఉండొచ్చన్న ప్రచారం జోరం దుకుంది. ఈ కథనాలను డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మరోసారి కొట్టిపడేశారు. రాష్ట్ర ప్రభుత్వంలోని నేతలందరూ ఐక్యతతో ఉన్నారని.. ప్రస్తుతానికి తమకు మరో నాయకుడిని వెతకాల్సిన అవసరం లేదని అన్నారు. దీనిపై ఏ విషయమైనా సీఎం లేదా తాను చెబితేనే నమ్మాలని..మరెవరి మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిపైనే దృష్టి పెట్టిందని.. తప్పుడు వార్తలపై కాదని డీకే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తో తన అనుబంధం ముందులాగానే కొనసాగుతోందని తెలిపారు. దీంతో రాష్ట్రంలో సీఎం మార్పు విషయంలో వినిపిస్తున్న ఊహాగానాలకు ఫుల్‌స్టాప్ పెట్టినట్లైందిరెండున్నరేళ్ల అనంతరం ముఖ్యమంత్రి పీఠం మార్పు ఉంటుందని కాంగ్రెస్ అధికారంలో వచ్చినప్పటి నుంచి ప్రచారం జరుగుతోంది. ఆ పార్టీ ఎమ్మెల్యేలు కూడా దాన్నే విశ్వసిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల పలువురు ఎమ్మెల్యేలు, కార్యకర్తలు బహిరంగంగానే దీనిపై వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి పదవిని చేపట్టాలనే ఆశ తనకు ఉందనేలా డీకే పలుమార్లు పరోక్షంగా బదులిచ్చారు. అయితే, సిద్ధరామయ్యను గద్దె దించితే పార్టీ రెండుగా చీలిపోతుందని అధిష్ఠానం భయపడుతోంది. అందుకే.. ఆయనను కొనసాగించేందుకే మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది.

## శ్రీ సత్యసాయి సంజీవని ఆస్పత్రిని సందర్శించిన ప్రధాని మోదీ



**ఛత్తీస్‌గఢ్,అక్టోబర్ 1 (మనసులోమాట):** రాయ్‌పుర్‌లోని శ్రీ సత్యసాయి సంజీవని ఆస్పత్రిని ప్రధాని నరేంద్ర మోదీ సందర్శించారు. గుండె సంబంధిత శస్త్రచికిత్సలు చేయించుకున్న చిన్నారులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆస్పత్రికి చేరుకున్న మోదీకి.. ‘వన్ వరల్డ్ వన్ ఫ్యామిలీ మిషన్’ వ్యవస్థాపకులు మధుసూదన్ సాయి స్వాగతం పలికారు. సత్యసాయి సంజీవని ఆస్పత్రుల ఛైర్మన్ శ్రీనివాసన్ ప్రధానికి చిత్రపటాన్ని అందజేశారు. సత్యసాయి బాబా విగ్రహానికి పూజలు నిర్వహించిన అనంతరం.. ఆ ఆస్పత్రిలో చికిత్స పొందిన చిన్నారులకు ప్రధాని ధ్రువపత్రాలు అందజేశారు. చిన్నారుల ప్రశ్నలకు ఓపిగ్గా సమాధామిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ క్రికెటర్, సత్యసాయి సంజీవని ఆస్పత్రి ట్రస్టీల్లో ఒకరైన సునీల్ గవాస్కర్ కూడా పాల్గొన్నారవన్ వరల్డ్ వన్ ఫ్యామిలీ మిషన్‌లో భాగంగానే ‘శ్రీ సత్యసాయి సంజీవని’ ఆస్పత్రులను నిర్వహిస్తున్నారు. ఈ మిషన్ వైద్యం, విద్య, పోషకాహార రంగాల్లో వందకు పైగా దేశాల్లో సేవలందిస్తోంది. భారత్‌లోని 25 రాష్ట్రాల్లో 4 కేంద్ర పాలిత ప్రాంతాల్లో రోజూ కోటి మంది ప్రభుత్వ పాఠశాలల చిన్నారులకు పోషకా హారాన్ని అందిస్తోంది. అంతేకాకుండా దేశంలోనే మొట్ట మొదటి ఉచిత ప్రైవేటు వైద్య కళాశాలను కూడా నిర్వహిస్తోంది. ఈ మెడికల్ కాలేజీని ప్రధాని నరేంద్ర మోదీ 2023లో ప్రారంభించారుఉచిత వైద్య కళాశాలతో పాటు శ్రీ సత్యసాయి యూనివర్సిటీ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్ పేరిట ఓ విశ్వవిద్యాలయం కూడా ఉంది. అంతేకాకుండా కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల్లో 6వ తరగతి నుంచి పీహెచ్‌డీ వరకు విద్యార్థులకు పూర్తిగా ఉచితంగా విద్యను అందిస్తున్నారు. దేశంలోని చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడమే లక్ష్యంగా అన్నపూర్ణ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల చిన్నారులకు పోషకారాన్ని అందిస్తున్నారు.

## పాక్‌ది కపటనీతి.. మానవ హక్కుల ఉల్లంఘనలు ఆపండి: భారత్



**పాకిస్థాన్,అక్టోబర్ 1 (మనసులోమాట):** అంతర్జాతీయ వేదికగా పాకిస్థాన్ కు మరోసారి భంగపాటు ఎదురైంది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ప్రజల బహిరంగ తిరుగుబాటును అక్కడి దళాలు అణచివ స్తున్నాయని, అక్కడ జరుగుతున్న మానవ హక్కుల ఉల్లం ఘనను వెంటనే ఆపాలని భారత్ డిమాండ్ చేసింది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో చర్చ సందర్భంగా మన దౌత్యవేత్త భవిక మంగళానందన్ మాట్లాడుతూ.. పాక్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పీవోకేలో తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనలు కొనసాగుతున్నాయన్నారు. వీటిని వెంటనే ఆపాలని ఆమె డిమాండ్ చేశారు. ‘ఆ ప్రాంతంలోని ప్రజలు ప్రాథమిక హక్కు, స్వేచ్ఛ కోసం చేస్తున్న తిరుగుబాటును ఆ దేశ దళాలు అణచివేస్తున్నాయి. ఈ క్రమంలో అనేకమంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారు’ అని ఆమె పేర్కొన్నారు. ఐరాసలో జరిగే చర్చల్లో భారత్‌పై నిందలు మోపేందుకు ఆ దేశ దౌత్యవేత్తలు చేస్తున్న ప్రయత్నాలను ఆమె తప్పుబట్టారపాక్ ద్వంద్వవైఖరి, కపటత్వంపై సమయం వెచ్చించడం, దృష్టిపెట్టాల్సిన అవసరం లేదన్నారు. భారతదేశ ప్రజాస్వామ్యంపై పాక్ చేస్తున్న ఆరోపణలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతున్న విషయాన్ని గుర్తుచేశారు. వారి ఆరోపణలు, అబద్ధాలు వాస్తవాలను మార్చలేవని భవిక అన్నారు. ఇటీవల కశ్మీరీ ప్రజలు ఎన్నికల్లో పాల్గొన్న విషయాన్ని ఆమె ఇక్కడ ప్రస్తావించారు. ఈసందర్భంగా ఆ దేశ సామాజిక, ఆర్థిక పురోగతి గురించి అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. కేంద్రపాలిత ప్రాంతాలైన జమ్మూకశ్మీర్, లద్దాఖ్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని మంగళానందన్ పునరుద్ఘాటించారు. ఈ క్రమంలో మానవ హక్కుల పరిరక్షణకు భారత్ తీసుకుంటున్న చర్యలను ఆమె ఎత్తి చూపారు.

## హిందీ వివాదం వేళ.. సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు



**కర్ణాటక, అక్టోబర్ 1 (మనసులోమాట):** కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపాకు, పలు దక్షిణాది రాష్ట్రాలకు మధ్య హిందీ భాష విషయంలో మాటల యుద్ధం నడుస్తోన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లీష్, హిందీ భాషలు దక్షిణాది రాష్ట్రాల్లో పిల్లల నైపు ణ్యాలను బలహీనపరుస్తున్నాయన్నారు. విద్యా సంస్థల్లో మాతృభాషను ప్రోత్సహించేలా కేంద్రం చట్టం తీసుకు రావాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కర్ణాటకపై సవతి తల్లి వైఖరిని ప్రదర్శిస్తూ.. హిందీని తమపై బలవం తంగా రుద్దుతోందన్నారు. కర్ణాటక రాష్ట్ర ఆవిర్భావ దినో త్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాట్లా డుతూ సిద్ధరామయ్య ఈ వ్యాఖ్యలు చేశారు.అభివృద్ధి చెందిన దేశాల పిల్లలు తమ మాతృభాషలోనే నేర్చుకుంటారని.. కానీ మన దేశంలో పరిస్థితి దానికి విరుద్ధంగా ఉందని సిద్ధరామయ్య అసహనం వ్యక్తం చేశారు. ఇంగ్లీష్, హిందీ మన పిల్లల ప్రతిభను బలహీనపరు స్తున్నాయన్నారు. ఈ సమస్యను నివారించాలంటే మాతృ భాషను బోధనా మాధ్యమంగా ప్రవేశపెడుతూ.. చట్టాలను తీసుకురావాల న్నారు. కన్నడ భాష దాని సంస్కృతిని కొత్త శిఖరాలకు తీసుకెళ్లాల్సిన అవసరాన్ని సిద్ధరామయ్య నొక్కి చెప్పారు. విద్య విషయంలో కన్నడ భాషపై జరుగుతున్న నిర్లక్ష్యం రాష్ట్రంలో అనేక సమస్యలకు కారణమ య్యిందన్నారు. హిందీ, సంస్కృత భాషాభివృద్ధికి నిధులు కేటాయిస్తున్న కేంద్రం.. దేశంలోని ఇతర భాషల అభివృద్ధికి మాత్రం ఎటువంటి గ్రాంట్లు మంజూరుచేయకుండా అన్యాయం చేస్తోందన్నారు. కన్నడను వ్యతిరేకించే వారిని రాష్ట్ర ప్రజలు కూడా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం కేంద్రానికి రూ.4.5 లక్షల కోట్ల ఆదాయాన్ని అందిస్తున్నప్పటికీ.. భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మాత్రం కర్ణాటక అభివృద్ధికి నిధులివ్వడానికి నిరాకరిస్తోందని ఆరోపించారు.

## కేరళకు చైనా అభినందనలు



**తిరువనంతపురం,అక్టోబర్ 1 (మనసులోమాట):** భారతదేశంలో తీవ్ర పేదరికం నుండి విముక్తి పొందిన మొదటి రాష్ట్రంగా అవతరించినందుకు కేరళను చైనా అభినందించింది. భారతదేశంలోని చైనా రాయబారి జు ఫీహాంగ్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, కేరళ సాధించిన విజయం ఒక చారిత్రాత్మక విజయమని, పేదరిక నిర్మూలన మానవాళి ఉమ్మడి లక్ష్యమని అన్నారు. తీవ్ర పేదరికం లేని దేశం చైం2021లో అధికారంలోకి వచ్చిన ఎల్డీఎఫ్ మంత్రివర్గం తొలి సమావేశంలో తీసుకున్న తొలి నిర్ణయం కేరళను తీవ్ర పేదరికం నుండి విముక్తి చేయడమే. ఆహారం, ఆరోగ్యం, ఆదాయం మరియు గృహాల ప్రాథమిక అవసరాల ఆధారంగా తీవ్ర పేదరిక నిర్మూలనకు ప్రచారం జరిగింది. దీని ఆధారంగా 1032 స్థానిక సంస్థల్లో 64,006 కుటుంబాలను గుర్తించారు. వారిని తీవ్ర పేదరికం నుండి విముక్తి చేయడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యంగా పెట్టుకొని సాధించింది. భారతదేశంలో ఒక ప్రభుత్వ సంస్థ ఇటువంటి ప్రాజెక్టును చేపట్టడం ఇదే మొదటిసారి. కమ్యూనిస్ట్ చైనా తర్వాత, ప్రపంచంలో తీవ్ర పేదరికం లేని ఏకైక భూభాగం కేరళకేరళ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జరిగిన ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో ముఖ్యమంత్రి పినరయి విజయన్ కేరళను తీవ్ర పేదరికం లేని రాష్ట్రంగా ప్రకటించారు.

## నాకు వయసు లేదేమో గానీ..: తేజస్వీ యాదవ్ కీలక వ్యాఖ్యలు

**బీహార్, అక్టోబర్ 1 (మనసులోమాట):** అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ ఖరారైన నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీలన్నీ దూకుడు పెంచాయి. ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ (ప్రచార జోరును పెంచారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ఆర్జేడీ నేత హామీ ఇచ్చారు. ఈ హామీని అమలుచేయడంలో సాధ్యాసాధ్యాలపై మీడియా ఆయనను ప్రశ్నించగా, అందుకు తేజస్వీ బదులిస్తూ.. తనకు వయసు లేకపోవచ్చు కానీ.. పరిణతి ఉందన్నారు. దాని ఆధారంగానే హామీ ఇచ్చానని పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికో ప్రభుత్వ ఉద్యోగం, ఆర్థికన్యాయం, సమ్మిళిత వృద్ధితో బిహార్‌ను భారత్‌లోనే నంబర్ వన్ రాష్ట్రంగా మార్చాలనే లక్ష్యంతో తాను ముందుకువెళ్తున్నట్లు తెలిపారు.తాము అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రజలు ఉద్యోగాల కోసం, విద్యార్థులు కోచింగ్‌ల కోసం ఇళ్లు వదిలేసి..ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని తేజస్వీ అన్నారు.

## ఆగిఉన్న విమానాన్ని ఢీకొట్టిన మరో విమానం..





**అమెరికా:** అమెరికాలోని ఓ విమానాశ్రయంలో ఆగిఉన్న విమానాన్ని మరో విమానం ఢీకొంది. అంతర్జాతీయ మీడియా వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం రాత్రి ఫ్లోరిడా నుంచి తిరిగి వస్తున్న యునైటెడ్ ఎయిర్‌లైన్స్ విమానం న్యూయార్క్‌లోని లాగార్డియా విమానాశ్రయం లో దిగుతుండగా.. టాక్సీవేలో ఆగిఉన్న మరో యునైటెడ్ ఎయిర్‌లైన్స్ విమానం వెనుక భాగాన్ని ఢీకొంది. ప్రతికూల వాతావరణం కారణంగా ఆగిఉన్న విమానం కనిపించక పోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనలో విమానాలు పాక్షికంగా దెబ్బతిన్నట్లు అధికారులు పేర్కొన్నారు. అయితే ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు. విమానం ఢీకొన్న వెంటనే అందులో నుంచి వెంటనే ప్రయాణికులను దింపేసి.. రెండు విమానాలను క్షుణ్ణంగా తనిఖీ చేసినట్లు తెలిపారు. ప్రమాదం సమయంలో రెండు విమానాల్లో 328 మంది ప్రయాణికులు సహా 15 మంది సిబ్బంది ఉన్నట్లు తెలుస్తోంది.

## దేశ గౌరవానికే ఇందిర తొలి ప్రాధాన్యం



**దిల్లీ,అక్టోబర్ 1 (మనసులోమాట):** మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 41వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ శుక్రవారం ఆమెకు ఘనంగా నివాళులు అర్పించింది. శక్తిమంతులను ఎదుర్కొనేటపుడు ఆమె నిర్భయంగా, అచంచలంగా ఉండేవారని, దేశ ఆత్మగౌరవం కంటే ఏదీ ఎక్కువ కాదనీ తమకు నేర్పించారని పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. ఆమె ధైర్యం, కరుణ, దేశభక్తి తను వేసే ప్రతి అడుగులో స్ఫూర్తినిస్తూనే ఉంటాయని ఆయన పేర్కొన్నారు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ సహా పలువురు నాయకులు దిల్లీలోని శక్తిస్థల్ వద్ద పుష్పగుచ్ఛంతో నివాళులు అర్పించారు. సఫ్దర్‌జంగ్ రోడ్‌లోని ఇందిర గాంధీ స్మారక చిహ్నాన్ని కూడా వారు సందర్శించారు. “ధైర్యసాహసాలకు ప్రతిరూపం, భారత తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీకి హృదయపూర్వక నివాళి. తన దృఢ సంకల్పం, దార్శనికతతో దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటంలో ఆమె కీలకపాత్ర పోషించారు. భారత స్ఫూర్తిని కాపాడుతూ ఆమె తన ప్రాణాన్ని బలిచేశారు” అని ఖర్గే ఎక్స్‌లో పోస్ట్‌చేశారు. చరిత్రలో అత్యంత చీకటిరోజు కేంద్రమంత్రి హర్షదీప్ ఇందిరా గాంధీ మరణాంతరం సిక్కులకు వ్యతిరేకంగా జరిగిన అల్లర్లను కేంద్ర మంత్రి హర్షదీప్ సింగ్ పురి గుర్తుచేసుకున్నారు. సిక్కు అల్లర్ల బాధితుల వరుస కథనాలను హర్షదీప్ ‘ఎక్స్’లో పోస్ట్‌చేశారు. “1984 నాటి గాయం బాధితులను ఇంకా వెంటాడుతూనే ఉంది. దేశమంతటా మహిళలు, చిన్నారులు సహా దాదాపు 16 వేలమంది సిక్కులను కాంగ్రెస్ నేతలు, వారి అనుచరులు దారుణంగా హతమార్చారని స్వతంత్ర నివేదికలు వెల్లడించాయి. మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ కూడా సిక్కుల ఊచకోతకు బహిరంగ మద్దతునిచ్చారు. నేడు మనం చరిత్రలోని చీకటి రోజుల్లో ఒకదానికి వార్షికోత్సవం జరుపుకొంటున్నాం” అని హర్షదీప్ నాటి పరిస్థితులను మననం చేసుకున్నారు.

## ఉషా క్రిస్టియన్ కాదు.. కానీ - మతం వివాదంపై జేడీ వాన్స్



**అమెరికా,అక్టోబర్ 1 (మనసులోమాట):** తన సతీమణి ఉషా వాన్స్ ఏదో ఒకరోజు మతం మారుతుందని ఆశిస్తున్నానని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమమైన విషయం తెలిసిందే. తాజాగా దీనిపై జేడీ వాన్స్ స్పందించారు. ఉషా వాన్స్ క్రిస్టియన్ కాదని, మతం మారే అవకాశం లేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వస్తోన్న కామెంట్లకు ఎక్స్ వేదికగా అమెరికా ఉపాధ్యక్షుడు వివరణ ఇచ్చార“నా మతాంతర వివాహం గురించి ప్రశ్నలు వస్తున్నాయి. ప్రజాప్రతినిధి కావడంతో వీటి గురించి తెలుసుకునేందుకు ఆసక్తిగా ఉండటం సహజం. వీటిపై మాట్లాడకుండా తప్పించుకోలేను. నా మత విశ్వాసాలను నేను గౌరవిస్తాను. నా సతీమణి కూడా చాలా ఏళ్ల క్రితమే ఇందుకు అంగీకరించిందిఆమె క్రిస్టియన్ కాదు. మతం మారే ఆలోచన కూడా లేదు. కానీ, ఇతర మతాంతర వివాహాలు, బంధాల్లో మాదిరిగానే.. ఏదో ఒక రోజు నా దృష్టితో ఆలోచిస్తుందని ఆశిస్తున్నా. ఏదేమైనా ఆమెను ప్రేమిస్తూ, ఆమెకు అండగా ఉంటూనే ఉంటా. ఆమె నా భార్య అయినందున అన్ని విషయాలపై ఆమెతో మాట్లాడతా” అని జేడీ వాన్స్ పేర్కొన్నారు. మత విశ్వాసాల గురించి ఇతరులతో పంచుకోవడం సహజమేనని అన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

## మానవ తప్పిదం..దాని పేరే పాలనా వైఫల్యం..!

ఇటువంటి సంఘటనలు జరగడం కొత్తేమీ కాదు.. ఎక్కడ కాస్త ఎక్కువ సంఖ్యలో జనం చేరినా అక్కడ తొక్కిసలాటలు జరుగుతూనే ఉంటాయి..పుష్కరాలు..రాజకీయ సభలు..క్రీడా ఉత్సవాలు..జాతరలు..ఇదిగో..ఇప్పుడిలాగుడిలో..!కాశీబుగ్గలో శనివారం నాడు జరిగిన విషాద సంఘటన అస్సలు ఊహించనిది. అయినా గాని ఆ వంకతో ప్రభుత్వం బాధ్యతల నుంచి తప్పించుకోడానికి వీలులేదు. కాశీబుగ్గలోని వెంకటేశ్వరస్వామి ఆలయం నిజానికి దేవాదాయ శాఖ అజమాయిషీ లేని ప్రైవేట్ఆలయం.. అలాని కూడా జరిగిన ఘోరానికి బాధ్యత వహించకుండా అటు రాష్ట్ర ప్రభుత్వం గాని..ఇటు శ్రీకాకుళం అధికార యంత్రాంగం లేదా కాశీబుగ్గ పోలీస్.. రెవెన్యూ అధికారులుఎంత మాత్రం తప్పించుకో జాలరు..ఇది నిస్సందేహంగా మానవ తప్పిదం. పన్నెండు ప్రాణాలు అత్యంత దారుణ పరిస్థితుల్లో హరీ అన్నాయి. మరణించిన వారు గాని..గాయపడిన వారు గాని చేసిన తప్పేంటి..!?పవిత్రమైన ఏకాదశి తిథి నాడు భగవంతుని దర్శనానికి రావడమే పాపమా..? అక్కడ ఖచ్చితంగా జనం క్రమశిక్షణారాహిత్యం కనిపిస్తోంది. ఒకరి కంటే ముందుగా దర్శనం చేసుకోవాలని, తొందరగా దర్శనం చేసుకుని ఇళ్ళకు వెళ్ళిపోవాలనే ఆరాటం, పరిమితికి మించి భక్తుల హడావుడితో.. రెయిలింగ్ కూలిపోయింది. ఇవే ఇటువంటి తొక్కిసలాటలకు.. తత్ఫలితంగా ప్రాణనష్టానికికారణం అవుతాయి.అయినా కూడా ఇదంతా జనం తప్పు కాదు.. అది ప్రైవేట్ ఆలయం గనుకనిర్వాహకులు సరైన ఏర్పాట్లు చెయ్యలేదనే నెపంతో అధికారులు బాధ్యత నుంచితప్పించుకునే ప్రయత్నాలు చేస్తారు. ఆ ప్రయత్నాలు అప్పుడే ముమ్మరంగా.. మొహమాటం లేకుండా చెప్పాలంటే నిస్సిగ్గుగా మొదలయ్యాయి.అది ప్రైవేట్ ఆలయమే కావొచ్చు.. కాని అక్కడికి వచ్చేది పౌరులు... వారి రక్షణ బాధ్యత ఎవరిది..నిస్సందేహంగా ప్రభుత్వానిది. అంటే ముమ్మాటికీ అధికారులదే.. ఈ వైఫల్యం నుంచి ఎన్ని చెప్పినా గాని.. ఇప్పుడు ఏం చేసినా గాని సర్కారు తప్పించుకోజాలదు.కేవలం రెండువేల మంది మాత్రమే దర్శనం చేసుకునే అవకాశం ఉన్న ఆలయంలోసుమారు ఇరవై అయిదువేలమంది తెల్లారే పాటికే చేరిపోయారు. అప్పుడే మేలుకుని ఉండాల్సింది నిర్వాహకులు.. అదుపు చెయ్యడం వారి వశం కాదు..వెంటనే స్పందించి దర్శనాలు ఆపేయడమో.. పోలీసులకు హుటాహుటిన కబురు చెయ్యడం.. దేవాలయం ప్రధాన ద్వారాలు మూసివేయడం.. ఇత్యాది తక్షణ చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తూ ఉండిపోయిన నిర్వాహకులదిఘోర వైఫల్యం అని చెప్పక తప్పదు. అయితే ఇలాంటి మానవ తప్పిదాలు ఎన్నో గతంలో ప్రభుత్వం నిర్వహించిన ఉత్సవాల్లో కూడా చోటు చేసుకుని ప్రాణనష్టం జరగడం మనం చూశాం. ఎక్కడి విషయమో ఎందుకు.. గోదావరి పుష్కరాలు, తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనం, సింహాచలం గోడ కూలడం.. వంటి కీలక సందర్భాల్లో నిర్వహణా లోపాల వల్ల ప్రాణనష్టం జరగలేదా.. ? ఇవి గాక పడవ ప్రమాదాల్లో ఎంతో మంది మరణించడం మనం చూస్తూనే ఉన్నాం..ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయి.. ముందు జాగ్రత్తలు తీసుకోవడం మానేసి..సంఘటనలు జరిగిన తర్వాత మొసలి కన్నీళ్లు కార్చడం..విచారం వ్యక్తం చెయ్యడం.. విచారణకు ఆదేశించడం.. ప్రాణాలకు విలువ కట్టినష్ట పరిహారాలు ప్రకటించడం.. అక్కడితో కథ ముగుస్తుంది. జనం కూడా ఇలాంటి ఉదంతాలను గురించి మర్చిపోతారు. మళ్ళీ మరో దుస్సంఘటన జరిగే వరకుఅంతా మామూలే..! ఈ లోకంలో మనుషులకు మాత్రమే విచక్షణ ఉంటుంది. చరాచర సృష్టిలో అన్నింటిలోనూ దేవుడు ఉంటాడని నమ్మే హిందూ బంధువులు భక్తి మాటున ఇటువంటి దురదృష్టఘటనలకు బలైపోవడం శోచనీయం.ఈ కారణంగా కొందరికి దేవునిపై ఉన్న నమ్మకం, విశ్వాసం సన్నగిల్లిపోతుంది. మానవ తప్పిదాలకు కొందరు దేవుణ్ణి నిందించడం, మరికొందరు పాలకులపై విమర్శలు చేయడం మామూలే.. మానవ తప్పిదాలకు దేవుడిని, పాలకులను నిందించి ప్రయోజనమేముంది. ప్రాణాలు విలువైనవి... పోతే రావు.. వాటిని కాపాడుకోవాలి. భక్తే కాదు.. బాధ్యత కూడా ఉండాలి. ఇకనైనా మనుషులు వివేకంతో మెలగాలి.



డాక్టర్ కంచర్ల అచ్యుతరావు
ఎడిటర్, మనసులో మాట దిన పత్రిక

# ట్రోల్స్‌కి బ్యాట్‌తో సమాధానం చెప్పింది..

ప్రపంచ కప్ లక్ష్యం.. వాళ్లకి అడుగు దూరంలో ఉంది. ఐసిసి మహిళా వన్డే ప్రపంచకప్ కోసం తాజాగా జరిగిన సెమీఫైనల్లో మన క్రికెటర్లు అద్భుత ప్రతిభ చూపి ఫైనల్‌కి దూసుకుపోయారు. ముఖ్యంగా ఈ విజయంలో కీలక భూమిక పోషించిన జెమీమా రొడ్రిగో పేరు ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా మార్మోగిపోతోంది. అయితే మ్యాచ్ ముగిసిన క్షణం.. గ్రౌండ్‌లో జెమీమా తీవ్ర భావోద్వేగానికి గురైంది. జలపాతాల్లా కిందికి రాలుతున్న కన్నీళ్లని తుడుచుకుంటూ ప్రేక్షకులకి అభివాదం చేసింది. సాధారణంగా ఫైనల్ మ్యాచ్ దక్కించుకున్నప్పుడు క్రికెటర్లు అంతలా భావోద్వేగానికి గురవ్వడం ప్రేక్షకులకి కొత్త కాదు. కానీ జెమీమా పరిస్థితి అలా కాదు. ఆమె అంతలా ఏడ్వడానికి కారణం.. తన చుట్టూ ముళ్ల కంపలా చుట్టుముట్టిన ట్రోలింగ్స్.సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే జెమీమాని గతంలో అనేకసార్లు చాలా దారుణంగా ట్రోల్ చేశారు. 'మ్యాచ్ ఓడితే నవ్వుతోందని, క్రికెట్ బ్యాట్ కంటే గిటార్‌కే ప్రాధాన్యత ఇస్తుంది కాబట్టి తను క్రికెట్ స్టార్ కాదని, 'గిటార్ స్టార్' అని ట్రోల్ చేశారు. సోషల్ మీడియాలో ఎక్కువగా గడుపుతుందని 'సోషల్ మీడియా క్రికెటర్' అన్నారు. ఇన్ని అవహేళనల మధ్యే జెమీమా తన అభిరుచులతో పాటు తన చిరకాల ఆకాంక్ష అయిన క్రికెట్ కూడా తనకి ఎంతో ఇష్టమని నిరూపించిన ఆట ఇది. అందుకే ఆమె ఇంతలా భావోద్వేగమైందిఆల్‌రౌండర్ముంబయిలో 2000 సంవత్సరంలో జన్మించిన జెమీమా నాలుగేళ్ల నుండే క్రికెట్ ఆటపై మక్కువ పెంచుకుంది. 2018 టీ 20 మ్యాచ్ ఆమెకి తొలి ఆట. ఆ సంవత్సరమే వన్డే క్రికెట్‌లో కూడా ఆడింది. క్రికెట్ ఒక్కటే కాదు, హాకీ, రేసింగ్, గిటార్.. ఇలా అన్నింటిలో ఆమె ఆల్‌రౌండర్. తన తండ్రే ఆమె క్రికెట్ తొలి గురువు. అందుకే 'నా మొదటి హీరో మా నాన్నే' అని ఎప్పుడూ చెబుతుంది. హాకీలో మహారాష్ట్ర నుండి అండర్ 17, అండర్ 19 జట్లకి ప్రాతినిధ్యం వహించింది. బాస్కెట్ బాల్, ఫుట్ బాల్ కూడా ఆడుతుంది. వంట చేయడం కూడా తనకి ఎంతో ఇష్టం. రేసింగ్‌లకి వెళ్లడం తనకి అలవాటుపుస్తకాలు చదువుతుంది.'జీవితం అంటే సాదాసీదాగా బతకడం కాదు' అన్నది జెమీమా పాలసీ. అందుకే 'ప్రతి క్షణాన్ని ఆస్వాదిస్తూ బతకాలి' అని చెబుతుంది. తీరిక దొరికినప్పుడల్లా ప్రయాణాలు చేస్తుంది. ట్రెక్కింగ్ అంటే చాలా ఇష్టం. 'ప్రకృతిలో గడపడం ఇంకా ఇష్టం' అంటుంది. బీచ్‌లో సూర్యోదయం, సూర్యాస్తమయం చూస్తూ ఎంజాయ్ చేయడం తనకి అలవాటు. పుస్తకాలు ఎక్కువగా చదువుతుంది. ఫ్రెండ్స్‌తో కలిసి సోషల్‌మీడియాలో రీల్స్ చేస్తుంది. కుటుంబానికి ప్రాధాన్యత ఇస్తుంది. గిటార్‌పై తనకిష్టమైన పాటలని ప్లే చేస్తుంది. పెంపుడు జంతువులంటే వల్లమాలిన ప్రేమక్రికెట్.. అభిరుచులు వేరు కాదని.'రన్ బనానా రన్..' అంటూ ఆమె ఆటతీరుని వ్యంగ్యంగా వ్యాఖ్యానిస్తూ సోషల్ మీడియాలో అదే పనిగా కామెంట్లు వచ్చిన ప్రతిసారీ ఆమె ఏడ్చింది. అయితే తన బాధనంతటినీ మనసులోనే అదిమిపెట్టుకుంది. ఎప్పుడూ సరదాగా, నవ్వుతూ, తుళ్లుతూ తన అభిమానులకి ఫేవరేట్ స్టార్‌గా ఉండిపోయింక్రికెటర్‌గా ఉండడం, తన అభిరుచులని ఆస్వాదించడం ఎప్పుడూ విరుద్ధం కాదని నిరూపించాలనుకుంది. ఈ మ్యాచ్.. ఆమె పరుగులు చేయగలదు. రీల్స్ చేయగలదు. గిటార్‌పై పాటలు పాడగలదు అని నిరూపించింది. అందుకే అంతలా భావోద్వేగమైంది. ఆ కన్నీళ్ల వెనుక ఉన్న కథ ఇది. ఇది అంత తేలికైనది కాదుప్రతి అడుగూ శక్తిమంతంగా2017లో భారత మహిళా క్రికెటర్లలో ఝులన్ గోస్వామి, మిథాలీ రాజ్ పేర్లు శిఖరం అంచున ఉన్న రోజులు. హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధాన పేర్లు కూడా అప్పటికి ఇంకా బయటికి రాలేదు. ఆ సమయంలో జెమీమా క్రికెట్ ప్రపంచం వైపు చిన్నగా అడుగులు వేస్తోంది. ఆ అడుగులు.. ఇప్పుడు టీమ్‌ని విజయం వైపు దూసుకెళ్లే శక్తిమంతమైనదిగా మారాయి. 2022లో ప్రపంచకప్‌లో ఆమెకి



చోటు దక్కలేదు. ఈ ఏడాది మూడు వన్డే మ్యాచ్‌లు ఆడిందితన కోసం పోరాడిందిగురువారం జరిగిన మ్యాచ్‌లో జెమీమా బ్యాట్‌తో కొట్టిన ప్రతి స్ట్రోక్‌కి బాల్ మైదానంలో గింగిరాలు కొట్టింది. బహుశా ఆ బంతి తనకెదురైన ప్రతి చేదు అనుభవంలా ఆమె భావించి ఉండొచ్చు. అందుకే అంత శక్తిమంతంగా పోరాడింది. ఈ విజయం తన కోసమే కాదు. తనలా అవమానాలు పడే ప్రతి మహిళా వాటిని ఎలా ఎదుర్కొనాలో చెప్పే పాఠంప్రపంచం ఆమెని రీల్స్ క్వీన్, డ్యాన్స్ క్వీన్, గిటార్ క్వీన్ అని పిలిచింది. ఆ మాటల ధాటికి ఆమెలో ఎంతటి తుపాను ఉందో కొద్దిమందికే తెలుసు. చిరునవ్వుతో ఆమె చేసిన ప్రతి రీల్ వెనుక కన్నీటిని ఆపుకుంటూ ఆటపై తను చూపించిన ప్రేమ ఉంది. ఈ మ్యాచ్‌లో ఆమె పరుగుల కోసమే పోరాడలేదు. తన కోసం పోరాడింది. అందుకే ప్రత్యర్థి ఆటగాడు ప్రపంచ మేటి ఛాంపియన్ అయినా దీటుగా ఎదుర్కొంది. మ్యాచ్ గెలిసిన క్షణం కట్టలు తెంచుకు వచ్చిన కన్నీళ్లు అప్పటి కప్పుడు వచ్చినవి కావు. అవి ఎన్నాళ్ల నుండో తనని పట్టిపీడిస్తున్న అవహేళనలు. ఆ క్షణం ఆమెకి తను కొట్టిన శతకాలు, రికార్డులని గుర్తు చేయదు. అది ఆమె కన్నీళ్లని, గడిపిన నిద్రలేని రాత్రులని గుర్తుచేస్తుంజెమీమా సాధించిన ఈ విజయానికి ఇప్పుడు ప్రపంచం ఆమెకి నిరాజనాలు పడుతోంది. అభిమానులే కాదు, రాజకీయ నాయకులు, సెలబ్రిటీలు, క్రికెటర్లు ఆమె చేసిన పరుగులని అభినందనలతో ముంచెత్తుతున్నారు. ఇప్పుడు ఎక్కడా జెమీమాపై విసిరిన ట్రోల్స్ కనిపించవు. వినిపించవు. ఎందుకంటే ఆ ట్రోల్స్‌కి ఆమె తన బ్యాట్‌తో సమాధానం చెప్పింది.

# జీవన ప్రమాణాలకు మెరుగైన కొలమానం

దేశ అభివృద్ధి స్థాయిని తెలియజేసే ప్రామాణిక కొలమానమే మానవ అభివృద్ధి సూచిక. ఇది ఆర్థికాభివృద్ధికి మాత్రమే కాకుండా మానవ శ్రేయస్సుకూ ప్రాధాన్యం ఇస్తుంది. ప్రజల ఆరోగ్యం, విద్యాస్థాయి, జీవన ప్రమాణాల సగటును ప్రతిబింబిస్తుంది. దేశానికి నిజమైన సంపద ప్రజలే అని స్పష్టం చేస్తున్న ఈ సూచికకు ఉన్న ప్రాధాన్యం, లెక్కించే విధానంపై పోటీ పరీక్షార్థులకు అవగాహన ఉండాలి. మానవాభివృద్ధి సూచికలో భారతదేశ స్థాయి, స్థానం, ప్రమాణాలు మెరుగయ్యేందుకు తీసుకో వాల్సిన చర్యలు, రావాల్సిన విధాన మార్పులు, ప్రస్తుతం ఉన్న సవాళ్లను తెలుసుకోవాలి'ప్రజల ఎంపికలను విస్తృతం చేయడంతో పాటు ప్రజాశ్రేయస్సును పెంపొందించే క్రమమే మానవాభివృద్ధి సూచిక.– మహబూబ్ ఉల్ హక్, హెచ్‌డీఐ రూపశిలిదేశ ప్రగతిని అంచనా వేయడానికి, ప్రజల జీవన నాణ్యతను తెలియజేయడానికి ఉన్న అంతర్జాతీయ ప్రామాణిక కొలమానం 'మానవ అభివృద్ధి సూచిక (హెచ్‌డీఐ)'. ప్రజల ఆయుర్దాయం, విద్య, జీవన ప్రమాణాలు తదితర మానవ వనరుల గణాంకాల మిశ్రమ సూచిక ఇది. ఒక దేశ అభివృద్ధిని గుర్తించడానికి ఆర్థిక వృద్ధి మాత్రమే సరిపోదని, అక్కడి ప్రజలు, వారి సామర్థ్యాలే అంతిమ ప్రమాణాలుగా ఉండాలనే లక్ష్యంతో ఈ సూచికను సృష్టించారు. ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం (యూఎన్‌డీపీ) నిర్వహించే మానవాభివృద్ధి కార్యాలయం రూపొందించిన నివేదికలో హెచ్‌డీఐ మూలాలు ఉన్నాయి. దీనిని 1990లో పాకిస్థాన్ ఆర్థికవేత్త మహబూబ్ ఉల్ హక్ రూపొందించారు. అభివృద్ధి, ఆర్థికాంశాల దృష్టిని జాతీయ ఆదాయం లెక్కల నుంచి ప్రజలు కీలకంగా ఉండే విధానాలకు మార్చాలనే స్పష్టమైన ఉద్దేశం ఇందులో ఉంది. ఆర్థిక పురోగతి ద్వారా మాత్రమే కాకుండా ప్రజల సంక్షేమంలో మెరుగుదల ద్వారా కూడా అభివృద్ధిని అంచనావేయవచ్చని తెలియజేస్తుంది.హెచ్‌డీఐ వర్గీకరణ: ఆ సూత్రం ప్రకారం ప్రతి దేశానికి 0 నుంచి 1 మధ్య విలువ వస్తుంది. దీని ఆధారంగా ప్రపంచ దేశాలను 4 రకాలుగా వర్గీకరించారుఅత్యంత ఉన్నత మానవాభివృద్ధి (0.800 నుంచి 1.0): ఉన్నతమైన



జీవనప్రమాణాలు, అద్భుతమైన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలు, దీర్ఘఆయుర్దాయం ఉన్న దేశాలను సూచిస్తుంది.అధిక మానవాభివృద్ధి (0.700 – 0.799): ఉన్నత స్థాయి మానవాభివృద్ధి సాధించిన దేశాలుమధ్యస్థ మానవాభివృద్ధి (0.550 – 0.700): ఇప్పటికీ అభివృద్ధి దశలోనే ఉన్న దేశాలు. అయితే విద్య, ఆరోగ్య సంరక్షణ మెరుగుదలలో పురోగతి ఉంటుందితక్కువ నవాభివృద్ధి (0.550 కంటే తక్కువ): గణనీయమైన సవాళ్లు ఎదుర్కొంటున్న దేశాలు. విస్తృత పేదరికం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సంరక్షణకు పరిమిత అవకాశాలు, తక్కువ జీవనప్రమాణాలు, అల్ప ఆయుర్దాయం లాంటివి ఉంటాయిమానవాభివృద్ధి నివేదిక – 2025 భారతదేశ పురోగయూఎన్‌డీపీ 'ఎ మ్యాటర్ ఆఫ్ ఛాయిస్, పీపుల్స్ అండ్ పాజిబిలిటీస్ ఇన్ ది ఏజ్ ఆఫ్ ఏఐ' శీర్షికతో విడుదల చేసిన 2025 మానవాభివృద్ధి నివేదికలో భారతదేశం 193 దేశాల జాబితాలో 130వ స్థానంలో నిలిచింది. 2022లో భారత్ 133వ స్థానంలో ఉండగా 2025లో 130వ స్థానానికి మెరుగైంది. హెచ్‌డీఐ విలువ 0.676 నుంచి 0.685కి పెరిగింది. దీని ప్రకారం భారత్ గణాంకపరంగా అధిక మానవాభివృద్ధి స్థాయికి చేరుకున్నప్పటికీ వాస్తవానికి మధ్యస్థ మానవాభివృద్ధి విభాగంలోనే ఉందిఆయుర్దాయం: దేశ ప్రజల సగటు ఆయుర్దాయం 1990లో 58.6 సంవత్సరాల నుంచి ప్రస్తుతం 72 ఏళ్లకు పెరిగింది. జాతీయ ఆరోగ్య మిషన్, ఆయుష్మాన్ భారత్, జననీ సురక్ష యోజన, పోషణ్ అభియాన్ లాంటి కార్యక్రమాలు ఇందుకు దోహదపడ్డాయివిజ్ఞానం: భారత్‌లో సగటు పాఠశాల విద్యాసంవత్సరాలు పెరిగాయి. ప్రతి విద్యార్థి పాఠశాలలో 13 ఏళ్లకు పైగా ఉంటున్నట్లు అంచనా. 1990లో ఇది కేవలం 8.2 సంవత్సరాలే. 2009లో చేసిన విద్యాహక్కు చట్టం, జాతీయ విద్యావిధానం–2020, సమగ్ర శిక్షా అభియాన్ లాంటి విద్యాపథకాలు ఇందుకు దోహదం చేశాయితలసరి స్థూల జాతీయాదాయం: 1990లో 2,167 డాలర్లు ఉండగా, 2023 నాటికి 9046.7 డాలర్లకు పెరిగిందిఏఐ నైపుణ్యాభివృద్ధి: భారతదేశంలో ఏఐ నైపుణ్యాల వ్యాప్తి, అభివృద్ధి వేగవంతంగా జరుగుతోంది. ప్రపంచవ్యాప్త ఏఐ పరిశోధకుల్లో 20% భారత్‌లోనే ఉన్నారు.భారతీయ మానవాభివృద్ధి సూచీ – ప్రభావితం చేసే సవాళు ,, పరిష్కారాలహెచ్‌డీఐకి సంబంధించిన అన్ని అంశాల్లో భారతదేశం స్థిరమైన పురోగతి సాధించినప్పటికీ, విపరీతమైన అసమానతలు ఈ విజయాలను తగ్గించాయి. అసమానతల కారణంగానే భారత హెచ్‌డీఐ 30.7% తగ్గిందని నివేదిక పేర్కొందిమహిళా శక్తి భాగస్వామ్యం, రాజకీయ ప్రాతినిధ్యంలో దేశం ఇంకా వెనుకంజలోనే ఉంది. ఫలితంగా లింగ అసమానత అధికంగా నమోదవుతోంది లింగ సమానత్వం కోసం చట్టసభల్లో మహిళలకు 1/3వ వంతు రిజర్వేషన్లు కల్పించాలి చట్టపరమైన సంస్కరణల్లో భాగంగా లింగ ఆధారిత హింస, బాల్యవివాహాలు, కార్యాలయాల్లో మహిళలపై వివక్ష మొదలైన వాటిపై కఠినంగా వ్యవహరించాలి పెరుగుతున్న ఆర్థిక అసమానతల పరిష్కారానికి గ్రామీణ ఉపాధిహామీ పథకం, ప్రధానమంత్రి ఉపాధి కల్పనా కార్యక్రమం, పీఎం జన్‌ధన్ యోజన లాంటి సమ్మిళిత కార్యక్రమాలను బలోపేతం చేయా ఆరోగ్యం, విద్యపై చేస్తున్న వ్యయం, పెట్టుబడులు గణనీయంగా పెంచాలి. పోషణ్ అభియాన్ 2.0 లాంటి పథకాలు, ఆరోగ్య సంరక్షణ విధానాలు, నూతన విద్యావిధానాలు, సాంకేతిక ఆధారిత విద్య విస్తృతంగా అమలుచేయాలి.

# బీబీ కా మక్బారా దక్కన్ తాజ్‌మహల్

మొగలుల కాలంలో వాస్తు, శిల్పకళా రంగం అత్యున్నత స్థాయికి చేరింది. అత్యంత సుందరమైన, అద్భుతమైన కట్టడాలను మొగల్ చక్రవర్తులు నిర్మించారు. ఇండో పర్షియన్ శిల్ప కళారీతిని అత్యున్నత శిఖరాలకు చేర్చిన ఘనత మొగల్ చక్రవర్తులదే. వీరు తొలి కట్టడాలను ఎర్ర ఇసుకరాయితో నిర్మించగా, జహంగీర్ కాలం నుంచి పాలరాతి వాడకం పెరిగింది. పేరుగాంచిన సుప్రసిద్ధ చిత్రకారులు వీరి కాలంలో ఉండేవారు. వీరు హిందుస్తానీ సంగీతాన్ని ఆదరించారు. ప్రముఖ సంగీత విద్వాంసుడు తాన్‌సేన్ అక్బర్ కాలానికి చెందినవాడు.చక్రవర్తులు – ముఖ్య కట్టడాలుబాబర్ఇతడికి వాస్తు, శిల్పకళలో అభిరుచి ఉన్నప్పటికీ భారతదేశంలో ఇతడి పాలనా కాలం తక్కువగా ఉండటంతో చెప్పుకోదగిన నిర్మాణాలు చేపట్టలేదు. కేవలం నాలుగు అతిసాధారణ మసీదులను మాత్రమే నిర్మించాడు. ఇవి పానిపట్, ఆగ్రా, ఢిల్లీ సమీపంలోని సంభాల్, అయోధ్యలో ఉన్నాయిహుమయూన్వాస్తవంగా మొగల్ వాస్తు శిల్పకళా నైపుణ్యానికి నిదర్శనంగా ఢిల్లీలోని హుమయూన్ సమాధిని పేర్కొనవచ్చు. దీన్ని హుమయూన్ మరణానంతరం, ఆయన భార్య హమీదా బాను బేగం నిర్మించింది. యునెస్కో దీన్ని ప్రపంచ వారసత్వ కేంద్రంగా గుర్తించిందిఈ కట్టడం ముఖ్య లక్షణాలు: అష్ట భుజాకారంలో నిర్మించారు ఎత్తయిన వేదికపై ఉద్యానవనం మధ్యలో ఉంటుంది ఒకదాని కింద మరొకటిగా నిర్మించిన రెండు గుమ్మటాలు ఉంటాయి గుమ్మటాలు మాత్రం పాలరాతితో ఉండగా, మొత్తం కట్టడాన్ని ఎర్ర ఇసుకరాయితో నిర్మించారు. ఈ కట్టడంలో మినార్‌లు లేకపోవడం విశేషం. ఇది సమర?ండ్‌లోని తైమూర్ సమాధిని పోలి ఉంటుంది.అక్బర్ఆగ్రాలోని ఎర్రకోట, లాహోర్ కోట, అలహాబాద్ కోటలను నిర్మించాడు.1572లో ఆగ్రాకు 36 కి.మీ.ల దూరంలో ఫతేపూర్ సిక్రీ అనే కొత్త రాజధాని నగరాన్ని నిర్మించాడు. దీన్ని రాజధానిగా చేసుకుని అక్బర్ 1572–86 వరకు పరిపాలన కొనసాగించాడు. అనంతరం నీటి కొరత కారణంగా రాజధానిని లాహోర్‌కు మార్చాడు. కొంతకాలం తర్వాత రాజధానిని తిరిగి ఆగ్రాకు మార్చాడు. అక్బర్ ఫతేపూర్ సిక్రీ నగరంలో అనేక కట్టడాలను నిర్మించాడు. వాటిలో ముఖ్యమైనవి: దివాన్–ఐ–ఆమ్: ప్రజలను కలిసే సమావేశ మందిర దివాన్–ఐ–ఖాస్: అధికారులను కలిసే సమావేశ మందిరం. జామా మసీదు షేక్ సలీం చిష్తీ దర్గా: ఇది అక్బర్ మతగురువు షేక్ సలీం చిష్తీ సమాధి. దీన్ని జామా మసీదు ఆవరణలో పాలరాతితో నిర్మించారు. బులంద్ దర్వాజ: ఇది జామా మసీదు, షేక్ సలీం చిష్తీ దర్గాకు ద్వారం. దీని ఎత్తు 180 అడుగులు, వెడల్పు 90 అడుగులు. ప్రపంచంలోనే అత్యంత పెద్ద ద్వారమైన బులంద్ దర్వాజాను యునెస్కో ప్రపంచ వారసత్వ కేంద్రంగా గుర్తించింది. జోథాబాయ్ ప్యాలెస్, సుల్తానా ప్యాలెస్, మరియం ప్యాలెస్, బీర్బల్ ప్యాలెస్బాదత్ ఖానా పంచ్‌మహల్: ఇది అయిదు అంతస్తుల కట్టడం. బౌద్ధ విహర ఆకారంలో నిర్మించారు. అక్బర్ సమాధిని ఆగ్రా శివార్లలో సికంద్రా వద్ద నిర్మించారు. దీన్ని నిర్మాణాన్ని అక్బర్ స్వయంగా ప్రారంభించగా, అతడి కుమారుడు జహంగీర్ పూర్తిచేశాడు. దీనికి నాలుగు వైపులా పాలరాతితో నిర్మించిన మినార్‌లు ఉంటాయిఔరంగజేబ్ఔరంగజేబ్ సనాతనవాదం మొగల్ వాస్తు శిల్పకళ అంతమయ్యేలా చేసింది. ఇస్లాం ప్రకారం రాజు ప్రజాధనాన్ని విలాసాల కొరకు దుర్వినియోగం చేయకూడదు. ఈ సూత్రాన్ని ఔరంగజేబ్ అమలు చేయడంతో మొగల్ వాస్తు శిల్పకళలు అంతమయ్యాయి. మహారాష్ట్రలోని ఔరంగాబాద్ జిల్లాల్లో ఖులాదబాద్ అనే పట్టణంలో ఔరంగజేబ్‌ని అత్యంత సామాన్యుడిలా సమాధి చేశారు. కేవలం రూ.14 ఖర్చుతో



ఇతని దహన సంస్కారాలు పూర్తి చేశారుఔరంగజేబ్ కాలంలో మూడు కట్టడాలు నిర్మితమయ్యాయి. అవి...1) లాహోర్‌లోని బడాషాహీ మసీదు2) ఢిల్లీ ఎర్రకోటలోని మోతీ మసీదు3) ఔరంగాబాద్‌లోని బీబీ కా మక్బారా: ఇది ఔరంగజేబ్ భార్య రబియా–ఉద్–దురాని సమాధి.ఈమె అసలు పేరు దిల్రస్ భాను బేగం. ఔరంగజేబ్ కుమారుడు ఆజం షా దీన్ని నిర్మించాడు. ఇది తాజ్‌మహల్‌ను పోలి ఉండటంతో దీన్ని దక్కన్ తాజ్‌మహల్ అంటారు.షాజహాన్ షాజహాన్ కాలంలో మొగల్ వాస్తు, శిల్పకళ అత్యున్నత శిఖరాలకు చేరుకుంది. షాజహాన్ అనేక కట్టడాలను ఆగ్రా, ఢిల్లీ నగరాల్లో నిర్మించాడుఆగ్రాకోటలోని నిర్మాణాలు: దివాన్–ఐ–ఆమ్, దివానీ ఖాస్, శీష్ మహల్, ఖాస్ మహల్, జాస్మిన్ ప్యాలెస్, పూర్తి పాలరాతితో నిర్మించిన మోతీ మసీదుఆగ్రాలో యమునా నది ఒడ్డున అద్భుతమైన తాజ్‌మహల్‌ను నిర్మించాడు. ఇది తన భార్య ముంతాజ్ మహల్ (అర్జుమంద్ బాను బేగం) సమాధి. షాజహాన్ సమాధి కూడా ఇందులోనే ఉంటుంతాజ్‌మహల్ విశిష్టతలు: దీన్ని 1631–53 మధ్య ఉస్తాద్ ఈసా ఆధ్వర్యంలో నిర్మించారు. అష్ట భుజాకారంలో ఉంటుంది. పొడవు, వెడల్పులు సమానంగా ఉంటాయి ఒక ఎత్తయిన వేదికపై చార్‌బాగ్ అనే ఉద్యానవనంలో ఉంటుం మక్రాన గనుల నుంచి తెచ్చిన పాలరాయిని దీని నిర్మాణానికి ఉపయోగించారు. ఇందులో అందమైన, అత్యంత ఖరీదైన పిత్రదుర అలంకరణ ఉంటుం రెండు గుమ్మటాలు, నాలుగు అందమైన మినార్‌లు ఉంటాయి.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
ఆదివారం 2 నవంబర్ 2025



# జనసేన పార్టీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు

**తుపాన్ బాధిత మహిళలకు చీరలు పంపిణీ**



**నాతవరం, నవంబర్1( మనసులో మాట):** జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర ఆధ్వర్యంలో శనివారం నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు, తుపాన్ బాధిత మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. మొంథా తుపాన్ సమయంలో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేలా విశేష కృషి చేసిన పారిశుద్ధ్య కార్మికులకు తమ వంతుగా ఈ దుప్పట్లను పంపిణీ చేశారు. అలాగే తుపాన్ కారణంగా అవస్థలు పడుతున్న పేద మహిళలకు చీరలు పంపిణీ చేశామని తెలిపారు. పేదలకు జనసేన పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని వివరించారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలకు, సిద్ధాంతాలకు అనుగుణంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు పోలుపర్తి శ్రీనివాసరావు, వర్రే నరసింహ, మల్లాటి శ్రీను, గుడివాడ అశ్విన్ కుమార్, గుడివాడ కృష్ణ, మాకిరెడ్డి వెంకటరమణ, సింగంపల్లి దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

# దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి భక్తులు తాకిడి

**క్యూలైన్ల లో బారులు తీరిన భక్తులు, కిక్కిరిసిన దేవాలయ ప్రాంగణం**



**అనకాపల్లి, నవంబర్ 1(మనసు లో మాట):** అనకాపల్లి పట్టణంలోని దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కార్తీక మాసం శుద్ధ ఏకాదశి పర్వదినాన శనివారం భక్తులతో కిటకిటలాడింది. వేకువజాము నుంచే స్వామి వారి దర్శనానికి క్యూలైన లలో భక్తులు బారులు తోరారు. దేవాలయ ప్రాంగణమంతా గోవింద నామస్మరణతో మారుమ్రోగింది. తెల్లవారు జామున ఐదు గంటలకు స్వామివారి సుప్రభాతం, మంత్రపుష్పం, నక్షత్ర హారతి, భోగం సమర్పణ కార్యక్రమాలు జరిగాయి. అనంతరం దర్శనాలు ప్రారంభించడం జరిగింది. కార్తీక ఏకాదశి పర్వదినాన వేలాది గా భక్తులు వస్తారన్నఅంచనాలతో అందుకు సరిపడ ఏర్పాట్లు చేయడంతో భక్తులు సంతృప్తి వ్యక్త పరిచారు. వేలాది గా తరలివచ్చిన భక్తులు కు ఎటువంటి ఇబ్బంది పడకుండా క్యూలైన్లు ఏర్పాటు చేసినందుకు ఉత్సవ కమిటీ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, దేవాలయం ఈవో బి మురళీకృష్ణ, అర్చకులు పులకడం గిరిబాబు, పులకండం ప్రసాద్ తదితరులకు ప్రశంసలు వ్యక్తమయ్యాయి. ఇదిలావుండగా స్వామివారి దర్శనంతో పాటు దేవాలయంలోని రెండు మండపాల్లో భక్తి పారవశ్యంతో కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు గావించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ వేలాదిగా వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గోలి మురళి, సిహెచ్ నూకరాజు, వేదుల సూర్యప్రభ, కొణతాల అరుణ, సోమధుల తులసి, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# పింఛన్లు పంపిణీ చేసిన అధికారులు

**కోటవురట్ల(మనసులో మాట) నవంబర్ 1:** కోటవురట్ల మండలంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద సామాజిక పింఛన్లను అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎంపీడీవో చంద్రశేఖర్ రాట్నాలపాలెం గ్రామంలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులను కలిసి పింఛన్లు అందజేశారు. టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు యండపల్లిలోను, మండల టిడిపి అధ్యక్షుడు లింగన్నాయుడు బాపిరాజు కొత్తపల్లి గ్రామంలోనూ పింఛన్లను అందజేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ 9,369 మందికి పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉండగా మధ్యాహ్నం మూడు గంటలకి 90 పైగా పింఛన్లను లబ్ధిదారులకు అందజేసామన్నారు. సాయంత్రంలోగా పింఛన్లను పంపిణీ చేయాలని సిబ్బందిని ఆదేశించామన్నారు.



# ఘనంగా అనకాపల్లి లో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు



**అనకాపల్లి, నవంబర్ 1 (మనసులో మాట):** అనకాపల్లి కన్యకా పరమేశ్వరి దేవాలయ జంక్షన్ లో శనివారం సిద్దార్ధ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందు గా కన్యకా పరమేశ్వరి జంక్షన్ లో గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఆర్.టి.సి డిపో మేనేజర్ కె.హనుపమశ్రీ తదితరులు జ్యోతి ప్రజ్వలన గావించి నివాళి లర్పించారు. అనంతరం అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు కృషి చేస్తూ నిరంతరం సేవలను అందిస్తూ , పొట్టి శ్రీరాములు పేరిట భవనాన్ని నిర్మించిన పిరాట్ల నరసింహమూర్తి కి ముఖ్యఅతిధి ఆర్.టి.సి.డిపోమేనేజర్కె.హనుపమశ్రీ చేతులమీదుగా శ్రీ పొట్టి శ్రీరాములు సేవాపురస్కారం ను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధి కె.హనుపమశ్రీ మాట్లాడుతూ శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు వారికి ఒక ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని 58 రోజులపాటు మద్రాస్ నగరంలో ఆమరణ నిరాహారదీక్ష చేసి , తన ప్రాణాన్ని ఆత్మత్యాగము చేసి తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చిపెట్టరన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరు ప్రతీ ఏటా నవంబరు 1 న ఆంధ్ర రాష్ట్ర అవతరణ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.సిద్దార్ద సంస్థ అధ్యక్షులు బల్లా నాగ భూషణం మాట్లాడుతూ అమర జీవి పొట్టి శ్రీరాములకి భారత రత్న అవార్డును ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో సిద్దార్ధ అసోసియేషన్ అధ్యక్షులు బల్లా నాగభూషణం, కార్యదర్శివినకోట నీలేష్ గుప్తా, సహాయ కార్యదర్శి రొబ్బి మల్లేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు బొడ్డు సోమరాజు, అయ్యగారు వెంకట రమణ మూర్తి, ఊడా నాగేశ్వరరావు, పిరాట్ల నాగేశ్వరరావు, సూరే సుబ్బారావు,ఆర్.టి.సి.కార్యాలయ పర్యవేక్షకులు కె.ఎస్.రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జన జాతీయ గౌరవ దివాస్ వేడుకలు

**విజయనగరం, ( మనసులో మాట) నవంబరు 01 :** బిర్సా ముండా 150 వ జయంతి సందరరేగా జన జాతీయ గౌరవ దివాస్ ఉత్సవ వేడుకలను గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల విజయనగరం నందు గిరిజన సంక్షేమ శాఖ విజయనగరం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిర్సా మండా జీవిత చరిత్ర , స్వతంత్ర ఉద్యమం సమయంలో బ్రిటిష్ వారి పై అతని పోరాటాల గురించి ప్రసంగించడం జరిగింది. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి కూడా గతంలో స్వతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర వహించిన గిరిజన స్వాతంత్ర సమరయోధులు అయినటువంటి అల్లూరి సీతారామరాజు, గాం గంటం దొర, గాం మల్లు దొర, పండు పడాల్ మొదల్కెనటువంటి వారి జీవిత చరిత్రలు గురించి జిల్లా గిరిజన సంక్షేమ అధికారి, గిరిజన నాయకులు ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే మెగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. స్వతంతోద్యమ గిరిజన నాయకుల యొక్క గుర్తుగా మొక్కలు నాటే కార్యక్రమం చేయడం జరిగింది. మొక్కలను స్వతంత్ర ఉద్యమ నాయకుల పేర్లు పెట్టి విద్యార్థులకు దత్తతగా



ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం నవంబర్ ఒకటవ తేదీ నుంచి 15వ తేదీ వరకు ప్రతిరోజు ఒక కార్యక్రమంగా విద్యార్థులకు ఆటల పోటీలు, మాక్ పార్లమెంటు, గిరిజన సంతలు, సాంప్రదాయాల కోసం అవగాహన సదస్సులు,ట్రెడిషనల్ ఫ్యాషన్ షో, నవంబర్ 15వ తారీకున జరగబోయే మెగా ఈవెంట్ కు ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్టిడబ్యుఇఓ ఉమా లక్ష్మి , పబ్లిక్ రిప్రజెంటేటివ్స్ ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, మెడికల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ల్కెన్ డిపార్ట్మెంట్ వాళ్ళు, ఎన్జీఓ గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# వాడ్రాపల్లి శిరిడి సాయిబాబాకు మకర తోరణం విరాళం



**మునగపాక, నవంబర్ 1, మనసులో మాట:** మండలంలో గల వాడ్రాపల్లి పెద్ద రామాలయం లో వెలిసిన శిరిడి సాయిబాబా కి మకరాతోర్ణం విరాళం ఇచ్చిన దాత మునగపాక గ్రామానికి చెందిన అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ వైసిపిఇన్చార్జ్ బొడ్డేడ ప్రసాద్ విరాళం అందజేశారు. అలాగే ఈ మకరతోర్ణం అయన చేతులు మీద ప్రారంభించడంజరిగింది. ఈ కార్యక్రమం పెత్తకంశెట్టి రామాజోగినాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమనికి విచ్చేసిన గ్రామ పెద్దలు మహిళా భక్తులు కి మరియు విఛైసిన భక్తులు అందరికి మా యొక్క ధన్యవాదములు తెలిపారు.

17 మెడికల్ కాలేజీలు ప్రైవేటుకరణం

# కాకుండా కోటి సంతకాలు సేకరణ



**మాడుగుల నవంబర్ 1 (మనసులో మాట):** మాడుగుల నియోజకవర్గం,దేవరాపల్లి మండలం,ఏ.కొత్తపల్లి గ్రామంలో దేవరాపల్లి మండల పరిషత్ అధ్యక్షులు శ్రీమతి చింతల బుల్లి లక్ష్మి గారు,గ్రామ సర్పంచ్ శ్రీ చింతల సత్య వెంకటరమణ గారి ఆధ్వర్యంలో వారి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాలు మేరకు రాష్టంలో ఉన్న కూటమి ప్రభుత్వం అన్యాయంగా 17మెడికల్ కాలేజీలును ప్రైవేట్పరం చేసే కార్యక్రమంను అడ్డుకొనే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత్రుత్వంవంలో ప్రజలుకు విషయం తెలియజేసి కోటి సంతకాలు సేకరణ కోరకు ముఖ్య అతిధులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి,రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల సలహా సంఘం సభ్యులు శ్రీ బూడి ముత్యాల నాయుడు గారు విచ్చేసి ప్రజలు అందరితో రచ్చబండ సమావేశమై ప్రజలుకు కూటమి ప్రభుత్వ పరిపాలన వలన జరుగుతున్న ఇబ్బందులు,అన్యాయాలును వివరిస్తూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలును ప్రైవేట్ పరం కాకుండా ప్రజలు మద్దత్తుతో అడ్డుకొనుటకు వారి సంతకాలు సేకరించి రాష్ట్ర గవర్నర్ గారికి సమర్పించుటకు సంతకాలు సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో దేవరాపల్లి మండల జడ్పీటీసీ శ్రీ కర్రి సత్యం గారు,దేవరాపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ బూరె బాబురావు గారు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పందూరి సర్వు నాయుడు గారు,శ్రీ పెద్దాడ ఈశ్వరరావు గారు,శ్రీ కంచిపాటి వెంకటరమణ గారు,శ్రీ లక్కరాజు పెద్దినాయుడుగారు,కార్యకర్తలు,యువకులు, మహిళలు విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పాడేరు రోడ్ లో మూడు రోజులుగా ఆగిపోయిన రాకపోకలు



**మాడుగుల నవంబర్ 1 (మనసులో మాట):** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వడ్డాది,విజయరామరాజుపేట వద్ద వరద ఉధృతికి వంతెనలు కొట్టుకుపోవడంతో చోడవరం పాడేరు ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులు ఇతర వాహనాల రాకపోకలు గత మూడు రోజులుగా నిలిచిపోయి. మండలంలో ఘాట్ రోడ్ నుండి ఎం కోడూరు, కాశీపురం వరకు రోడ్లు భవనాల శాఖ రోడ్డుకు పెద్దపెద్ద గోతులు పడి గోతుల గుండా ఈ వాహనాలు ప్రయాణం చేసే అవకాశం లేకుండా పోయింది. గత నాలుగు సంవత్సరాలుగా పోయిన వంతె నలను తిరిగి నిర్మించకపోవడం రోడ్ల కి మరమ్మత్తులు చేయకపోవడంతో రాకపోకలకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. పాలకులు అధికారులు ఇక్కడ సమస్యలు పట్టించుకోవడం ఏమిటని, పాలకులు ఉన్నారా లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇంతటి దారుణమైన పరిస్థితులను ఇంతకుముందు అనడం చూడలేదని ప్రయాణికులు వాపోతున్నారు.

ఏకాదశీ సందర్భంగా

# ఆలయాలుకు పోటెత్తిన భక్తులు



**ఎస్. రాయవరం, నవంబర్ 1,(మనసులో మాట):** కార్తీక శుద్ధ ఏకాదశి సందర్భంగా ఎస్. రాయవరం మండలంలోని పలు ఆలయాలు భక్తులు తో పోటెత్తాయి. ఏకదశీ పర్వదినం కావటంతో శనివారంతెల్లవారూజామున వేంటటేశ్వర స్వామి ఆలయాలువద్ద భక్తులు బారులుతీరారు. ఎస్. రాయవరం లోని వైభవ వేంకటేశ్వరస్వామి, దార్లపూడిలోని కళ్యాణ వేంకటేశ్వరస్వామి, ఒమ్మవరం లోని వేంకటేశ్వరస్వామి, గుడివాడ, కొత్త పోలవరం లోని వెంకన్న ఆలయాలు భక్తులు సందండి తో ఆలరించాయి. మహిళలు పెద్ద సంఖ్యలో కార్తీక దీపాలు పెట్టేందుకు పోటీపడ్డారు. ఈ ఆలయాల్లోప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

## మునగపాక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం

**మునగపాక, నవంబర్ 1, మనసులో మాట:** మండల కేంద్రం మునగపాక బైపాస్ రోడ్డు పక్కన నూతనంగా నిర్మాణం అవుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి మునగపాక గ్రామానికి చెందిన పెంటకోట జగన్నాధ రావు నాయుడు మాస్టారు లక్ష రూపాయలు, అనకాపల్లికి చెందిన పి ఆర్ వి అచ్చయ్య నాయుడు 5000 రూపాయలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణం నిర్వాహకులు బొడ్డేడ ప్రసాద్, పెంటకోట ఉమేష్, ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, కోనపల్లి రామ్మోహన్రావు, ఆడారి కాశి బాబు, ఆడారి దానకర్ణ, బొడ్డేడ రామునాయుడు పలువురు పాల్గొన్నారు.

# సంక్షోభంలోను సంక్షేమమే అదే చంద్రబాబునాయుడు ఘనత

**రాష్ట్ర అర్భన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ పీలా గోవింద సత్యనారాయణ**



**అనకాపల్లి, నవంబర్ 1 (మనసు లో మాట):** సంక్షోభం లోను సంక్షేమం, అభివృద్ధి అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దేనని రాష్ట్ర అర్భన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్, మాజీ ఎమ్మెల్యే, అనకాపల్లి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. అనకాపల్లి పట్టణం లోని విజయరామరాజుపేట, అనకాపల్లి మండలం రేబాక, కశింకోట మండలం కొత్తపల్లి బుచ్చయ్యపేట లలో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఆయన పంపిణి చేశారు. ఈ సంధర్భంగా మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ త్వరలోనే అర్హులైన వారందరికీ కొత్త పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణి కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ , పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ సహకారంతో నియోజకవర్గంలో ఇల్లు లేని పేదలకు త్వరలోనే ఇళ్లను మంజూరు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాశీబుగ్గలో భక్తులు మృతి చెందడం అత్యంత బాధాకరం

**మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం ప్రకటించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ**
**రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్**



**అనకాపల్లి, నవంబర్ 1 (మనసు లో మాట):** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ లోని శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో కార్తీక ఏకాదశి సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన భక్తుల తొక్కిసలాట ఘటనలో భక్తులు మృతి చెందడం చాలా బాధాకరమని ఇలాంటి విషాదకర ఘటన దేవాలయంలో చోటుచేసుకోవడం అత్యంత దురదృష్టకరమని మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని అనకాపల్లి ఎంపీ డాక్టర్ సి.ఎం. రమేష్ తెలిపారు. కాగా గాయపడిన వారికి త్వరితగతిన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఘటన పై దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, మృతుల కుటుంబాలకు 2 లక్షల రూపాయలు చొప్పున ఎక్స్గ్రేషియా, గాయపడిన వారికి 50 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించారని ఎంపీ సిఎం రమేష్ తెలియజేశారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా అన్ని విధాలుగా ఆ కుటుంబాలకు అండగా నిలుస్తుందని ఎంపీ సిఎం రమేష్ పేర్కొన్నారు

# వర్షపు నీరు నిలిచిపోవటంతో ఇబ్బందులు

**ఎస్. రాయవరం, నవంబర్ 1, (మనసులో మాట):** ఎస్. రాయవరం మండలం బంగారమ్మపాలెం మత్స్యకార గ్రామంలో గ్రామనడిబొడ్డున ఉన్న మైదానంలో వర్షపునీరు నిలిచిపోవటంతో తీవ్ర ఇబ్బందులు పడ్తున్నామంటూ రాష్ట్ర హెూంశాఖా మంత్రి వంగలపూడి అనిత కు ఆగ్రామస్తులు ఫిర్యాదు చేసారు. గ్రామానికి మధ్య లో ఉన్న ఈ స్థలంలో నెలు తరబడి నీరుచెరువులా నిలిచిపోవటంతో ఈప్రాంత ప్రజలు దోమలు, వ్యాధులు తో ఇబ్బందులు పడ్తున్నట్లుతెలిపారు. ఇదేస్థలం లో మత్స్యకారులంతా వలలు ను మరమత్తులు చేసుకుంటారని, గ్రామంలోని యువత క్రీడలు ఆడుకునేందుకు ఉన్న ఏకైక మైదానమని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో జరిగే వల్లభస్వామి, బంగారమ్మతల్లి జాతరలు కు తీర్థాలు, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటారని తెలిపారు. ఈనీరు పోయే మార్గంఏర్పాటు చేయాలని వారుమంత్రిఅనిత నూ కోరారు. దీనిపై స్పందించిన అనిత స్థానిక తహశీల్దారు రమేష్ బాబు, నీటిపారుదల శాఖ ఎఇ భానుతో చర్చించారు.



బంగారమ్మపాలెం సమీప ప్రాంతం అంతా ఎన్ ఎటబి ఆధీనంలో ఉన్నందు నీరు పోయే మార్గం ఏర్పాటు కు కేంద్ర ప్రభుత్వం అనుమతి అవసరం అవుతుందంటూ అధికారులు అభిప్రాయ పడ్డారు. దీనితో తమ సమస్య పరిష్కారం పై గ్రామస్తులలో అనుమానాలు పెరిగాయి. తమకు మురుగునీరు సమస్య నుండి రక్షణ కల్పించాలని కోరారు.

# పట్టణంలో పింఛన్లను పంపిణీ చేసిన కలెక్టర్

**కంట్రోల్ రూమ్నుంచి పర్యవేక్షణ**




**విజయనగరం, ( మనసులో మాట)నవంబరు 01:** వ తేదీనే శతశాతం పింఛన్లను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. స్థానిక 49వ డివిజన్లోని కంటోన్మెంట్లో ఎన్టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి శనివారం జిల్లా కలెక్టర్ శ్రీకారం చుట్టారు. మంచానికే పరిమితమైన దివ్యాంగురాలు వారణాసి పద్మావతి ఇంటికి వెళ్లి పింఛన్ అందజేశారు. అనంతరం మరికొందరు లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పించన్ మొత్తాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.నల్లనయ్య, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.స్థానిక డిఆర్డిఏ కార్యాలయంలో పింఛన్ల పంపిణీ పర్యవేక్షణకు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. పింఛన్ల పంపిణీని పర్యవేక్షించారు. అప్పటివరకు 65 శాతం పంపిణీ జరిగిందని, తొలిరోజే 90 శాతం వరకు పంపణీ చేస్తున్నామని డిఆర్డిఏ ఏపిడి కె.సావిత్రి కలెక్టర్కు వివరించారు. ప్రతీ అరగంటకు తమకు సమాచారం పంపాలని, సాయంత్రానికి శతశాతం పంపిణీ జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.

# కార్తీకశుద్ధఏకాదశి పోటెత్తిన భక్తజనం

**విజయనగరం, ( మనసులో మాట): నవంబరు 01 :** పట్టణంలోని రింగ్ రోడ్ శ్రీకళ్యాణవేంకటేశ్వరస్వామి ఆలయానికి కార్తీక శుద్ధ ఏకాదశి పర్వదినం,శనివారం కావడంతో ఆలయానికి తెల్లవారునుండి భక్తులు పోటెత్తారు. ఆలయ అర్చకులు శ్రీమాన్ పీసపాటి శ్రీమన్నారాయణాచార్యులు శ్రీ,భూ సమేత శ్రీస్వామి వారికి ప్రత్యేక పూల అలంకరణలుచేసి తులసిదళార్చలు, పూజలునిర్వహించారు. భక్తులు కుటుంబసమేతంగా విచ్చేసి శ్రీస్వామివారినిదర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆలయప్రాంగణంలోగల ఆశ్రితవేదికపై కొలువైన శ్రీరంగనాధుని, శ్రీసీతారామచంద్ర సహిత లక్ష్మణ స్వామివారిని కూడాభక్తులు దర్శించుకున్నారు.మహిళలు



భగవద్గీత శ్లోక పారాయణలు చేసారు.భక్తుల జయగోవింనామాలతో ఆప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభలను సంతరించుకుంది. శ్రీశ్రీనివాస సేవాసంఘంఆధ్వర్యంలో ద్వాదశి సందర్భంగా పదివేలమందికి అన్న సమారాధనచేస్తున్నట్లు సేవాసంఘం ప్రకటించింది.

# ఏజెన్సీ ప్రాంత విద్యార్ధులుకు పిఅర్ టియు ఆభ్యసన సామాగ్రి సేకరణ



**ఎస్. రాయవరం, నవంబర్ 1,(మనసులో మాట):**అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఏజెన్సీ విద్యార్థులు కోసం ఎస్. రాయవరం మండలం పిఅర్ టియు సంఘం ఉపాధ్యాయ బృందం అభ్యసన సామాగ్రి ని దాతలునుండి సేకరిస్తుంది. దాతలు సహకారం తో సేకరించిన సామాగ్రిని ఏజెన్సీ విద్యార్థులుకు అందచేసే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆసంఘం ప్రతినిధులు సత్యనారాయణ, శ్రీనివాసరావులు తెలిపారు. ధర్మవరం జిల్లాపరిషత్ హైస్కూల్ పూర్వవిద్యార్థులు,సాఫ్ట్వేర్ ఉద్యోగాలు చేస్తూ హైద్రా బాద్ లో ఉంటున్నగన్నెం నవీన్, గన్నెంభార్గవ్ లు 700 పెన్నులు, ప్రతివిద్యార్థికీ స్టైషనరీ కిట్ నువిరాళంగా అంద చేసినట్లు తెలిపారు. విద్యార్థులుకు అభ్యసనా సామాగ్రి అందచేయటంద్వారా వారు ఉన్నత శిఖిరాలుకు ఎదుగుతారని అన్నారు. ఈ సందర్భంగా దాతలను పిఅర్ టియు మండల శాఖ అధ్యక్షుడు వీరభద్రరావు అభినందించారు. ఇప్పటికే పలువురు ఉపాధ్యాయ లు ఏజెన్సీ విద్యార్థులుకు అవసరమైన పుస్తకాలు, ఇతర సామాగ్రి అందచేసారని త్వరలో విద్యార్థులుకు అందచేస్తామని తెలిపారు.

# వెంటనే రైల్వే జోన్ గెజిట్ విడుదల చెయ్యండి భీశెట్టి



**విజయనగరం, (మనసులో మమాట)నవంబర్ 01:** విశాఖపట్నం కేంద్రంగా జనవరి 8 న దేశ ప్రధాని నరేంద్ర మోదీ దక్షిణ కోస్తా రైల్వే జోన్ కి శంకుస్థాపన చేసి పది నెలలుకావస్తున్నా నేటికీ కొత్త జోన్ గెజిట్ విడుదల చేయకపోవడం వల్ల ఉత్తరాంధ్ర అభివృద్ధి కి తీరని ఆటంకం కిలిగిందని ఆంధ్రప్రదేశ్ లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు శనివారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ కి లోక్ సత్తా రాసిన లేఖను ఆయన విడుదల చేసిన అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ విశాఖపట్నం రైల్వే జోన్ గెజిట్ ని కేంద్ర ప్రభుత్వం విడుదల చెయ్యకుండా తాత్సారం ఎందుకు చేస్తుందో కేంద్ర ప్రభుత్వం ప్రజలకు చెప్పాలని భీశెట్టి డిమాండ్ చేశారు 2919 లో కేంద్ర ప్రభుత్వం దక్షిణ కోస్తా జోన్ ఏర్పాటు చేసిందని,2020 లో 170 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయింపులు కూడా చేసిందని,2025 జనవరి లో డిపిఆర్ ని కేంద్ర ఆమోదించిందని,2025 జనవరి 8 న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసారని,విఎంఆర్డీఏ డెక్ భవనం లో రెండు ఫ్లోర్ లు సిద్ధంగా ఉంచారని,జూన్ 5 న కొత్త జిఎం గా సందీప్ మాధుర్ ని కూడా నియమించిన కేంద్ర ప్రభుత్వం తెరవెనుక ఏమి జరిగిందని గెజిట్ విడుదల చెయ్యడం లేదని ప్రశ్నించారు, రాష్ట్ర విభజన చట్టం షెడ్యూల్ 8 లో స్పష్టంగా కొత్త రైల్వే జోన్ ప్రకటించాలని ఉందని ఇప్పటివరకూ కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించక పోవడంతో 11 సంవత్సరాలు నష్టపోయామని, రాజ్యం లేని రాజులా కొత్త రైల్వే జోన్ ఉందని భీశెట్టి మండిపడ్డారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు,ఎంపీలు కలిశెట్టి అప్పలనాయుడు, శ్రీభరత్, సీఎం రమేష్ త్వరగా గెజిట్ విడుదల అయ్యేలా చర్యలు తీసుకోవాలని భీశెట్టి కోరారు. ఈ సమావేశంలో నాయకులు ఎమ్.ఎస్.ఎన్. మూర్తి,ఇప్పలవలస గోపీ, తుమ్మగంటి రామ్మోహన్ రావు,గొట్టాపు సుదీర్ తరులు పాల్గొన్నారు.

# పెందుర్తి వేంకటాద్రికి భారీగా తరలివచ్చిన భక్తులు



**పెందుర్తి (మనసులోమాట) నవంబరు 01:** ఉత్తరాంధ్ర తిరుపతిగా భాషిల్లుతున్న పెందుర్తి వేంకటాద్రికి శనివారం భక్తులు భారీగా తరలివచ్చారు. కార్తీకమాసం ఏకాదశి శనివారం కలిసి రావడంతో శ్రీనివాసుని దర్శనానికి భక్తులు వేలాదిగా క్యూ కట్టారు. కొండ దిగువ నుండి పై వరకు భక్తజనంతో వేంకటాద్రి క్రిక్కిరిసింది. ఆలయ ప్రదానార్చకులు మోర్తా రామానుజాచార్యులు ఆద్వర్యంలో అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ఉదయమే మేల్కొలిపి, సుప్రభాత సేవ, తోమాల సేవ చేశారు. అనంతరం సహస్ర నామార్చన, అష్టోత్తరం, దూపసేవ,సహస్ర దీపోత్సవం నిర్వహించారు. సుమారు 30వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ ప్రదానార్చకులు మోర్తా రామానుజాచార్యులు తెలిపారు. భక్తులకు ఉచిత ప్రసాద వితరణ చేసామని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశామని చెప్పారు. కొండ దిగువ నుండి స్వామి సన్నిధి వరకు ఉచిత వాహన సదుపాయం కల్పించామన్నారు. ఆలయ కార్యనిర్వాహణాదికారి ఎం.నీలిమ ఏర్పాట్లును పర్యవేక్షించారు. అలాగే పెందుర్తి పోలీస్ శాఖ సిఐ కే.వి. సతీష్ కుమార్ పర్యవేక్షణలో 20 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# ఎస్.ఆర్.పురంలో వైసీపీ కోటి సంతకాల సేకరణ



**పెందుర్తి (మనసులోమాట) నవబరు 01:** ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో భాగంగా పెందుర్తి మండలం యస్.ఆర్.పురం గ్రామంలో వైసీపీ నాయకుల కోటి సంతకాల కార్యక్రమం శనివారం జరిగింది. పెందుర్తి ఎంపీపీ మధుపాడ నాగమణి ఆద్వర్యంలో మండల పంచాయతీ రాజ్ అధ్యక్షులు మధుపాద అంజి అధ్యక్షతన ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదీప్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు జరుగుతున్న కోటి సంతకాల సేకరణ అది కేవలం ఒక సంతకం కాదు, కోటి గుండెల నిరసన అని పేర్కొన్నారు. కావున ప్రతి ఒక్కరు మీ సంతకం రూపంలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని ప్రైవేటీకరణ అడ్డుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూతనంగా నియమితులైన మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల పద్మనాభంను అదీప్ రాజ్ శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకుల్లు బొడ్డు ప్రకాష్, కలిగి రాము, అక్కిరెడ్డి మహాలక్ష్మి నాయుడు, గొంతిన త్రిమూర్తులు, మధుపద రామారావు, టెర్రీ చిన్న గంగయ్య, అక్కిరెడ్డి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు

# వాడ్రాపల్లి శిరిడి సాయిబాబాకు మకర తోరణం విరాళం

**విరాళం అందజేసిన అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం**
**వైఎస్ఆర్సిపి పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్**



**మునగపాక, నవంబర్ 1, మనసులో మాట** :మండలంలో గల వాడ్రాపల్లి పెద్ద రామాలయం లో వెలిసిన శిరిడి సాయిబాబా కి మకరాతోర్ణం విరాళం ఇచ్చిన దాత మునగపాక గ్రామానికి చెందిన అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ వైసిపిఇన్చార్జ్ బొడ్డేడ ప్రసాద్ విరాళం అందజేశారు. అలాగే ఈ మకరతోర్ణం అయన చేతులు మీద ప్రారంభించడంజరిగింది. ఈ కార్యక్రమం పెత్తకంశెట్టి రామాజోగినాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమనికి విచ్చేసిన గ్రామ పెద్దలు మహిళా భక్తులు కి మరియు విచ్చైసిన భక్తులు అందరికి మా యొక్క ధన్యవాదములు తెలిపారు.

# పోలీసు కేసులు,నిర్బంధాలుకు భయపడవద్దు



**ఎన్.రాయవరం, నవంబర్ 1(మనసులో మాట):**మత్స్యకారులు పోరాటానికి అండగా నిలిచినందున పోలీసులు పెట్టున్న కేసులు, గృహానిర్భందాలు కు ఎంత వరుకు భయపడవద్దని, సిపిఎం పార్టీ అండగా ఉంటుందని సిపి ఎం రాష్ట్రకార్యదర్శి వి. శ్రీనివాసరావు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎం. అప్పల రాజు, వారికుటుంబ సభ్యులుకు భరోసా ఇచ్చారు.బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు కు వ్యతిరేకంగా పోరాడుతున్న మత్స్యకారులకు అండగా ఉంటున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు కు రాజయ్య పేట వెళ్ళకుండా పోలీసులు పలు మార్లు నోటీసులు ఇచ్చి, పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడం,వారాలు తరబడి గృహ నిర్బంధం లో ఉంచడం తెలిసిందే. ఈ విషయం పై శనివారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు,సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాధం ఎస్ . రాయవరం మండలం, ధర్మవరం అగ్రహారం గ్రామంలోని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు ఇంటిని సందర్శించి అప్పలరాజు కు, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.పోలీసులు కేసులు, నిర్బంధం పై మీరు అధైర్య పడకండి మీకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జీ.కోటేశ్వరరావు, అప్పలరాజు తల్లి లచ్చుమ్మ,భార్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 17 నుండి 30 వరకు కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ప్రత్యేక డ్రైవ్



**విజయనగరం, (మనసులో మమాట)నవంబర్ 01:** కుష్టు వ్యాధి పూర్తిగా నయం చేయగల వ్యాధి అని, కుష్టు వ్యాధి సోకిన వారిని సమాజం చిన్న చూపు చూస్తుందన్న అపోహను విడనాడితే సమాజం నుండి కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని కలెక్టర్ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా కుష్టు వ్యాధి నిర్మూలన సమన్వయ కమిటీ చైర్మన్ ఎస్. రాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 17 నుండి 30 వరకు జిల్లాలో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడుతుందని, కుష్టు' వ్యాధి పట్ల ప్రజల్లో ఉన్న అపోహలు, భయాలు, సామాజిక మచ్చ వల్ల కొంతమంది ముందుకు రావడం లేదని తెలిపారు. అటువంటి అపోహలను విడనాడి ఎవరైనా చర్మంపై తెల్లటి మచ్చలు, ఎర్రటి వాపు, గడ్డలు లేదా సున్నితత్వం కోల్పోవడం వంటి లక్షణాలు గమనించినట్లయితే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా ఇంటింటికీ సర్వే నిర్వహించి అనుమానితులను గుర్తించి చికిత్స అందించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 1790 బృందాలతో ప్రతి ఇంటిలో వయస్సుతో సంబంధం లేకుండా ఉన్న వారందరినీ పరిశీలించి, అనుమానిత లక్షణాలు గమనిస్తే వెంటనే వైద్య బృందాలకు తెలియజేయాలని ఆదేశించారు.మండల అభివృద్ధి అధికారుల ద్వారా సచివాలయ సిబ్బందితో కలిసి గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం చేయాలని జిల్లా పరిషత్ సీఈఓ ను ఆదేశించారు.ఆసుపత్రులకు వచ్చే రోగులలో కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించి వెంటనే డిస్ట్రిక్ట్ లెపర్సీ అధికారి కి సమాచారం అందించాలని వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. అన్ని వసతి గృహాలు, పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డీఈవోను ఆదేశించారు. స్వయం సహాయక బృందాలకు అవగాహన కల్పించి, బాధితులు సమాజంలో తిరిగి కలిసేలా సహకారం అందించాలని సూచించారు. అంగన్వాడీ వర్కర్లు, సూపర్వైజర్లు, సిడిపివోలు కుష్టు వ్యాధి గుర్తింపు కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని ఆదేశించారు.ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రతి వ్యక్తిని పరిశీలించి, అనుమానిత కేసులను సంబంధిత మెడికల్ ఆఫీసర్ కు తెలియజేయాలని సూచించారు.కుష్టు వ్యాధిని సమూలంగా నిర్మూలించడానికి ప్రజలు, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, విద్యా సంస్థలు, మహిళా సంఘాలు అందరూ కలసి పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో సమన్వయ కమిటీ సభ్యులు డిఎంహెచ్ఓ డా. కె. జీవన రాణి, జిల్లా లెపర్సీ, ఎయిడ్స్ ,టిబి అధికారి డా. కే. రాణి, జిల్లా పరిషత్ సీఈఓ బి.వి. సత్యనారాయణ, డిపిఆర్ఓ గోవిందరాజులు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి విమల రాణి, మెప్మా పీడీ చిట్టిబాబు, డిపిఎం డా. సూర్యనారాయణ, డిస్ట్రిక్ట్ ఎపిడిమాలజిస్ట్ డా. సత్యనారాయణ, డిఎన్ఎమ్ఓ డా. అర్చన, డిస్ట్రిక్ట్ ఆశ కోఆర్డినేటర్ బీ. మహాలక్ష్మి, విద్యాశాఖ ఏడి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా గవరపాలెం లో ముత్తైదువుల వాయినాల పంపిణి కార్యక్రమం



**అనకాపల్లి, నవంబర్ 1 (మనసులో మాట):**అనకాపల్లి గవరపాలెం లో శ్రీ వినాయక గౌరీ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రసిద్ధి చెందిన శ్రీ పీలా వారి గౌరీపరమేశ్వరుల మహోత్సవం ఘనంగా నిర్వహించడానికి సన్నహాలు జరుగుతున్నాయి. దీనిలోభాగంగా ఆలయం వద్ద కార్తీక మాస ఏకాదశి పర్వదినాన ముత్తైదువులకు వాయినాలను (పసుపు, కుంకుమ, గాజులు, జాకెట్ ముక్క) కొణతాల రజిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవాధ్యక్షులు కొణతాల రఘునాథ్, శాశ్వత చైర్మన్ భీమరశెట్టి వరాహ నూకరాజు,అధ్యక్ష కార్యదర్శులు బీమరశెట్టి మహాలక్ష్మి నాయుడు, బుద్ధ శివ, కోశాధికారిలు బీమరిశెట్టి లక్ష్మీ నారాయణ, కొణతాల కృష్ణ, ఉపాధ్యక్షులు పీలా నాయుడు, సహాయ కార్యదర్శి బుద్ధ శ్రీను,సభ్యులు బుద్ధ శ్రీనివాసరావు, భీమరశెట్టి శ్రీనివాసరావు, బుద్ధ బలరాం నాయుడు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను
## జేసీబీ సాయంతో తొలగించే పనులను ప్రారంభించిన మండల నాయకులు



**నాతవరం, నవంబర్ 1(మనుసులో మాట):**నాతవరం మండలం డి.యర్రవరం గ్రామం నుండి జిల్లేడిపూడి వెళ్లే మార్గంలో రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను జేసీబీ సాయంతో తొలగించే పనులను ప్రారంభించిన తాండవ ప్రాజెక్టు చైర్మన్ కరక సత్యనారాయణ, మండల పార్టీ ప్రెసిడెంట్ నందిపల్లి వెంకటరమణ .ఈ కార్యక్రమంలో వారితో పాటు డి.యర్రవరం సర్పంచ్, నాతవరం మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు ఇనపసప్పల సత్యవతి , ఉప సర్పంచ్ లాలం రామునాయుడు , జిల్లేడిపూడి సర్పంచ్ లాలం రమణ , జిల్లేడిపూడి పార్టీ ప్రెసిడెంట్ కోరుప్రోలు వెంకటేష్ , కోరుప్రోలు నూకరాజు , లాలం నానిబాబు , డి.యర్రవరం పార్టీ ప్రెసిడెంట్ సబ్బవరపు స్వామినాయుడు , జనరల్ సెక్రటరీ సబ్బవరపు అప్పలనాయుడు , శెట్టి భూషయ్య పాల్గొన్నారు.

## సుమారు 1200 మత్స్యకార కుటుంబాలకు
## భరోసా కిట్లు అందజేసిన గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు



**గాజువాక (మనసులోమాట)నవంబర్ 1:**జాతీయ విపత్తుల నుంచి ప్రజలను కాపాడటంలో అలుపెరుగని పాత్ర పోషించిన వ్యక్తిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక నియోజకవర్గ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక మండల రెవెన్యూ కార్యాలయం వద్ద మత్స్యకారుల భరోసా కిట్లు పంపిణీ మరియు తుఫాను బాధితుల పునరావాస బాధితులకు రేషన్ పంపిణీ నీ లాంఛనంగా ప్రారంభించారు. మత్స్యకార భరోసా పంపిణీ కార్యక్రమంలో దిబ్బపాలెం మరియు గంగవరం లో చేపల వేట వల్ల నష్టపోయిన బాధిత కుటుంబాలకు పరిహారం అందజేయడం జరిగింది. రాష్ట్ర ప్రజల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో గాజువాక మండల రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, గాజువాక పౌరసరఫరాల అధికారి రవి, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్, జిల్లా లీగల్ సెల్ నాయకులు వెన్నెల ఈశ్వరరావు, నియోజకవర్గ నాయకులు అక్కిన లక్ష్మణరావు, బైపిల్లి గాంధీ, గోమాడ వాసు,బలగా బాలు నాయుడు, పోతిన వెంకటేశ్వరరావు, వియ్యపు నరేష్, ఆఫీజ్,, దాట్ల శ్రీనివాసరాజు, దువ్వి శ్రీను, లక్కోజు దేవి,యజ్ఞప్రియ, వనజ, కత్తి తిలక్, రోయ విశ్వనాథం, శ్రీనివాస్ రెడ్డి, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# తుఫాను బాధితులని అన్ని విధాలుగా ఆదుకుంటాం



**మునగపాక, నవంబర్ 1, మనసులో మాట:**తుఫానులో ఇబ్బందులకు గురవుతున్న ప్రతి ఒక్కరిని ప్రభుత్వం తరపున పూర్తిస్థాయిలో ఆదుకుంటామని ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ప్రజలకు భరోసా కల్పించారు.మునగపాక మండలం శెట్టిబలిజి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, అదే విధంగా నియోజకవర్గంలో మొంథా తుఫాన్ లో నష్టపోయిన ప్రతి ఒక్క బాధితుల్ని ఆదుకుంటామని, ఎవరు నిరాశ చెందకుండా ఉండాలని తెలిపారు.అనంతరం ఎస్సి కాలనీలో శారదానదికి గండి పడి నీట మునగడంతో ఎమ్మెల్యే చొరవ తీసుకుని తక్షణమే పారిశుద్ధ్య పనులు మెరుగుకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షుడు టెక్కలి పరశురాం, ఎలమంచిలి నియోజవర్గం టిడిపి నేత దొడ్డి శ్రీనివాసరావు, రాష్ట్ర మాది కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం, మునగపాక పీఏసీఎస్ అధ్యక్షులు వెల్లూరు నూక నరసింహారావు, అనకాపల్లి సాగునీటి కాలువ అధ్యక్షులు ఆడారి ఆనంద సన్యాసినాయుడు, ఆడారి జనార్దన్ రావు, ఎంపీడీవో ఉషారాణి, ఆడారి గణేష్, స్థానిక నేతలు పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## రోగాల బారిన పడకుండా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రత



**(మనసులో మమాట)నవంబర్ 01:** బాధ్యత అవసరం.పాటించవలసిన జాగ్రత్తలు. మెంథా తుఫాన్ ముగిసిన తర్వాత తీవ్ర తుఫాను ప్రభావం వలన కొన్ని రకాల వ్యాధులు ప్రబలే అవకాశలు ఉన్నాయి.

నీటి కాలుష్యం నీళ్ల విరోచనాలు, జిగట విరోచనాలు, అమేబియాసిస్ డయేరియా, టైఫాయిడ్ జ్వరము, పచ్చకామెర్లు వంటివి వచ్చే అవకాశలు ఎక్కువగా ఉన్నాయి. ప్రజలు తప్పనిసరిగా నీటిని మరిగించి అనగా బాయిలింగ్ పాయింట్ వరకు (100 డిగ్రీ సెల్సియస్ వరకు) 15 నిమిషాలు మరిగించి కాచి చల్లార్చి వడగట్టి నీటిని మాత్రమే త్రాగాలి. దీని ద్వారా బ్యాక్టీరియా, వైరస్, మరియు స్పోర్స్ తొలగింపబడతాయి దీని ద్వారా అనేక జబ్బులు రాకుండా నివారించవచ్చు. ఆహారం తయారు చేసి వేడిగా ఉన్నప్పుడే తీసుకోవాలి చల్లారిన పదార్థాలు, ఒకరోజు తయారు చేయబడిన ఆహారం మరుసటి రోజు తినకూడదు.

నిల్వ ఆహారము, జంతు సంబంధిత ఆహారము,( ఎండబెట్టిన జంతు మాంసం) తినకూడదు. 60 సంవత్సరములు పైబడిన వారు తప్పనిసరిగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి వేడి ఆహారం తీసుకుంటూ , సరిపడే వేడి నీటిని దాహం వేయక పోయినా త్రాగుతుండాలి రక్త పోటు మరియు మధుమేహం ఉన్నవారు క్రమం తప్పకుండా మందులు వేసుకోవాలి. వారికి ఎముకలు పెళ్ళసు గా ఉంటాయి కనుక జామకాయలు మునగాకు వంటి ఆకుకూరలు తరచుగా తీసుకోవాలి. గర్భిణీలు తీసుకోవల్సిన జాగ్రత్తలు ప్రసవం జరగబోయే రోజు (ఇ.డి.డి) కి ముందు వారం రోజులు ముందుగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చేరాలి.

తద్వారా ప్రసవ సమయంలో జరగబోయే ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చు గర్భిణీలకు వారికి తోడు ఉండే వారికి భోజన సదుపాయం కల్పించబడింది. గర్భిణీలు ప్రమాదం జరగకుండా జాగ్రత్తగా నడవాలి. హైరిస్కు గర్భిణీలు ప్రతినిత్యం జాగ్రత్తగా ఉండాలి. ఎప్పటికప్పుడు ఆరోగ్య తనిఖీలు చేయించుకుంటూ మందులు వాడుకుంటూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవానికి వెళ్ళాలి. తద్వారా తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారు. నాటు మందులు, మంత్ర సానులను నాటు వైద్యులు ను కానీ సంప్రదించరాదు.

చిన్నపిల్లలను తీసుకోవల్సిన జాగ్రత్తలు పాలు త్రాగే పిల్లలకు ఆరు నెలల ఆరు నెలల వరకు తల్లిపాలే ఇవ్వాలి. చలికాలంలో వారిని వెచ్చగా ఉంచాలి ఫ్యాన్ కింద గాని ఏసీలో గాని ఉంచరాదు.

ముఖం కప్పకుండా శరీరాన్ని బట్టలతో కప్పి ఉంచాలి. దోమలు వంటివి కుట్ట కుండా చూడాలి. ఉయ్యాల కింద కుంపటి పెట్టరాదు. కొద్ది దూరంలో పెట్టి గది ఉష్ణోగ్రతలు చల్లబడకుండా చూడాలి.ఆరు నెలలు దాటిన పిల్లలకు బాగా ఉడికించిన ఆహారాన్ని చల్లార్చి పెట్టాలి. శ్వాస తీసుకోవడంలో ఎటువంటి ఇబ్బంది ఉన్న వైద్యులను సంప్రదించాలి.గాలి ద్వారా వ్యాపించే వ్యాధులు (ఎయిర్ బోన్ డిసీజెస్) అయిన జలుబు, దగ్గు, ఫ్లూ జ్వరము వంటివి రాకుండా జాగ్రత్తగా ఉండాలి. మలేరియా, డెంగ్యూ వంటి కీటక జనిత వ్యాధులు రాకుండా ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూడాలి .కొబ్బరి బొండాలు, టైర్లు, ప్లాస్టిక్ డబ్బాలు ,డ్రమ్ములు రుబ్బురోలు వంటి వాటిలో నీటి నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి. ప్రతి శుక్రవారం ఇంటిలోని అన్ని నీటి పాత్రలను ఖాళీ చేసి ,ఆరబోసి మళ్ళీ నీటిని నింపుకోవాలి .ఫ్రైడే ఫ్రైడే పాటించాలి.

## శ్రీ త్రిమూర్తుల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం



**మునగపాక, నవంబర్ 1, మనసులో మాట:** మండల కేంద్రం మునగపాక లోని వడ్డెర కుల సంఘం వారిచే శనివారం ఏకాదశి సందర్భంగా ఉదయం 11 51 నిమిషాలకు శ్రీ త్రిమూర్తుల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. త్రిమూర్తుల విగ్రహాల ఆవిష్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదే ప్రాంగణంలో ఆదివారం 12 గంటలకు బాధిస్థాయిలో అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని కే రామ్మోహన్రావు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో తెలుగుదేశం నేతలు దాడి ముసలి నాయుడు, మొల్లేటి సత్యనారాయణ, పాల సంఘం అధ్యక్షులు మల్ల సంజీవరావు, మాజీ ఎంపీపీ మొల్లేటి సరళ, సూరిశెట్టి శ్రీనివాస్ సూరిశెట్టి శ్రీనివాస్ వడ్డెర కుల సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో
## భాగంగా డౌనూరులో తుప్పలు తొలగింపు



**కొయ్యూరు, నవంబర్ 1 (మనసులో మాట):** తుఫాన్ అనంతరం అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం డౌనూరు పంచాయితీలో పంచాయితీ కార్యదర్శి రేష్మ స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేయించడం జరిగింది.ఇందులో భాగంగా డౌనూరు,గుమ్మవాని పాలెం,పాత డౌనూరు,సుద్దల పాలెం గ్రామాల్లో జెసిబి తో రోడ్డుకు ఇరువైపులా ఉన్న తుప్పలను తొలగించి శానిటేషన్ చేయించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు వ్యాధుల బారి నుండి బయట పడతారని, గ్రామాల్లో ఉన్న ప్రజలు ఎవరికి వారు మీ ఇంటి చుట్టూ ఉండే పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని

# ప్రమాదకరంగా మారిన చీడిపుట్టు వంతెన

భయంతో ప్రయాణాలు సాగిస్తున్న ప్రజలు



**హుకుంపేట: నవంబర్ 1 (మనసులో మాట ):**హుకుంపేట మండలం చీడిపుట్టు వంతెన ప్రస్తుతం ప్రమాద స్థితికి చేరుకుంది. మొంథా తుఫాన్ ప్రభావం తగ్గినా, వర్షపు నీరు ఇంకా తగ్గకపోవడంతో ప్రజలు ప్రాణాలను పణంగా పెట్టుకొని రాకపోకలు కొనసాగిస్తున్నారు. శనివారం సంతకు వెళ్లే వారు కూడా భయాందోళనతో వంతెన దాటుతున్నారు. కొందరు భయంతో ఆగిపోతే, మరికొందరు సమూహంగా దాటి వెళ్లే పరిస్థితి నెలకొంది. సుమారు 60 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ వంతెన పాతబడి, రంధ్రాలు ఏర్పడి, తుఫాన్ ప్రభావంతో సగం భాగం కూలిపోయే స్థితిలోకి చేరింది. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఎవరూ స్పందించకపోవడంతో వంతెన ప్రమాదానికి నిలయంగా మారిపోయింది. వంతెనలో ఏర్పడిన రంధ్రాలను పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఎర్ర గుడ్డలతో గుర్తించి ఉంచారు. ఈ వంతెన మార్గం ద్వారా భరమసి, గడికించుమండ, అడ్డుమండ పంచాయతీలు మరియు పాడేరు మండలం మోదపుట్టు, చెక్‌పోస్టు వైపు ప్రయాణాలు సాగుతుంటాయి. ఎన్ని సంవత్సరాలు గడిచినా వంతెన పునర్నిర్మాణ పనులు చేపట్టలేని దుస్థితి ఏర్పడిందని స్థానికులు వాపోతున్నారు. “నిధులు మంజూరు చేసి కొత్త వంతెన నిర్మాణం ప్రారంభించాలి” అని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రజల వేదనను వ్యక్తం చేస్తూ సిపిఎం మండల నాయకుడు కె. అప్పారావు, “చీడిపుట్టు వంతెన కూలిపోయే ప్రమాదం ఉన్నా అధికారులు స్పందించడం లేదు. వంతెన నిర్మిస్తే అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు సురక్షితంగా మండల కేంద్రానికి రాకపోకలు సాగించవచ్చు” అని అన్నారు. ప్రజలు ఇప్పుడు భయంతోనే ప్రయాణాలు సాగిస్తున్నారని, చిన్న తప్పిదం కూడా ప్రాణాపాయం కలిగించే స్థితి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు కూడా “ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన వంతెన నిర్మాణం చేపట్టాలి” అని విజ్ఞప్తి చేస్తున్నారు.



# లండులు పాఠశాల టీచర్ గైహాజరు చర్యలేవి



అల్లూరి సీతారామరాజు జిల్లా **నవంబర్ 1 (మనసులో మాట ):** పెదబయలు మండలం గిన్నెలకోట పంచాయితీ లండులు గ్రామం లో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు సందర్శించంచగా.. మా ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులు సుమారుగా 30 మంది ఉన్నప్పటికీ, ఈ పాఠశాలలో గత నెల 13 వ తేదీన టీచర్ వచ్చి కనిపించి అప్పటి నుంచి ఇప్పటివరకు రాలేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. మా పిల్లల భవిష్యత్ తో ఆడుకోవడం సరికాదన్నారు, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ..? పాఠశాలలు తెరుచుకుని ఇప్పటికి మారుమూల లండులు గ్రామానికి టీచర్ రాకపోవడానికి మరియు పిల్లలకు చదువు చెప్పకపోవడం వెనుక ఎవరు కొమ్ముఖస్తున్నారు, మరి ఇంత దారుణం జరుగుతున్నా, కనీసం మండల విద్యాశాఖ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు. అలాగే లండులు, ఇనుపతీగలు మాత్రమే కాకుండా ఇంజరి పంచాయతీ గిన్నెగరువు, మరికొన్ని పాఠశాలకు కూడా టీచర్స్ వెళ్లడం లేదు.? మా దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయని తెలియజేసారు.? మా గిరిజన ప్రాంతంలో కొత్తగా వచ్చిన టీచర్లు కొందరు ఏజెన్సీ ప్రాంతాల్లో విధులు నిర్వర్తించడానికి ఇబ్బందిగా ఉందని నెలలు తరబడి సెలవులు పెట్టడం వలన విద్యార్థులు విద్యకు పూర్తిగా దూరం అవుతున్నారన్నారు. డ్యూటీ చేయలేని పక్షంలో వారు సంబంధిత అధికారులకు తెలిపి ట్రాన్స్ఫర్ పెట్టుకుని మారిపోవాలన్నారు, ఈ పరిస్థితిని ఎట్టిపరిస్థితులలో గిరిజన విద్యార్థి సంఘం సహించబోమని హితావుబలికారు, గైహజరు అవుతున్న టీచర్లు పై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.. అంతేకాకుండా మారుమూల గ్రామాల్లో అధికారులు ఎప్పటికప్పుడు సందర్శించి, మంచి నాణ్యమైన విద్యను అందించడానికి చొరవ తీసుకోవాలన్నారు ? లేనిపక్షం లో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు పెద్ద ఎత్తున నిరసన తెలియజేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు బూడిదే మాధవరావు, మణుగూరు బాబూజీ, పోయిభ రాంబాబు, జర్సింగి రాజుబాబు, పోయిభ మూర్తి, మరియు లండులు, గిన్నెగరువు గ్రామస్తులు బూడిదే చంటిబాబు, శైలజ, శ్రీనివాస్, కె. నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మెన్ పీలా గోవింద ను మర్యాదపూర్వకంగా కలిసిన నూకాంబిక దేవస్థాన పాలకమండలి సభ్యులు

**అనకాపల్లి, నవంబర్ 1(మనసులో మాట):**ఉత్తరాంధ్ర లో ప్రసిద్ధి చెందిన అనకాపల్లి గవరపాలెం శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థాన ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ పీలా నాగ శ్రీను, పాలకమండలి సభ్యులు రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డవలెప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్, మాజీ ఎమ్మెల్యే, అనకాపల్లి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ ను మర్రాదపూర్వకంగా కలిసారు. అనకాపల్లి పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో శనివారం మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ను కలిసి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం చైర్మన్ పీలా నాగ శ్రీను, డైరెక్టర్ల లను మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్కరించారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేసిన కూటమి నాయకులు



**మునగపాక, నవంబర్ 1, మనసులో మాట:**మునగపాక మండలం నాగులపల్లి గ్రామంలో పార్లమెంట్ సభ్యులు శ్రీ సీఎం రమేష్ ,శాసనసభ సభ్యులు శ్రీ సుందరపు విజయ్ కుమార్ ఆదేశాలతో మొంథ తుఫాన్ బాధితులకు నిత్యవసర సరుకులు అందజేశారు. బిజెపి మండల అధ్యక్షులు మల్ల కాళేశ్వరరావు మాట్లాడుతూ నాడు హుద్ హుద్ ,నేడు మొంథ , ఏదైనా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఆపద్భాంధవుడుగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఎనలేని భరోసా కల్పిస్తున్నారని మరియు మన నాయకుడు ఎలమంచిలి శాసనసభ సభ్యులు శ్రీ సుందరపు విజయ్ కుమార్ తుఫాన్ టైంలో ప్రాణనష్టం ఆస్తి నష్టం జరగకుండా ప్రజలను అధికారులను అప్రమత్తం చేయడంలో ఆయనకు ఆయనే సాటి అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో మహేష్ , వీఆర్ఏ చంద్రకళ , గ్రామ ఉపసర్పంచ్ గోసాల గోవింద్ , మండల టిడిపి నాయకులు పేతకంశెట్టి రాజునాయుడు , పొలమర శెట్టి నాగేశ్వరరావు (నాగు) , జనసేన నాయకులు కర్రీ వాసు, పెంటకోట శివ తదితరులు పాల్గొన్నారు.

## మొంతా తుఫాను బాధితులకు ప్రభుత్వ ఉచిత రేషన్ పంపిణీ

**ఎలమంచిలి నవంబర్ 1 (మనసులో మాట):**మండలంలోని సోమలింగపాలెం గ్రామంలో మొంతా తుఫాను లో ఈదురు గాలులు వేయడం వలన వారి గృహాలపై భారీ వృక్షాలు పడి వారి ఇల్లులు నేలమట్టమయ్యాయి. అప్పటినుండి వారు ప్రభుత్వం చూపించిన పునరావాస కేంద్రాల్లో నివసిస్తున్నారు. పునరావాస కేంద్రాల్లో నివసిస్తున్న మొంతా తుఫాన్ బాధితులకు ఉచిత రేషన్ ప్యాకేజీ పంపిణీ కార్యక్రమం ద్వారా బియ్యం, నూనె, పప్పు, పంచదార ఇతర సామాగ్రిలు శ్రీ సీతారామ యువజన సంఘం ద్వారా నడపబడుచున్న రేషన్ డిపో నుండి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎల్లపు గోపి, జన సైనికురాలు కర్రీ ఝాన్సీ, ఇతర కార్యకర్తలు ఎల్లపు శ్రీను, నూక సూరి, సూరి, చలపతిరావు, సోమనాయుడు, రేషన్ డిపో ఆపరేటర్లు నాగేంద్ర, సోము నాయుడు, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ వార్డు సచివాలయం అధికారులు, బాల, రాజు, గౌరీ శంకర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## మహానటి సావిత్రి సాంస్కృతిక కళ్యాణ వేదిక ప్రారంభం

**పాయకరావుపేట నవంబర్ 1 మనసులో మాట:**పాయకరావుపేట మండలం నామవరం గ్రామంలో శనివారం మహానటి సావిత్రి సాంస్కృతిక కళ్యాణ వేదిక ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జనసేన పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ గెద్దం బుజ్జి ముఖ్య అతిథిగా విచ్చేశారు. గెద్దం బుజ్జి మాతృమూర్తి గెద్దం అచ్యుతాంబ చేతుల మీదుగా ఈ కళ్యాణ వేదిక ప్రారంభోత్సవం జరిగింది. అనంతరం ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గెద్దం వెంకటేశ్వర గాంధీ,గెద్దం బుజ్జి కుటుంబ సభ్యులు,పల్లి దుర్గారావు,లోవా కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంతన్ తుఫాన్ సమయంలో గర్భిణుల ప్రాణ రక్షణ

**పెదబయలు ( మనసులో మాట) నవంబర్ 1,** :మంతన్ తుఫాన్ ప్రభావంతో రవాణా వ్యవస్థ పూర్తిగా నిలిచిపోయిన పెదబయలు మండలంలోని అంతర్గత గ్రామాల నుంచి గర్భిణులను పడేరు లకు తరలించి సురక్షిత ప్రసవాలు జరిగేలా చేసిన సిబ్బంది సేవలను రాష్ట్ర ప్రభుత్వం అభినందించింది. కోర్జంగి గ్రామానికి చెందిన బచ్చెలి మహాలక్ష్మి గారిని 29-10-2025 న పడేరు కు తరలించి, 30-10-2025 న అమ్మాయి బిడ్డకు జన్మనిచ్చేలా చేసిన సకాల చర్యలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. తల్లి శిశువు క్షేమంగా ఉన్నారు. అదేవిధంగా కన్నెలకట్టు, కోడంబంద, బంగారుపుట్టు వంటి కొండ/అడవి ప్రాంతాల నుండి మొత్తం 4 గర్భిణులను సిబ్బంది సమన్వయంతో సురక్షితంగా లకు తరలించి సజావుగా ప్రసవాలు జరగేలా చేశారు. ఈ సేవ కార్యక్రమంలో కీలక పాత్ర వహించినవారు ప్రాజెక్ట్ డైరెక్టర్: శ్రీమతి ఝాన్సి రామ్ పడల్ పెదబయలు: జె. శ్రావంతిసూపర్వైజర్లు: కె. సింహాచలం, ఎం. సింహాచలం, పి. మంగమ్మ తుఫాన్ సమయంలో అత్యవసర పరిస్థితుల్లో చూపిన అప్రమత్తత, సమర్థవంతమైన సమన్వయ చర్యలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి నేటి రోజున క్యాంప్ ఆఫీసులో గౌరవ ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా సన్మానం జరిగింది. ఈ సేవలు పెదబయలు ప్రాజెక్టు అత్యవసర స్పందనకు ఒక ప్రేరణాత్మక ఉదాహరణగా నిలిచాయి




# మత్స్యకారులకు నిత్యవసర సరుకులు పంపిణీ



**పాయకరావుపేట నవంబర్ 1 మనసులో మాట:**పాయకరావుపేట మండలం వెంకటనగరం గ్రామం లో మొంథా తుఫాన్ ప్రభావంతో మత్స్యకారులు ఇంటికే పరిమితం అవడంతో రాష్ట్ర ప్రభుత్వం అందించిన 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులను శనివారం టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు,గ్రామ సర్పంచ్ వంకా రమణ చేతుల మీదగా మత్స్యకార కుటుంబాలకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మత్స్యకారులకు ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చిక్కాల శ్రీనివాసరావు,వంకా శివ కుమార్,వంకా హరి,పారా గాలి బాబు తదితరులు పాల్గొన్నారు

## పేద ప్రజల కలలో ఆనందం చూడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు



**మునగపాక, నవంబర్ 1, మనసులో మాట:**మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఉదయం 5 గంటలు నుండే పెన్షన్ పంపిణీ కార్యక్రమం పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిమ్మరాజుపేటలో పెన్షన్ పంపిణీ చేసిన రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద ప్రజల కళ్ళల్లో ఆనందం చూడడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ప్రజలకు విశేషమైన సేవలు అందిస్తుందని ఆయన అన్నారు. వాడ్రాపల్లి గ్రామంలో జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజుల పెన్షన్పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు. మునగపాక లో దేశ నాయకులు, పెంటకోట శ్రీరామ్మూర్తి పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అలాగే మూలపేట గ్రామంలో ఆడారి జనార్దన్ రావు, మునగపాక లో జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం, జనసేన నేత బొడ్డేడప్పలనాయుడు, సూరిశెట్టి అప్పలనాయుడు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పెన్షన్ పంపిణీ కార్యక్రమం పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజెసిన కూటమి నాయకులు

**మునగపాక, నవంబర్ 1, మనసులో మాట:**మునగపాక మండలం నాగులపల్లి గ్రామంలో పార్లమెంట్ సభ్యులు శ్రీ సీఎం రమేష్ ,శాసనసభ సభ్యులు శ్రీ సుందరపు విజయ్ కుమార్ ఆదేశాలతో మొంథ తుఫాన్ బాధితులకు నిత్యవసర సరుకులు అందజేశారు. బిజెపి మండల అధ్యక్షులు మల్ల కాళేశ్వరరావు మాట్లాడుతూ నాడు హుద్ హుద్ ,నేడు మొంథ , ఏదైనా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఆపద్భాంధవుడుగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఎనలేని భరోసా కల్పిస్తున్నారని మరియు మన నాయకుడు ఎలమంచిలి శాసనసభ సభ్యులు శ్రీ సుందరపు విజయ్ కుమార్ తుఫాన్ టైంలో ప్రాణనష్టం ఆస్తి నష్టం జరగకుండా ప్రజలను అధికారులను అప్రమత్తం చేయడంలో ఆయనకు ఆయనే సాటి అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో మహేష్ , వీఆర్ఏ చంద్రకళ , గ్రామ ఉపసర్పంచ్ గోసాల గోవింద్ , మండల టిడిపి నాయకులు పేతకంశెట్టి రాజునాయుడు , పొలమర శెట్టి నాగేశ్వరరావు (నాగు) , జనసేన నాయకులు కర్రీ వాసు, పెంటకోట శివ తదితరులు పాల్గొన్నారు.



## తుమ్మపాలలో మొంథా తుపాను వల్ల నీటమునిగిన పంట పొలాలను



**మాడుగుల నవంబర్ 1 (మనసులో మాట):**తుఫాను వల్ల నీటి మునిగిన పొలాలను పరిశీలించిన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యులు కె లోకనాథం సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న గంటా శ్రీరాం తదితరులు శనివారం పరిశీలించారు అనంతరం వారు మాట్లాడారు, మొథా తుఫాన్ వల్ల జిల్లా లోని వేలాది ఎకరాలు పంట. హస్తి నష్టం వాటిలెందని తెలిపారు వారి అందరికీ శాస్త్రీ స్థాయిలో అంచనా కట్టి పరిహారం ఇవ్వాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. తుమ్మపాల గ్రామంలో వ్యవసాయ అధికారులు రెవిన్యూ అధికారులు ఇంత వరకు పంట పొలాలను పరిశీలన చేసి పంటలు నష్టాన్ని అంచనా వేయలదని అగ్రహం వ్యక్తం చేసారు రైతులకు వంద శాతం పంట నష్టం జరిగిందని అయినప్పటికీ అధికారులు పంట నష్టం నమోదు చేయకుండా తత్సరాం చేస్తున్నారని తెలిపారు, అనకాపల్లి జిల్లాలో ప్రధానంగా అనకాపల్లి మండలంలో వెంకిపాలెం, సీతానగరం, తగరంపూడి, ఊడేరు, దిబ్బపాలెం, మాటూరు, జగన్నాధపురం, మెట్టపాలెం, సుందరయ్యపేట, కుంచంగి, రొంగలి వానిపాలెం, పిసిని కాడ, అనకాపల్లి, శంకరం, గొలగాం తదితర గ్రామాల్లో ఉన్న సుమారు 4000 ఎకరాల్లో మొంథా తుఫాను కారణంగా వరి, చెఱకు, కూరగాయలు, సరుగుడు,ఇతర పంటలన్నీ నీటమునిగి చెరువులను తలపిస్తున్నాయని తెలిపారు సిపిఎం బృందం ఆయా ముంపు గ్రామంలో పర్యటించడం జరిగిందన్నారు తుమ్మపాల గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్ 316, 317లలో 300 ఎకరాల పంట పొలాలు నష్టపరిహారం ఇవ్వాలని వెంకుపాలెం నుండి కుంచంగి వెళ్ళే రహదారిని సిసి రోడ్డు ఎత్తుగా వేయడం వలన, నీరు పోవుటకు సరైన మార్గం లేక పోవడంతో వెంకుపాలెం, సీతానగరం, కుంచంగి, తగరంపూడి రెవెన్యూ పరిధిలోని సుమారు 1000 ఎకరాలు భూములు నీటమునగడం జరిగిందన్నారు వెంకుపాలెం నుండి సుందరయ్య పేట వెళ్ళే మార్గంలో ఉన్న వెదుళ్ళగెడ్డ వలన సుందరయ్యపేట,వెంకుపాలెం, కుంచంగి గ్రామాల్లో ఉన్న 500 ఎకరాల పంట భూములు ముంపుకుగురయ్యాయని తెలిపారు మార్టూరు, శంకరం, అనకాపల్లి, తుమ్మపాల, గొలగాం గ్రామాల పులికాలువ బొజ్జన్న కొండ నుంచి ఆవఖండం వైపు వెళ్ళే కాలువకి రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయాలు మంజూరు చేసి పూడిక. తీసినప్పటికీ సరైన పరిమాణంలో చేయకపోవడం వలన తూతుమంత్రంగా పనులు చేయడం వలన ఈ తుఫాన్ వలన వచ్చిన నీటి ప్రవాహాన్ని తట్టుకోలేక బొజ్జన్న కొండ వద్ద నీరు వుండిపోవడం వలన సుమారు 1500 ఎకరాల్లో ఉన్న పంటలు మునిగిపోయాయి. దిబ్బపాలెం నుండి పిసినికాడ వరకు శారదానది పరివాహక ప్రాంతంలో సుమారు 500 ఎకరాలకు పైగా పంటలు నీటమునిగిపోయాయని అన్నారుపంట. చేతికి అందివచ్చిన సమయంలో ఈ తుఫాన్ రావడంతో రైతులకు తీవ్ర నష్టం జరిగింది. ఒక ఎకరానికి 30 నుంచి 40 వేల వరకు అప్పులు తెచ్చి పెట్టు బడులు పెట్టారని తెలిపారు తీర వారి పంట పొట్ట దశ లోకి వచ్చినప్పుడు ఈ తుఫాను వలన మొత్తం పంటలు నాశమై పోయాయని రైతులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు నష్టపోయిన రైతులకు ఎకరానికి 50 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి. కోరారు జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉందని అధికారులు నిస పక్షపాతంగ క్షేత్రం స్థాయిలో పరిశీంచి వెంటనే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసారు ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎ రాజు నూకునాయుడు తో పాటు అదిసంఖ్యలో రైతులు పల్గోన్నవారు,

## ఆర్థిక పారదర్శకతకై ఈ-నారీలకు శిక్షణ



**దేవరాపల్లి,నవంబర్ 01(మనుసులో మాట):** మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో శనివారం ఈనారీలకు మన డబ్బుల మన లెక్కలు అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు జి. లావణ్య మాట్లాడుతూ.. స్వయం సహాయక సంఘాల సభ్యుల పొదుపులు, రుణాలు, బ్యాంకు లింక్ వివరాలు వంటి ఆర్థిక లావాదేవీలను సభ్యులు స్వయంగా తెలుసుకోవడానికి ఈ మొబైల్ యాప్ ఉపయోగపడుతుందని తెలిపారు. మండలంలోని పది గ్రామ సంఘాల నుంచి ఒక్కో చదువుకున్న సభ్యురాలిని ఈ-నారీగా గుర్తించి, ఆయా సంఘాల ఆర్థిక వివరాలను యాప్ ద్వారా సులభంగా అందించే విధానంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం ప్రభాకర్, సీసీలు, ఈ-నారీలు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మార్వో శంకర్రావు నీ మర్యాదపూర్వకముగా కలుసుకున్న డిపో డీలర్స్



**చింతపల్లి. నవంబర్.1 (మనసులోమాట):**అల్లూరి సీతారామరాజు జిల్లా టిడిపి మండల ప్రెసిడెంట్ కిలో పూర్ణచంద్రరావు బిసి సెల్ జిల్లా అధ్యక్షులు లక్కోజి నాగభూషణం పర్యవేక్షణలో చింతపల్లి మండల ఎమ్మార్వో శంకర్రావునిప్పుగుజ్జములతో మర్యాదపూర్వకముగా కలుసుకున్న డిపో డీలర్స్ అనతరం డీలర్స్ వారి సమస్యలు వినతి పత్రం రూపంలో ఎమ్మార్వో కి విన్నవించుకున్నారు చింతపల్లి మండల నూతన ఎమ్మార్వో శంకర్రావు ఆయన సానుకూలంగా స్పందించి మీ మస్యలు ప్రభుత్వ ఉన్నత శాఖ అధికారి దృష్టిలో ఉంచి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు నా వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు డి ఆర్ డిపో కార్మికులు హాజరయ్యారు.

### రేపు మునగపాకలో శ్రీ సాంబశివుని శూలాల మహోత్సవం



**మునగపాక, నవంబర్ 1, మనసులో మాట:**ఉత్తరాంధ్ర జిల్లాలకే ప్రసిద్ధి చెందిన శ్రీ సాంబశివుని సోలాల మహోత్సవం మునగపాక లో కార్తీకమాసం రెండో సోమవారం ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశామని ఉత్సవ కమిటీ చైర్మన్ బూడిద శ్రీనివాసరావు తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా భారీ స్థాయిలో ఏర్పాటు చేశామని, మునగపాక ప్రధాన కూడలలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని. శ్రీ సాంబశివుని సోలాలమోత్సవానికి అనకాపల్లి జిల్లా నుండి కాకుండా విశాఖ, విజయనగరం జిల్లాలు ఉండి కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసామని అన్నారు, శ్రీ సాంబశివుని ఊరేగింపు సందర్భంగా పల్లకిని ప్రత్యేకంగా తయారుచేసి పల్లకిపై స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సాంబశివుని ఊరేగింపు ముందు చిడతలు, తప్పిడుగుల్లు, సోము గరిడీలు, సేవలు, అమ్మవార్ల డాన్స్, ప్రత్యేక డాన్స్ కళాకారులతో కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సాంబశివుని సోలాలు ధరించి, బుగ్గలకు, నాలుకకు, ఒళ్లంతా సోలాలు ధరించిన సుబ్రహ్మణ్యస్వామి సోలాన్ని కూడా ప్రత్యేకంగా మా ఊరి రాజు ధరిస్తున్నారు. ఉత్సవములో ఎటువంటి అసౌకర్యం కలగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని స్థానిక ఎస్ఐ ప్రసాదరావు తెలిపారు.

### పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న చింతకాయల పద్మావతి



**నర్సీపట్నం నవంబర్ 1 (మనసులో మాట):**నర్సీపట్నం మున్సిపాలిటీ 26వ వార్డుకు చెందిన కౌన్సిలర్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి శనివారం తెల్లవారుజామున 6 గంటలకు ప్రారంభమైన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఇంటింటికీ స్వయంగా వెళ్లి అర్హులైన వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్ నగదు అందజేశారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రోత్సాహంతో నర్సీపట్నం పట్టణ అభివృద్ధి వేగంగా కొనసాగుతోందని పద్మావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నూకాంబిక అమ్మవారి ఆలయ చైర్మన్ కోరుప్రోలు శ్రీనివాస్ రావు, 28వ వార్డ్ కౌన్సిలర్ డబ్బీర్ శ్రీకాంత్, కార్యకర్తలు, మహిళా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర

| | | |
|---|---|---|
| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |

ఆదివారం 2 నవంబర్ 2025


# మొంథా సైక్లోన్ ఫైటర్స్‌కు ముఖ్యమంత్రి అభినందన

## చంద్రబాబు చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకున్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

**అనపర్తి (మనసులోమాట) నవంబరు 1:** అనపర్తి నియోజకవర్గంలో మొంథా తుఫానును సమర్థవంతంగా ఎదుర్కొని, ప్రాణ నష్టం జరగకుండా చూసిన అనపర్తిఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సేవలను గుర్తించి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మొంథా సైక్లోన్ ఫైటర్స్ ప్రశంస పత్రాన్ని అందజేశారు. అమరావతిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రంలో సమగ్రంగా ఎదుర్కొన్న ఫైటర్స్ ను గుర్తించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, అనపర్తి నియోజకవర్గంలో మొంథా తుఫానును ఎదుర్కొనడంలో తనతో పాటు అధికారులు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పూర్తిగా సహకరించారని తెలిపారు. అవార్డును అందుకోవటం తనకు ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.





## గణేష్ చూపు

# రూరల్ వైపు..!

- అధినేత అనుమతి కోసం నిరీక్షణ
- ఈ నేపథ్యంలోనే భరత్ ఇంటికి వెళ్ళినట్టు సమాచారం
- భరత్ తో విభేదాలేంటి.. ఆరా తీసిన జగన్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 1:** తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కేంద్రం రాజమహేంద్రవరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కలహాలు, నేతల మధ్య వర్గ విభేదాలపై ఆ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పూర్తి స్థాయిలో విచారణ చేయిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. అలాగే పార్టీ ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తున్నట్టు కనిపిస్తోంది. ఈ నెలలోనే పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని చెబుతున్నాయి వైసీపీ వర్గాలు. ఇందులో భాగంగానే 2024 ఎన్నికలలో ఎవరెవరు ఏయే పార్టీలకు మద్దతిచ్చారు?, రాజమహేంద్రవరం అర్బన్ లో మార్గాని భరత్ రామ్, రాజానగరంలో జక్కంపూడి రాజా ఓటమి వెనుక కారణాలపై అత్యంత గోప్యంగా సమాచారాన్ని సేకరిస్తున్నట్టు తెలిసింది. ఈ విషయం జగన్మోహన్ రెడ్డికి తెలియంది కాదు. కాకపోతే చర్యలు, నిర్ణయాలు తీసుకునే ముందు ఎవరికీ అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతో ఈ మేరకు 'కొందరు' సీనియర్లకు ఈ పని అప్పగించారని అంటున్నారు. ఎన్నికల అనంతరం.. రాజమహేంద్రవరం అర్బన్ లో మార్గాని భరత్ రామ్ ఓటమికి జక్కంపూడి సోదరులు ప్రయత్నించి..టీడీపీ అభ్యర్థి ఆదిరెడ్డి వాసుకు లోపాయకారిగా మద్దతిచ్చారని ప్రచారం జరుగుతోంది. ఇదే విషయాన్ని వైసీపీ హైకమాండ్ కు కొంతమంది ఫిర్యాదు చేశారు. కాకపోతే భరత్ కూడా వెన్నంటి ఉన్న కొందరు కీలక అనుచరులు ప్రతిపక్ష పార్టీ ప్రలోభాల కారణంగా భరత్ విజయానికి కృషి చేయలేదని కూడా జగన్ కు సమాచారం వెళ్ళింది. అదే మాదిరిగా రాజానగరం వైసీపీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఓటమికి భరత్, ఆయన వర్గం కృషి చేసినట్టు చెబుతున్నారు. ఆ నియోజకవర్గంలో జనసేన పార్టీ అభ్యర్థి బత్తుల బల రామకృష్ణ విజయానికి తెర వెనుక ప్రధాన కారణం వైసీపీయే అని చెబుతున్నారు. అంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలలో ఆధిపత్య పోరు నేపథ్యంలో అటు రాజమహేంద్రవరం, ఇటు రాజానగరం..కూటమి చేతిలో పెట్టారనేది పలువురి వాదన. నిజానికి ఎవరు మద్దతిచ్చినా ఇవ్వకున్నా..హవా కూటమి వైపు ఉందనేది జగమెరిగిన సత్యం. అదలా ఉంచితే.. ఎన్నికల అనంతరం మార్గాని, జక్కంపూడి శిబిరాల లో ఆరోపణలు, ప్రత్యారోపణలు ఎక్కువయ్యాయి. జక్కంపూడి, ఆదిరెడ్డి కుటుంబాల మధ్య ఉన్న అను బంధం రీత్యా ఒకరికొకరు సహాయ సహకారాలు చేసుకుంటారని అందరికీ తెలిసినదే. అందు వల్లే మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) సమయం సందర్భం వచ్చినప్పుడల్లా మార్గాని భరత్ ను టార్గెట్ చేసుకుని విమర్శనాస్త్రాలు, ఆరోపణలు సంధిస్తుంటారనేది లోకల్ టాక్. వీటిల్లో వాస్తవావస్తవాలు ఎంత వరకూ అనేది నాయకులకు తెలుసు కానీ..ప్రజలకు తెలియదు కదా. ఈ ఆరోపణలలో వాస్తవం లేదని భరత్ పదేపదే చెప్పినా..అప్పటికే పుణ్య కాలం కాస్తా గడిచిపోతుంది. ఈ లోగా మరొక ఆరోపణ. ఈ బురద కడుగుక్కునే సమయానికి మరో ఆరోపణ. కూటమి అధికారంలోకి వచ్చి పదిహేను పదహారు నెలలు కావస్తోంది..అధికారం వారి చేతుల్లోనే కదా ఉంది.. నిరూపించవచ్చు కదా అని భరత్, ఆయన వర్గీయులు కోరుతున్నా..ఇవేమీ పట్టించుకోకుండా ఒక దాని తరువాత ఒకటి ఆరోపణాస్త్రాలు భరత్ పై ఆదిరెడ్డి శిబిరం నుంచి వదులుతూ భరత్ ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారని, ఇదొక 'ఆదిరెడ్డి' రాజకీయ స్ట్రాటజీగా రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

ఇదిలా వుంటే.. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బల రామకృష్ణ మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజాపై తరచూ వాగ్బాణాలు సంధిస్తుంటారు. రాజా కూడా అంతే ధీటుగా తిప్పికొడతారు. కాకపోతే ఈ మధ్య జక్కంపూడి రాజా స్లో అయ్యారు. ఆయన కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల బిజీగా ఉన్నారని తెలిసింది. ఇప్పుడు రాజా సోదరుడు యూత్ ఐకాన్ జక్కంపూడి గణేష్.. రాజకీయాలలో కీలకంగా ఉంటున్నారు. వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వైసీపీలో కీలక నేతగా గుర్తింపు పొందడానికి ప్రయత్నిస్తున్నారు. కూటమి ప్రజా వ్యతిరేక విధానాలపై వైసీపీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు నిర్వహించే ఆందోళనా కార్యక్రమాలన్నీ చాలా వరకు రాజమండ్రి అర్బన్ లో గణేష్ ఆధ్వర్యంలోనే జరుగుతున్నాయి. మరో వైపు మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ నిర్వహిస్తున్నారు. ఈ రెండు వర్గాలూ వేర్వేరుగా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పార్టీ పరువు పోతోందని వైసీపీలోని కొందరు నేతలు, కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరొక విషయం ఏమిటంటే.. వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాల కృష్ణ జక్కంపూడి ఇంటి వద్ద నుంచి నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొనడం కూడా విమర్శలకు తావిస్తోంది.

వాస్తవానికి జక్కంపూడి రాజా రాజానగరం నియోజక వర్గంలో నిర్వహించే ఆందోళనా కార్యక్రమాలలో పాల్గొనాలని, అలాంటిది రాజమండ్రి అర్బన్ లో ఉన్న జక్కంపూడి రాజా ఇంటి నుంచి ప్రారంభిం చడం ఏమిటని భరత్ వర్గీయులు ప్రశ్నిస్తున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న మాజీ మంత్రి చెల్లుబోయిన వర్గ విభేదాలను పెంచి పోషిస్తుండటం వల్లే ఈ తలనొప్పి అనేది పలువురి అభిప్రాయం. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు చేసే ప్రతి కార్యక్ర మానికి జక్కంపూడి గణేష్ పెట్టుబడి పెడుతున్నారని, అందువల్లే చెల్లుబోయిన ఆ కార్యక్రమాలకు హాజరై మమ అనిపిస్తున్నారని చెబుతున్నారు. ఇదే విషయమై జగన్ దృష్టికి పలువురు తీసుకు వెళ్ళినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే 'రాజమండ్రిలో నీకేమి పని..రాజానగరంలో ఎందుకు చేయడం లేదని' వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే రాజాను సుతిమెత్తగా మందలించినట్టు ఆయన వ్యతిరేకం వర్గం ప్రచారం చేస్తోంది.

ఈ పరిణామాల నేపథ్యంలో.. జక్కంపూడి గణేష్ నేరుగా రాజకీయ పావులు కదలడానికి సిద్ధమవుతున్నారు. రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలో తన బలాన్ని పెంచుకునేందుకు సమాయత్తమవుతున్నారు. అయితే వేగం పెంచాలంటే పార్టీ అధినేత ఆశీస్సులు కావాలి. ఇందు కోసం.. ఇటీవల జగన్మోహన్ రెడ్డిని గణేష్ కలిసి తన మనసులోని మాటను జగన్ వద్ద వ్యక్తం చేయగా.. ముందు రాజమహేంద్రవరంలో వర్గ విభేదాలకు ఫుల్ స్టాప్ పెట్టండి..భరత్ తో వివాదాలు దేనికి..మీ ఇద్దరూ కలిసిన ఒక ఫొటో తీసుకుని పంపించు..ఆ తరువాత మాట్లాడతా అని జగన్ చెప్పడంతో.. తప్పనిసరి పరిస్థితుల్లో భరత్ ఇంటికి గణేష్ వెళ్ళారని ప్రచారం జరుగుతోంది. ఆ భేటీలో ఎవరు ఏమి మాట్లాడారో తెలియదు కానీ..భరత్, గణేష్ కలిసి ఫొటో దిగారని మాత్రం రాజమండ్రిలో అంతటా వినిపిస్తున్న మాట. అయితే ఈ విషయాన్ని ఇద్దరూ ఖండించడం లేదు..నోరు విప్పి వివరణ ఇవ్వడం లేదు. నగరంలో రాజకీయ బద్ధ శత్రువులుగా చెప్పుకునే భరత్, గణేష్ చేతులు కలపడమే ఇప్పుడు హాట్ టాపిక్. భరత్ తన పట్టు నిరూపించుకోవడానికి రాజకీయ వ్యూహాలకు పదును పెడుతున్నారా?, గణేష్ తన రాజకీయ భవిష్యత్తు కోసం అయిష్టంగా భరత్ ఇంటికి వెళ్ళి ఫొటో తీసుకుని పార్టీ అధినేతను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారా?..అనే ప్రశ్నలు ఒకటొకటిగా వైసీపీ శ్రేణులలో వినిపిస్తున్నాయి. వీటికి సమాధానం భవిష్యత్తే చెప్పాలి.

## ఘనంగా ప్రారంభమైన

# గిరిజన స్వాభిమాన ఉత్సవాలు

- భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా ఉత్సాహభరితంగా జంజాతీయ గౌరవ దినోత్సవం
- ముఖ్య అతిథిగా హాజరైన జేసీ మేఘా స్వరూప్





**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 1:** భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో గిరిజన స్వాభిమాన ఉత్సవాలు- 2025 ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ పాల్గొని మాట్లాడుతూ "భగవాన్ బిర్సా ముండా గిరిజన హక్కుల కోసం పోరాడిన మహనీయుడు. ఆయన ఆశయాలు మనకు స్ఫూర్తి. కష్టంతోనే లక్ష్య సాధనం సాధ్యమవుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తోంది.

భగవాన్ బిర్సా ముండా జీవితం మనకు స్ఫూర్తి. ఆయన వంటి మహనీయులు తమ ధైర్య సాహసాలతో గిరిజన సమాజానికి గౌరవం తీసుకువచ్చారు. సమాజ అభివృద్ధి అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత కాదు- ప్రతి వ్యక్తి పాల్గొనడం ద్వారానే సాధ్యమవుతుంది. గిరిజన యువత తమ సామాజిక బాధ్యతను గుర్తించి ముందుకు రావాలి. విద్య, నైపుణ్యం, క్రమశిక్షణ ద్వారా మాత్రమే నిజమైన స్వాభిమానం సాధ్యమ వుతుంది. ఈ ఉత్సవాలు కేవలం వేడుకలు కాదు, అవి గిరిజన చరిత్ర, సంస్కృతి, వారసత్వం పట్ల గౌరవభావాన్ని పెంపొందించే స్ఫూర్తిదాయక సందర్భాలు. భగవాన్ బిర్సా ముండా ఆశయాలు మనందరికీ మార్గదర్శకం. ఆ ఆశయాల సాకారానికి ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు, యువత అంతా కలిసి కృషి చేయాలి," అని జేసీ మేఘా స్వరూప్ పిలుపునిచ్చారు. నేటి (శనివారం) నుంచి 15 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా గిరిజన అక్షరాస్యత, క్రీడా, సాంస్కృతిక, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ తెలిపారు.

**ప్రధాన కార్యక్రమాలు..** గిరిజన స్వాభిమాన ఉత్సవాలు తొలి రోజు శనివారం కార్నివాల్ ప్రారంభం, మొక్కల నాటడం, చిత్రపటాలకు పూలమాలలు, ర్యాలీ (ఆర్ట్స్ కళాశాల%-%వై జంక్షన్) నిర్వహించినట్లు తెలిపారు. ఈ నెల 4, 5 తేదీలలో పీవీటీజీ అవగాహనా కార్యక్రమాలు (వాడపల్లి, కొవ్వూరు మండలం), 6 నుండి 8వ తేదీ వరకూ అక్షరాస్యత ఉత్సవాలు, కళా-సాంస్కృతిక పోటీలు, క్రీడా పోటీలు (బొమ్మూరు), ఈ నెల 15వ తేదీన భగవాన్ బిర్సా ముండా జయంతి ప్రధాన వేడుకలు (గిరిజన ఆశ్రమ పాఠశాలలు, పీఎంఎస్ విద్యా సంస్థలు) నిర్వహించనున్నట్టు జేసీ తెలిపారు. స్థానిక ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర రావు మాట్లాడుతూ ఇలాంటి వేడుకల ద్వారా గిరిజన మహానుభావుల ఆశయాలు యువతకు చేరవేయడం, గిరిజన సంస్కృతిని సమాజానికి పరిచయం చేయడమే ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన గిరిజన ప్రదర్శన కాఫీ స్టాల్ ద్వారా గిరిజన విద్యార్థులకు ఆర్థికంగా చేయూత అందించడం జరుగుతోందని వెల్లడించారు. ఈ స్టాల్ అందరినీ ఆకట్టు కుంటున్నట్లు తెలిపారు. గిరిజన సంప్రదాయ నృత్యాలు, ప్రదర్శనలు, ర్యాలీతో విద్యార్థులు కార్యక్రమాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కేఎన్ జ్యోతి, బీసీ సంక్షేమ అధికారి బీ శశాంక, రేలంగి శ్రీదేవి, నర్సిపల్లి హారిక, తాళ్లూరు బాబు రాజేంద్రప్రసాద్, కోరుకొండ చిరంజీవి, సమతం గన్నయ్య, అద్దాల కుమార్ బాబు, ఉసురుమర్తి రామారావు, దార ఏసురత్నం, ఎక్సైజ్ నారాయణ, ఎల్ ఐ సి శ్రీనివాస్, గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది, వసతి గృహాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇదే అసలైన టీమ్ స్పిరిట్ - సీఎం చంద్రబాబు



- రాష్ట్రస్థాయి గుర్తింపు.. జిల్లాకు గర్వకారణం - మొంథా తుపాన్ ఫైటర్లకు అభినందనలు
- మంత్రి కందుల దుర్గేష్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావుకు ప్రశంసా పత్రాలు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 1:** అమరావతిలో శనివారం జరిగిన మొంథా తుపాను ఫైటర్ల అభినందన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 137 మంది అధికారులకు మెమెంటోలు, ధృవపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లాకు చెందిన జిల్లా మంత్రి, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

**మంత్రి కందుల దుర్గేష్‌కి ప్రత్యేక గౌరవం..** మొంథా తుపాను సమయంలో ప్రభుత్వ యంత్రాంగాన్ని సమన్వయంతో ముందుండి నడిపి ప్రజల రక్షణకు నిరంతరం కృషి చేసినందుకు మంత్రి కందుల దుర్గేష్‌కి సీఎం చంద్రబాబు ప్రశంసా పత్రం అందజేశారు. ఈ గుర్తింపు జిల్లా యంత్రాంగానికి, ప్రజా ప్రతినిధుల సమష్టి కృషికి స్ఫూర్తినిచ్చిందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. "మంత్రి నాయకత్వం, నిబద్ధత ప్రభుత్వ సేవలకు ఆదర్శంగా నిలిచాయి" అని కలెక్టర్ తెలిపారు.

**జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు ప్రశంసనీయ సేవలు..** తుపాను సమయంలో వ్యవసాయ రంగంలో నష్టాన్ని తగ్గించడంలో, రైతులకు తక్షణ సహాయం అందించడంలో కీలక పాత్ర పోషించినందుకు జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు ప్రశంసా పత్రం అందుకున్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సమన్వయంగా పనిచేసిన జిల్లా యంత్రాంగం తీరును సీఎం అభినందించారని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవ రావు తెలిపారు. మొంథా తుపానులో ఉత్తమ సేవలు అందించిన వారికి శనివారం సీఎం క్యాంపు కార్యాలయంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. సైక్లోన్ మొంథా ఫైటర్లుగా గౌరవిస్తూ సర్టిఫికెట్లు , మెమెంటోలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందించారు. తుపాను విపత్తులో ఉత్తమ సేవలు అందించిన 175 మందిని గుర్తించి వారిని సీఎం ప్రత్యేకంగా అభినందించారు.

# సామర్లకోటలో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

**సామర్లకోట (మనసులో మాట) నవంబర్ 1..** సామర్లకోటలో శనివారం ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. మఠం సెంటర్ వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహానికి పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కూటమి నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర అవతరణ కోసం ఎందరో మహనీయులు, పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం భావితరాలకు స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే నిమ్మకాయలు చినరాజప్ప తెలిపారు. పొట్టి శ్రీరాములు ఆశయాలను సాధిస్తూ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎనలేని కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే చినరాజప్ప అన్నారు. నాయకులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, బలుసు వాసు, కంటే జగదీష్ మోహన్, గోల్తి సత్యనారాయణ, కాపువరపు కుమార్, పడాల వీరబాబు, గోలి దొరబాబు, బలుసు వాసు, కాళ్ళ రవీంద్ర, కృష్ణ బాబు తదితరులు పాల్గొన్నారు



# ప్రజల వద్దకు కలెక్టర్

- ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేసిన కలెక్టర్ కీర్తి చేకూరి
- లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్ళి క్షేమ సమాచారాలు తెలుసుకున్న కలెక్టర్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 1:** జిల్లాలో 2,35,031 మందికి రూ.103.17 కోట్లు పంపిణీ చేయాల్సి ఉండగా.. శనివారం మధ్యాహ్నం 12 గంటల వరకూ 88 శాతం పంపిణీ పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలియజేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని లబ్ధిదారుల ఇళ్ళ వద్దకు వెళ్ళి స్వయంగా పరిశీలించినట్టు తెలిపారు. లబ్ధిదారుల కుటుంబ పరిస్థితి, వారి క్షేమ సమాచారాలు తెలుసుకున్నట్టు తెలిపా రు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,35,031 మందికి రూ.103.17 కోట్లు పంపిణీ చేయడం కోసం, 4975 మంది పీడీఓ లను నియమించి, లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్ సొమ్ము అందజేస్తున్నట్లు తెలియజేశారు. శనివారం మధ్యాహ్నం 12 గంటల నాటికి 88 శాతం మంది లబ్ధిదారులకు ఇంటి వద్దనే పంపిణీ పూర్తి అయినట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. కోరుకొండ మండలం బురుగుపూడి గ్రామంలోని రామాలయం వీధిలో నివసిస్తున్న రేలంగి తాతారావు (83) ఇంటి వద్దకే స్వయంగా వెళ్లి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఎన్టీఆర్ భరోసా వృద్ధాప్య పింఛన్ రూ.4 వేలు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు తాతారావుతో కలెక్టర్ ముఖాముఖి మాట్లాడారు. ప్రతి నెలా ఇంటి వద్దకే పింఛన్ అందుతోందా? సొమ్ము తగ్గించి ఇస్తున్నారా? సిబ్బంది ప్రవర్తన ఎలా ఉంది? వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు. దీనికి ప్రతిగా తాతారావు "ప్రతి నెలా ఒకటవ తేదీనే ఇంటి వద్దకే పింఛన్ సొమ్ము అందజేస్తున్నట్లు తెలియజేశారు. మొత్తంగా రూ.4 వేలు ఇస్తున్నారని, సిబ్బంది ఎంతో మర్యాదగా ప్రవర్తిస్తున్నారు" అని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు రేలంగి తాతారావు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఎన్ వీవీఎస్ మూర్తి, ఎంపీడీఓ బీ అశోక్ కుమార్, తహసీల్దార్ సుస్వాగతం, పెన్షన్ చెల్లింపు సిబ్బంది పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## మంత్రి సుభాష్ కు సీఎం చంద్రబాబు ప్రశంసలు

**రామచంద్రపురం (మనసులో మాట) నవంబర్ 01:** మొంథా తుఫాన్ లో మెరుగైన సేవలు అందించిన రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను సీఎం చంద్రబాబు ప్రశంసించారు. ఉండవల్లి లోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వగృహంలో శనివారం జరిగిన కార్యక్రమంలో మంత్రి సుభాష్ కు ప్రశంసా పత్రం, జ్ఞాపికతో సత్కరించారు. అటు కోనసీమ జిల్లాలోనూ, ఇన్చార్జి మంత్రిగా ఉన్న కృష్ణా జిల్లా లోనూ తీసుకున్న మెరుగైన తుఫాను సహాయక చర్యలు పట్ల సీఎం ప్రత్యేకంగా అభినందించారు.

## సుబ్బరాజు కి మొంథా ఫైటర్ సత్కారం



**ముమ్మిడివరం (మనసులో మాట) నవంబరు 1:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా "మొంథా ఫైటర్" ప్రశంస పత్రం శనివారం అందుకున్నట్టు ప్రభుత్వ విఫ్ మరియు ముమ్మిడివరం శాసనసభ్యుడు దాట్ల సుబ్బరాజు తెలిపారు. మొంథా తుఫాను విరుచుకుపడే ముందు నుంచే ప్రజల రక్షణ కోసం సమయోచిత చర్యలు తీసుకుని, ప్రజల మధ్యకి వెళ్లి స్ఫూర్తిదాయకంగా వ్యవహరించినందుకు ఈ గౌరవం లభించింది. చంద్రబాబు ఎమ్మెల్యే సేవలను కూడా అభినందించారు, విపత్తు సమయంలో ప్రజలకు అండగా నిలిచినందుకు ప్రశంసలు తెలిపారు. తుఫాను ముందు నుంచే నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతాన్ని పర్యటించి, పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం, ఆహారం, తాగునీరు, వైద్య సేవలు వంటి అవసరమైన సౌకర్యాలను సమకూర్చడం ద్వారా దాట్ల సుబ్బరాజు ప్రజలకు అందించిన సేవలు అద్భుతమని సీఎం కొనియాడారు. తుఫాను సమయంలో ప్రజలతో ఉండి రక్షణ చర్యలను సమర్థవంతంగా నిర్వహించిన ఆయన సేవలను ప్రభుత్వం గుర్తించి ఈ సత్కారం అందించింది. అవార్డు అందుకున్న ఎమ్మెల్యేను టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అభినందనలు తెలిపారు.

## తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఎంపి, ఎమ్మెల్యే సేవలు భేష్ ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమలాపురం (మనసులో మాట) నవంబరు 1:** కోనసీమ ప్రజలు గుండెల్లో దడ పుట్టించిన మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో ప్రభుత్వం ముందస్తు హెచ్చరికల నేపథ్యంలో అధికారులను అప్రమత్తం చేయడమే కాకుండా పునరావస కేంద్రాల్లో వారికి పూర్తి సహాయ సహకారాలు అందించి నందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోనసీమలో ఎమ్మెల్యేలకు అవార్డులు అందజేశారు. శనివారం అమరావతిలో జరిగిన కార్యక్రమంలో అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి, పి గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, ముమ్మిడివరం నియోజకవర్గ ఎమ్మెల్యే దాట్ల బుచ్చిరాజులకు మొంథా తుఫాన్ ఫైటర్ అవార్డులను ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా వారికి అందజేశారు .తుఫాన్ తీవ్రత ముందస్తుగా ప్రభుత్వం సూచనలు మేరకు స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులతో సమన్వయం చేసుకొని శిథిలావస్తులో, పూరిపాకలు పురాతనం ఇళ్లల్లో నివాసం ఉన్న వారందరినీ ఆయన నియోజకవర్గ ఎమ్మెల్యేలు పునరావాస కేంద్రాలకు తరలించి వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించడం తదితర అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మెచ్చుకుని ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలకు అవార్డులు అందజేశారు.



# ముంపు ప్రభావిత ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటన

◆ కలెక్టర్ పర్యటనతో రైతుల్లో కొండంత నమ్మకం, ధైర్యం
◆ రైతుల సమస్యలు తెలుసుకున్న కలెక్టర్ కీర్తి చేకూరి





**కోరుకొండ (మనసులో మాట), నవంబరు 1:** కోరుకొండ, సీతానగరం మండలాల్లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి శనివారం పర్యటించారు. రేపాక, మునగాల, శ్రీరంగపట్నం గ్రామాల్లో స్థానిక రైతులు, ప్రజలతో ముంపు సమస్యలపై మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బందితో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ జరిపి, ప్రతి సంవత్సరం తుపాన్ల వలన ముంపు ప్రభావితమవుతున్న ప్రాంతాలను పరిశీలించారు.

**ముంపు నివారణ చర్యలపై సమీక్ష..**
ఇరిగేషన్ అధికారులు తొర్రిగడ్డ, కూనవరం డ్రెయిన్లను వెడల్పు చేసే ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపినట్లు కలెక్టర్‌కు వివరించారు. అలాగే 53 ట్యాంకుల పనులు చేపట్టవలసి ఉందని తెలియజేశారు. శ్రీరంగపట్నంలో రైతులతో ముఖాముఖీ మాట్లాడిన కలెక్టర్ కీర్తి చేకూరి, పంటలకు సంభవించిన నష్టంపై సవివరంగా ఆరా తీశారు. కలెక్టర్ పర్యటనతో రైతుల్లో నమ్మకం, కొండంత ధైర్యం కలిగింది. ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యక్షంగా పర్యటించి, రైతుల సమస్యలు వినడం ద్వారా కలెక్టర్ కీర్తి చేకూరి రైతుల్లో భరోసా కలిగించారు. విభాగాల సమన్వయంతో ముంపు నివారణా చర్యలు వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. నష్ట నివారణ చర్యలపై అధికారులు రైతుల్లో అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకురాలు జే శశిబిందు మాట్లాడుతూ "ప్రస్తుతం పంట పూత దశకు రాలేదని, పొలం నుంచి నీరు బయటకు పోయేలా చర్యలు తీసుకుంటే పంట పునరుద్ధరించవచ్చు అని తెలియజేస్తూ, పూత దశలో ఉంటే నష్టం అధికంగా ఉండేది" అని తెలిపారు. పంట సంరక్షణ పద్ధతులపై రైతులకు మార్గదర్శకత్వం ఇవ్వడానికి సోమవారం శాస్త్రవేత్తల బృందం సందర్శించనుందని వెల్లడించారు. ఈ పర్యటనలో ఆర్డీఓ ఆర్ కృష్ణ నాయక్, ఇరిగేషన్ డీఈ పీ పురుషోత్తం, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఇరిగేషన్ జేఈలు, వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తుపాను బాధితులకు అండగా అధికార యంత్రాంగం

### కృతజ్ఞతలు తెలియజేసిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 1..** కాకినాడ రూరల్ నియోజకవర్గం శాసనసభ్యుడు పంతం నానాజీ ని తన పంతంతో కూటమి నాయకత్వ సహాయంతో ప్రభుత్వ అధికారుల తమ అభిమాన జన సైన్య బలం తో మొంథా తుఫాను ను కాకినాడ తీరం లో ధన ప్రాణ నష్టం వాటిల్లకుండా తన సాయిశక్తుల కృషి చేసారు. అలాగే పునరావస కేంద్రాలు ఏర్పాటు చేసి బాధితులకు అండగా నిలబడడమే కాదు జిల్లాలో పలువురు నాయకులకు కార్యకర్తలకు మార్గదర్శకుడు గా నిలచ్చారు. ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ ని శనివారం ప్రశంసించడం జరిగింది. ఈ సందర్భంగా రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ నా 45 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఎన్నడు కనీ విని ఎరుగని రీతిలో ఎక్కడ ఏ ఒక్కరికి భోజనాలు దగ్గర నుండి సహాయ సహకారాలు అందించడంలో అధికారుల కృషి ఎంతో గౌరవించ దగ్గదని జిల్లా కలెక్టర్ దగ్గర నుండి క్రింది గ్రామ స్థాయి అధికారుల వరకు అందరూ తమ వంతు కృషి చేశారని అందరికీ ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. రూరల్ నియోజకవర్గం లో కాకినాడ రూరల్ మండలంలో మండల అభివృద్ధి అధికారి, అలాగే సచివాలయ కార్యదర్శి పంచాయతీ సిబ్బంది అలాగే మండల తాసిల్దార్, వారి సిబ్బంది వీఆర్వోలకు ఈ కార్యక్రమంలో భాగస్వాము లైన కూటమి నాయకులకు జన సైన్యానికి అందరికీ తన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా తనకు ఈ గౌరవం దగ్గడానికి కారకులైన ప్రతి ఒక్కరికి తన ధన్యవాదాలు తెలియచేస్తున్నట్లు కాకినాడ రూలర్ ఎమ్మెల్యే పంతం నానాజీ తెలియ చేసారు.

# కాకినాడ ప్రెస్ క్లబ్ సభ్యత్వ సేకరణ ప్రారంభం

### తొలిరోజు అధిక సంఖ్యలో సభ్యుల నమోదు



**కాకినాడ (మనసులో మాట)నవంబర్ 1..** కాకినాడ ప్రెస్ క్లబ్ సభ్యుల సభ్యత్వ నమోదు సేకరణ శనివారం ప్రారంభమైంది. తొలి రోజు స్థానికంగా ఓ హొటల్లో సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రెస్ క్లబ్ ముఖ్యనేతల ఆధ్వర్యంలో ప్రారంభించారు. క్లబ్ సభ్యత్వం ఉదయం 10:30 గంటలకు ప్రారంభం కాగా అప్పటికే హొటల్ గదికి సభ్యులు అధిక సంఖ్యలో చేరుకున్నారు. తొలిరోజు సుమారు 70 మంది సభ్యులు తమ సభ్యత్వాన్ని కాకినాడ ప్రెస్ క్లబ్లో తీసుకున్నారు. కొందరు దూరంగాను, ఇతర ప్రాంతాలకు వెళ్లడం వల్ల వారికి సభ్యత్వ నమోదు నిమిత్తంకు గడువుకు కార్యవర్గం సమయం ఇచ్చారు. క్లబ్లో సభ్యత్వం అందరికీ ఇస్తామని అయితే సభ్యులు ఈ పాత్రికేయ వృత్తికి పూర్తి న్యాయం చేయాలని నేతలు వారికి స్పష్టం చేశారు. మొత్తం సభ్యత్వం పూర్తయిన వెంటనే అందరితో కలిసి ఒక సమావేశం ఏర్పాటు చేసి వారిలో ఈ వృత్తికి న్యాయం చేయలేరని తెలుసుకున్న వారికి సభ్యుల అనుమతితో వారి సభ్యత్వాన్ని తొలగింపునకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈసారి అందరూ కలిసి సభ్యుల సంక్షేమం కోసం పనిచేయాలని నిర్ణయించు కున్నట్లు నేతలు స్పష్టం చేశారు. అంతకు ముందు కాకినాడ నగరంలో జరుగుతున్న రాజకీయ విశేషాలు గురించి చర్చించారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కాకినాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పిఏ అచ్యుత రామారావు, కార్యదర్శి జి. శోభన్ బాబు, కోశాధికారి కే. శ్రీనివాసరావులతోపాటు సభ్యులు ఎన్వి ప్రసాద్ బాబు, నక్క చిట్టిబాబు, వి శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, కే రాజు, బి స్వామి అయ్యప్ప, బి రమేష్ బాబు, విక్టర్, మూర్తి, శర్మ, వాసు, తిరుమలేష్, బొబ్బిలి రాజేశ్వరరావు, గంగాధర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ అమరవీరుల సంస్మరణ సభలను జయప్రదం చేయండి

### ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు



**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 1..** గోదావరి లోయ విప్లవ ప్రవంతి నాయకుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41 వ వర్ధంతి సందర్భంగా భూమి, భుక్తి, విముక్తి పోరాటాలలో అసువులు బాసిన అమరవీరులకు విప్లవ జోహార్లు అర్పిస్తూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరుగు అమరవీరుల సంస్మరణ సభలను జయప్రదం చేయాలని ఏపీ అర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు పిలుపునిచ్చారు. శనివారం జగ్గంపేట శివారు, రామవరం పంచాయతీ గ్రామ పరిధిలోని రంగవల్లి నగర్ లో ఏపీ ఆర్ సి ఎస్, ఏఐఎఫ్టీయూ, పిడిఎస్యు ( వి), ప్రగతిశీల మహిళా సంఘం ( స్త్రీ విముక్తి) ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజా సంఘాల శ్రేణులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు ప్రధాన వక్తగా హాజరయ్యారు. ప్రజా సంఘాల శ్రేణులతో వీరాంజనేయులు "అమరవీరుల సంస్మరణ సభ" "కరపత్రాలను ఆవిష్కరించారు". అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి అమరవీరులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ .పీడిత ప్రజల విముక్తి కోసం చేసిన అమరవీరుల త్యాగాలను కొనియాడారు. . ఈ దేశంలో అసమానతలు పోవాలని, దున్నే వాడికి భూమి దక్కాలని, సమ సమాజం నిర్మాణాని కై గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమ నాయకుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి, కామ్రేడ్ నీలం రామచంద్రయ్య, పి డి ఎస్ యు నిర్మాత కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, కామ్రేడ్ పోట్ల రామ నర్సయ్యతో పాటు కామ్రేడ్ రంగవల్లి, వంటి అనేకమంది నవంబర్ మాసంలోనే అమరులయ్యారని , ప్రతి సంవత్సరం నవంబర్ మాసంలో అమరులను స్మరించుకుంటూ సభలు, సమావేశాలు జరుగుతున్న క్రమంలో ఈ సంవత్సరం కూడా 2025 నవంబర్ మాసం అంతా అమరవీరుల సభలు ,సమావేశాలు జరపాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో "నవంబర్ 11న జగ్గంపేట ట్రావెల్స్ బంగ్లాలో", "నవంబరు 15న యూటీఎఫ్ భవనం కాకినాడలో", "నవంబర్ 22న రంపచోడవరం", "నవంబర్ 25న విక్రమహాలు, రాజమండ్రి" తదితర కేంద్రాల్లో జిల్లాల స్థాయి అమరవీల సంస్మరణ సభలు జరుగుతాయని, గ్రామస్థాయిలో గ్రామ, గ్రామాన సభలు ,సమావేశాలు జరుగుతాయని, అన్నారు. నేడు పాలకవర్గం మతం పేరుతో దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని, ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులపై మారణ హోమాన్ని సృష్టిస్తున్నారని, నిరుద్యోగం, అధిక ధరలు, వివక్షత వంటి రుగ్మతలతో ఈ దేశం అధోగతి పాలవుతుందని, ఇటువంటి తరుణంలో అమరుల స్ఫూర్తితో ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. ఏపీ ఆర్ సి ఎస్, ఏ ఐ ఎఫ్ టి యు, పి డి ఎస్ యు ( వి), ప్రగతిశీల మహిళా సంఘం ( స్త్రీ విముక్తి) ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరుగు సభలు, సమావేశాలను ప్రజాసంఘాల శ్రేణులు, ప్రజలు ,ప్రజాస్వామ్యవాదులు, కష్టజీవులు, శ్రమజీవులు పీడిత ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్సిఎస్ నాయకులు కొండ దుర్గారావు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, జిల్లా నాయకులు కే రామలింగేశ్వర రావు, ఎల్లే సత్తిబాబు,ఏ ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచె అంజిబాబు, జిల్లా అధ్యక్షులు మడికి సత్యం, పి డి ఎస్ యు ( వి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడితి సతీష్, ప్రగతిశీల మహిళా సంఘం ( స్త్రీ విముక్తి) జిల్లా కన్వీనర్ డొక్కలూరి సంగీత, రెడ్డి దుర్గాదేవి, చింతపల్లి రత్నం, మహాలక్ష్మి, తదితరులు హాజరయ్యారు.



### ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే

# నిజమైన సంక్షేమం

### ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ - 24వ డివిజన్ లో పెన్షన్లు పంపిణీ

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 1:** ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. 'పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా స్థానిక 24వ డివిజన్‌లో అర్హులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ కూటమి అధికారంలోకి రావడంతోనే ప్రజల జీవన ప్రమాణాల పెంపునకు మొదటి అడుగు పడిందన్నారు. సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అని ఎన్టీఆర్ చెప్పారు... ఆయన స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పేదలపై శ్రద్ధ పెడతాం.. అనునిత్యం వినూత్నంగా ఆలోచిస్తాం... ఆర్థిక అసమానతలు లేని సమాజం చూడాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. షరతుల్లేని సంక్షేమం అందించటం వల్ల కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలు సంతృప్తిగా, ఆనందంగా, నమ్మకంగా ఉన్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిమాట... ప్రతి హామీ నెరవేరుస్తున్నామని అన్నారు. నగరంలో ఇటీవలే 6 వేల రైస్ కార్డులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. మరో రెండు నెలల్లో కొత్త పెన్షన్లు అందించడం జరుగుతుందన్నారు. నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. నగరంలోని రోడ్లకు పడిన ప్రతి గుంతను పూడ్చే కార్యక్రమాన్ని త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రాజకీయ ప్రత్యమ్నాయంతోనే

# బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు న్యాయం

- అమరజీవి పొట్టి శ్రీరాములుకు భారతరత్న ఇవ్వాలి
- అమరజీవికి నివాళులర్పించిన బీసీవై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 1:** రాజకీయ ప్రత్యామ్నాయం తోనే బీసీ, ఎస్సీ, ఎస్టీ పేదవర్గాలకు న్యాయం జరుగుతుందని బీసీవై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ అన్నారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన రామచంద్ర యాదవ్ ఆంధ్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక డీలక్స్ సెంటర్లో గల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ భాషా సంయుక్త రాష్ట్రాల ఏర్పాటు కొరకు అమరజీవి పొట్టి శ్రీరాములు 58 రోజులు పాటు ఆమరణ నిరాహారదీక్ష చేసి తన ప్రాణాలను త్యాగం చేశారన్నారు. ఆయన ఆత్మార్పణతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందన్నారు. అమరజీవి త్యాగానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగినంత గుర్తింపు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పొట్టి శ్రీరాములలుకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న పురస్కారాన్ని ప్రకటించాలని కోరారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి పంపించాలని కోరారు. అమరజీవికి భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ కు బీసీవై పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. రాష్ట్రంలో అధికార మార్పిడి తప్ప బీసీ ఎస్సీ ఎస్టీ పేద వర్గాలకు ఎటువంటి న్యాయం జరగడం లేదని అన్నారు. రాష్ట్రంలో బలహీన వర్గాలు మరింతగా అణగ తొక్కబడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రాజకీయ ప్రత్యామ్నాయం ఏర్పడినప్పుడే బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. తమ పార్టీ అన్ని సామాజిక వర్గాలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు మార్గాని చంటిబాబు, రాఘువేంద్ర యాదవ్ తదితర తరులు పాల్గొన్నారు.

### సెల్ ఫోన్లు పోగొట్టుకున్న 800 మంది బాధితులకు

# జిల్లా ఎస్పి జి. బిందు మాధవ్ అందజేత




**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 1..** కాకినాడ జిల్లాలో తమ సెల్ ఫోన్లు పోగొట్టుకున్న వారివి 800 ఐటీ కోర్ విభాగం గుర్తించి వాటిని బాధితులకు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ శనివారం అందజేశారు. వీటి విలువ రూ.1 కోటి 36లక్షల రూపాయలు విలువ ఉంటుందని అయన తెలిపారు. ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న సందర్భంలో ఐటీ కోర్ కు వచ్చిన ఫిర్యాదు సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ పి తెలిపారు.ఇప్పటి వరకు 10 విడతల్లో 5 కోట్ల 37 లక్షల 77వేల రూపాయల విలువ చేసే 3351మొబైల్ ఫోన్లు బాధితులకు అందజేయడం జరిగిందని చెప్పారు. ఆపరేషన్ మోబి ట్రాక్ కు అధునాతన డిజిటల్ ఫోరెన్సిక్, జీపీఎస్ ట్రాకింగ్, ఐఎమ్ఈఐ ట్రేసింగ్, సైబర్ నిఘా టూల్స్ ద్వారా ఈ ఫోన్ లను పట్టుకొనేందుకు ప్రధాన కారణమన్నారు.మొబైల్ పోగొట్టుకున్న వెంటనే బ్యాంక్ ఖాతాలను బ్లాక్ చేయాలని, సిమ్ కార్డు డిసేబుల్ చేయాలన్నారు. మోబి ట్రాక్ నెం. 9490617852 కోసం ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్ పి బిందు మాధవ్ విజ్ఞప్తి చేసారు. సెకండ్ హ్యాండ్ ఫోన్లు కొనేముందు కొనుగోలు దారులు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ఐటీ కోర్ టీం సిఐ డి.దుర్గా శేఖర్ రెడ్డి, ఎస్బి డిఎస్పీ కెవివి సత్యనారాయణ, డీసీఆర్బీ సిఐ రవికుమార్, ఐటీ కోర్ సిబ్బంది, బాధితులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## ఘనంగా కార్తీక శుద్ధ ఏకాదశి పూజలు

**అనపర్తి ( మనసులో మాట) నవంబర్ 1:** స్థానిక పాత ఊర్లోని కొలువుదీరిన శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామి వారి ఆలయంలో, కార్తీక శుద్ధ ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. యోగ నిద్ర నుండి శ్రీ మహావిష్ణువు మేలుకొనే పవిత్ర పుణ్య దినం పురస్కరించుకుని ఈ ఏకాదశి శనివారం వైష్ణవ సాంప్రదాయం ప్రకారం, స్వామివారికి పంచామృత అభిషేకములు తులసపత్రి పూజ ఘనంగా నిర్వహించి, ప్రత్యేక అలంకరణ గావించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వేదాంతం సాయి తేజ ఆలయ కమిటీ ప్రతినిధులు, నల్లమిల్లి సీతారామరెడ్డి, నల్లమిల్లి వెంకట మునీశ్వర రెడ్డి రెడ్డి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు



**రౌతులపూడి (మనసులో మాట) నవంబర్ 1..** రౌతులపూడి మండలంలోని ఎన్టీఆర్ పెన్షన్ భరోసా లో నూతనముగా మంజూరైన పెన్షన్ డబ్బులను కూటమి నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ పెన్షన్ పొందుతూ భర్త మరణిస్తే తక్షణమే ఆ పెన్షన్ భార్యకు వర్తిస్తుందని ఆ విధంగా ఆ కుటుంబానికి ఆసరాగా నిలబడుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రైతులపాడు మండల అధ్యక్షుడు తమరాల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ ఇట్టం శెట్టి సూర్య భాస్కర బాబు, జనసేన నాయకులు రౌతులపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ షేక్ సలీం, ఎంపీటీసీ 2 బీజా రాజు, తెలుగుదేశం యువ నాయకులు ఇట్టంశెట్టి అశోక్, మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తుపాన్ సేవలకు గౌరవం అవార్డు అందుకున్న కొత్తపేట ఎమ్మెల్యే బండారు




**ఆత్రేయపురం (మనసులో మాట) నవంబర్ 1:** మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల కష్టసుఖాలను అర్థం చేసుకుంటూ, సహాయక చర్యల్లో ముందుండి సేవలందించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వం గౌరవించింది. ఈ నేపథ్యంలో, కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసా అవార్డును ప్రదానం చేశారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో బండారు సత్యానందరావు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో పాటు, పునరావాస చర్యల్లో కీలక పాత్ర పోషించారు. ప్రజలతో నేరుగా మమేకమై, ప్రతి బాధితుడికి అండగా నిలిచిన ఆయన సేవలను సీఎం ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ, ప్రజా సేవే నా ధ్యేయం. ఈ గుర్తింపు సీఎం ఇచ్చిన ప్రోత్సాహం మాత్రమే కాదు, ఇది నాకు మరింత బాధ్యతను గుర్తు చేస్తున్నది అన్నారు. తుఫాన్ సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసిన ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సేవలను ప్రభుత్వం భవిష్యత్తులో కూడా గుర్తించి ప్రోత్సహిస్తుందని సీఎం తెలిపారు.

## వాడపల్లి వెంకన్న దర్శించిన మాజీ ఎమ్మెల్సీ బాబు రాజేంద్రప్రసాద్

**ఆత్రేయపురం మనసులో మాట) నవంబర్ 1..** ఏడు శనివారాలు ఎంకన్నగా పేరుపొందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం శనివారం మాజీ ఎమ్మెల్సీ బాబు రాజేంద్రప్రసాద్ దర్శించుకున్నారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ప్రత్యేక దర్శనం చేయించి స్వామివారి చిత్రపటం అందజేశారు.



## హక్కుల అవసరాలను తీర్చు కోవడంలో
# చట్టాలు ఎంతో ఉపకరిస్తాయి
### సీనియర్ సివిల్ జడ్జి రమణారెడ్డి



**అమలాపురం (మనసులోమాట) నవంబరు 1:** చట్టాలు ప్రజా జీవనంలో మమేకమై ఉంటూ హక్కుల పరిరక్షణలో అవకాశాలు అందుపుచ్చుకోవడంలోనూ, అవసరాలను తీర్చుకోవడంలో చట్టాలు ఎంతో ఉపకరిస్తాయని సీనియర్ డివిజన్ సివిల్ జడ్జి పి రమణారెడ్డి తెలిపారు.

జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్ర వరం ఆదే శాల ప్రకారం, నల్సా ఆధ్వర్యంలో మహిళలు, పిల్లలు, అసంఘటిత కార్మికులు దివ్యాంగుల ప్రత్యేక న్యాయ సేవలు లీగల్ లిటరసీ శిబిరాన్ని శనివారం అమలాపురంలో నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు చట్టాలు న్యాయ వ్యవస్థల పట్ల అవగాహన పెంచుకుని మనశ్శాంతిగా ఆరోగ్యంగా జీవనాన్ని గడపాలన్నారు. ప్రాంసరీ నోటు మీద సంతకం చేసే సమయం లోనే అప్పు ఇచ్చేవారు సక్రమంగా నోటును నింపారో లేదో క్షుణ్ణంగా పరిశీలించుకుని తదుపరి నోట్ పై సంతకా లు చేయాలన్నారు. అప్పు లు తీసు కునే సందర్భంలో అప్రమ త్తంగా వ్యవహరించాలన్నారు. వికలాంగులు కార్మిక చట్టాలు పట్ల ఎవరైనా ఉల్లంఘనలకు పాల్పడితే సక్రమంగా అమలయ్యేలా చట్ట పరిధిలో న్యాయ స్థానాలు కఠిన చర్యలు తీసుకుంటాయన్నారు. వివాదాలు సందర్భంలో యదార్థ సంఘటన ను కోర్టుకు నివేదిస్తే తప్పని సరిగా తగున్యాయం జరుగుతుందని తెలిపారు. ఉద్దేశపూర్వకంగా అవాస్త వాలను కోర్టుకు నివేదిస్తే జాప్యాలు ఎదురై సరైన న్యాయం లభించదని స్పష్టం చేశారు. ఈ సంద ర్భంగా ఆయన చట్టాలు న్యాయ సేవలు పలువురు వ్యక్తం చేసిన సందేహాలను నివృత్తి చేశారు. తొలుతగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్మిక శాఖ ఐసీడీఎస్ స్టాల్స్ ను ఆయన పరిశీ లించారు చివరిగా కార్మి కులకు ఈ శ్రమ కార్డులు, పౌష్టికాహార కిట్లు దివ్యాం గులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. అదనపు సివిల్ జడ్జి యస్ శ్రీ రేఖ ప్రసంగి స్తూ అసంఘటిత రంగంలోని కార్మికులకు చట్టపరమైన సేవలు పట్ల సమగ్రమైన అవగాహన కలిగినప్పుడే న్యాయం చేకూరుతుందన్నారు.

పేదరిక నిర్మూలన ప్రభావ వంతమైన పథకాలు ప్రభుత్వాలు ప్రవేశపెట్టా యని వాటిని సద్వినియో గం చేసుకొని ఉన్నత మైన జీవనాన్ని గడపాలన్నారు.

మానసిక రోగులు మానసిక వికలాంగులకు చట్టపరమై న సేవలు అమల్లో ఉన్నా యని వాటిని సద్వినియో గం చేసుకోవాలన్నారు

చట్టాలు న్యాయస్థానాలు ద్వారా పిల్లలకు స్నేహ పూర్వకమైన సేవలు అందిస్తూ వారి భవిష్యత్తు మనుగడకు తోడ్పాటును అందించాలన్నారు. సమాజంలో న్యాయ సేవలు ప్రజలందరికీ అందాలని న్యాయశాఖ కొత్తపాకడలు తెలుసుకోవాలన్నారు. న్యా య సంహిత కొత్త మార్పు ల పై ప్రతి ఒక్కరూ అవగాహన మహిళలు, పిల్లలు, అసం ఘటిత కార్మికులు, దివ్యాం గుల కోసం నల్సా పరిచయ చేసిన నూతన లీగల్ సర్వీ సెస్ క్యాంప్, సామాజిక న్యాయం సాధికారతను సాధించేలా రూపొందించిందన్నారు మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, అసంఘటిత కార్మికులు లాంటి బలహీన వర్గాల కోసం న్యాయ సేవలను సమర్థవంతంగా అందించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమన్నారు.న్యాయ సంబంధిత సమాచారం, హక్కులు, ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల గురించి అవగాహన ప్రతి ఒక్కరికి ఉండాలన్నారు లోక్ అదాలత్ ద్వారాఉచిత న్యాయం పొందుట

న్యాయ సంబంధిత సందేహాలు, దినసరి జీవితంలో ఎదురయ్యే హక్కుల ఉల్లంఘన, సంక్షేమ పథకాలకు సంబంధించిన సమాచారం ప్రతి ఒక్కరూ పొంది సద్విని యోగం చేసుకోవాలన్నారు. మహిళలు, పిల్లలు, అసంఘటిత కార్మికులు, దివ్యాంగులును గుర్తించి, వారి అవసరాలకు న్యాయ ఆధారిత సేవల పట్ల అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎండి రహమతుల్లా ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వై శ్రీనివాస్ ఐసిడిఎస్ పిడి నాగమణి డిఆర్డిఏ పిడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది
### సీనియర్ నాయకుడు సత్యం



**రామచంద్రపురం (మనసులో మాట) నవంబరు 1..** నిరుపేదల బతుకుల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు భరోసాగా నిలుస్తున్నాయని, పేదల సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందని కూటమి పార్టీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం అన్నారు. మంత్రి సుభాష్ ఆదేశాలు మేరకు శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నియోజకవర్గంలోని కె. గంగవరం మండలంలోని బాలాంత్రం, పేకేరులో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అధికారులు, కూటమి పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడతూ రాష్ట్రంలో 62 లక్షల 95 వేల మందికి రూ.32,520 కోట్లు వెచ్చించి ఎన్టీఆర్ భరోసా పథకం కోసం కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. పూర్తిగా మంచానికే పరిమితమైన దివ్యాంగులకు రూ.15 వేలు పింఛను అందిస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ హామీలన్నీ సంపూర్ణంగా అమలు చేసామన్నారు. స్త్రీ శక్తి పథకం, తల్లికి వందనం పథకం, పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా 210 అన్నా క్యాంటీన్ లను పునరుద్ధరించి కేవలం 5 రూపాయలతో 2.5 లక్షల మంది పేదల ఆకలి తీర్చుతున్నామన్నారు. జీఎస్టీ రేట్లు భారీగా తగ్గించి ప్రజలకు మేలు జరిగేలా చేసామన్నారు. గత ప్రభుత్వం రైతులకు బకాయిలు పెట్టిన ధాన్యం డబ్బు రూ.1674 కోట్లు విడుదల చేసి 85 వేల మంది రైతులకు లబ్ధి కలిగించామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద సుమారు 46 లక్షల 85 వేల మంది రైతులకు లబ్ధి చేకూర్చా మన్నారు. ఆటో డ్రైవర్ ల సేవలో పథకం కూడా అమలు చేసాం అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, ఏ ఎమ్ సి చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ కె గంగవరం మండలం టీడీపీ అధ్యక్షుడు మేడిశెట్టి రవి కుమార్, స్వచ్ఛ భారత్ డైరెక్టర్ సలాది రమేష్, కూటమి పార్టీ నాయకులు, ఆయా పంచాయతీల సర్పంచ్ లు సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్య ఆర్థిక భరోసాకు పింఛన్లే కీలకం



**కాజులూరు (మనసులో మాట) నవంబర్ 1..** పేదల ఆర్థిక ఆరోగ్య భరోసాకు పింఛన్లు కీలకంగా మారాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి , సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు వాసంశెట్టి సత్యం అన్నారు. శనివారం మండలంలోని కోలంక కుయ్యేరు గ్రామాల్లో వృద్ధులకు వికలాంగులకు పెన్షన్లు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్రభుత్వం వృద్ధాప్యంలో ఏ ఒక్కరు ఆరోగ్య ఆర్థికంగా ఎవరు ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వం అందించిన విడతల వారిగా 3000 పెన్షన్ల ఇచ్చేవారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్కసారిగా వృద్ధులకు నాలుగు వేల రూపాయలు పెంచడం జరిగిందని వికలాంగులకు 6000 రూపాయలు పెంచడం జరిగిందని దీనితో వారు ఆరోగ్యపరంగా గాని జీవనోపాధిపరంగా ఇబ్బందులు పడకూడదని పింఛన్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

.మన సమాజంలో పేద ప్రజల జీవన స్థితి ఇప్పటికీ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందనీ ముఖ్యంగా వృద్ధాప్యంలో ఆదాయ వనరులు లేకపోవడం, ఆరోగ్య సమస్యలు పెరగడం, వైద్య ఖర్చులు అధికంగా ఉండటం వల్ల వారు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను అనుభవిస్తున్నారు. ఈ నేపథ్యంలో పేదల ఆరోగ్య ఆర్థిక భరోసాకు పింఛన్ పథకాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని తెలియజేశారు.పేద ప్రజలు సాధారణంగా అనధికారిక రంగాల్లో పనిచేస్తారనీ రోజువారీ కూలీలు, రిక్షా కార్మికులు, వ్యవసాయ కార్మికులు వంటి వృత్తులు. వీరికి స్థిరమైన ఆదాయం ఉండదనీ వయస్సు పెరిగిన తర్వాత వారు పని చేయలేని స్థితికి చేరుకుంటారని అప్పుడు వారి ఆరోగ్య సంరక్షణ, ఔషధాలు, వైద్య చికిత్సలకు కావలసిన నిధులు లభించవని ఇలాంటి సందర్భాల్లో ప్రభుత్వ పింఛన్ పథకాలు వారికి ఒక భరోసా కల్పిస్తాయన్నారు .పింఛన్ అనేది కేవలం ఆదాయ వనరే కాదు, అది ఒక సామాజిక భద్రతా సాధనంగా ఉంటుందన్నారు. వృద్ధాప్యంలో వ్యక్తికి స్వయం ఆధారతను ఇస్తుందన్నారు.వైద్య ఖర్చులను భరించే శక్తిని కల్పిస్తుందనీ కుటుంబంపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందనీ పేద వర్గాల్లో మానసిక ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందన్నారు భారత ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు పేదల కోసం పలు పింఛన్ పథకాలు అమలు చేస్తున్నాయనీ తెలిపారు.జాతీయ వృద్ధాప్య పింఛన్ పథకం ప్రధానమంత్రి శ్రమయోగి మాన్‌ధన్ యోజన, ఇది అసంఘటిత రంగం కార్మికులకు వృద్ధాప్యంలో నెలవారీ పింఛన్‌ను అందిస్తుంది. ఈ పథకాలు పేదల ఆర్థిక స్థితిని మెరుగుపరచడంలోనే కాక, వారి ఆరోగ్య సంరక్షణకు కూడా తోడ్పడుతున్నాయన్నారు. పేద ప్రజలకు ఆరోగ్య భద్రత, ఆర్థిక స్థిరత్వం కల్పించాలంటే పింఛన్ పథకాలను మరింత విస్తరించి, పారదర్శకంగా అమలు చేయాలి. ప్రతి పేద వ్యక్తికి వృద్ధాప్యంలో గౌరవప్ర దమైన జీవితం గడిపే అవకాశం ఉండాలన్నారు. ఈ పింఛన్ల కార్యక్రమంలో కోటిపల్లి, కాజులూరు సిరిపురం డిసిలు దాట్ల విజయ గోపాల్ రాజు లకాని కృష్ణ చైతన్య, వేపకాయల నారాయణరావు రామచంద్రపురం మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రీశ్వంత్ రాయ్ జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, అన్యం శ్రీరామచంద్రమూర్తి, ఎంపీడీ వో రాంబాబు మండల టిడిపి అధ్యక్ష కార్యద ర్శులు చవ్వాకుల నారాయణమూర్తి, మేడిశెట్టి పెద్ద, సహకార సంఘం అధ్యక్షులు బొండా వెంకట నరసింహనాయుడు మాజీ సహకార సంఘ అధ్యక్షులు దంతులూరి వెంకట నరసింహ రాజు భూపతిరాజు రామచంద్రరాజు స్థానిక నాయకులు దంతులూరి వంశీ సాగిసాయిరాజు బోండా కృష్ణ వనుము వీరబ్రహ్మం సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య కమ్యూనిటీ భవనం శంకుస్థాపనకు
# ఎమ్మెల్యే నెహ్రూకు ఆహ్వానం

**జగ్గంపేట (మనసులోమాట) నవంబర్ 1..** జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే స్వగృహంలో గండేపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వాకచర్ల బాబ్జి ఆధ్వర్యంలో నవంబర్ రెండవ తేదీ ఆదివారం నిర్వహిస్తున్న ఆర్యవైశ్య వనభోజనాలకు ఆహ్వానం పలికి ఆర్యవైశ్య కమిటీ భవనానికి స్థలం కేటాయించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కృతజ్ఞతలు తెలియజేసి ఆదివారం ఎమ్మెల్యే చేతుల మీదుగా కమ్యూనిటీ భవన శంకుస్థాపనకు నిర్వహించేందుకుఎమ్మెల్యే నెహ్రూను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా గండేపల్లి లో ఆర్యవైశ్య కమ్యూనిటీ భవనం నిర్మించుకుందామని ప్రయత్నాలు చేస్తున్న మాకు ఎమ్మెల్యే నెహ్రూ సహకారంతో స్థలం కేటాయించి పంచాయితీ తీర్మానం చేసి నవంబర్ రెండో తేదీన ఆయన చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలోజల్లూరి ప్రదీప్, మామిడిపాక వెంకటరత్నం, వాకచర్ల బాబ్జి, వాకచర్ల నాగేశ్వరరావు, వాకచర్ల గోపి, మాతంశెట్టి రాము, సత్యవరపు బాబి, సత్య వరపు ప్రసాద్, ఎలమాటి కాశి, రెడ్డి సుబ్బారావు, ఇప్పర్ల బాబి తదితరులు పాల్గొన్నారు

## జగ్గంపేటలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న
# జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్



**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 1..** జగ్గంపేట గ్రామంలో నిర్వహించిన ఎన్‌టీఆర్ భరోసా సామాజిక పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు,జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి అర్హులైన లబ్ధిదారులకు జ్యోతుల నవీన్ పెన్షన్‌లు అందజేశారు.ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ, పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ఎవరూ ఆర్థికంగా గానీ, సామాజికంగానీ వెనుకబడకూడదు అనే ఆలోచన తో అర్హుడైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రతిక్షణం ప్రజా సంక్షేమం, ప్రజా అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని నవీన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, భూపాలపట్నం ప్రసాద్, కోండ్రోతు శ్రీను, తుమ్మల కిషోర్, బండారు నాని తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ పార్కులను ప్రైవేటీకరిస్తే
# ప్రజలంత వ్యతిరేకించండి

- పార్కులను ప్రైవేటీకరణ చూస్తూ ఊరుకోం ఉద్యమం చేపడుతాం
- గాంధీనగర్ పార్క్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ కుమార్ పిలుపు



**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 1..** ప్రతీ నిత్యం పార్కులో ఉదయం సాయంత్రం వాకింగ్, జాగింగ్, ఎక్సర్సైజ్, యోగ వంటి వాటికోసం విచ్చేయుచున్న ప్రజలందరూ పబ్లిక్ పార్కులను ప్రైవేటీకరిస్తే వ్యతిరేకించాలని గాంధీనగర్ పార్క్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ కుమార్ శనివారం పిలుపునిచ్చారు. కాకినాడ గాంధీనగర్ పార్క్ వద్ద శనివారం ఉదయం గాంధీ నగర్ పార్క్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ ఆధ్వర్యంలో వాకర్స్, షటిల్ టీమ్స్, యోగ సభ్యుల ఆధ్వర్యంలో నిరసన చేయటం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పబ్లిక్ పార్కులను ప్రైవేటీకరణ చేసి ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించాలనే విధానాన్ని వెనక్కి తీసుకోవాలని, సామాన్య, మధ్య తరగతి ప్రజలకు పబ్లిక్ పార్కులను దూరం చేయొద్దని, అందరికీ అందుబాటులో ఉండే పబ్లిక్ పార్కులను ప్రభుత్వం లోనే కొనసాగించాలని, నగరపాలక సంస్థ మున్సిపల్ కార్పొరేషన్ కి వచ్చే ఆదాయంతో, ప్రత్యేక నిధులతో పార్కులను అభివృద్ధి చేయాలని అన్నారు. పార్కులను ప్రైవేటీకరిస్తే ఎంట్రన్స్ రుసుము వసూలు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తారని ప్రజలు పార్కులను ప్రైవేటేకరణను పై అవగాహన కల్పిస్తూ పద్ధతిని వ్యతిరేకించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, గోడి వెంకట్ లు మాట్లాడుతూ గత ప్రభుత్వం లోనే పార్క్ లను ప్రైవేటీకరించుటకు కౌన్సిల్ ఆమోదానికి చర్చ పెట్టగా దానిని కాకినాడ లోని కౌన్సిలర్స్ అంతా ఏకగ్రీవంగా వ్యతిరేకించారని, ప్రజలు నిత్యం ఆహ్లాదకరంగా ఉండే ప్రదేశం పార్కులని అలాంటి పార్కులను ప్రైవేటీకరణ చేస్తే ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని వారన్నారు. పబ్లిక్ పార్కులను ప్రైవేటీకరిస్తే ప్రజా ఉద్యమాలు చేపడతామని వారన్నారు.అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ తోకల ప్రసాద్ మాట్లాడుతూ కాకినాడ పరిధిలో ఉన్న 9 పార్కులను ప్రైవేటు వ్యక్తులుకు అప్పగిస్తున్నారని, అన్ని పార్కుల్లో ఉన్న అసోసియేషన్ల ద్వారా నిరసనలు వ్యక్తం చేయాలని జె ఎ సి ద్వారా త్వరలో జిల్లా కలెక్టర్ కలుస్తామని ఆయన అన్నారు. గాంధీనగర్ పార్క్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, పార్క్ లను ఉపయోగిస్తున్న వారంతా ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి 27వ సప్తాహ మహోత్సవాలు ప్రారంభం

**గొల్లప్రోలు (మనసులో మాట) నవంబరు 1:** గొల్లప్రోలు మండల పరిధి దుర్గాడ గ్రామంలో ప్రసిద్ధి గాంచిన శ్రీశ్రీశ్రీ పంచాయతన సమేత శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం 27వ సప్తాహ భజన కార్యక్రమాల మహా యజ్ఞం ని ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు,దత్తు సోదరులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం శుభముహూర్తంలో ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తు సోదరులు ఆలయ సేవాసభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలన, మహాగణపతి పూజ, పుణ్యాహవాచన, మండపారాధన, పార్వతీ పరమేశ్వరుల పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఆ తర్వాత నీరాజన మంత్రపుష్పాలతో భజన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రాంగణం అంతా భక్తజనసంద్రంగా మారింది. సప్తాహం ప్రారంభమైన సందర్భంగా గ్రామస్తులు, భక్తులు, ఆలయ సేవాసభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భజన గోష్ఠులు, హారతుల మధ్య ఓం నమః శివాయ నినాదాలుతో ఆలయం అంతా మార్మోగింది.ఆలయ సేవాసభ్యులు మాట్లాడుతూ....ఈ సప్తాహ మహోత్సవం వారం రోజుల పాటు భక్తి వైభవంగా కొనసాగుతుందని, ప్రతిరోజు ఉదయం %-% సాయంత్రం భజనలు, పురాణ పారాయణం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. అంతేకాకుండా ఆఖరి రోజున మహాపూర్ణాహుతి, అర్చకుల ఆశీర్వచనాలు, అనంతరం అన్న సమారాధన కార్యక్రమని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం....



**ఏలేశ్వరం (మనసులో మాట ) నవంబర్ 1..** ఏలేశ్వరం పట్టణంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ గొల్లపూడి త్రిమూర్తులు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ముందుగా నగర పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి అయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర పంచాయతీ కౌన్సిలర్లు అలమండ చలమయ్య,బొద్దిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి విచ్చేసి పొట్టి శ్రీరాములు విగ్రహనికి పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.

ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు జయంతి రోజునే ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవంగా జరుపుకోవడం మనందరి అదృష్టమని ఆంధ్ర రాష్ట్ర కోసం ఆరోజుల్లో పొట్టి శ్రీరాములు సుమారు 57 రోజులు అమర నిరాహార దీక్ష చేసి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించిన మహాను భావుడని కొనియాడారు.అనంతరం గొల్లపూడి త్రిమూర్తులు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకకి ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలకి హాజరైన నాయకులకు ఆర్య వైశ్య సోదరులకు తన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియచేసారు ఈ కార్యక్రమం లో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వాగు రాజేష్ చిక్కాల లక్ష్మణరావు,వాగు కామేశ్వరరావు, గ్రంధి కృష్ణ,రత్నాజీ, గొల్లపూడి సత్యనారాయణ జి. సత్తిబాబు ముప్ప మూర్తి జి. నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# నన్నయలో పొట్టి శ్రీరాములు జయంతి




**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 1:** అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలు కొనసాగించాలని వీసీ ప్రొఫెసర్ ఎస్ ప్రసన్న శ్రీ అన్నారు. ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎస్ ప్రసన్న శ్రీ హాజరై అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలు కొనసాగించాలని అన్నారు. రాష్ట్ర అవతరణను పురస్కరించుకుని ఛాయా చిత్రాలను ప్రదర్శించారు. ముందుగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగాన్నిచేసి ప్రత్యేక తెలుగు రాష్ట్రం ఆవిర్భావానికి కారణమయ్యారని, ఆ మహనీయుని త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ మన రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కార్యోన్ముఖులు కావాలని పిలుపు నిచ్చారు. విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ వివిధ జిల్లాల, రాష్ట్ర రాజకీయ, వ్యవసాయ, సంక్షేమ, అభివృద్ధి రంగాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రదర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి విద్యార్థుల కు ఉన్న అవగాహనను పలు ప్రశ్నల ద్వారా అడిగి వారిని ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కేవీ స్వామి, ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డీ జోతిర్మయి, విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ కే జోసెఫ్ స్టీఫెన్, డాక్టర్ ఎం నానిబాబు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎం గోపాలకృష్ణ, ఇతర విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల విద్యార్థులు పొలిటికల్ సైన్స్ విద్యార్థులు ప్రదర్శించిన రాష్ట్ర సమాచారాన్ని తిలకించారు.

# విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన

### సదస్సు నిర్వహించిన ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ ఎన్. రమేష్



**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 1..** కాకినాడ వెంకట నగరంలో ఉన్న ప్రగతి జూనియర్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై హెల్మెట్ వాడకం పై ఈవ్ టీసింగ్ సైబర్ నేరాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తూ వీడియోల రూపంలో చూపించి విద్యార్థిని విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహనలో కార్యక్రమాన్ని ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ ఎన్ రమేష్ నేతృత్వంలో ఎస్సై బి శంకర్రావు సిబ్బంది పాల్గొని శనివారం అవగాహన కల్పించారు.దీనిలో భాగంగా మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని ఈ విషయమై తమ కుటుంబ సభ్యులకు తమ తల్లి తండ్రులకు తెలియజేయాలని ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్స్ వాహనాలను డ్రైవింగ్ చేయడం వల్ల జరుగు ప్రమాదములు గురించి పోలీస్ విద్యార్థుల కు అవగాహన చేసారు. జీబ్రా లైన్స్ లేని ప్రదేశములలో రోడ్డు ను ఏవిధంగా దాటాలి, ట్రాఫిక్ సిగ్నల్స్ వలన ఉపయోగములు వారు విద్యార్థుకు వివరిస్తూ అవగాహనా కల్పించారు. ఆటోలలో ప్రయాణం చేసేటప్పుడు ఆ ఆటో డ్రైవర్ పరిమితికి మించి ఎక్కువ మందిని ఆటోలలో ఎక్కించేటప్పుడు వారికీ అవగాహనా కల్పించి ఆటోలలో వెనుకవైపు ఆటో డ్రైవర్ కి ఇరువైపులా కూర్చోరాదని పోలీస్ నిబంధన పాటించమని తెపాలన్నారు. అలాగే బస్సులలో ప్రయాణం చేసేటప్పుడు ఫుట్ పాత్ ఉండకూడదన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా అతి వేగముగా నడపడం వలన కలుగు ప్రమాదాలు గూర్చి అవగాహన కల్పించారు. సీట్ బెల్ట్ పెట్టుకోకుండా వాహనాలు నడపడం వలన కలుగు ప్రమాదాలు గురించి బైక్ స్టంట్స్ చేయడం వలన కలుగు ప్రమాదాలు గురించి హెల్మెట్ యొక్క ఉపయోగాలు వాటిని పెట్టుకోకుండా మోటార్ సైకిల్స్ నడపడం వలన కలుగు ప్రమాదాలు గురించి సడన్ డోర్ ఓపెన్ వలన జరుగు ప్రమాదములు గురించి వివరించారు. పవర్ పాయింట్లను ప్రజెంటేషన్ లో భాగంగా వీడియోల రూపం లో విద్యార్థిని విద్యార్థులకు చూపించి వారికీ అవగాహన కల్పించారు.ఈవ్ టీసింగ్ మహిళల భద్రతల గురించి కూడా వారు అవగాహన కల్పించడం జరిగింది. సైబర్ నేరల పైన విద్యార్థుల కు ఆన్లైన్ మోసాలు ఫేక్ లోన్స్ మోసాలు, ఆన్లైన్ జాబ్స్/వర్క్స్ డిజిటల్ అరెస్టు 112, 1930, 1972 కాల్స్ యొక్క ఉపయోగములు గురించి వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు ట్రాఫిక్-1 ఇన్స్పెక్టర్ ఎన్. రమేష్, ఎస్ ఐ బి . శంకర్ రావు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు



**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 1..** భారత స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్యమైన పాత్ర పోషించడమే కాకుండా గిరిజనుల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడు భగవాన్ బిర్సా ముండా అని ట్రైనీ కలెక్టర్ మానీషా పేర్కొన్నారు.శనివారం కాకినాడ కలెక్టరేట్ లో భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతిని కార్యక్రమాన్ని పురస్కరించుకుని భగవాన్ బిర్సా ముండా చిత్ర పటాన్ని ట్రైనీ కలెక్టర్ మానీషా, జిల్లా ఎస్టీ సంక్షేమ, సాధికారిత అధికారి ఎన్.నాగ మల్లేశ్వరరావు, కేఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి ఇతర అధికారులు పూలమాలలతో అలంకరించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ మానీషా మాట్లాడుతూ 19వ శతాబ్దపు చివరి రోజుల్లో నేటి బీహార్, ఝార?ండ్ ఆటవిక ప్రాంతాల్లో బ్రిటిషు కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి భగవాన్ బిర్సా ముండా సారథ్యం వహించారన్నారు. ఆయన 22 ఏళ్ల వయసులోనే బ్రిటీషర్లపై తిరుగుబాటు చేయడం ద్వారా భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ప్రముఖ వ్యక్తిగా నిలిచారని ట్రైనీ కలెక్టర్ మానీషా కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎన్.నాగ మల్లేశ్వరరావు మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు పురస్కరించుకుని గిరిజన సమాజ చరిత్ర, వారసత్వం, సాంస్కృతిక విలువలను ప్రతిబింబించేలా ఈ నెల 01 నుంచి 15 వరకు ఉత్సవాలు యువతకు స్ఫూర్తినిచ్చేలా నిర్వహిస్తు న్నమన్నారు. కేంద్ర ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో "భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి జంజాతీయ గౌరవ దినోత్సవం" సందర్భంగా నవంబర్ 01 నుంచి 15 వరకు దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో కాకినాడ జిల్లాలో జన్ జాతీయ గౌరవ దినోత్సవం ఉత్సవాలు - 2025 ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసేమన్నారు. నవంబర్ 01న భగవాన్ బిర్సా ముండా, ఇతర స్వాతంత్ర్య సమర యోధులు జ్ఞాపకార్థం మొక్కల పెంపకం కార్యక్రమం, గిరిజన స్వాతంత్య పోరాట యోధుల చిత్ర పటాలకి పూలమాలలు అలంకరణ, కార్నివాల్ ప్రారంభోత్సవం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమాలలో కలెక్టరేట్ ఏవో ఎస్.రామ్ మోహన్ గిరిజన సంక్షేమ శాఖ కార్యలయం సిబ్బంది, కలెక్టరేట్ కార్యలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపురంలో పింఛన్ల పంపిణీ చేపట్టిన ఎమ్మెల్యే



**పెద్దాపురం (మనసులో మాట) నవంబర్ 1..** కాకినాడ జిల్లా పెద్దాపురంలో శనివారం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పింఛన్ల పంపిణీ చేపట్టారు. పేద ప్రజల భద్రత కోసమే ఎన్టీఆర్ భరోసా పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని ఎమ్మెల్యే చినరాజప్ప తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పింఛన్లను అందిస్తుందని, రికార్డ్ స్థాయిలో ఎన్నికల హామీలో అత్యధిక స్థాయిలో పింఛన్లను అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే చినరాజప్ప తెలిపారు. రాజా సూరిబాబు రాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, టౌన్ టిడిపి అధ్యక్షులు రంది సత్యనారాయణ, మహమ్మద్ అరిఫ్ అలీ, ఏళ్ళ వీరబాబు, వంగలపూడి సతీష్ శెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి



**రామచంద్రపురం (మనసులో మాట) నవంబర్ 1..** మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వైయస్ఆర్సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు రామచంద్ర పురం నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్ అన్నారు. రామచంద్రపురం మండలంలోని వెల్ల, కందులపాలెం, తాటిపల్లి, నరసాపురపు పేట, ఓదూరు, చోడవరం గ్రామాల్లో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి, వారి నష్టాన్ని అంచనా వేసి తగిన పరిహారం చెల్లించాలి అని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పోలినాటి వరప్రసాద్, ఎంపీపీ అంబటి భవాని, సర్పంచులు ఎంపిటీసీలు, నాయకులు, అనుబంధ విభాగ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రామేశ్వరంలో నీట మునిగిన జగనన్న కాలనీ

**పెదపూడి (మనసులో మాట) నవంబర్ 1..** పెదపూడి మండలం రామేశ్వరం జగనన్న కాలనీ శనివారం ఏలేరు వరద కారణంగా నీట మునిగింది. ఏలేరు ప్రాజెక్టు నుండి పెద్ద ఎత్తున వరద నీటిని విడుదల చేయడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని జగనన్న కాలనీ ప్రజలు వాపోతున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు తమను ఆదుకోవాలని జగనన్న కాలనీ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. పెదపూడి రెవెన్యూ తహశీల్దార్ సీతాపతి రావు, వీఆర్వో అంజిబాబు, గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రసన్న ఆంజనేయులు జగనన్న కాలనీ ప్రాంతాన్ని పరిశీలించారు. వరద పరిస్థితిని కాకినాడ ఆర్డిఓ మల్లిబాబు, జిల్లా కలెక్టర్ ఇతర అధికారులకు నివేదిస్తామని తెలిపారు. ఏలేరు వరద మరింత పెరిగే ప్రమాదం ఉందని రామేశ్వరం జగనన్న కాలనీ ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## వాడపల్లి ఆలయానికి పోటెత్తిన భక్తులు



**ఆత్రేయపురం (మనసులో మాట) నవంబర్ 1..**కోనసీమ తిరుమల గా పేరుగాంచిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం శనివారం ఏకాదశి కావడంతో వేకోజము నుండి బారులు తీరిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. తమ మొక్కలు తీర్చుకున్నారు. ఆలయ



అసిస్టెంట్ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు చైర్మన్ ముదునూరి వెంకటరాజు భక్తులు లకు అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశారు. పిల్లలకు పాలు బిస్కెట్లు, క్యూ లైన్ లో భక్తులకు త్రాగునీరు అందజేశారు. అలాగే ఉచిత వాహన సర్వీసు తో భక్తులకు సౌకర్యాలు అందజేశారు. ఉదయం ఉచిత ప్రసాదం, అనంతరం అన్నదానం, భక్తులకు అందజేశారు.

## దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమం ఎన్టీఆర్ భరోసా పెన్షన్



**పల్నాడు (మనసులో మాట) నవంబర్ 1 :** దేశంలోని అతిపెద్ద సంక్షేమ కార్యక్రమం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అని టిడిపి నాయకులు వెన్నా సీతారామిరెడ్డి అన్నారు. బెల్లంకొండ మండలంలోని నాగిరెడ్డి పాలెం గ్రామంలో పెదకూరపాడు శాసన సభ్యుడు భాష్యం ప్రవీణ్ ఆదేశాలతో శనివారం ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు.వితంతు వృద్ధాప్య దివ్యాంగులు వంటి వారికి ఆర్థిక భరోసా కల్పించేలా ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తుందని పెన్షన్లు పెంచి వాటిని సకాలంలో అందించడం ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన మాట నిలబెట్టుకున్నాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు బద్దూరి వీరారెడ్డి, బద్దూరి సుబ్బారెడ్డి,వెన్నా కోటిరెడ్డి,బద్ధూరి రామిరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు అవినీతిని అరికట్టడంలో ముందుండాలి

### డి.ఎస్.పి శ్రీహరిరాజు



**గండేపల్లి (మనసులో మాట) నవంబర్ 1..** సూరంపాలెం పవర్ గ్రిడ్ కార్పొరేషన్ లో విజిలెన్స్ అవగాహనా వారోత్సవాల ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా పెద్దాపురం డి.ఎస్.పి డి.శ్రీహరిరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు అవినీతిని అరికట్టడంలో భాగమవ్వాలనీ, ప్రజలందరికీ తమ వంతు సహకారంగా అవినీతికి వ్యతిరేకంగా అవగాహన పెంపొందించాలని సూచించారు.ఉద్యోగులంద రూ అవినీతికి తావు లేకుండా అంకిత భావంతో పనిచేయాలని అన్నారు. ప్రతిఏటా విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలు నిర్వహించి అవగాహన కల్పించడం సమాజానికి ఎంతో ఉపయోగకరమన్నారు. సైబర్ నేరాల గురించి ఉద్యోగులందరికీ వివరించారు. తమ పిల్లలకు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించాలని కోరారు. సమాజంలో జరిగే అవినీతిని ఏ విధంగా గుర్తించాలి, ఏ విధంగా అరికట్టాలి అనే విషయంపై ప్రసంగిస్తూ భారతదేశం ఈరోజు తీసుకుంటున్న వివిధ అవినీతి నిరోధక చర్యల గురించి తెలియజేశారు . ఈ సందర్భంగా డిజిఎం పవన్ కుమార్ మాట్లాడుతూ, విజిలెన్స్ అవగాహనా వారోత్సవాల సందర్భంగా పవర్ గ్రిడ్ నిర్వహించిన వివిధ పాఠశాల, కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. తదుపరి పెద్దాపురం డి.ఎస్.పి. శ్రీహరిరాజు పవర్ గ్రిడ్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పవరగ్రిడ్ మేనేజర్లు కోటేశ్వరరావు, నవీన్, సంస్థ ఉద్యోగులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## వెంకటేశ్వర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు

**ముమ్మిడివరం(మనసులో మాట) నవంబరు 1:** ముమ్మిడివరం నగర పంచాయతీ పల్లెపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ హరి సాకేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక రెండవ శనివారం పురస్కరించుకొని స్వామి వారికి తెల్లవారుజామున నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ మాజీ ఎంపీ అనురాధ లతోపాటు పలువురు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించగా వారికి ఆలయ కమిటీ అధ్యక్షులు పెనుమత్స చిట్టి రాజు స్వాగతం పలికారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించబడిన అరుణాచలేశ్వర ఆలయంలో భక్తులు గిరిప్రదక్షిణ చేసి అరుణాచలేశ్వరుని దర్శించుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## అమలాపురం ఆర్టీసీ డిఎం గా శర్మ



**అమలాపురం (మనసులో మాట) నవంబరు 1:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముఖ్య కేంద్రమైన అమలాపురం ఆర్టీసీ డిపో మేనేజర్ గా డిఎల్ఎన్ శర్మ శనివారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ ఆర్టీసీ ప్రధాన కార్యాలయం లో మెకానికల్ విభాగం లో అసిస్టెంట్ ఇంజనీర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తూ బదిలీపై అమలాపురం డిఎం గా వచ్చినట్లు శనివారం అయిన ఒక ప్రకటనలో తెలిపారు. ఇక్కడ ఇన్చార్జిగా డిఎంగా బాధ్యతలు నిర్వహించిన రావులపాలెం డిపో మేనేజర్ వైవిఎన్ కుమార్ శనివారం ఆయనకు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ అమలాపురం ఆర్టీసీ డిపోను అభివృద్ధి పథంలో నడిపించుటకు తన వంతు కృషి చెస్తానని సిబ్బంది తనకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అసోసియేషన్ నాయకులు సిబ్బంది హైర్ బస్ యజమానులు పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపిణీ కూటమితోనే సాధ్యం



**పల్నాడు, నవంబర్ 1, (మనసులో మాట):** ప్రతి నెల 1 వ తారీఖున పెన్షన్లు పంపిణీ చేయాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని బెల్లంకొండ మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుంజా గంగారావు అన్నారు. బెల్లంకొండ మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో పెదకూరపాడు శాసనసభ్యుడు భాష్యం ప్రవీణ్ ఆదేశాలతో టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి తెల్లవారుజామునే ఇంటింటికి తిరిగి పెన్షన్ల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తారీకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ తో అవ్వ తాతల ముఖాలలో చిరునవ్వుల చింది పండుగ వాతావరణం నెలకొందన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలతో అభివృద్ధి సంక్షేమంతో దూసుకు వెళ్తుందని, గత వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం జాడే కనిపించక పోవడంతో కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓర్చు రాంబాబు, నితీష్ మణికంఠ, వెంకటగిరి,ఏసు పాదం, తదితరులు పాల్గొన్నారు.



# మళ్లీ మళ్లీ అవే గండ్లను..

# అధికారుల నిర్లక్ష్యంతో రైతులకు కడగండ్లు

- గత ఏడాదే పడిన గండి..పుడ్చాలని కోరిన రైతులు.
- గండ్లకు తూతూ మంత్రంగా పైపై మెరుగులు దిద్దిన వైనం..
- కాలక్షేపం చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు
- వేల ఎకరాలు వరదార్పణం..
- రైతులు స్వయంగా గండ్లు పూడ్చుకుంటున్న వైనం..





**పిఠాపురం (మనసులో మాట) నవంబరు 1:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో జల వనరుల శాఖ అధికారుల అలసత్వం వలన ప్రతి ఏడాది వేలాదిమంది రైతులకి భారీ నష్టం తప్పట్లేదు, గత ఏడాది వచ్చిన వరదలకు పడ్డచోటే మళ్ల గండ్లు పడ్డాయని రైతులు ఆరోపణ.. బలంగా గండ్లు పూడ్చి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కంటి చూపు చర్యగా తూతూ మంత్రంగా పై పైన మట్టితో గండ్లను పూడ్చడం మూలంగానే మరలా అదే ప్రాంతంలో గండ్లుపడి నీరు పొలాలలోకి ప్రవహిస్తుందని రైతులు వాపోయారు, పిఠాపురం నియోజకవర్గం లో ఈ ఏడాది కూడా రైతులు ఎంతో ఆశతో ఖరీఫ్ సాగు చేపట్టారు , ఎకరాకు 25నుండి 30 వేలు పెట్టుబడి వరకు పెట్టుబడి అయిందని రైతులు తెలుపుతున్నారు. పంట కూడా ఆశాజనకంగా ఉంది. మంచి దిగుబడి వస్తుందని ఎదురు చూస్తున్నారు. ఈ తరుణంలో తుపాను అనంతరం ఏజెన్సీ ప్రాంతాలలో కురిసిన భారీ వానలతో ఏలేరు ఆనకట్టకు ఎగువ ప్రాంతాల నుండి వచ్చిన ఇన్ ఫ్లో దిగువకు విడుదల చేశారు. గురువారం ఉగ్రరూపం దాల్చిన ఏలేరు ప్రాజెక్టు నుండి నీటిని దిగువకు విడుదల చేయడంతో పిఠాపురం లోని గొరిఖండి కాలవకు పలుచోట్ల గండ్లు పడి వరద నీరు పొలాలను ముంచెత్తింది. పిఠాపురం నియోజకవర్గ పరిధిలో సుమారు 5 వేల ఎకరాలు వరి పంట నీట మునిగింది. కంకి వేసిన పంట రెండు రోజులు గా నీటిలో నానుతోందని రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. రోజులు తరబడి ముంపుకు గురి కావడం వలన కనీసం గడ్డి కూడా చేతికి రాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఏలేరు ప్రాజెక్టు నుండి దిగువకు విడుదల చేస్తున్న నీటితో పిఠాపురం రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారు, ఆరుగాలం శ్రమించి ఎండనకా వాననకా కష్టపడి పండిస్తున్న పంట చేతికి వచ్చే సమయంలో ఏలేరు జలాలతో ప్రతి సంవత్సరం ఇలాగే నష్టపోతున్నామని రైతులు తెలియజేశారు, పిఠాపురం నియోజకవర్గంలో గల గొరిఖండి కాలవ కు సుమారు 10 ప్రాంతాలలో గండ్లు పడినట్లు అధికారులు గుర్తించారు,

ప్రభుత్వాలు మారిన తమ తలరాతలు మారడం లేదంటూ పలువురు రైతులు కన్నీటి పర్యంతం అయ్యారు పిఠాపురం మండలంలోని జగపతి రాజ పురం, గోకివాడ, జములపల్లి గ్రామాలలో వరి పంట నీట మునిగింది, గొల్లప్రోలు మండలంలో కూడా పలు పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి, అయితే ఇంకా ఏలేరు జలాశయం నుండి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు దీనితో ఉధృతంగా కాలువలు నిండు కుండలాగా ప్రవహిస్తున్నాయి, ఇప్పటికే 35 వేల క్యూసెక్కులు జలాశయం నుండి విడుదల చేసినట్లు అధికారులు తెలియజేశారు. రోజు రోజుకి నీటి తీవ్రత మరింత ఉధృతం అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు , గండ్లకు పైపై మెరుగులు దిద్ది బిల్లులు పాస్ చేయించుకున్నారని రైతులు ఆరోపించారు, వర్షాలు లేని సమయంలో బలహీనమైన గట్లను గుర్తించి మరమ్మత్తులు చేసి ఉంటే ఈ పరిస్థితులు రాకుండా ఉండేవని రైతులు వాపోయారు, అధికారులు నిర్లక్ష్యం మూలంగానే ఈ నష్టం జరిగిందని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని వలువురం రైతులు డిమాండ్ చేశారు, గొల్లప్రోలు టోల్ ప్లాజా సమీపంలో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న గొరిఖండి కాలువ ఉధృతంగా ప్రవహిస్తుంది, గోరికండి కాలవ పిడిం దొడ్డి ప్రాంతంలో భారీ గండ్లు పడడం మూలంగా ఆ ప్రాంతంలో పొలాలన్నీ చెరువులును తలపిస్తున్నాయి, ఏలేరు ప్రాజెక్టు లో నీరు తక్కువ ఉంటే పిఠాపురం నియోజకవర్గ రైతుల పంటలకు నీరు అందించడం లేదని ఒకవేళ జలాశయం నిండిపోతే ఆ వరద నీటిని మాత్రం పిఠాపురం విడిచి పెట్టడం దారుణమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా నాయకులు స్పందించి ఏలేరు ఆధునీకరణ చేపట్టి తమ పొలాలకు రక్షణ కల్పించాలని ఒక పంట మాత్రమే చేతికొస్తుందని రెండ వ పంటను పలుసంవత్సరాలుగా కోల్పోతున్నామంటూ రైతులు తెలియజేశారు..

> గొరిఖండి కాలువకి గతంలో అధికారులు తూతూ మంత్రంగా గండ్లను పూడ్చారు, కాలువ పక్కన పొలాల్లో గల మట్టిని తీసుకుని మట్టితోనే గట్లను బలపరిచారు, నేడు బలహీనంగా ఉన్న గండ్లు గట్ల అంచుల ద్వారా పొలాలలోకి అడుగుభాగం నుండి నీరు చేరుతుంది, గ్రావెల్ ఇసుక సిమెంట్ తో గండ్లను పూడ్చి ఉంటే ఇంత సమస్య ఉండకపోదును, రెండు మూడు రోజులు పొలాలలో నీరు ఉంటే పంట కుళ్లిపోయి తీవ్ర నష్టం వాటిల్లుతుంది ప్రభుత్వమే ఆదుకోవాలి.
>
> **మొరుకుర్తి సూరిబాబు**
> రైతు, రాపర్తి గ్రామం



> అధికారుల నిర్లక్ష్యంతో వ్యవహరించడం మూలంగా నేడు కాలువకు పడ్డగండ్లను, గట్లను స్వయంగా మేమే పూడ్చుకుంటున్నాము, పగలు రాత్రి కష్టపడి వ్యవసాయం చేసుకుంటున్నాం, పంటలు కోతకు వచ్చే సమయంలో ప్రతి సంవత్సరం ఇలాగే ఇబ్బంది పడుతున్నాం. రైతులు కష్టాలు పట్టించుకునే నాధుడే లేడు.. ప్రభుత్వం సహాయం చేయకపోతే అప్పుల పాలవుతాం.
>
> **ఎం.రాజు,** రాయవరం గ్రామం. రైతు..



**గొరిఖండి కాలభ వద్ద ఏర్పడిన గండ్లను పరిశీలించిన అధికారులు నాయకులు**

పిఠాపురం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త మర్రెడ్డి శ్రీనివాసరావు శనివారం ఉదయం గొల్లప్రోలు టోల్ ప్లాజా వద్ద గల గొరిఖండి కాలవ పిడుందొడ్డి ప్రాంతంలో పడిన భారీ గండ్లను జల వనరుల శాఖ ధవలేశ్వరం ప్రాజెక్టు సూపరెంటెండెంట్ ఇంజనీర్ కె గోపీనాథ్ తో కలిసి పరిశీలించారు , గండ్లను పూడ్చేందుకు సహాయక చర్యలు చేస్తున్నామన్నారు. వరద ఉధృతి తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతులు ఆందోళన చంద వద్దన్నారు. ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందని తెలిపారు. ఇప్పటికే అధికారులు నష్టపరిహారం కోసం అంచనాలు సేకరిస్తున్నారని తెలిపారు. ఉన్నతాధికారులతో చర్చించి పిఠాపురం రైతులకు ఏలేరు ముంపు తగ్గించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. వరద ఉధృతి తగ్గిన వెంటనే అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు మరియు మరమ్మతులు కోసం ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టిలో పెట్టునున్నట్లు తెలిపారు .

ఏలూరు ప్రాజెక్టు వైస్ చైర్మన్ వూటా నాని బాబు మాట్లాడుతూ ఏడు చోట్ల గండ్లు గుర్తించామన్నారు. తమ పొలాలను రక్షించుకునేందుకు అవసరమైన మేరకు రైతులకు ఇసుక బస్తాలను అందిస్తున్నామన్నారు. ఏలేరు ఆధునీకరణ విషయమై వరదలు తగ్గిన వెంటనే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు సమస్య తీవ్రతను వివరించి త్వరలోనే నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తామని తెలిపారు.







## పెన్షన్ పంపిణీలో ఎమ్మెల్యే యనమల దివ్య

**కోటనందూరు (మనసులో మాట) నవంబర్ 1..** కోటనందూరు పర్యటనలో భాగంగా ఇవాళ టీజేనగరం గ్రామంలో యనమల దివ్య కు కూటమి నేతలు ఘనస్వాగతం పలికారు అనంతరం సీనియర్ నేతలు యనమల రాజేష్ చింతంనీడి అబ్బాయి మండల సీనియర్ నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్ళిన యనమల దివ్య ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు అందజేసారు ఈసందర్భంగా ఎమ్మెల్యే యనమల దివ్య మాట్లాడుతూ ఓవైపు సంక్షేమ పధకాలను అమలు పరుస్తూనే మరో వైపు సమాంతరంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. పేదల ఆర్థిక స్వావలంభనే కూటమి ప్రధాన అజెండా అని యనమల దివ్య పేర్కొన్నారు. అనంతరం ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన బొద్దవరం గ్రామానికి చెందిన సుర్ల రాజబాబు కుటుంబానికి ఎమ్మెల్యే 5లక్షల భీమా చెక్కును అందజేసారు ఈకార్యక్రమంలో సీనియర్ నేతలు గాడి రాజబాబు, అంకంరెడ్డి రమేష్,పెనుమచ్చ నాగేశ్వరరావు, పోతల సూరిబాబు గొర్లి అచ్చియ్య నాయుడు,పెంటకోట భాస్కర సత్యనారాయణ, దంతులూరి చిరంజీవి రాజు,బంటుపల్లి వెంకటేశ్వర రావు ,రుత్తల శ్రీనివాస్ ,సామినీడి కృష్ణార్జున , సుర్ల అప్పలనాయుడు,సుర్ల రాంబాబు ,సుర్ల సావిత్రి,సుర్ల నాని, సుర్ల నాగేశ్వరరావు , వాసం నాగేశ్వరరావు, షేక్ నవాబ్ జానీ,బోడపాటి సత్యనారాయణ, పంపనబోయిన శివన్నారాయణ, ఎల్ ఎస్ ఎన్ మూర్తి,గాది రాము , గెద్దం కొండయ్య నాయుడు బయలపూడి శ్రీరామ్మూర్తి , మిరియాల సత్యనారాయణ, పంపనబోయిన గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పలువురికి తుమ్మలపల్లి రమేష్ పరామర్శ



**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 1..** జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేటలో బీసీ నాయకుడు చింతాడి కృష్ణ(రమణ) ఇటీవలే తేనెటీగల దాడి గురయ్యి హాస్పిటల్ లో చికిత్స అనంతరం ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకుని అయన ఇంటికీ వెళ్లి వారిని పలుకరించి ఆరోగ్య యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్న జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ కార్యక్రమంలో కురుమల్ల నాగేశ్వరరావు మాదారపు వీరబాబు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో ధోని లక్ష్మణరావు, ధోని దొరబాబు, ధోని నాగేంద్ర అమ్మ ధోని చక్రమ్మ మొదటి సంవత్స రీకం కార్యక్రమానికి హాజరై నారు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం గ్రామ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాకినాడ ఎస్పీ బిందు మాధవ్ ను సత్కరించిన బిజెపి నేత గట్టి



**కాకినాడ (మనసులో మాట ),నవంబర్ 1 :** మొంథా తుఫాను విధుల్లో అత్యుత్తమ సేవలు అందించిన జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ను అభినందించారు బిజేపి రాష్ట్ర భవన నిర్మాణ కమిటీ సభ్యులు ఇంజనీర్ గట్టి సత్యనారాయణ.. శనివారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో గట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో బిజేపి నేతల బృందం ఎస్పీ బిందుమాధవ్ తో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు.. ఇటీవల కాకినాడ తీరంలో అలజడి సృష్టించిన మొంథా తుఫాను ప్రభావంతో భారీ నష్టం కలిగే సూచనలు ఉన్నాయని కేంద్ర వాతావరణ శాఖ హెచ్చరించిన తరుణంలో జిల్లా యంత్రాంగం ప్రజలను అప్రమత్తం చేయడంలో ఎనలేని కృషి చేసారని ఈ సందర్భంగా గట్టి సత్యనారాయణ జిల్లా ఎస్పీ వద్ద ప్రస్తావించారు.. తుపాను సహాయ పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లేందుకు ప్రజలు విముఖత వ్యక్తం చేయడంతో వారిని ఒప్పించి సురక్షితంగా ఉండేదుకు అధికారులు తీసుకున్న చర్యలు అభినందనీయమని తెలిపారు. అనంతరం బిజేపి శ్రేణులు ఎస్పీ బిందుమాధవ్ ను శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు.. ప్రజలకు ఎప్పుడు ఏ ఇబ్బంది వచ్చినా ప్రాణాలకు తెగించి ముందు వరుసలో నిలబడటమే పోలీసుల కర్తవ్యం అని ఎస్పీ బిందుమాధవ్ బిజేపి నేతలతో వ్యాఖ్యానించారు.. బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, కాకినాడ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు సూచనలతో తుపాను విధుల్లో విశేష సేవలు అందించిన అధికారులను అభినందిస్తున్నామని గట్టి సత్యనారాయణ వెల్లడించారు.. ఈ కార్యక్రమంలో బిజేపి సీనియర్ నేత పైడా వెంకటనారాయణ, ఏఎంసి డైరెక్టర్ కొండేటి గంగాధర్, జనచైతన్య సంఘం కర్రి రాజు, మధుసూదనరావు, నూకరాజు, శ్రవణ్ కుమార్, సత్యనారాయణరెడ్డి సహా పలువురు బిజేపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు..



కుమ్మక్కై ఫిర్యాదులు..

# విచారణకు మాత్రం గైర్హాజరు

**అంబాజీపేట (మనసులో మాట), నవంబరు 1:** గుడిలో అర్చకునిపై ఆగ్రహంతో ఓ ఇద్దరు కుమ్మక్కై అదే పనిగా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తుండటంతో..దీనిపై అధికారులు శనివారం విచారణ చేపట్టారు. అయితే ఆ విచారణకు సంబంధిత ఫిర్యాదుదారులు గైర్హాజరు కావడం, గ్రామస్థులు ముక్త కంఠంతో దేవాలయానికి ఆ అర్చకుడే ఉండాలని కోరడం గమనార్హం. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం చిరతపూడి గ్రామంలో శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం ఉంది. ఆ ఆలయంలో పెద్దంటి రాజేంద్రకుమార్ అర్చకునిగా పనిచేసి అనారోగ్యంతో మరణించారు. ఆయన సతీమణి పెద్దింటి సూర్య కుమారి తమ తరపున ఆలయ విధులను నిర్వర్తించేందుకు అంగర వెంకట సత్య శ్రీనివాస్ ను అర్చకునిగా నియమించుకుని, ఆలయంలో పూజాదిక కార్యక్రమాలను సక్రమంగా ఏ లోటూ లేకుండా నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా.. ఇటీవల పీ గన్నవరం మండలం పప్పులవారిపాలానికి చెందిన పప్పుల వెంకట రావు (కరణం), చిరతపూడి గ్రామానికి చెందిన మంచాల శేషగిరి..ఈ ఇద్దరూ కుమ్మక్కై, ఆలయ అర్చకుడు శ్రీనివాస్ పైన, ప్రధాన అర్చకులపైన తప్పుడు అంశాలతో ప్రతి సోమవారం అమలాపురం గ్రీవెన్స్ లో తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాలపై శనివారం విచారణకు ఈఓ పీవీవీఎస్ కామేశ్వరరావు హాజరయ్యారు. చిరతపూడి శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ విచారణకు గ్రామ సర్పంచ్ కోట బేబిరాణి తదితర గ్రామ పెద్దలు, గ్రామస్థులు హాజరయ్యారు. అయితే ఈ విచారణకు హాజరు కావాల్సిందిగా ఫిర్యాదు దారులైన పప్పుల వెంకట రావు (కరణం), చిరతపూడి గ్రామానికి చెందిన మంచాల శేషగిరిలకు సమాచారం ఇచ్చినా హాజరు కాలేదు. అందు వలన అర్చకులను వేధించేందుకే ఇటువంటి తప్పుడు ఫిర్యాదులు చేశారని గ్రామస్తులు నిర్ణయించారు. అర్చకుడు శ్రీనివాస్ ఆలయాన్ని సక్రమంగా వేళకు తెరిచి, పూజాది కార్యక్రమాలను కాలబద్ధంగా నిర్వర్తిస్తున్నారని, ఆలయంలో జరపవలసిన కార్యక్రమాలని యథావిధిగా ఏ ఆటంకం లేకుండా నిర్వర్తిస్తున్నారని గ్రామస్థులు విచారణాధికారిగా వచ్చిన ఈఓకు తెలిపారు. ఆ అర్చకుని వలనే ఆలయం అభివృద్ధి చెందిందని విచారణకు వచ్చిన గ్రామ పెద్దలకు తెలిపారు. అర్చకునిపై ఉన్నతాధికారులకు చేసిన ఫిర్యాదులో ఏ మాత్రం వాస్తవం లేదని ఈ సందర్భంగా గ్రామస్థులు తెలిపారు. ఆ అర్చకుని సేవలు తమ గ్రామంలోని గోపాలస్వామి ఆలయానికి చాలా అవసరమని, పై వ్యక్తులు చేసిన ఫిర్యాదులు పరిగణనలోనికి తీసుకోవద్దని ఈ సందర్భంగా గ్రామస్థులు స్పష్టం చేశారు. అర్చకుడు శ్రీనివాస్ అర్చకత్వాన్ని కొనసాగించవలసిందిగా తీర్మానం చేసి, ఆ తీర్మానంపై సంతకాలు చేసి ఆ కాపీని ఈఓ పీవీవీఎస్ కామేశ్వరరావుకు, దేవదాయ ధర్మదాయ శాఖ కోనసీమ అధికారులకు అందజేశారు.

# నేత్రపర్వంగా వేణుగోపాలుని కల్యాణం



**పిఠాపురం,( మనసులో మాట) నవంబరు 1:** పిఠాపురం పట్టణంలో వేంచేసి ఉన్న అతి పురాతన ఆలయం శ్రీ రుక్మిణ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వార్షిక కళ్యాణం శనివారం సాయంత్రం వైదికంగా నిర్వహించారు. శనివారం ఉదయం మహిళా భక్తులచే స్వామి అమ్మవార్లను పెళ్లి కుమారుడు కుమార్తెలుగా అలంకరించారు. గజవాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. రాత్రి విశ్వక్సేన ఆరాధన పుణ్యాహవచనం మండపారాధన మహాసంకల్పంతో కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈవో నున్న శ్రీరాములు శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ అభివృద్ధి సేవా సమితి సభ్యులు స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. యజ్ఞాత బ్రహ్మ సుదర్శన మాధవ మణికంఠచార్యులు, అర్చకులు పి విజయ జనార్ధనాచార్యుల ఆధ్వర్యంలో కల్యాణ క్రతువు కన్నుల పండుగగా సాగింది.కార్యక్రమంలో శ్రీ రామ సేవా సమితి సభ్యులు, స్థానిక విద్యా గణపతి భక్త బృందం సభ్యులు.. వేద పండితులు భక్తులు.. తదితరులు పాల్గొన్నారు



అవినీతి నిర్మూలనకు

# ప్రతి ఉద్యోగి కృషి చేయాలి

సీసీఏ నిబంధనల ప్రకారం నడుచుకోవాలి - ఏసీబీ డీఎస్పీ ఎం కిషోర్ కుమార్





**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 1:** విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంలో శనివారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో అవినీతి నిరోధక చట్టాలు, ప్రభుత్వ ఉద్యోగుల బాధ్యతలపై ఒకరోజు కార్యశాల నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏసీబీ డీఎస్పీ ఎం కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో అవినీతి కారణంగా ప్రజలు అనవసర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి స్వచ్ఛత, నిబద్ధత, పారదర్శకతతో విధులు నిర్వర్తించాలన్నారు. రెవెన్యూ, ట్రెజరీ, పోలీసు, పౌర సరఫరాలు, ట్రాన్స్‌పోర్ట్ తదితర శాఖల్లో ప్రజా సేవలు అందుబాటులోకి రావాలంటే అవినీతి లేని పరిపాలన అవసరమన్నారు. ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యం, ఇంక్రిమెంట్లు లేదా పదోన్నతులు మంజూరు చేసే సమయంలో లంచాలు స్వీకరించడం వంటి చర్యలు తీవ్రంగా పరిగణించ బడతాయని హెచ్చరించారు.సీసీఏ నిబంధనలను ప్రతి ఉద్యోగి ఖచ్చితంగా పాటించాలని, తమ విభాగాల్లో జరుగుతున్న అవినీతి చర్యలపై ఉద్యోగులు కూడా ధైర్యంగా ఏసీబీ అధికారులకు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల్లో అవగాహన, బాధ్యతాభావం పెంపొందించడమే ఈ కార్యశాల ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారి ఎం సుజాత, ఏసీబీ ఇన్స్పెక్టర్లు ఎన్ వీ భాస్కరరావు, డీ వాసు కృష్ణ, వై సతీష్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పబ్జి గేమ్ హత్యకు దారితీసింది



**గండేపల్లి (మనసులో మాట) నవంబర్ 1...**గండేపల్లి మండలం ఎర్రంపాలెం గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన ఘర్షణలో యువకుడు హత్యకు గురైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. పోలీసులు వివరాలు మేరకు ఎర్రంపాలెం గ్రామానికి చెందిన బొంగ బాబ్జి(17)మరొక స్నేహితుల తో కలిసి అర్ధరాత్రి కాకర చిన్ని అనే వ్యక్తి ఇంటి సమీపంలో పబ్జి గేమ్ ఆడుతుండగా అర్ధరాత్రి సమయంలో ఇక్కడ ఏం చేస్తున్నారు అంటూ అడగడంతో, వారు మా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తాం నువ్వెవరు మమ్మల్ని అడగడానికి అని అతనితో వాగ్వాదానికి దిగటంతో ఇక్కడ ఎక్కువగా దొంగతనాలు జరుగుతున్నాయి. అర్ధరాత్రి సమయంలో కుర్రవాళ్ళు బయట తిరగడం పని ఏమిటని చిన్ని వారితో వారించగా వినకపోగా తిరగబడేందుకు సిద్ధం కావడంతో పక్కనున్న ఇంటి వద్ద నుండి కత్తి తెచ్చి మెడపై పొడిచినట్లు తెలిపారు.అనంతరం యువకుడ్ని పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారని దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ సూర్య అప్పారావు, ఎస్సై శివనాగబాబు తెలిపారు.





**మృతుడి తల్లి రోదన ...**

కొడుకు చిన్నతనంలోనే తన భర్త చనిపోయాడని, తన ఇద్దరు కుమారులులో పెద్దవాడు కూడా ఇప్పుడు చనిపోయాడని నా కుటుంబానికి పెద్ద దిక్కుపోయిందని రోదిస్తోంది. సామర్లకోట నుంచి ఎర్రం పాలెం బ్రతుకుతెరువు కోసం ఇక్కడకు వచ్చామని జీవితాంతం బతికే కొడుకు అర్ధాంతరంగా పొట్టను పెట్టుకున్నారని ఆ తల్లి రోదన చూపరులు కంటతడి పెట్టించింది.

# అధికార యంత్రాంగం సేవలు భేష్

కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే పంతం



**కాకినాడ (మనసులో మాట) నవంబరు 1:** కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు పంతం నానాజీ ని తన పంతంతో కూటమి నాయకత్వ సహాయంతో, ప్రభుత్వ అధికారుల, తన అభిమాన జన సైన్య బలంతో మొంథా తుఫాను ను కాకినాడ తీరం లో ధన ప్రాణ నష్టం వాటిల్లకుండా తన సాయిశక్తుల ముందుండి నడిపించారు. అలాగే పునరావస కేంద్రాలు ఏర్పాటు చేసి బాధితులకు అండగా నిలబడడమే కాదు జిల్లాలో పలువురు నాయకులకు కార్యకర్తలకు మార్గదర్శకుడు అయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ ని ప్రశంసించడం జరిగింది. ఈ సందర్భంగా రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ నా 45 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఎన్నడు కనీ విని ఎరుగని రీతిలో ఎక్కడ ఏ ఒక్కరికి భోజనాలు దగ్గర నుండి సహాయ సహకారాలు అందించడంలో అధికారుల కృషి ఎంతో గౌరవించదగ్గదని జిల్లా కలెక్టర్ దగ్గర నుండి క్రింది గ్రామ స్థాయి అధికారుల వరకు అందరూ తమ వంతు కృషి చేశారని అందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. రూరల్ నియోజక వర్గం లో కాకినాడ రూరల్ మండల ంలో మండల అభివృద్ధి అధికారి, అలాగే సచివాలయ కార్యదర్శి పంచాయతీ సిబ్బంది అలాగే మండల తాసిల్దార్, వారి సిబ్బంది వీఆర్వోలకు ఈ కార్యక్రమంలో భాగస్వాములైన కూటమి నాయకులకు జన సైన్యానికి అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా నాకు ఈ గౌరవం తగ్గడానికి కారకులైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

బుర్రిలంకలో కాలువ స్నానాల రేవును

# ప్రారంభించిన మంత్రి దుర్గేష్





**కడియం (మనసులో మాట), నవంబరు 1:** కీ.శే. అన్నందేవుల సూర్యారావు తనయుడు అన్నందేవుల మల్లేశ్వరరావు తన సొంత నిధులతో తండ్రి జ్ఞాపకార్థం రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలోని కడియం మండలం బుర్రిలంకలో నిర్మించిన కాలువ స్నానాల రేవును మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. స్థానిక గ్రామస్థులకు ఉపయోగకరంగా ఉండేలా స్నానాల రేవును నిర్మించడం ఆనందించ దగ్గ విషయమని మంత్రి దుర్గేష్ అన్నారు. ఇలాంటి ప్రజోపయోగ కార్యక్రమాలు మరెన్నో చేయాలని సూచించారు.



తెలుగు విశ్వ విద్యాలయంలో

# ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 1:** రాజమహేంద్రవరం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలో శనివారం ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సిలర్ (ఐ.సీ) ఆచార్య డీ మునిరత్నం నాయుడు అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకై పొట్టి శ్రీరాములు 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించారన్నారు. ఆయన త్యాగ ఫలితంగానే భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ నాడు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటును ప్రకటించారని అన్నారు. మహనీయుని అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని స్మరించుకుంటూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1996 అక్టోబరు 17న తెలుగు విశ్వ విద్యాలయానికి "పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం" అనే పేరును అధికారికంగా గెజిట్ ద్వారా ప్రకటించిందని తెలిపారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారకార్థం ఒక స్మృతివనం ఏర్పాటు చేసినట్లు గుర్తుచేసిన ఆయన, రాబోయే రోజుల్లో శ్రీరాములు జయంతి, వర్ధంతి కార్యక్రమాలను విశ్వ విద్యాలయం తరపున ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. విశ్రాంత ఉద్యోగి పీ పార్థసారథి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు చివరి వరకూ దీక్ష కొనసాగించి ప్రాణత్యాగం చేసిన త్యాగ వీరుడని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ విద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

పేదవాడి ఇంటి కల నెరవేర్చిన

# తాళ్ళరేవు లయన్స్ క్లబ్

లైన్స్ గవర్నర్ కోటేశ్వరరావు దంపతులచే ప్రారంభం



**తాళ్లరేవు(మనసులో మాట), నవంబరు 01:** ప్రతి ఒక్కరూ తమ జీవిత కాలంలోనైనా సొంత ఇంటిని నిర్మించు కోవాలని కలగంటారు. అయితే ఎటువంటి ఆదరణ లేని అభాగ్యులకు సొంత ఇల్లు కలగానే మిగిలిపోతుంది. అటువంటి ఒక అభాగ్యుని కల నెరవేర్చి తాళ్ళరేవు లైన్స్ క్లబ్ అందరిచే శభాష్ అనిపించుకుంది. లైన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు వత్సవాయి వల్లి బాబు ఎడ్యుకేషనల్ ట్రస్ట్, తాళ్ళరేవు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అభాగ్యునికి అందమైన గృహాన్ని నిర్మించారు. తాళ్లరేవు సిల్వర్ జూబ్లీ లయన్స్ క్లబ్, కోప్పిశెట్టి లక్ష్మయ్య బ్రహ్మార్పణ్ లయన్స్ ఉచిత అభాగ్యుల భోజన పథకంలో భాగంగా ప్రతీ రోజు భోజనం అందుకుంటున్న తాళ్లరేవు జెల్లావారి పేటకు చెందిన దివ్యాంగుడు నేరేడుమిల్లి ఏడుకొండలకు సుమారు రూ.3 లక్షలతో నూతన గృహాన్ని నిర్మించారు. ఈ ఇంటిని శనివారం దివంగత వల్లి బాబు జయంతోత్సవాల్లో భాగంగా క్లబ్ 316బి జిల్లా గవర్నర్ వజ్రపు కోటేశ్వరరావు దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ వి డి జి చిట్నీడి శ్రీనివాస్, సెకండ్ వి డి జి ఉమామహేశ్వరరావు, ఆర్ సి పుత్త్రరావు, జోన్ ఎం సి ఆర్ వి సత్యనారాయణ, ఐపిడిజి వివి ఈశ్వర్ కుమార్, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు పొన్నాడ పేరయ్య రాజు, జిఈటి బిళ్ళకుర్తి శ్రీనివాస్ రెడ్డి, చోడే మాలతి శ్రీనివాస్, ధూళిపూడి వెంకటరమణ, నడింపల్లి వినోద్, వాడ్రేవు వీరబాబు సతీష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమంలా కోటి సంతకాల సేకరణ

# చొల్లంగిలో ఘనంగా ప్రారంభం



**తాళ్ళరేవు:(మనసులో మాట) నవంబరు 01:** రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరశిస్తూ వైఎస్సార్ సీపీ చేపట్టిన – కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంలా చేపట్టాలని పార్టీ ముమ్మిడివరం నియోజకవర్గ కో- ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం తాళ్ళరేవు మండల పరిధిలోని చొల్లంగిలో కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమాలపై ఆయన పార్టీ శ్రేణులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తొలుత స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ సీనియర్ నేత బూరెల వెంకట్రాజు ఆధ్వర్యంలో పార్టీ మండల అధ్యక్షుడు కాదా గోవింద కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమ%శీ%లో పొన్నాడ మాట్లాడుతూ గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించి వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై కోటి సంతకాలు సేకరణ ప్రజా ఉద్యమంలా చేపట్టి రాష్ట్ర గవర్నర్ దృష్టికి తీసుకు వెళ్లాలన్నారు. అనంతరం పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా చొల్లంగిపేట, జి వేమవరం, పటవల పంచాయతీలలో కూడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఈసీ సబ్యులు పితాని బాలకృష్ణ, జడ్పీటీసీ సభ్యులు దొమ్మేటి సామ్యూల్ సాగర్, రాష్ట్ర నాయకులు చింతలపాటి శ్రీనివాసరాజు, వల్లభుని దొరబాబు, ఉంగరాల సంతోష్, కాశి లక్ష్మణ స్వామి, నేల కిషోర్ పార్టీ మండల అధ్యక్షుడు కాదా గోవింద కుమార్, బూరెల వెంకట్రాజు, అంకాడి అంజిబాబు, కాలా వెంకటరమణ, దడాల జగదీష్, రేవు మల్లేశ్వరి, కోపనాతి నాగరాజు, పెయ్యల మంగేష్, కోరుకొండ కిరణ్ కుమారి, పందిరిపల్లి రాజేష్, మసా శ్రీను, మైదు హరిబాబు, మట్టా లింగ మూర్తి, శ్రీపాదం శ్రీనివాస్, వెంటపల్లి నూకరాజు, పోతుల రత్నకుమారి, అనిశెట్టి శ్రీనివాసరెడ్డి, మోకా మధుబాబు, నీలపాల శ్రీను, పేర్ని ఆదినారాయణమూర్తి, కొల్లు శ్రీను లక్ష్మణ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## సాతులూరులో పోలీసుల కార్డెన్ సెర్చ్

### డీఎస్పీ హనుమంతరావు ఆధ్వర్యంలో మారణాయుధాలు, వాహనాలు సీజ్

**పల్నాడు, నవంబర్ 1, (మనసులో మాట):** పల్నాడు జిల్లా నాదెండ్ల మండలంలోని, సాతులూరు గ్రామంలో పోలీసులు విస్తృత స్థాయిలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 28 వాహనాలను సీజ్ చేయడంతో పాటు పెద్ద మొత్తంలో మారణాయుధాలను స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ హనుమంతరావు పర్యవేక్షణలో ఈ తనిఖీలు జరిగాయి. పోలీసులు ఇంటింటికి వెళ్లి ప్రతి గృహాన్ని, పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి సరైన పత్రాలు లేని 28 ద్విచక్ర వాహనాలు సీజ్ చేసినట్లు.

గొడ్డళ్లు, కొడవళ్లు, పలుగులు వంటి మారణాయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. .ఈ విస్తృత తనిఖీల్లో చిలకలూరిపేట రూరల్ సీఐ సుబ్బరాయుడు, చిలకలూరిపేట అర్బన్ సీఐ రమేష్, పలువురు ఎస్ఐలతో పాటు 70 మంది పోలీసులు పాల్గొన్నారు. పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, నేర కార్యకలాపాలను అరికట్టడానికి ఈ కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు తెలుస్తోంది. సరైన పత్రాలు లేని వాహనదారులపై, అలాగే అక్రమంగా మారణాయుధాలు కలిగి ఉన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## క్రీడా ప్రోత్సాహకాలకు దరఖాస్తుల ఆహ్వానం

**కాకినాడ ( మనసులో మాట) నవంబరు 1:** జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. నగదు ప్రోత్సహక పథకం కింద అర్హులైన వారికి పారితోషికం అందించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ప్రకటించింది. ఇందుకు సంబంధించి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రం గర్వించేలా పతకాలు సాధించిన క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన క్రీడాకారులు నవంబర్ 4వ తేదీ రాత్రి 11.59 గంటలకు లోపుగా తమ దరఖాస్తులను సమర్పించాలన్నారు. sports.ap.gov.in /reg-istration లింకు ద్వారా మాత్రమే ఆన్ లైన్ లో దరఖాస్తుచేసుకోవాలని జిల్లా క్రీడాభివృద్ధి అధికారివి.సతీష్ కుమార్ తెలిపారు.

## కాశిబుగ్గ ఆలయంలో తొక్కిసలాట విషాదకరం..



**పిఠాపురం,( మనసులో మాట) నవంబరు 1.** శ్రీకాకుళం జిల్లా కాశిబుగ్గలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నట్లు విశ్వ హైందవ పరిషత్ అధ్యక్షుడు దువ్వా వెంకటేశ్వరరావు శనివారం ఒక లేఖ విడుదల చేశారు. శ్రీకాకుళం జిల్లాలో కాశిబుగ్గలోని వెంకటేశ్వర స్వామి ఆలయం నందు శనివారం చోటు చేసుకున్న తొక్కిసలాట తీవ్రంగా కలచివేసిందని వెంకటేశ్వరరావు తెలిపారు. కార్తీక ఏకాదశి సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులు తాకిడి ఎక్కువగా ఉన్న క్రమంలో తొక్కిసలాట మూలంగా తొమ్మిది మంది మృతి చెందారని తెలిసి తీవ్ర ఆవేదనకు గురైనట్లు తెలిపారు. ఈ విషాదకర ఘటనలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరుతున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆలయంలో చోటుచేసుకున్న విషాదకర ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం జరపాలన్నారు. పలుమార్లు అనేక ఆలయాలలో ఇలాంటి ఘటనలు జరుగుతున్న యంత్రాంగం అప్రమత్తం గా వ్యవహరించకపోవడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అలాగే కార్తీకమాసంలో రాష్ట్రంలోని శైవ క్షేత్రాలతో పాటు ప్రముఖ ఆలయాలకు భక్తులు రద్దీ ఎక్కువగా ఉంటున్న నేపథ్యంలో క్యూలైన్ల నిర్వహణ పగడ్బందీగా చేపట్టాలన్నారు. దేవాదాయ శాఖ అధికారులు మహిళలు చిన్నపిల్లలు వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. ఆలయ ప్రాంగణాల్లో తగిన రక్షణ చర్యలు చేపట్టాలన్నారు భక్తులు రద్దీ ఎక్కువగా ఉంటుందని అంచనాకు వచ్చినప్పుడు పోలీసు బందోబస్తు తో పాటు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విశ్వహిందూ పరిషత్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు.

# రైతుల రక్షణే ప్రాధాన్యం

# మరమ్మత్తు పనులు త్వరలోనే ప్రారంభం

- ఏలేరు కాలువ గండిలను పరిశీలించిన మర్రెడ్డి శ్రీనివాస్
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తక్షణ చర్యలు ప్రారంభం



**గొల్లప్రోలు (మనసులో మాట) నవంబర్ 1:** గొల్లప్రోలు మండల పరిధి స్థానిక టోల్ ప్లాజా సమీపంలో ఇటీవల మొంథా తుఫాన్ కారణంగా ఏలూరు ప్రాజెక్టు నుంచి దిగువ ప్రాంతాలకు భారీ ఎత్తున నీటిని విడుదల చేయడంతో స్థానిక గొల్లప్రోలు గొర్రికండి వద్ద ఏలేరు కాలువ గండి పడటంతో ఆ ప్రాంతాన్ని డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ శనివారం పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా మర్రెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఏలూరు ప్రాజెక్టు కాలువ నీటి ఉధృతి తగ్గిన వెంటనే గండిపడిన ప్రదేశాలకు మరమ్మతు పనులు చేపట్టేందుకు ఇప్పటికే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల ప్రకారం అంచనా వ్యయం నివేదికను సిద్ధం చేయించామని, త్వరలోనే ఈ పనులు ప్రారంభమవుతాయని ఆయన వెల్లడించారు. అంతేకాక, తుఫాన్ ప్రభావం కారణంగా నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వం ద్వారా పూర్తి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా మరల తుఫాన్ వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యగా ప్రాజెక్టుల వద్ద నీరు నిల్వ లేకుండా వచ్చిన నీటిని చాకచక్యంగా దిగువ ప్రాంతాలకు విడుదల చేస్తూ, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా జిల్లా కలెక్టర్ సన్మోహన్ నేతృత్వంలో అధికారులు సమర్థంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులందరికీ పూర్తి నష్టపరిహారం అందేలా రైతులు ఎవరూ ఇబ్బంది పడకుండా, నష్టపోయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుంది అని ఆయన భరోసా ఇచ్చారు. అంతేకాకుండా రైతులు ఎవరు అధైర్య పడవద్దని తెలియజేశారు, అంతేకాకుండా నియోజవర్గ పరిధిలో సుమారు ఐదువేల ఎకరాలు పంటలు నష్టపోయినట్టు అధికారుల అంచనా ఉన్నదని, దీనిపై పూర్తి నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపిస్తున్నట్టు తెలిపారు. అలాగే ఏలేరు ప్రాజెక్టు కాలువ లో నీటి ఉధృతి తగ్గిన వెంటనే గండిపడిన కాలువ గట్లను మరమ్మతు చేయడానికి అంచనా వ్యయం ప్రణాళిక సిద్ధం చేశామని , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని వివరించారు.

ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్టు డెల్టా ఛైర్మన్ మురళి శెట్టి సునీల్, ఏలేరు ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ వూట నానిబాబు, పిఠాపురం నియోజవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుపాన్ బాధితులకు నిత్యవసర సరుకులు



**ఏలూరు జిల్లా/ చాట్రాయి (మనసులో మాట) నవంబరు 01..** చాట్రాయి మండలం నరసింహారావు పాలెం గ్రామంలో రైతు సేవాకేంద్ర భవనం ప్రాంగణంలో శనివారం చాట్రాయి మండలంలోని ముప్పు భారిన పడిన 161 మంది మత్స్యకార కుటుంబాలకు 50 కేజీలు బియ్యం, పంచదార 1కేజీ, వంటనూనె 1 లీటరు, ఉల్లిపాయలు 1 కేజీ, కందిపప్పు 1కేజీ, బంగాళ దుంపలు 1 కేజీ చొప్పున ఒక్కొక్క కుటుంబానికి రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు సభలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ "మొంథా తుపాన్"వల్ల ఎక్కడ ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకు మన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ నారా లోకేష్ నిరంతరం సమీక్షలు నిర్వహించి అన్ని జిల్లాల యంత్రాంగాలను అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. దీని దృష్ట్యా జిల్లాయంత్రాంగం ముందస్తు సన్నద్ధత ద్వారా సమర్థవంతంగా సమన్వయం తో పనిచేయడంవల్ల జిల్లాలో ఎక్కడ ప్రాణం నష్టం జరగలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు ప్రజాప్రతినిధులు తుఫాను ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి బాధితులు యోగక్షేమాలు తెలుసుకొని, పునరావాస కేంద్రాలలో ఏర్పాట్లను పరిశీలించారన్నారు. పునరావాస కేంద్రాలలో బాధితులకు భోజనం వసతి, తదితర సౌకర్యాలు అన్ని కల్పించామన్నారు. వారు తిరిగి ఇంటికి వెళ్ళేటప్పుడు 25 కేజీలు బియ్యం, 5 రకాలు నిత్యవసర వస్తువులు, మూడు వేలు రూపాయలు నగదును అందించామన్నారు. జిల్లాలో వరి, ఉద్యానవన పంటలు, ఆస్తి నష్టాలు తదితర వాటిపై జిల్లా, మండల అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో ఎన్యుమరేషన్ వేగవంతంగా చేస్తున్నారని తెలిపారు. పూర్తయినాక పంట నష్టాలు నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని, రైతులు మనోభావాలు అనుగుణంగా జరిగిన నష్టానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక మంచి నిర్ణయం తీసుకుంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహశీల్దారు జి.భద్రు, యంపిడివో బి.ఏ. సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ నాయకులు, కూటమి నాయకులు, మత్స్యకారులు కుటుంబాలు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం నిర్వాసితుల పట్ల అలసత్వం ఎందుకు

### ఎటపాక మండలం పోలవరం ముంపు జాబితాలో ఉందా లేదా

### లేనట్లయితే తిరిగి భద్రాచలం రూరల్ మండలాన్ని తెలంగాణలో కలపండి



**ఎటపాక(మనసులో మాట) నవంబరు 1:** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల కేంద్రంలో శనివారం మండలానికి సంబంధించిన పోలవరం ముంపు నిర్వాసితులు సమస్యల పట్ల మండలంలో పలువురు అఖిలపక్ష నాయకులు జేఏసీగా ఏర్పడి సమావేశం అయ్యారు. ఈ సమావేశం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పోలవరం ముంపుకు గురి అవుతున్న ఏడు విలీన మండలాల లో భాగంగా భద్రాచలం రూరల్ మండలాన్ని నెల్లిపాక మండలం గా మార్చి విలీనం చేయడం చేసారు. నాటి నుంచి నేటి వరకు మండలంలో ప్రజలు పరిపాలన పరమైనటువంటి సౌలభ్యం లేక జిల్లా కేంద్రం అలాగే డివిజన్ కేంద్రం కు వెళ్లాలంటే వందల కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తుంది . అదే విధంగా విద్య,వైద్యం కోసం తెలంగాణ ప్రాంతాల మీద ఆధార పడాల్సి వస్తుందని, అసలు పోలవరం ముంపు లో ఎటపాక మండలం ఏ కాంటూరు లెవెల్ లో ఉందో ప్రాజెక్టు అధికారులు స్పష్టీకరణ ఇవ్వాలని కోరారు. ఒకవేళ పోలవరం ముంపు లో ఎటపాక మండలం లేనియెడల పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయలేని పక్షంలో తిరిగి యధావిధంగా భద్రాచలం రూరల్ మండలాన్ని తెలంగాణలో కలపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోలవరం నిర్వాసితుల సమస్యల పట్ల ముంపు మండలాలు అఖిలపక్ష నాయకులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పూసం రాఘవయ్య, తానికొండ శ్రీనివాస్, గొల్లపల్లి శివబాబు,కంటే రాజు, సున్నం బొజ్జయ్య, జుట్టుపాక బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పంట నష్ట పరిహారం అందిస్తాం

### - ఎమ్మెల్యే వేగుళ్ళ -



**కపిలేశ్వరపురం ( మనసులో మాట) నవంబర్ 1...** తుపాను బాధిత రైతాంగానికి ప్రభుత్వం నష్ట పరిహారం అందిస్తుందని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రం కపిలేశ్వరపురం గ్రామంలో తుపాన్ బాధితుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస శిబిరాలు లో ఆ రాత్రి తలదాచుకున్న కుటుంబీకులకు ఎమ్ ఎల్ ఏ వేగుళ్ళ జోగేశ్వర రావు చేతులు మీదుగా శనివారం నగదు, బియ్యం,పప్పులు, పంచదార, నూనె, కూరగాయలు వంటి నిత్యావసర సరుకులు అందచేశారు. అలాగే మత్స్యకారుల కుటుంబీకులకు నిత్యావసర సరుకులు తోపాటు 50 కేజీలు బియ్యం అదనంగా పంపిణీ చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు తుఫాన్ ప్రభావం తగ్గిన వెంటనే అధికారుల ద్వారా బాధితులను గుర్తించి వెంటనే నిత్యావసర సరుకులు, నగదు పంపిణీకి చర్యలు చేపట్టారని ఈ సందర్భంగా ఎమ్ ఎల్ ఏ వేగుళ్ళ ప్రశంసించారు. తుఫాన్ లు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ముందుగా నష్ట పోయేది రైతాంగం అని వేగుళ్ళ ఆవేదన చెందారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో వ్యవసాయానికి జరిగిన నష్టాన్ని రెవెన్యూ, వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ గణన ప్రక్రియ చేపట్టారని ,నివేదికలు అందిన వెంటనే తగిన పరిహారం అందచేస్తారని వేగుళ్ళ బరోసా ఇచ్చారు. .సీఎం చంద్రబాబు నిరంతరం పర్యవేక్షిస్తూ తీసుకున్న తుపాను నష్ట నివారణ చర్యలు వలనే ప్రాణ నష్టం జరగకుండా తుఫాన్ నుండి బయట పడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాకా శ్రీనివాస్, మండల టీడీపీ అధ్యక్షుడు బి.సత్తిబాబు, ఏ ఎం. సి పువ్వుల చిట్టిబాబు, పి మురళి కృష్ణ,తహసీల్దార్ శ్రీనివాస్, ఈ ఓ పి ఆర్ డి.బి.వర ప్రసాద్, మండల పరిషత్ పరిపాలనాధికారి రాజేంద్ర ప్రసాద్, ఎమ్ ఎస్ ఓ పద్మ, కార్యదర్శి శివ చక్రవర్తి,వి ఆర్ ఓ లు పాల్గొన్నారు.




## కౌమార దశ బాలికలకు ఆత్మరక్షణ తరగతులు

**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 1..** కోనసీమ,కాకినాడ జిల్లాల్లో ఇంచార్జ్ తాండ్రోతు వీర వెంకటరమణ ఆధ్వర్యంలో ఆత్మ రక్షణ శిక్షణ తరగతులు నవంబరు ఒకటవ తేదీ శనివారం నుండి జగ్గంపేట గవర్నమెంట్ హైస్కూల్ హెచ్ఎం రంగ,పి.ఈ.టి.నాగమణి, రామవరం హెచ్ఎం కే నాగరాజు,ఎం రాఘవ్, గొల్లగుంట హెచ్ఎం ధర్మరాజు,పిఈటి కరీముద్దీన్ కళ్యాణి జగ్గంపేట గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రెండు జిల్లాల్లో మొత్తం స్కూళ్లకు సంబంధించి ట్రైనర్స్ ఆత్మరక్షణ శిక్షణ తరగతులు భోధించడానికి సిద్ధంగా ఉన్నారని,నవంబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు సెల్ఫ్ డిఫెన్స్ క్లాసెస్ జరుగునని,ఆడపిల్లలకు ఆత్మ రక్షణ తరగతులు నిర్వహించడం కోసం ప్రభుత్వం సర్వ శిక్ష అభియాన్ ద్వారా ఈ కార్యక్రమం జరుపుచున్నదని, ఆడపిల్లలు ఇప్పుడు జరుగుతున్న వివిధ రకాలైన లైంగిక దాడులు, భౌతిక దాడులు తగ్గించడం కోసం ఇలాంటి విద్య నేర్చుకొని ఎవరినైనా తిరుగు దాడి చేయడానికి తిరిగి తప్పించుకోవడంలాంటివి ఈ శిక్షణతరగతులలో నేర్పించడం జరుగుతుందని దానికోసం ప్రభుత్వం రాష్ట్రమంతా ఆత్మరక్షణ శిక్షణ తరగతులు నిర్వహిస్తుందని కోచ్ టీ.వి. వి రమణ తెలియజేశారు.

## భవన నిర్మాణ సంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరించాలి

### రెండవ జిల్లా మహాసభ డిమాండ్



**జగ్గంపేట (మనసులోమాట) నవంబర్ 1...** స్థానిక గోకవరం రోడ్డులోని కాపు కల్యాణ మండపం: ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ కాకినాడ జిల్లా రెండవ మహాసభలు జగ్గంపేట కాపు కళ్యాణ మండపం నందు శ్రీ వినాయక రావులమ్మ తల్లి తాపీ మేస్త్రీల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు బోరా సత్తిబాబు జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. శ్రీ వినాయక రావులమ్మ తల్లి సంఘం అధ్యక్షులు కొలిసత్తిబాబు మహాసభ అధ్యక్ష వర్గాన్ని ఆహ్వానించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ మహాసభల ప్రాంగణాన్ని సందర్శించి కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటుందని, మీ డిమాండ్లు రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు. అనంతరం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వర్రావు గత మూడు ఏళ్లలో జరిగిన కార్యక్రమాల వివరాలను మహాసభ ప్రతినిధుల ముందు ప్రవేశపెట్టగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ మహాసభ జయప్రదానికి హాలు, భోజనాలు ఏర్పాటు చేసిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే సహకరించిన జగ్గంపేట ప్రజానీకానికి, నాయకులకు, వ్యాపారస్తులకు శ్రీ రావులమ్మ తల్లి తాపీ మేస్త్రీల సంక్షేమ సంఘం కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నవంబర్ 20వ తేదీన కాకినాడ కలెక్టరేట్ వద్ద భారీ జన సమీకరణతో ధర్నా నిర్వహించాలని పాల్గొన్న కార్మిక సంఘాల నాయకత్వానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు బోర సత్తిబాబు, ముకుంద దుర్గారావు, గంగుమళ్ల శ్రీను, కడితి గణపతి, కంది సతీష్, కర్రీ బాబురావు, దంటవీరబాబు, కొల్లి సత్తిబాబు, కేంగం శ్రీను, కేంగం దుర్గాప్రసాద్, కేంగం రాజు, కంది బాబి అధిక సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ

### నూతనంగా మంజూరు అయిన వితంతు పెన్షన్లు పెన్షన్ దారులకు అందచేసిన టీ డీ పీ యువ నాయకుడు నల్లమిల్లి మనోజ్ రెడ్డి



**అనపర్తి, (మనసులో మాట) నవంబరు1:** బిక్కవోలు మండలం రంగాపురం, ఇళ్లపల్లి, బలబద్రపురం, అనపర్తి మండలం పులగుర్తల గ్రామాలలో, ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల కార్యక్రమంలో భాగంగా, నూతనంగ మంజూరైన వితంతు పెన్షన్ దారులకు టీ డీ పీ యువ నాయకుడు నల్లమిల్లి మానోజ్ రెడ్డి అందచేశారు. కార్యక్రమంలో భాగంగా, బిక్కవోలు మండలంలో మొంథా తుపానుకు ఇబ్బంది పడిన 24 మంది బాధిత కుటుంబాలకు, ప్రభుత్వం ప్రకటించిన నిత్యవసర వస్తువులుతో పాటు, ఒక్కొక్కరికి 25 కేజీల బియ్యం అదనంగా అందజేసిన టీ డీ పీ యువ నాయకుడు నల్లమిల్లి మనోజ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బిక్కవోలు, అనపర్తి, మండల కూటమి నాయకులు, రంగాపురం గ్రామ నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి తోడ్పాటు కల్యాణ మండపానికి ఫ్యాన్ల అందజేత



**పిఠాపురం,( మనసులో మాట) నవంబరు1..** శ్రీ ఉషా, ఛాయా దేవి సమేత శ్రీ సూర్యనారాయణ మూర్తి స్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో నిర్మాణం చేపట్టిన నూతన కళ్యాణ మండపానికి దాత కంచర్ల సిరి రామచంద్ర మూర్తి శనివారం ఫ్యాన్లను అందజేశారు. ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న పిఠాపురం పట్టణం అగ్రహారం సోమేశ్వర స్వామి వారి దేవస్థానం పక్కన నూతనంగా నిర్మించిన సూర్యనారాయణ మూర్తి స్వామివారి ఆలయ అనుబంధంగా నిర్మించిన కళ్యాణ మండపానికి 60 వేలు విలువ కలిగిన 20 ఫ్యాన్లు ఆలయ కమిటీ ధర్మకర్త అయిన సురవరపు కృష్ణార్జునరావు కి దాతలు అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణార్జున రావు మాట్లాడుతూ దేవస్థాన కళ్యాణ మండపానికి అవసరమైన ఫ్యాన్లను అందజేసిన కంచర్ల సిరి రామచంద్రమూర్తి కి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ ప్రతినిధి వెలగా వెంకట నగేష్,మద్దాల బుచ్చిబాబు,విశ్రాంతి ఉపాధ్యాయులు పైండా శ్రీనివాస్,సురవరపు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## వర్మ ది ఫైటర్

**పిఠాపురం (మనసులో మాట) నవంబర్ 01:** మొంథా తుఫాన్ లో మెరుగైన సేవలు అందించిన పిఠాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త, తేదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్ వి ఎస్ ఎన్ వర్మ ను సీఎం చంద్రబాబు ప్రశంసించారు. ఉండవల్లి లోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వగృహంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వర్మకు ప్రశంసా పత్రం అందించి జ్ఞాపికతో సత్కరించారు. ఉప్పాడ సముద్ర తీర ప్రాంతంలో తుఫాను సహాయక చర్యల్లో భాగంగా ఎస్ వి ఎస్ ఎన్ వర్మ మూడు రోజులపాటు పునరావస కేంద్రాలలో మూడు రోజులపాటు బస చేశారు. ఆ ప్రాంతాలలో అవసరమైన అన్ని సహాయక చర్యలు ప్రభుత్వం ద్వారా అందించారు. నియోజకవర్గంలో రైతులు పరిస్థితిని సమీక్షించి ప్రభుత్వానికి నివేదించారు. పంట నష్టం పై ప్రభుత్వ సహాయం అందించేందుకు కృషి చేశారు.వర్మ సేవలు గుర్తించి చంద్రబాబు అందించిన సత్కారానికి పలువురు అభినందనలు తెలుపుతున్నారు.

## రేపు యధాతథంగా పీజీఆర్ఎస్ కార్యక్రమం

- 1100 కాల్ సెంటర్ ద్వారా ప్రజా ఫిర్యాదుల పరిష్కార సమాచారం
- 9552300009 వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా విస్తృత స్థాయిలో ప్రభుత్వ పౌర సేవలు
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి




**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 1:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీజీఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) ఈ నెల 3న సోమవారం యధాతథంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రజలు వ్యయ ప్రయాసలకు కూడి జిల్లా కలెక్టరేట్ కు రాకుండా మీ డివిజన్ మండల కేంద్రంలో, గ్రామ వార్డు సచివాలయాల్లో అర్జీలు అందజేసి సమస్య పరిష్కారం పొందాలని తెలియజేశారు. అదే విధంగా ప్రజలు తమ అర్జీలను 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు లేదా meekosam.ap.gov.in తెలియ జేసే అవకాశం ఉందని తెలిపారు. గతంలో అందజేసిన అర్జీలు పరిష్కార స్థాయి తెలుసుకునేందుకు 1100 (డబుల్ వన్ డబుల్ జీరో) నెంబర్ కు ఫోన్ చేసి పరిష్కార స్థితి తెలుసుకునే అవకాశం ఉందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఆయా జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిలో ప్రధాన కార్యాలయాల్లో నిర్వహించే పీజీఆర్ఎస్ లో జిల్లా, రెవెన్యూ, డివిజన్ అధికారులు, ఇతర జిల్లా అధికారులు, క్షేత్ర స్థాయిలో అధికారులు, సిబ్బంది అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి కాకుండా డివిజన్, మండల కేంద్రాలు, గ్రామ పంచాయతీ, సచివాలయ కార్యాలయాల్లోనే అర్జీలు అందజేసి తగిన పరిష్కారం పొందాలని కలెక్టర్ కీర్తి చేకూరి విజ్ఞప్తి చేశారు.

## పెన్షన్లు పంపిణీ కార్యక్రమం



**నిడదవోలు/ ఉండ్రాజవరం (మనసులో మాట) నవంబర్ 1..** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం లో భాగం గా నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం కల్దారి గ్రామంలో పింఛన్లలో పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ కుమారి, ఉప సర్పంచ్ ఈర్పిన సత్యనారాయణ , గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు విశ్వనాథం మరియు మండల టిడిపి ఉపాధ్యక్షులు బుజ్జి బాబు చీలి పాల్గొన్నారు.

### మొంథా తుపాను ప్రభావిత కుటుంబాలకు

# నిత్యావసర సరుకుల పంపిణీ

**-ప్రతి మత్స్యకారుడు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయాలి -ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 1:** మొంథా తుపాను ప్రభావిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున సహాయంగా నిత్యావసర సరుకులను రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం విపత్తు సమయంలో ప్రజల పట్ల కుటుంబ సభ్యుల్లా వ్యవహరిస్తుందని, ప్రతి ఒక్కరికీ తగిన సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే గోరంట్ల తెలిపారు. శనివారం సాయంత్రం స్థానిక ఆల్కాట్ గార్డెన్స్ ప్రాంతంలోని 83వ చౌక ధరల దుకాణం వద్ద, తుపాను కారణంగా పునరావాస కేంద్రాల్లో ఉన్న 28 కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ "గతంలో కూడా విపత్తు సమయంలో ప్రభుత్వం ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని సదుపాయాలు కల్పించింది. ఇప్పుడు కూడా అదే విధంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ ప్రజల కోసం నిబద్ధతతో కృషి చేస్తున్నారు" అన్నారు. కాతేరు, ధవళేశ్వరం, హుకుంపేట, వేమగిరి ప్రాంతాల్లోని ముంపు బాధిత కుటుంబాలందరికీ నిత్యావసర సరుకులు పంపిణీ చేయబడినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో ఉన్న 28 కుటుంబాల్లో 16 మంది మాత్రమే మత్స్యకారులుగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, మిగిలిన వారు కూడా వెంటనే మత్స్య శాఖ వద్ద నమోదు చేసుకోవాలని, తద్వారా విపత్తుల సమయంలో ప్రభుత్వ పరిహార పథకాలకు అర్హులు అవుతారని సూచించారు. మత్స్యకారులకు 50 కేజీల బియ్యం, ఇతరులకు 25 కేజీల బియ్యం, అలాగే పామాయిల్, కంది పప్పు, పంచదార, ఉల్లిపాయలు, బంగాళా దుంపలు వంటి ఆరు రకాల నిత్యావసర సరుకులు అందజేశారు. ఉపాధి కోల్పోయిన వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తోందని ఎమ్మెల్యే గోరంట్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పాపారావు, డీటీ పౌర సరఫరా అధికారి నాగలక్ష్మి, ఇతర అధికారులు, రొంపిచర్ల ఆంటోనీ, కక్కల రమేష్, చిట్టి మాని శ్రీను, బొంతు ప్రసాద్, పాలిక రమణ, కేత అప్పారావు, కట్ట చిన్నారావు, బొంతుకోట వంశీ, స్థానిక ప్రజాప్రతినిధులు, మత్స్యకార కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడు రాయపు రెడ్డి బాబిఅరెస్టు డీ.ఎస్పీ ప్రసాద్ వెల్లడి



**ఐ. పోలవరం,( మనసులో మాట) అక్టోబర్ 1.** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాలసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గంలోనే కాక రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన కేసు అయిన ఐ. పోలవరం మండలం బాణాపురం మైనర్ బాలికపై అత్యాచారము చేసిన సంఘటనలో కేసులో ప్రధాన నిందితుడైన ఫోక్స్ కేసులో రాయపురెడ్డి వెంకట సత్య కృష్ణ ఏలియాస్ బాబీని అరెస్టు చేసి శనివారం కోర్టుకు హాజరు పరిచిరిమాండ్ కు పంపిస్తున్నట్లు అమలాపురం డిఎస్పి టి ఎస్ ఆర్ కే ప్రసాద్ వెల్లడించారు. శనివారం ఐ పోలవరం పోలీస్ స్టేషన్ లో నిందితుడు బాబీని మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన ముమ్మిడివరం సీ.ఐ మోహన్ కుమార్ ఎస్సై ఎం వి.వి రవీంద్రబాబు తో కలిసి మీడియాతో మాట్లాడారు. నిందితుడు బాబి నేరచరిత్ర పై ఆయన మీడియాకు వివరించారు. బాబీ లాంటి వ్యక్తులకు చట్టం తీవ్రమైన శిక్షలు వేస్తుంది అన్నారు. ఫిర్యాదులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాబీపై కేసు నమోదు చేసి దర్యాప్తు సమగ్రంగా నిర్వహించమన్నారు. స్పోర్ట్స్ పర్సనల్ ముసుగులో బాబి అనేక అగత్యాలకు అనేకమంది విద్యార్థులను వివరంగా వేధించారు అనేక దుర్మార్గాలకు పాల్పడ్డాడని ఆయన తెలిపారు. బాబి ఏమి అమాయకుడు కాదని అతను పెద్ద నేరస్తులు అన్నారు. బాబీపై గతంలో2025లో పలు దొంగతనాలు, రాజానగరం లోదొంగనోట్లు మారిపిడి, ఐ. పోలవరం మండలం టిల్ల కుప్ప గ్రామంలో మోటార్ సైకిలు దొంగతనాలకు పాల్పడినట్లు, దొంగతనాలతో పాటు చీఫ్ ట్రిక్స్ ఉన్నాయన్నారు. బాధిత విద్యార్థినికి చాక్లెట్లు బిస్కెట్లు ఎర్ర జూపి లోబర్చుకుని అగత్యాలకు పాల్పడ్డాడని డిఎస్పి ప్రసాద్ పేర్కొన్నారు. బాధిత బాలిక భయపడుతూ ముద్దాయి తనను తన ఇంటిలో బెడ్ రూమ్ నందు గదిలో గడ్డమీద పడుకోబెట్టి ముద్దులు పెట్టి తనపై అత్యాచారం చేసాడని ధైర్యంగా చెప్పిందన్నారు. ఇంద్రుడు బాబీని శాస్త్రీ పద్ధతిలో ఆధారాలు సేకరించి ఐ పోలవరం ఎస్సై ఎంవివి రవీంద్రబాబు ఆధ్వర్యంలో పోలీస్ ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టి అదుపులోకి తీసుకుని విచారించిన సమయంలో ముద్దాయి నేరం అంగీకరించినట్టు జరిగిందన్నారు. 2001 , 2002 సంవత్సరంలో ఐ పోలవరం పోలీస్ స్టేషన్ నందు రెండు మోటార్ సైకిల్ దొంగతనం కేసులు, 2005లో దొంగ నోట్లు మార్పిడి కేసు తో పాటు అలాగే గతంలో సస్పెక్ట్ షీట్ కూడా ఉందన్నారు. ఈ కేసులో ఇంట్రాగేషన్ చేసి విచారణవేగవంతంచేసిన ముమ్మిడివరం సీ.ఐమోహన్ కుమార్, ఐ పోలవరం ఎస్.ఐ రవీంద్రబాబును ఐ. పోలవరం పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ప్రత్యేకంగా అభినందించారని డిఎస్పి ప్రసాద్ వెల్లడించారు.

# పోలవరం నిర్వాసితులకు 1000 కోట్లు పంపిణీ



**ఏలూరు జిల్లా వేలేరుపాడు,నవంబర్, 1 (మనసులో మాట)** పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన నిర్వాసితులను ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.ఏలూరు జిల్లా వేలేరుపాడులో శనివారం పండుగ వాతావరణం లో జరిగిన సభలో రూ. 1000 కోట్లు నిర్వాసితులకు మంత్రి పంపిణీ చేశారు. ఇందుకు సంబంధించిన మెగా చెక్ ను నిర్వాసిత కుటుంబాలకు అందజేశారు. నిర్వాసితులకు భూసేకరణ, మరియు పునరావాసం పరిహారం నగదును బ్యాంకు ఖాతాలలో జమ చేసే కార్యక్రమం పూర్తి చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల చిత్రపటాలకు నిర్వాసితులతో కలిసి పాలాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి రామానాయుడు మాట్లాడారు. చారిత్రక పోలవరం ప్రాజెక్టు కు సంబంధించి త్యాగధనులైన నిర్వాసితులందరికీ పరిహారం అందించడంలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయనకు కొండంత అండగా నిలిచిన పవన్ కళ్యాణ్, వీరికి కేంద్రం నుంచి సంపూర్ణ మద్దతునిచ్చిన ప్రధానమంత్రి మోదీకి మనమంతా ప్రత్యేక ధన్యవాదాలు తెలపాలని పిలుపునిచ్చారు. నాడు నేడు కూడా చంద్రన్న హయాంలోనే నిర్వాసితులకు న్యాయం జరిగిందని రామానాయుడు స్పష్టం చేశారు. అందులో భాగంగానే 2016 లో రూ. 700 కోట్ల రూపాయలు పంపిణీ చేసిన సంగతిని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత ఈ ఏడాది జనవరిలో 900 కోట్లు ఇచ్చిన సంగతి మీకు తెలుసు అన్నారు. ఇప్పుడు రెండోసారి 1000 కోట్లు మీ ఖాతాల్లో జమవుతున్నాయని వివరించారు. భవిష్యత్తులో కూడా నిర్వాసితులందరినీ కూటమి ప్రభుత్వం నిండు మనసుతో ఆదరిస్తుందన్నారు. మీకు అండగా నిలబడుతుందన్నారు.

గత 5ఏళ్ళ వైసిపి పాలనలో పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేశారన్నారు. నిర్వాసితులందరినీ గాలికి వదిలేశారని, . ఆశ్రయం కోల్పోయిన మీరందరూ వరదల సమయంలో పడ్డ అష్ట కష్టాలు మా అందరికీ తెలుసన్నారు. 2014-19 మధ్య కాలంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం 72% ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తే.. 2019- 24 మధ్య వైకాపా అరాచక ప్రభుత్వం రెండు శాతం కూడా పూర్తి చేయలేకపోయింది అన్నారు. పోలవరం నిర్మాణ ప్రగతిని పాతికేళ్ళు వెనక్కి నెట్టేసింది అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పోలవరం నిర్మాణం గాడిలో పెట్టడంతో పాటు, ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన నిర్వాసితులైన మీ అందరికీ అండగా నిలబడ్డ సంగతి గుర్తించాలన్నారు. అన్యాయం చేసిన వైకాపా పార్టీని , జగన్మోహన్ రెడ్డిని రాజకీయాలకు దూరంగా ఉంచాల్సిన అవసరం మీరు గుర్తు ఎరగాలన్నారు. నాడు జగన్ పాలనలో నిర్వాసితులు తమను తెలంగాణాలో కలిపేయమని రోడ్డెక్కి అందోళన చేసిన పరిస్థితిని మంత్రి గుర్తు చేశారు. ఐదేళ్ల వైసిపి పాలనలో పునరావాస కాలనీల నిర్మాణానికి ఒక్క బస్తా సిమెంట్ పని గానీ, నిర్వాసితులకు ఒక్క రూపాయి నష్టపరిహాం గానీ ఇవ్వలేదని మంత్రి దుయ్యబట్టారు. 2014-19 సమయంలో తమ టిడిపి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి ఖర్చుచేసిన రూ.3385 కోట్ల రూపాయల మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం 2019-24 సమయంలో రియంబర్స్మెంట్ చేసిందని, ఆ నిధులను కూడా, ప్రాజెక్టు నిర్మాణానికి గానీ, నిర్వాసితులకు గానీ, అందించకుండా గత ప్రభుత్వం దారి మళ్లించారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఫేజ్ 1 కింద 41.15 మీటర్ల కాంటూరులో, 2026 జూన్ నాటికి సహాయ, పునరావాసం,ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. పునరావాసం, కాలనీల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన కోసం సుమారు రూ. 739 కోట్లతో ఇటీవలే టెండర్లు పూర్తయ్యాయని ప్రకటించారు. ప్రస్తుతం 75 నిర్వాసిత కాలనీల్లో 49 నిర్మాణంలో ఉన్నాయన్నారు. సమాంతరంగా మౌలిక సదుపాయాలు కూడా కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. తొలిదశ ఆర్అండ్ఆర్ 2026 జూన్ లోపు పూర్తి చేస్తామని చెప్పారు. పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించడానికి ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. భూసేకరణ, పరిహారం విషయం లో దళారుల పాత్ర ఉంటే నాన్ బెయిలబుల్ కేసులు పెట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. 2027 డిసెంబర్ కల్లా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో కృషి చేస్తున్నట్లు చెప్పారు. అందుకు ఆరు నెలలు ముందే ఫేజ్ -2 నిర్వాసితుల పరిహారం తదితర సమస్యలు పరిష్కరిస్తామని రామానాయుడు స్పష్టం చేశారు.జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు, నిర్వాసితులకు పూర్తిస్థాయిలో ప్యాకేజి అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు.జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ నిర్వాసితులకు పరిహారం కింద రాష్ట్ర ప్రభుత్వం 1000 కోట్ల రూపాయలు నిర్వాసితుల ఖాతాలలోనికి నేరుగా జమచేస్తున్నదన్నారు. పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టుకు భూములను అందించిన ప్రతి ఒక్క నిర్వాసితుడికి కూటమి ప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు.2027 నాటికి పోలవరం ప్రాజెక్ట్ ను పూర్తిచేసేందుకు ముఖ్యమంత్రి కృతనిశ్చయంతో ఉన్నారన్నారు.మంత్రి నిమ్మల రామానాయుడు ను వేలేరుపాడు నుండి సభాస్థలి వరకు గిరిజన సాంప్రదాయ నృత్యం థింసా నృత్యం ఘనంగా స్వాగతం పలికారు.రాష్ట్ర ఆర్ అండ్ ఆర్ కమీషనర్ ప్రశాంతి, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ నరసింహామూర్తి, పోలవరం ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ అభిషేక్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, జాయింట్ కలెక్టర్ డా. అభిషేక్ గౌడ్, రాష్ట్ర జలవనరుల శాఖ రాష్ట్ర జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు ఎం వెంకటేశ్వరరావు, జంగారెడ్డిగూడెం ఆర్డీఓ రమణ, జెడ్పి సీఈఓ శ్రీహరి, బిజెపి రాష్ట్ర నాయకురాలు నిర్మల కిషోర్, ఎంపిపి లక్ష్మి దేవి, జెడ్పిటిసి రామలక్ష్మి, సర్పంచ్ వెంకటమ్మ, ప్రభృతులు పాల్గొన్నారు..



## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం

**నివాళులర్పించిన అనపర్తి ఆర్యవైశ్య సంఘ సభ్యులు**

**అనపర్తి, ( మనసులో మాట) నవంబరు 1:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా, పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన, అనపర్తి ఆర్యవైశ్య సంఘ సభ్యులు మరియు వాసవి క్లబ్ సభ్యులు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని, వారి వల్లే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధి రాంబాబు వెచ్చా. బుల్లయ్య, కే. సత్యనారాయణ బి గంగరాజు, కె. ప్రభాస్, వెచ్చా. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### త్వరలోనే ముమ్మిడివరం

## ఆర్టీసీ బస్ స్టాండ్ పునప్రారంభం..

**డిపో మేనేజర్ డీఎల్ ఎన్ శర్మ**



**ముమ్మిడివరం, (మనసు లో మాట) నవంబరు 1:** ముమ్మిడివరంలో గత కొంత కాలంగా నిరూపయోగంగా ఉన్న ఆర్టీసీ బస్ స్టాండ్ ను అమలాపురం డిపో మేనేజర్ డీఎల్ ఎన్ శర్మ శనివారం పరిశీలి ంచారు. త్వరలోనే బస్‌స్టాండ్‌ను పునః ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. బస్ స్టాండ్ సౌకర్యం లేక రోడ్డు పైనే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో బస్ స్టాండ్ ప్రయాణికులకు కావాల్సిన సదుపాయాల ఏర్పాటు, బస్సుల రాకపోకలకు అవసరమైన రోడ్లు, బస్ స్టాండ్ భవనం అభివృద్ధి పనులు పూర్తి చేసి త్వరలోనే ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకువస్తామని డీఎం తెలిపారు.ఇప్పటి వరకు బస్ సౌకర్యం లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, వారి ఇబ్బందులను దృష్ట్యా బస్ స్టాండ్‌ను పునః ప్రారంభించి బస్ స్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యం కొరకు అనేక రకాలైన వసతులు ఏర్పాట్లు చేయడానికి ఇంజనీరింగ్ సిబ్బందితో ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు కూడా ప్రారంభించామని డీఎం శర్మ తెలిపారు. అయితే బస్ స్టాండ్ పునరుద్ధరణ కు చర్యలు తీసుకోవడంపై ముమ్మిడివరం నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈకార్యక్రమంలో ఆర్టిసి అధికారులు వరలబాబు తో పాటు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

### తుపాను బాధితులను ఆదుకోవడంలో

## కూటమి ప్రభుత్వం విఫలమైంది

**- బోడె రామచంద్ర యాదవ్**

- భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ కీలక వ్యాఖ్యలు..
- ఒక వ్యక్తి సముద్రంలోకి వెళ్లి కాలుష్యం పరీక్షిస్తానన్నాడు అలాంటి టెక్నాలజీ ఎక్కడ అందుబాటులో లేదంటూ సినిమా డైలాగులతో ప్రజలను మభ్య పెట్టవద్దు అంటూ విరుచుకుపడ్డ రామచంద్ర యాదవ్..



**పిఠాపురం,( మనసులో మాట) నవంబరు 1..** పిఠాపురం నియోజవర్గం యు. కొత్తపల్లి మండలం ఉప్పాడ తీర ప్రాంతంలో భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ శనివారం పర్యటించారు. మోంథా తుఫాను దాటికి ఉప్పాడ సముద్ర తీర ప్రాంతంలో కోతకు గురైన ఇళ్లను మరియు రోడ్లను పరిశీలించారు, స్థానిక మత్స్యకారులతో మాటామంతి కార్యక్రమం నిర్వహించి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రభుత్వంపై మండిపడ్డారు. తక్షణ సహాయంగా అందిస్తానన్న నగదును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఉప్పాడ తీర ప్రాంత ప్రజల జనజీవనానికి గుద్ది బండగా మారిన సముద్ర కోత నివారణ గట్టు పనులు తక్షణమే ప్రారంభించాలన్నారు. తీరం వెంబడి కార్పోరేట్ సంస్థలకు లాభం చేకూర్చే విధంగా అనేక పరిశ్రమలు నిర్మిస్తున్నారని దీనివలన సముద్రం లో కాలుష్యం పెరిగి మత్స్య సంపద పూర్తిగా నశిస్తుందని రాబోయే రోజుల్లో మత్స్యకారులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వృత్తిని దైవంగా నమ్ముకున్న మత్స్యకారులకు ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలు మరోపక్క పరిశ్రమలు తీవ్ర నష్టం జరుగుతున్న దీనిపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. మత్స్యకారులకు అన్యాయం జరిగితే వారికి అండగా బీసీవై పార్టీ తరపున ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ మధ్యకాలంలో ఒక వ్యక్తి ఉప్పాడలో భారీ బహిరంగ సభ నిర్వహించి సముద్రంలో కాలుష్యం పరిశీలిస్తానన్నారు అలాంటి టెక్నాలజీ ఎక్కడ లేదని కేవలం పరిశ్రమలను తనిఖీ చేస్తే సరిపోతుందని సినిమా డైలాగులతో ప్రజలను మభ్య పెట్టడం సరికాదని హితవు పలికారు. ఆయన వెంట బీసీవై పార్టీ నాయకులు కార్యకర్తలు మత్స్యకారులు పాల్గొన్నారు.

### నిడదవోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా

## గాలింకి జిన్నాబాబు ప్రమాణ స్వీకారం



**నిడదవోలు (మనసులో మాట) నవంబర్ 1..** నిడదవోలు పట్టణం శ్రీ రంగా సుబ్బారావు సత్యవతి కాపు కళ్యాణ మండపం నందు నిడదవోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం చివటం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు గాలింకి జిన్నాబాబు తో మార్కెట్ కమిటీ చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిలుగా చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేసిన రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ మరియు ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్, మాజీ శాసనసభ్యులు మరియు నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు పాల్గొన్నారు. అలాగే మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్ లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు నియోజకవర్గం నాయకులు, మండలాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## రాయలసీమ

కర్నూలు | అనంతపురం | చిత్తూరు | కడప




## మామిడి రైతుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపరా

### డా.టి.జనార్ధన్, ఎపి రైతు సంఘం అధ్యక్షులు



**పలమనేరు నవంబర్1( మనసులో మాట ):**మామిడి పంట రాష్ట్రంలోనే అత్యధికంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పండించడం దేశ, విదేశాలకు మన మామిడి రుచులను చూపించడం మనకెంతో గర్వకారణం. దీనికి మామిడి రైతుల శ్రమ, పట్టుదల, కృషే ప్రధాన కారణం. మామిడి పంటను దృష్టిలో ఉంచుకొని మార్కెట్ యార్డులు,ర్యాంపులు తొలుత ప్రారంభం కాగా పల్ప్ కు కూడా ఉన్న డిమాండ్ రీత్యా వ్యాపార లాభార్జన కోసం గుజ్జు కర్మాగారాలు సైతం వెలిశాయి. శ్రమకు తగ్గ పంట చేతికి అందేందుకు రైతు సస్యరక్షణ చర్యలను చేపడుతూ అధిక దిగుబడుల కోసం ఎంతగానో కృషి చేయాల్సివుంది. అయితే పంట నూర్పిడి సమయానికి శ్రమతో ఏమాత్రం పాత్రలేని దళారీలు, కొందరు వ్యాపారులు, పైపెచ్చు అత్యాశపరుల్కెన గుజ్జుఫ్యాక్టరీ యజమానులు కీలకపాత్ర పోషిస్తుంటారు. రైతు పెట్టుబడి కూడా దక్కకుండా చేసేందుకు వివిధ పద్ధతుల్లో కృత్రిమంగా మార్కెట్ మాయాజాలం బూచి చూపిస్తూ రైతును నట్టేటా ముంచుతున్నారు.దీనితో రైతు ప్రతియేటా కనీస గిట్టుబాటు ధర కోసం రోడ్డు ఎక్కే పరిస్థితి కల్పించారు.ఈ సమస్య శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వాలు కృషి చేయడం లేదు. ఏదో సీజన్లో అధికారులు రైతులతో రెండు మూడు సమావేశాలు ఏర్పాటు చేయడంఉత్తుత్తి ప్రకటనలు ఇవ్వడంమరీ అవసరం అనిపిస్తే,కంటి తడుపు చర్యగా కొంత ప్రోత్సాహక నిధిని మంజూరు చేయడంతో సరిపెట్టుకుంటున్నారు. ఎంతో కాలంగా రైతులు డిమాండ్ చేస్తున్నట్లు మామిడి బోర్డ్ ఏర్పాటు చేసి అందులో రైతులకూ భాగస్వామ్యం కల్పించి మెరుగైన యాజమాన్య పద్ధతులు పోషించి, చీడ, పీడల నుండి విముక్తి కలిగించేలా ఎగుమతులు ప్రోత్సహిస్తూ రైతు ఆదాయం రెట్టింపు చేసేందుకు, తద్వారా రాష్ట్రానికి జీఎస్టీ దేశానికి విదేశీ మారక ద్రవ్యం సమకూర్చే చర్యలకు అనువుగా ప్రయత్నాలే చేయడం లేదు.అంతు చిక్కని సిండికేట్ మాయాజాలం.గత ఏడు సంవత్సరాలుగా జిల్లాలో గుజ్జు ఫ్యాక్టరీ యజమానుల కబంధ హస్తాల్లో రైతులునలిగిపోతున్నారు. ఈ సంవత్సరం మరింత భిన్నంగా వీరికి అనుబంధంగా ర్యాంపు నిర్వాహకులు తోడ్కె రైతులను నిలువు దోపిడీ చేశారు. ప్రభుత్వ యంత్రాంగం వీరి ఆగడాలను నిలువరింప చేసేందుకు కొంత ప్రయత్నం చేసినా సఫలం కాలేక పోయారు. వీరికి రాజకీయ అండ, మెండుగానే ఉందనేది బహిరంగ రహస్యం. గుజ్జు యజమానులు సహాయ నిరాకరణ నేపథ్యంలో కనీస మద్దతు ధర 12 కూడా చెల్లించేందుకు కూడా ససేమిరా అనడంతో కిలోకి 4చొప్పున ప్రోత్సాహకం అందించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఉన్నపలంగా ప్రభుత్వం నుండి వచ్చిన ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ జూన్ ఏడో తేదీన (8o4) 12,( 8 ఫ్యాక్టరీ 4 ప్రోత్సాహకం) చెల్లించాలంటూ ఉత్తర్వులు జారీచేశారు. అప్పటికే పలు దఫాలుగా జిల్లా కలెక్టర్ గుజ్జు యజమానులు రైతు సంఘ నేతలతో సమావేశం నిర్వహించినా గిట్టుబాటుధర విషయంలో ఏకాభిప్రాయం కుదరలేదు. ఈ నేపథ్యం లో అనివార్యంగా ప్రభుత్వం ఉభయతారకంగా ఉంటుందని నాలుగు రూపాయలు ప్రోత్సాహకం అందించాలని ముందుకు వచ్చి 260 కోట్లు ఉద్యాన శాఖకు జమ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. ఇంతచేసినా గుజ్జుయజమానులను సంతృప్తి పరచలేదు. సీజన్లో ప్రతి యేడుకు భిన్నంగా క్రస్సింగ్ ఆలస్యం మొదలుపెట్టి తమ కుటిలత్వం చాటుకున్నారు. పర్మిట్లు జారీ చేయడంలో రైతులను తీవ్రంగా నిరాశ, నిస్పృహలకు గురి చేశారు. వీరి కనుసన్నల్లోనే రాంపులను కొనసాగిస్తూ రాజకీయ అండలేని పర్మిట్ లు సకాలంలో పొందలేని రైతులు అనివార్యంగా అయిన కాడికి (2, 3 రూ.) వారినే ఆశ్రయించాల్సి వచ్చింది. కలెక్టర్ ఇచ్చినటు వంటి ఉత్తర్వులో ర్యాంపు నిర్వాహకులు కూడా 8 చెల్లించాల్సిందే నంటూ ఫ్లెక్సీలు పొందుపరచినా వారి దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయింది. ఇక్కడ 8 ధర అనేది ముఖ్యం కాకుండా తమ కాయలు పాడ్కెపోకుండా ఫ్యాక్టరీనో ర్యాంపోయార్డో తమకు అప్రధానమని భావించి న రైతుల మానసిక స్థితి ఆందోళన ను వీరు చాలా బాగా పసిగట్టారు. అందుకే వీరి దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయింది. ప్రభుత్వ అధికారులు కూడా నిశ్చేష్టులుగా మారారు.ఈ నేపథ్యంలో ప్రపంచ మామిడి దినోత్సవాన్ని పురస్కరించుకొని జూల్కె 22న చిత్తూరులో మామిడి రైతులు సభను ఏర్పాటు చేసి దానికి ఇద్దరు శాసనసభ్యులను ఆహ్వానించి వారి నుండి గట్టి హామీని సైతం పొందారు. ప్రభుత్వ నిర్ణయాన్ని ఉల్లంఘించే గుజ్జు ఫ్యాక్టరీ యజమానుల ల్కెసెన్సులు రద్దు చేయిస్తామని పల్పును సైతం అమ్మనీయకుండా కట్టడి చేసి అమలు చేస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. ఆ సందర్భంగా మొదటిసారిగా కేంద్ర ప్రభుత్వం సైతం మామిడికి కనీస మద్దతు ధర 14. 90 నిర్ణయించినట్లు ప్రకటించి 25 శాతం సబ్సిడీ కూడా భరిస్తామని ప్రకటన కొంత వరకు ఊరట వచ్చింది. తదుపరి వ్యవసాయ శాఖ మంత్రితో ముఖాముఖి సమావేశాన్ని గుజ్జు యజమానులు బహిష్కరించినా సీఎం కుప్పం పర్యటన సందర్భంగా తల ఊపినా తిరిగి తమ న్కెజాన్ని చాటుకున్నారు. ప్రభుత్వ ఆదేశాలను బేఖాతర్ చేశారు. ఇంతటితో ఆగక ఒక ఫ్యాక్టరీ నిర్వాహకుడైతే తమ ఆవరణలో ప్రభుత్వ అధికారులే ఉండరా దంటూ హుకుం జారీ చేయడం, జిల్లా కలెక్టర్ కి లీగల్ నోటీసు ఇచ్చే స్థాయికి ఎదిగారు. ప్రభుత్వం తరఫున ఉద్యాన శాఖ ఏర్పాటు చేసిన బ్యానర్లను కొందరు తొలగించారు.ప్రభుత్వ నిర్ణయాన్ని కఠినంగా అమలు చేయాలని రైతులు ముఖ్యమంత్రికి సంతకాలు సేకరణ కార్యక్రమం చేపట్టడం, కలెక్టరేట్ వరకు స్కూటర్ ర్యాలీలు నిర్వహించడం వంటి వినూత్న కార్యక్రమాలు సైతం చేపట్టారు. అయినా స్పందన లేదు. చివరకు మామిడి రైతుల్లో 50 శాతం వరకు ప్రాతినిధ్యం ఉన్న పూతలపట్టు నియోజకవర్గం బంగారు పాలెం లో అక్టోబర్ 15న ఆక్రందన సభ పేరున మామిడి రైతులతో సమావేశాన్ని అఖిలపక్ష నేతల తోడ్పాటుతో మామిడి రైతు సంఘం ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి స్థానిక శాసనసభ్యున్ని ఆహ్వానించినా ఆయన ముఖం చాటేసి చివరకు సమావేశం జరగనీయకుండా శతవిధాల ఆయన విఫలయత్నం చేశాడు. మామిడి రైతులు అడుగడుగున ఆంక్ష ల నడుమ పట్టు వదలక సమావేశాన్ని జయప్రదం చేశారు. సమావేశం ముందు రోజున రూ.185 కోట్లు ప్రభుత్వం తరఫున చెల్లించాల్సిన రూ.4 ప్రోత్సాహకం రైతుల ఖాతాల్లో జమయింది. చిత్తూరు జిల్లాలో 32 వేల మంది రైతులకు రూ.148 కోట్లు తిరుపతి జిల్లాలో 6 వేల మంది రైతులకుగాను రూ.26 కోట్లు అన్నమయ్య జిల్లాలో 2400 మంది రైతులకుగాను రూ.9 కోట్లు వంతున జమయింది. ఆక్రందన సభ ముందు రోజు ఈ మొత్తం జమచేయడమంటే మామిడి రైతు సంఘం విజయంగానే భావించాలి. అయితే 8o4 లో ప్రభుత్వ ఉత్తర్వు మేరకు తొలుత ఫ్యాక్టరీలు ఇవ్వాల్సిన రూ.8 జమచేసి, తదుపరి రూ.4 ప్రోత్సాహకం అందజేసివుంటే రైతులకు ఎంతో ఉరటగా వుండేది. ప్రభుత్వ నిర్ణయం వల్ల గుజ్జు యజమానులు డబ్బులు చెల్లించడంలో మరింత ఆలస్యం చేస్తున్నారు. దీంతో మామిడి రైతులు ఫ్యాక్టరీలు, ర్యాంపుల నుండి రావాల్సిన రూ.300 కోట్లకుపైగా బకాయిల కోసం మరోసారి ఉద్యమించాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడిరది. దీనికై మామిడి రైతు సంఘం నవంబర్ చివరి వారంలో జిల్లా కలెక్టరేట్ ముట్టడి, వంటావార్పు, ఫ్యాక్టరీల వద్ద నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనుంది. చిత్తూరు జిల్లాకి చెందిన వ్యక్తిగా, అన్ని విషయాలు అవగాహన వున్న వ్యక్తిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జోక్యం చేసుకుని ఫ్యాక్టరీలు ఇవ్వాల్సిన డబ్బులను చెల్లింపునకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుందని రైతులు కోరుతున్నారు

## సమపాళ్లలో సంక్షేమం, అభివృద్ధి



**వెదురు కుప్పం, నవంబర్1( మనసులో మాట):**కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమపాళ్లలో ప్రాధాన్యత ఇస్తోందని గంగాధరనెల్లూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ వీఎం థామస్ చెప్పారు. వెదురుకుప్పం మండలం చెంచుగుడి హరిజనవాడలో శనివారం ఆయన ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లను ఇంటింటికీ వెళ్లి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే థామస్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందన్నారు. సామాజిక భద్రత పింఛను రూ.2,500 నుంచి రూ.4వేలుకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. సూపర్ సిక్స్ హామీలు అన్నింటినీ తమ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. సంక్షేమానికి ఎంతటి ప్రాధాన్యత ఇస్తున్నారో...అదే స్థాయిలో అభివృద్ధికి కూడా కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలు ఈ అవకాశం వినియోగించుకుని కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని ఎమ్మెల్యే వీఎం థామస్ కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే థామస్ పల్లె నిద్ర



**పెనుమూరు, నవంబర్ 1,(మనసులో మాట):**గంగాధరనెల్లూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ వీఎం థామస్ శుక్రవారం రాత్రి పెనుమూరు మండలం పెద్ద కలికిరి పంచాయతీ ఎల్లంపల్లెలో పల్లె నిద్ర చేశారు. ఇందులో భాగంగా ఆయన స్థానికులతో మాట్లాడారు. గ్రామంలో సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రుద్రయ్య నాయుడు, పెనుమూరు మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి నాయుడు, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు చిత్తూరులో గాండ్ల ఉద్యోగుల ఉపాధ్యాయ పెన్షనర్ ల ఆత్మీయ సమావేశం



**పలమనేరు నవంబర్1 ( మనసులో మాట):**నేడు జిల్లా కేంద్రంలోని చిత్తూరు జెడ్పీ సమావేశ మందిరంలో అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.ఆర్. కుమార్ శనివారం ఓ ప్రకటనలో వెల్లడించారు.2025 మార్చిన జరిగిన 10వ తరగతి ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన గాండ్ల విద్యార్థులకి మరియు తమ తమ శాఖలలో ప్రతిభ కనబరుస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షనర్ లకు సన్మాన సత్కార కార్యక్రమ మహోత్సవంఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.ఈ సమావేశం చిత్తూరు నగరం పాత జిల్లా పరిషత్ మీటింగ్ హాల్,వెల్లూరు రోడ్డునందు జరుపుతున్నామన్నారు.కనుక ఈ పాటికే పేర్లు నమోదుచేసుకున్న విద్యార్థులు తల్లిదండ్రులు ఉద్యోగులు ఉపాధ్యాయ పెన్షనర్ లు తప్పక పాల్గొనాలని కోరారు.

## స్టూడెంట్ ఇండెక్షన్ ప్రోగ్రాం

**పలమనేరు నవంబర్ 1 ( మనసులో మాట ) :**ఎస్ వి సి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం స్టూడెంట్ ఇండెక్షన్ ప్రోగ్రామ్ ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వెంకటేశులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వెంకటేశులు మాట్లాడుతూ.... ఏకాగ్రతతో మనము ఏ పనిని మొదలుపెట్టిన మంచి ఫలితాలు వస్తాయని విద్యార్థులకు తెలిపారు. గౌతమ బుద్ధుడు, స్వామి వివేకానంద, లాంటివారు చరిత్ర పుటల్లో నిలవడానికి కారణం ఏకాగ్రతను జయించడమేనని విద్యార్థులకు తెలియజేశారు. అదే విధంగా రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎం. నాగరత్నం రెడ్డి మాట్లాడుతూ.... డిగ్రీ చదవడం వలన విద్యార్థులకు అనేక సదుపాయాలు మార్గాలు కలవని తెలిపారు. విద్యార్థులు జీవితంలో మంచి స్థాయికి ఎదగడానికి డిగ్రీ కీలకమని తెలిపారు. ప్రపంచంలో ఏఐ (ఆర్టిఫిసియల్ ఇంటిలిజెంట్ ) లాంటి టెక్నాలజీ పెరిగిపోవడంతో విద్యార్థులు ముందస్తు



జాగ్రత్తగా తెలుగు తోపాటు ఆంగ్ల భాష కూడా నేర్చుకోవడం అవసరమన్నారు. అంతేకాకుండా డిగ్రీ అయినా వెంటనే సివిల్స్ గ్రూప్స్ లాంటి మంచి పరీక్షలు ఉంటాయి. వాటికి అందరూ బాగా సంసిద్ధమై ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నందీశ్వరయ్య, డాక్టర్ బెనజీర్, సమన్వయకర్త డాక్టర్ జయశంకర్, డాక్టర్లు రుక్మిణి, వాసు, రాజేష్,కిరణ్, కాటప్ప, జయరామ్, మాధవి, మునీశ్వరి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎ.ఎం.సి.చైర్మన్ రాజన్న కు, డైరెక్టర్ లకు సత్కారం

**పలమనేరు నవంబర్ 1 ( మనసులో మాట) :**పలమనేరు మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ కె. రాజన్న(ఆలకుప్పం) డైరెక్టర్ శంకరప్పలను శనివారం మధ్యాహ్నం చైర్మన్ స్వగ్రామమైన ఆలకుప్పంలో వాల్మీకి సంఘ నేతలు ఘనంగా సత్కరించారు. చైర్మన్, డైరెక్టర్ లను గజమాల, శాలువలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వాల్మీకి సంఘ నేతలు మాట్లాడుతూ.... ఇదే విధంగా జిల్లాలో కూడా ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు వాల్మీకులను గుర్తించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వాల్మీకులు ఎప్పుడు కూడా టిడిపికి పట్టుకొమ్మలాంటివారు అని అన్నారు.పలమనేరు మార్కెట్ కమిటీకి మొట్టమొదటిసారిగా వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన కె. రాజన్నను చైర్మన్ గా,శంకరప్పను డైరెక్టర్ గా నియమించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రత్యేకంగా పలమనేరు శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు ఎన్. అమర్నాథ్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘ రాష్ట్ర



నాయకులు పలమనేరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్.భాస్కర్, మాజీ సర్పంచ్ జి. శ్రీనివాసులు, మామడుగు నీటి వినియోగదారుల సంఘ అధ్యక్షులు బాలకృష్ణ,గంగవరం బాలాజీ, రొంట కుంట్ల నరసింహులు,చిన్నూరు అశోక్, మునస్వామి,టి.బైరప్ప లు పాల్గొన్నారు

### గిర్రాజు కాలనీలో డ్రైనేజ్ శుభ్రపరిచిన బీజేపీ నేతలు



**ధర్మవరం నవంబర్ 1 (మనసులో మాట):**పట్టణంలోని గిర్రాజు కాలనీలో నెలల తరబడి పరిష్కారం లేని డ్రైనేజ్ సమస్యను గుర్తించి, ప్రజల ఆవేదనను దృష్టిలో ఉంచుకొని బీజేపీ చొరవ తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, ఆయన నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు స్వయంగా గిరిరాజ కాలనీకి వెళ్లి డ్రైనేజ్ కాలువ శుభ్రపరిచే పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. కాలువలో మురుగు నీరు నిల్వవడంతో దుర్వాసన, దోమల సమస్యలు తీవ్రమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న హరీష్ బాబు, మునిసిపల్ సిబ్బందిని సమన్వయం చేస్తూ తక్షణమే శుభ్రత కార్యక్రమం చేపట్టేలా చేశారు. ప్రజల సమక్షంలో కాలువలో పేరుకుపోయిన మురుగును తొలగించి, నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ప్రజల సమస్యలు మా సమస్యలే. మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలపై దృష్టి సారిస్తున్నారు. మంత్రి ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణంలోని ప్రతి కాలనీలో శుభ్రత, డ్రైనేజ్, రోడ్ల సమస్యలను క్రమంగా పరిష్కరిస్తాం అని తెలిపారు. ప్రజల ఇబ్బందులు తొందరగా తొలగించడం బీజేపీ ధ్యేయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది బిజెపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

### దేవాలయ భూముల పరిరక్షణకు స్వయం ప్రతిపత్తి కల్పించాలి. హిందూ జాగరణ సమితి.

**ధర్మవరం నవంబర్ 1 (మనసులో మాట):**హిందూ దేవాలయాల భూముల పరిరక్షణకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని హిందూ జాగరణ సమితి సమావేశంలో పలువురు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సెమి నారాయణస్వామి దేవాలయంలో డాక్టర్ వివేక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హిందూ జాగరణ సమితి సమావేశానికి పరిసే సుధాకర్, సంకారపుజయశ్రీ, పాంశెట్టి శివశంకర్, రాజు, తదితరులు మాట్లాడుతూ హిందువు దేవాలయాల పరిరక్షణకు తీసుకోవాల్సిన పలు అంశాలపై చర్చించారు. ప్రధానంగా ధర్మవరం పట్టణంలో హిందూ స్మశాన వాటికకు ప్రత్యేక స్థలాలు, కాశీ విశ్వనాథ స్వామి దేవాలయాల పరిరక్షణ, నిడుమామిడి భూముల పరిరక్షణ, దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించడంతోపాటు, ప్రతినెల దేవాదాయ శాఖ ఆధీనంలోని దేవాలయాల మా ఖర్చులను తెలియజేయాలని తదితర డిమాండ్లను సమావేశంలో తీర్మానించారు. గుడి మాన్యాయాలు కాపాడాలని, గుడిని దేవాలయ ఆస్తులను కాపాడడానికి వ్యవస్థలు తయారు చేసుకోవాలని, పూజారులకు నెలకు 15వేల రూపాయలు గౌరవ వేతనం ప్రభుత్వమే చెల్లించాలని, దేవాలయ మాన్యాలను అనగా భూములను హిందూ ధార్మిక అభివృద్ధికి మాత్రమే ఉపయోగించవలెనని తెలిపారు. ఆలయాలను ప్రభుత్వం ఆధీనంలో నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలు భజన కమిటీ సభ్యులు, ఆధ్యాత్మిక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ముష్టురు యువత సేవా స్ఫూర్తి

### బత్తలపల్లి మండలం ముష్టురు గ్రామ రోడ్ల గుంతలు పూడ్చిన యువత



**బత్తలపల్లి నవంబర్ 1 (మనసులో మాట) :**ముష్టురు గ్రామ యువత ఆదర్శంగా నిలిచారు. గ్రామంలో వర్షాల కారణంగా రహదారులు దెబ్బతిని పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో గ్రామ ప్రజలు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా గ్రామ రోడ్ల పరిస్థితి మాత్రం మారడం లేదని యువత ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామాభివృద్ధి కోసం కుల, మత, రాజకీయ భేదాలు పక్కనపెట్టి ముష్టురు యువత అందరూ ఏకమై సొంత ఖర్చుతో జెసిబిని అద్దెకు తీసుకుని బత్తలపల్లి రోడ్డునుంచి ఈదుల ముష్టురు వరకు ఉన్న రహదారిలో గుంతలను మట్టితో పూడ్చారు. గ్రామ సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే తమ బృందం, “గ్రామ సమస్య ఎక్కడుంటే అక్కడ మేముంటాం” అని యువత తెలిపారు.ఈ యువత చొరవను గ్రామ పెద్దలు, స్థానికులు అభినందించారు.

## ప్రధాని మోడీతో వేదిక పంచుకున్న మహిళా రైతు గంగమ్మను సన్మానించిన ఆర్టిఐ సభ్యులు

**బత్తలపల్లి నవంబర్ 1 (మనసులో మాట) :**ప్రకృతి వ్యవసాయంలో తన కృషికి గుర్తింపుగా న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ తో వేదిక పంచుకున్న మహిళా బత్తలపల్లి మండలం రాఘవపల్లి గ్రామానికి చెందిన రైతు గంగమ్మను సమాచార హక్కు ప్రజా చైతన్య వేదిక సంస్థ స్టేట్ అధ్యక్షుడు బాలకృష్ణ,బత్తలపల్లి మండల ఉపాధ్యక్షులు శంకర్,మాతంగి.కాటమయ్య,ఆర్టిఐ సభ్యులు లక్ష్మీనారాయణ, నారాయణస్వామి ఘనంగా సన్మానించారు.గంగమ్మ ద్వారా ఉమ్మడి అనంతపురం జిల్లాకు అరుదైన గౌరవం తెచ్చారని,ఆమె కృషి గర్వకారణమని తెలిపారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రతి ఒక్కరూ చేయాలని కోరారు.మనం ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలను వినియోగించాలని తెలిపారు.మహిళా రైతులను ప్రోత్సహిస్తున్న లక్ష్మీ నాయక్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ప్రకృతి వ్యవసాయం వల్లే ప్రధాని



గారిని కలిసే అవకాశం దక్కిందని గంగమ్మ పేర్కొన్నారు.తనకు ఈ అవకాశం కల్పించి,ప్రోత్సహిస్తున్న లక్ష్మనాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి 13వ వార్షికోత్సవం



**పలమనేరు నవంబర్ 1( మనసులో మాట):**నేడు పలమనేరులోని సొంత కళామందిరంలో.తెలుగు భాషా పరిరక్షణ ధ్యేయంగా చిత్తూరు జిల్లా పలమనేరులో 2012 నవంబర్ ఒకటవ తేదీన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులైన పి. తులసినాథం నాయుడు,పుష్ప దంపతులు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితిని స్థాపించారు. స్థాపించిన నాటి నుండి నిరంతర కార్యక్రమాలతో 13 సంవత్సరాలు పూర్తి చేసుకుని నవంబర్ రెండవ తేదీ ఆదివారం పలమనేరులోని సొంత కళామందిరంలో 13వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నది. సమితి ఆధ్వర్యంలో ఇప్పటివరకు రెండు లక్షల పుస్తకాలను పంచిపెట్టడం జరిగింది. సంవత్సరానికి 70 నుంచి 80 కార్యక్రమాలు చేస్తూ రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు సంపాదించింది. ముఖ్యంగా విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని పద్యాల పోటీలు, వ్యాసరచన పోటీలు, కథల పోటీ లు లాంటివి నెలకొక కార్యక్రమం నిర్వహిస్తూ ఇప్పటివరకు వేలాదిమంది పిల్లలకు ప్రశంశాపత్రాలు జ్ఞాపికలు పుస్తక బహుమతులు అందించి పిల్లల్లో తెలుగు భాష పట్ల ఆసక్తిని రేకెత్తిస్తున్నారు. ప్రతివేమన జయంతి సందర్భంగా వంద వేమన పద్యాలు చెప్పగలిగే పిల్లలకు వెయ్యి రూపాయలు నగదు తో పాటు బహుమతులు ఇస్తున్నారు. కవులు రచయితలను తరచుగా కార్యక్రమాలు ఏర్పాటు చేసి సత్కరిస్తూ ప్రోత్సహిస్తున్నారు. వేసవి సెలవులలో పిల్లలకు తెలుగు భాషా, నైతిక విలువలు నేర్పడానికి ఉచిత వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. కార్యక్రమాల నిర్వహణ కోసం 50 లక్షల రూపాయల విలువైన సొంత కళామందిరాన్ని నిర్మించుకున్నారు. అవధానాలు, కవి సమ్మేళనాలు ప్రముఖ కవులు, రచయితల జయంతులు, వర్ధంతి కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలన్నీ కూడా తమ సొంత నిధులతోనే చేయడం విశేషం. ఈరోజు 13వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా పలువురు అభినందనలు తెలియజేశారు.

## లబ్ధిదారులకు పింఛన్లు అందించిన కమిషనర్

**పలమనేరు నవంబర్ 1 ( మనసులో మాట):** ఏపీ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని వార్డు సచివాలయ సెక్రటరీల ద్వారా నవంబర్2025 మాసపు పెన్షన్లు1-11-2025 శనివారం ఉదయం 6 గంటల నుండి సాధ్యమైనంత త్వరగా లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. 100 శాతం పూర్తి చేయాలని కమిషనర్ఆదేశించారు. ఈ మాసపు పెన్షన్లు4517 గాను4356 మంది లబ్ధిదారులకు96, 44 శాతం పెన్షన్లు పంపిణీ చేయడం అయిందని మున్సిపల్ కమిషనర్ రమణ రెడ్డి తెలిపారు.



## హాకీ క్రీడా పరికరాలను అందజేసిన హాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు సూర్యప్రకాష్




**ధర్మవరం నవంబర్ 1 (మనసులో మాట):**భారత జాతీయ హాకీ శతాబ్ది ఉత్సవాలు పురస్కరించుకుని పట్టణ ప్రభుత్వ హై స్కూల్ మైదానంలో నవంబర్ 7వ తేదీ హాకీ సత్యసాయి జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామనీ హాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు సూర్య ప్రకాష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా స్థానిక గవర్నమెంట్ హై స్కూల్ క్రీడా మైదానం నందు హాకీ సంఘం నిర్వహించిన సమా వేశంలోవారు నవంబర్ 7వ తేదీ నిర్వహించే కార్యక్రమాలు వివరించడం జరిగిందన్నారు. భారత హాకీ శతాబ్ది ఉత్సవాల నిర్వహణలో భాగంగా గిన్నిస్ బుక్ రికార్డుల్లో నమోదు కోసం దేశ వ్యాప్తంగా నవంబర్ 7వ తేదీ 1000 హాకీ మ్యాచ్లు నిర్వహిస్తున్నారని,ధర్మవరం లో కూడా ఆరోజు హాకీ మ్యాచ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. అదే రోజు ధర్మవరం నుండి హాకీలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొన్న పూర్వ క్రీడాకారులను సత్కరించడం జరుగు తుందన్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా ధర్మవరం క్రీడాకారులకు 20హాకీ స్టిక్కులు,30టీ షర్ట్లు,30బాల్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. భారతదేశం హాకీలో 1928 నుండి 1964 వరకు వరుసగా ఏడుసార్లు ఒలింపిక్స్ లో బంగారు పతకం సాధించిందని, తిరిగి 1980లో మరొకసారి బంగారు పతకం సాధించడం జరిగిందని గుర్తు చేశారు. అదేవిధంగా ఒక సారి రజత పతకం నాలుగు సార్లు కాంస్య పతకాలు భారతదేశం సాధించిందని వివరించారు. విద్యా ర్థులలో, యువతలో జాతీయ క్రీడ అయిన హాకీపై ఆసక్తి పెంచాలనే ఆశయంతో శతాబ్ది ఉత్సవాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. రానున్న కాలంలో భారతదేశం పురుషులు, మహిళల రెండు విభాగాలలో కూడా ఒలింపిక్స్ లో స్వర్ణ పతకాలు సాధిం చాలని ఆకాంక్షిస్తూ అందుకోసం హాకీ ఇండి యా విశేషంగా కషి చేస్తున్నదని అన్నారు. ఇంకా ఈ సమావేశంలో, హాకీ సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులు గౌరీ ప్రసాద్, ట్రెజరర్ అంజన్న, జాయింట్ సెక్రెటరీ అరవింద్ గౌడ్,చందు,మారుతీ సత్యసాయి జిల్లా హాకీ కోచ్ కోచ్ హస్సేన్ పాల్గొన్నారు.

## రాత్రిపూట రెక్కీ నిర్వహించే దొంగలు అరెస్ట్.. రూరల్ ఎస్సై శ్రీనివాసులు

**ధర్మవరం నవంబర్ 1 (మనసులో మాట):** మండల పరిధిలోని గ్రామాలలో రాత్రిపూట రెక్కి నిర్వహించి, ఇంటి దొంగతనాలు పాల్పడే దొంగలను రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్సై శ్రీనివాసులు పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, ధర్మవరం సబ్ డివిజన్ డిఎస్పీ హేమంత్ కుమార ధర్మవరం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ పర్యవేక్షణలో కేసును చేదించడం జరిగిందన్నారు.ధర్మవరం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పుట రెక్కి నిర్వహించి ఊరు చివరలలో వుండే గుళ్ళలో దొంగతనాలు చేసే దొంగలు గురునాథం అంజయ్య, ఆంజనేయులు,గురునాథం వెంకటేశ్వర్లు లను అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఈ కేసును చేదించుటలో ధర్మవరం రూరల్ పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించడం జరిగింది అన్నారు. అబినందించడం జరిగిందన్నారు. ముద్దాయిలు అందరూఎన్టీఆర్ కాలనీ, రాజంపేట, అన్నమయ్య జిల్లాకు, అంతేకాకుండా ప్రకాశం జిల్లా కనిగిరి గ్రామం చెందినవారు అని తెలిపారు. ఈ దొంగలు ధర్మవరం రూరల్ పోలీస్ స్టేషన్ ( వీరముద్దప్ప స్వామి గుడి చిగిచెర్ల గ్రామం) , ధర్మవరం రూరల్ పోలీస్ స్టేషన్ ( మహంకాలమ్మ గుడి మరియు పెద్దమ్మ గుడి, గొట్లూరు



గ్రామం),ధర్మవరం రూరల్ పోలీస్ స్టేషన్ (సత్యమ్మ గుడి రాంపురం గ్రామం) దొంగతనం చేయడం జరిగిందన్నారు. వీరి వద్దనుండి మొత్తం 30 వెండి గొడుగులు వాటి తూకం సుమారు 340 గ్రాములు ,2. 3 గ్రాముల బంగారు తాళి బొట్లు -2 స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ దొంగలకు దొంగతనాలు చేయడమే అలవాటు చేసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శివప్రసాద్, కానిస్టేబుల్ మురళి, రామచంద్రనాయక్, అనిల్ కుమార్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### సేవే ధ్యేయంగా సత్యకుమార్ యాదవ్

## చర్య గంటల వ్యవధిలోనే సమస్య పరిష్కారం



**బత్తలపల్లి నవంబర్ 1 (మనసులో మాట)** :మండలం సంజీవపురం గ్రామంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో శనివారం పేరెంట్స్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న తల్లిదండ్రులు పాఠశాలలో తాగునీటి సమస్యను ప్రస్తావిస్తూ, అక్కడ ఉన్న ఆర్వో ప్లాంట్ పనిచేయడం లేదని, దీని వలన విద్యార్థినులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యను గమనించిన బీజేపీ కార్యకర్త వెంటనే మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు కి తెలియజేశారు. హరీష్ బాబు వెంటనే ఆ విషయం పై స్పందించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కి సమాచారం అందించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ విషయాన్ని తెలుసుకున్న వెంటనే చర్యలు తీసుకుని, పాఠశాలలో కొత్త ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ఆదేశాలు ఇచ్చారు. ఆయన ఆదేశాల మేరకు, ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు స్వయంగా ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేయించి, సంజీవపురం గ్రామంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో విద్యార్థినుల వినియోగానికి అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ "ప్రజల సమస్యల పట్ల మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందన ఎప్పుడూ వేగవంతంగా ఉంటుంది. విద్యార్థినుల ఆరోగ్యం, సౌకర్యం దృష్ట్యా ఆయన వెంటనే స్పందించి చర్యలు తీసుకున్నందుకు మా బీజేపీ కార్యకర్తలందరం ధన్యవాదాలు తెలుపుతున్నాం. ఇది మంత్రి సత్య కుమార్ యాదవ్, ప్రజా సమస్యల పట్ల ఎంత కట్టుబడి ఉన్నారు చాటిచెబుతోంది" అన్నారు.

## సత్య సాయి శతవర్ష వేడుకలకు వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి. వి. జి. కి ఆహ్వానం

**కె.కోటపాడు,నవంబర్01( మనసులో మాట):**ఈ నెల 23వ తేదీన అధ్యాత్మిక కేంద్రం పుట్టపర్తిలో జరగనున్న భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారి శతవర్ష జన్మదిన వేడుకలకు రావాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వెలమ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోలుపర్తి వెంకట గణేష్ కుమార్ (పీవీజీ కుమార్)కు శ్రీ సత్యసాయి సేవాసంస్థల అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు కశిరెడ్డి అప్పలనాయుడు ఆహ్వాన పత్రికను శనివారం అందచేశారు. పుట్టపర్తి నుంచి వచ్చిన ఆహ్వాన పత్రికను చైర్మన్ పీవీజీ కి అందచేసిన వారిలో శ్రీ సత్య సాయి సేవా సంస్థల డీపీ కశిరెడ్డితోపాటు శ్రీ సత్యసాయి సేవాసంస్థల జిల్లా సహ సమన్వయకర్త కన్నూరు అప్పలనాయుడు, కె.కోటపాడు జె.ఎస్.ఎం.ఫిల్లింగ్ స్టేషన్ యజమాని జూరెడ్డి రాము, మండల పరిషత్ మాజీ అధ్యక్షురాలు సబ్బవరపు పుష్పవతి ప్రతినిధి సబ్బవరపు రామునాయుడు, శ్రీ సత్య



సేవా సంస్థల సబ్బవరం మండల శ్రీ ఇంచార్జి కర్రి బంగారునాయుడు, సాయి భక్తులు బండారు కన్నబాబు, చుక్కల జగన్నాధం తదితరులు ఉన్నారు.

## గోవిందుని నామస్మరణతో హోరెత్తిన గాంధీనగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం



**అనకాపల్లి రూరల్., నవంబర్ 1 (మనసులో మాట):**కార్తీక మాసం ఏకాదశి సందర్భంగా అనకాపల్లి వైష్ణవ దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అందులో భాగంగా స్థానిక గాంధీనగర్ అంజయ్య కాలనీ లో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రధానార్చకులు రేజేటి గోపి అప్పలాచార్యులు ఆధ్వర్యంలో శ్రీవారికి వేకువ జాము నుండి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు భక్తి పారవ్శ్యంతో ధ్వజస్తంభం వద్ద జమ్మి చెట్టు వద్ద దీపారాధన చేశారు . 82 వ వార్డు కార్పొరేటర్ జానకిరామరాజు దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జానకిరామరాజును అర్చకులు చక్రవర్తి కండువాతో సత్కరించారు. ఈ సందర్భంగా చక్రవర్తి మాట్లాడుతూ విష్ణుమూర్తి యోగనిద్ర నుండి లేచిన అద్భుతమైన రోజు ఏకాదశి పర్వదినమని ఈరోజు స్వామివారిని భక్తితో ధ్యానించి ఆయన దర్శనం చేసుకుని ధన్యత నందాలని తెలిపారు. స్వామివారి పూజలలో అర్చకులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**ధర్మవరం నవంబర్ 1 (మనసులో మాట):** పట్టణంలోని రుషి విద్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు విద్యార్థులు ఉపాధ్యాయులు నడుమ ఘనంగా నిర్వహించడం జరిగిందని హెడ్మాస్టర్ కరణ్ స్వరూప సింగ్, డిఎన్ సుబ్బారెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగాన్ని వారు రాష్ట్రానికి చేసిన సేవలను వివరించడం జరిగిందని తెలిపారు. కావున మనమందరము కూడా పొట్టి శ్రీరాములు సమరించుకోవలసిన బాధ్యత ఎంతైనా ఉందని తెలిపారు. అటువంటి మహనీయుల మార్గంలో నడిచి దేశ సేవకు అంకితం కావాలన్నారు. తెలుగు భాష ఆంధ్ర జాతి చాలా ప్రాచీనమైనదని ఆ చరిత్ర తెలుసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు మారుతి, ఉమాదేవి, ఏవో. రంగారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**ధర్మవరం నవంబర్ 1 (మనసులో మాట)** :పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ ఉషోదయ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరెస్పాండెంట్ చాంద్బాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ శంషాద్ బేగం పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ ఒకటవ తేదీన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జరుపుకుంటుందని తెలిపారు. ఉమ్మడి మద్రాసు నుంచి విడిపోయి 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం అవతరించగా 1956 నవంబర్ 1న హైదరాబాద్ రాష్ట్రం విలీనం కావడంతో ఆంధ్ర రాష్ట్రము కాస్త ఆంధ్రప్రదేశ్గా మారిందని తెలిపారు. దేశంలో తొలి భాష ప్రయుక్త రాష్ట్రంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందింది అని భాష ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేయాలన్న అమరజీవి పొట్టి శ్రీరాములు



ఆలోచన నిజమైందని తెలిపారు. అందుకనే నవంబర్ ఒకటవ తేదీన ఆంధ్ర ప్రదేశ్ అవతరణ దినోత్సవం గా జరుపుకుంటాము అని తెలిపారు. అనంతరం విద్యార్థుల యొక్క వేషధారణ అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ నాగభూషణం,అకాడమిక్ ఇంచార్జ్ బినోయ్ ఫ్రాన్సిస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతి లబ్ధిదారునికి పింఛన్ అందించడమే మా ధ్యేయం



**ధర్మవరం నవంబర్ 1 (మనసులో మాట)** అర్హత గల ప్రతి లబ్ధిదారునికి పింఛన్ అందించడమే మా ధ్యేయం అని ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని 40 వార్డులలో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వీరి వెంబడి టి పి ఆర్ ఓ భాస్కర్ కూడా ఉన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణములో 18, 008 మందికి 7 కోట్ల 88లక్షల 77 వేల 500 రూపాయలు అనుమతి లభించింది అని తెలిపారు. ఇందులో భాగంగానే నేడు అన్ని వార్డులలో కార్యాలయ అధికారులు, సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు చేత పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అక్కడక్కడ పింఛన్ అధికారులు ఇంటికి వెళ్లకుండా ఒకే చోట కూర్చొని ఇవ్వడాన్ని వారు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మరోసారి ఇలా జరిగితే కఠిన చర్యలు తీసుకోబడుతుందని వారు హెచ్చరించారు. పెన్షన్ లో వృద్ధాప్యము, ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, చేనేత, కల్లుగీత, మత్స్యకార, అభయ హస్తం, వివిధ కళాకారులు, సైనిక్ వెల్ఫేర్, తదితరులకు వారి అర్హత ప్రకారం నగదును నేరుగా వారికి అందించడం జరిగిందని తెలిపారు. మొత్తం మీద నవంబర్ ఒకటవ తేదీ సాయంత్రం వరకు 96 శాతం పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మిగిలిన వారికి ఈ నెల మూడవ తేదీ లోపల స్వయంగా ఇంటికి వెళ్లి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పెన్షన్ తీసుకునేవారు ఎవ్వరు కూడా పింఛన్ అధికారులకు లంచం ఇవ్వరాదని, అలా ఎవరైనా ఇచ్చినచో తమకు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

### గతంలో ప్రతిపాదించినట్లుగా

## లంబసింగి నుంచి సీలేరు వరకు పర్యాటకంగా అభివృద్ధి చేయాలి

**గూడెం/సీలేరు నవంబర్ (మనసు లో మాట):**అల్లూరి సీతారామరాజు జిల్లా: గిరిజన ప్రాంతంలో పర్యాటకంగా ఎంతో ప్రాముఖ్యత ఉన్నప్పటికీ అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వలన వెనుకబడి పోయిన చింతపల్లి,గూడెం కొత్తవీధి, కొయ్యూరు, వై రామవరం మండలాలను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని డిసిసి కార్యదర్శి కారే శ్రీనివాసు అన్నారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ నాలుగు మండలాల్లో పర్యాటకంగా ఎన్నో ప్రదేశాలు ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వలన ఈ ప్రాంతం పర్యాటకంగా వెనుకబడిందని అన్నారు గతంలో కాంగ్రెస్ పార్టీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలో ఉన్న సమయంలో అప్పటి కేంద్ర మంత్రిగా చిరంజీవి ఉన్నప్పుడు లంబసింగి నుంచి సీలేరు వరకు పర్యాటకంగా అభివృద్ధి చేయాలని ప్రతిపాదించినప్పటికీ ఆ ప్రతిపాదనలు అమలు చేయలేదని అన్నారు. అదేవిధంగా చింతపల్లి మండలం లంబసింగి ప్రాంతం, గూడెం కొత్తవీధి మండలం సప్పర్ల రైన్ గేజ్, దారాలమ్మ తల్లి దేవాలయం, వాటర్ ఫాల్స్, ఐస్ గెడ్డ, సీలేరు జల విద్యుత్ కేంద్రం, డామ్, వై.రామవరం మండలం డొంక రాయి జల విద్యుత్తు కేంద్రం,డామ్, పొల్లూరు వాటర్ ఫాల్స్,మోతుగూడెం జల విద్యుత్తు కేంద్రం. ఇలా ఎన్నో



పర్యాటక ప్రదేశాలు ఉన్నప్పటికీ ఈ ప్రాంతం మీద అధికారులు దృష్టి పెట్టకపోవడం చాలా బాధాకరమని అన్నారు అటు అరకు, లంబసింగి ప్రాంతాలు పర్యాటకంగా ఏవిధంగా అభివృద్ధి చేశారో. లంబసింగి నుండి మోతుగూడెం జల విద్యుత్ కేంద్రం వరకు పర్యటక కేంద్రాలుగా అభివృద్ధి చేసినట్లయితే గిరిజన ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు, ప్రభుత్వ అధికారులు ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని అన్నారు.

## అయ్యన్న కాలేజ్ విద్యార్థుల ఎన్. సి. సి. కార్యక్రమాలు



**కె.కోటపాడు, నవంబర్ 01( మనసులో మాట):** మండలంలోని జోగన్నపాలెం, కింతాడ గ్రామాల్లో అయ్యన్న జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీల ఆధ్వర్యంలో వారంరోజుల పాటు నిర్వహించనున్న జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్.) ప్రత్యేక శిబిరం శనివారం ప్రారంభమైంది. ప్రత్యేక శిబిరం చైతన్యర్యాలీని విద్యా సంస్థల నుండి ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం పూర్వపు వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ ముర్రు ముత్యాలనాయుడు ఎన్. ఎస్. ఎస్. పతాకం ను ఊపి ప్రారంభంచేశారు. అనంతరం జూనియర్, డిగ్రీ కాలేజీల ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం అధికార్లు గాడి అప్పారావు, సీముసురు రమణ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక శిబిరంను అయ్యన్న విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఖాశీం, కింతాడ సర్పంచ్ బండారు ఈశ్వరమ్మముత్యాలనాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలోశ్రీ సత్య సాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు, జడ్పీటీసీ మాజీ సభ్యులు కశిరెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ వారంరోజుల పాటు విద్యార్థులు క్రమంశిక్షణతో మెలగి సేవాకార్యక్రమాలను కింతాడ, జోగన్నపాలెం గ్రామాల్లో విజవంతంగా నిర్వహించి గ్రామాలకు, విద్యాసంస్థలకు మంచిపేరు తీసుకు రావాలన్నారు.ఎంపీటీసీ సభ్యులు పల్లా కన్నమ్మరాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి సామాజిక బాధ్యతతో సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలన్నారు. మాజీ సర్పంచ్ బండారు అరుణానరసింహనాయుడు మాట్లాడుతూ జాతీయ సేవా పథకం గురించి వివరించారు.శ్రీ సత్య సాయి సేవా సంస్థల జిల్లా సహ సమన్వయ కర్త కన్నూరు అప్పల నాయుడు మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా కార్యక్రమాల నిర్వహణలో అయ్యన్న విద్యా సంస్థలు అన్నివిద్యాసంస్థల కంటే ముందు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఖాశీంను వక్తలు ప్రశంసించారు. అయ్యన్న విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఖాశీం మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్.ప్రత్యేక సేవా శిబిరం ను రెండు గ్రామాలప్రజల ఐవినియోగించు కోవాలన్నారు. జూనియర్, డిగ్రీ కాలేజీల ఎన్.ఎస్.ఎస్. పీఓలు గాడి అప్పారావు, సీముసురు రమణ మాట్లాడుతూ రెండు గ్రామాల్లో వారంరోజులపాటు చేయనున్న సేవా కార్యక్రమంలను వివరించారు. ఈ ప్రారంభోత్సవంలో బీపీఎం బండారు ఫణింద్రపాత్రుడు, మాజీ సైనికోద్యోగి త్రినాధ్ పాల్గొన్నారు. తొలిరోజు కార్యక్రమంలో భాగంగా అయ్యన్న జూనియర్, డిగ్రీ కాలేజీల ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లు జోగన్నపాలెం, కింతాడ గ్రామాల్లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలు చేపట్టారు.ఈ కార్యక్రమాల్లో అధ్యాపకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### కాశీ బుగ్గ తొక్కిసలాటపట్ల

## ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ దిగ్భ్రాంతి

nathi, NARESH, +91 63028 22808, +91




**అచ్చుతాపురం నవంబర్ 1 మనసులో మాట:**శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ శ్రీ వెంకటేశ్వర ఆలయంలో తొక్కి తొక్కిసల ఆట వల్ల 9 మంది మృతి చెందారు. ఈ సంఘటనకు ఎలమంచిలి ఎమ్మెల్యే అయినటువంటి శ్రీ సుందరపు విజయ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. తొమ్మిది మంది భక్తుల కుటుంబములకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి



**ఎలమంచిలి నవంబర్ 1 మనసులో మాట** :ఎలమంచిలి దిమిలి రోడ్డు సెంటర్లో గల పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఎలమంచిలి ఆర్యవైశ్య పెద్దలు అందరూ అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఏ గుప్తా, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బండారు బంగారు శెట్టి, కళ్యాణ మండప సంఘం అధ్యక్షులు కట్టా శ్రీను, ఆర్యవైశ్య దేవస్థానం కమిటీ ప్రెసిడెంట్ శ్రీ బసవరాజు,ఆర్యవైశ్య సంఘ కమిటీ సభ్యులు, మరియు పెద్దలందరూ పాల్గొన్నారు

## మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**పాయకరావుపేట నవంబర్ 1 మనసులో మాట:**మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, తెలుగుదేశం పార్టీ మత్స్యకారులకు ఎప్పుడు అండగా ఉంటుందని టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు అన్నారు.ఈ సందర్భంగా వెంకటనగరం గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మోంథా తుఫాను సమయంలో రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు తామంతా తీర ప్రాంతాల్లో పర్యటించి మత్స్యకారులను అనుక్షణం అప్రమత్తం చేశామని తెలిపారు.మత్స్యకార కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన నిత్యవసర సరుకులు పంపిణీ చేసినట్లు తెలిపారు.తుఫాను సమయంలో కనిపించని వైసిపి నాయకులు తుఫాను వెళ్ళాక వచ్చి మత్స్యకారులు నష్టపోయారు,ఆదుకోవాలని విమర్శలు చేయడం సరికాదని అన్నారు.గ్రామ సర్పంచ్ వంకా రమణ మాట్లాడుతూ 50 సంవత్సరాల దాటిన ప్రతి ఒక మత్స్యకారుడికి పెన్షన్ అందించిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని అన్నారు.సబ్సిడీ పై ఇంజన్లు మంజూరు చేసే అవకాశం వచ్చిందని, వలలు కూడా మంజూరయ్యని తెలిపారు. తెలుగుదేశం పార్టీ మత్స్యకారులకు ఎప్పుడు న్యాయం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చిక్కాల శ్రీనివాసరావు,వంకా శివ కుమార్,వంకా హరి,పారా గాలి బాబు తదితరులు పాల్గొన్నారు.

### మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వైఎస్ఆర్సీపీ తీవ్ర వ్యతిరేకత

**దుంబ్రిగుడ, నవంబర్ 1(మనసులో మాట):** తెలుగుదేశం కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆదేశాల మేరకు దుంబ్రిగుడ మండలంలోని కంద్రుం గ్రామ పంచాయితీలో స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులతో కలిసి కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా కంద్రుం గ్రామ పంచాయితీ ప్రజలతో సంతకాలు చేయించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సీపీ దుంబ్రిగుడ మండల అధ్యక్షుడు పాంగి పరశురాం, వైఎస్ఆర్సీపీ ప్రజాప్రతినిధులు, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు కిముడు హరి, వైస్ ఎంపిపి శెట్టి ఆనందరావు, మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు పాంగి పరశురాం మాట్లాడుతూ, వైద్య విద్యతో రాజకీయం చేస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజా డబ్బుతో నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటు చేతుల్లోకి అప్పగించడం ప్రజాహిత విరుద్ధమని తీవ్రంగా విమర్శించారు. గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 17 కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలు స్థాపించాలనే చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని, ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కాలేజ్ ఉండాలనే మా నాయకుడు వైఎస్ఆర్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి సంకల్పం సాధరణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు.కానీ, నేడు చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఆ లక్ష్యాన్ని తారుమారు చేస్తూ, ప్రజల కలల ప్రాజెక్టును ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి అందిస్తోందని, ఇది రాష్ట్ర ప్రజలను మోసం చేసినట్టే అని విమర్శించారు. మన గిరిజన ప్రాంతమైన అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రమైన పాడేరులో మెరుగైన వైద్య సేవల కోసం ఒక మెడికల్ కళాశాలను మంజూరు చేసి ప్రారంభించారని, దీన్ని చంద్రబాబు కూటమి ప్రభుత్వం ప్రైవేటు పరం చేయాలని చూడడం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు కిముడు హరి, వైస్ ఎంపిపి శెట్టి ఆనందరావు, పంచాయితీ అధ్యక్షుడు పాంగి శోభన్ బాబు, నాయకులు ముత్తెం వినోద్, వంతాల గురునాయుడు, తాంగుల పట్నాయక్, గోపి, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
ఆదివారం 2 నవంబర్ 2025


# ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

- ముంబైకి దారిమళ్లించిన పైలట్

**హైదరాబాద్, నవంబర్ 1 ((మనసులో మాట)):):**

ఇండిగో విమానాలకు తరచుగా బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపుతోంది. ఇటీవల కాలంలో ఇండిగో విమానంలో బాంబులు ఉన్నట్లు బెదిరింపు మెయిల్స్ రావడం.. ఆ తరువాత అదంతా ఫేక్ అని తేలడం జరుగుతూనే ఉంది. తాజాగా మరోసారి ఇండిగో విమానంలో బాంబు ఉన్నట్లుగా వచ్చిన మెయిల్ ఆందోళన కలిగిస్తోంది. శనివారం జెడ్డా నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వస్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో సెక్యూరిటీ అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. శంషాబాద్ విమానాశ్రయానికి రావాల్సిన విమానాన్ని ముంబాయి ఎయిర్ పోర్ట్‌కు దారి మళ్లించారు. బాంబు బెదిరింపు మెయిల్‌పై పోలీసులకు సెక్యూరిటీ అధికారులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గత నెలలో కూడా ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు వచ్చిన విషయం తెలిసిందే. దుబాయ్ నుంచి మంగళూరు బయలుదేరిన ఇండిగో విమానం బాత్రూంలో బాంబు బెదిరింపు ఉన్న సందేశాలను ప్రయాణికులు గుర్తించి.. సిబ్బందికి తెలియజేశారు. వెంటనే అలర్ట్ అయిన విమానాశ్రయ సిబ్బంది.. విమానం మొత్తాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అయితే ఎలాంటి పేలుడు పదార్థాలు లేవని.. అందంతా ఫేక్ అని నిర్ధారణ కావడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. కాగా.. ఇండిగో విమానాలకు పదే పదే ఇలాంటి బెదిరింపులు




రావడంపై అధికారులు సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రయాణికులు భావిస్తున్నారు. ఫేక్ ప్రచారం చేస్తున్న ఆకతాయిలను వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. తరచూ ఇలాంటి సందేశాలతో భయాందోళనకు గురవుతున్నట్లు ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కిషన్ రెడ్డికి

# క్రికెట్ అంటే తెలుసా?

- దేశానికి గౌరవం తెచ్చిన ఘనత నాది
- నిజాలు తెలుసుకోకుండా విమర్శలా: అజారుద్దీన్



**హైదరాబాద్, నవంబర్ 1 ((మనసులో మాట)):):**

కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి క్రికెట్ గురించి ఏం తెలుసని మంత్రి అజారుద్దీన్ ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బ్యాట్ పట్టుకోవడం కూడా రాదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తనను విమర్శించే వాళ్లకి సమాధానం చెప్పి తన స్థాయి తగ్గించుకోలేనని చెప్పుకొచ్చారు. తనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ క్రికెటర్, మంత్రి అజారుద్దీన్ స్పందించారు. శనివారం ఆయన తనను కలిసిన విలేకర్లతో మంత్రి మాట్లాడుతూ.. తనపై వచ్చిన ఆరోపణలపై కోర్టు క్లీన్ చిట్ ఇచ్చిందని గుర్తుచేశారు. ఇది ఎవరైనా తెలుసుకోవాలన్నరు. విమర్శలు చేయడం కాదు..నిజాలు కూడా తెలుసుకోవాలన్నారు. దేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన తాను దేశ ద్రోహినా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల కోసమే బీజేపీ తనను గ్గెట్ చేసిందని ఆరోపించారు. మంత్రిగా జూబ్లీహిల్స్‌లో అడుగుపెట్టిన తనను ప్రజలు ఆదరించారని.. ఇందుకు ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. విమర్శించిన వాళ్ళకి సమాధానం చెప్పదల్చుకోలేదని మంత్రి అజారుద్దీన్ స్పష్టం చేశారు. కాగా.. అజారుద్దీన్‌పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అజారుద్దీన్ దేశ ద్రోహానికి పాల్పడ్డారని, భారత్‌కు చెడ్డపేరు తెచ్చారని విమర్శించారు. ఆయనపై అనేక కేసులు ఉన్నాయని.. అలాంటి వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ మంత్రి పదవి ఇవ్వడం ప్రజాస్వామ్యానికి అవమాన కరమన్నారు. అజారుద్దీన్ దేశ గౌరవానికి భంగం కలిగించారంటూ కిషన్ రెడ్డి చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి.

## పాక్‌కు అనుకూలంగా

# సీఎం వ్యాఖ్యలు



- కాంగ్రెస్ ది ముందునుంచీ ఇదే ధోరణి
- ఎక్స్ వేదికగా మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, నవంబర్ 1 ((మనసులో మాట)):):**

పాకిస్థాన్ మీద కాంగ్రెస్ పార్టీ ప్రేమ, అభిమానం అజరామరమని.. గురువు నుంచి శిష్యుడి దాకా అదే వ్యామోహం అంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఈమేరకు కాంగ్రెస్ పార్టీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి స్పందిస్తూ.. సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్‌ను చులకన చేస్తూ భారతీయ సైనికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిపోయిందని మండిపడ్డారు. పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడుతూ భారత ఆర్మీని అగౌరవ పరుస్తున్నామనే సోయి లేకుండా కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్ వైపుకు స్టాండ్ తీసుకొని శత్రుదేశం భాషలో మాట్లాడుతూ శత్రువుల మాటలను సిగ్గు లేకుండా వల్లెవేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రాజ్యాంగబద్ధ హోదాలో ఉండి కూడా నిజానిజాలు తెలియకుండా, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రికి తెలియని విషయం ఏంటంటే.. పాకిస్థాన్ భూభాగంలో దాక్కున్న ఉగ్రవాదులను, వారి స్థావరాలను భారత గైడెడ్ క్షిపణులు విజయవంతంగా మట్టుబెట్టాయని.. 11 ఎయిర్ బేస్‌లను పూర్తిగా ధ్వంసం చేశాయన్నారు. ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకులు ముందు ఈ విషయాలను తెలుసుకుని మాట్లాడాలని కిషన్ రెడ్డి హితవుపలికారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ తోక కట్ చేయడం ఖాయం

- అహనా పెళ్లంట తరహాలో రేవంత్ పాలన
- ఇచ్చిన హామీలు తుంగలో తొక్కిన నేతలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, నవంబర్ 1 ((మనసులో మాట)):):**

అహనా పెళ్లంట సినిమా తరహాలో రాష్ట్రంలో పరిస్థితులు ఉన్నాయని.. కోడిని వేలాడదీసి పచ్చడి మెతుకులు పెడతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.రేవంత్ రెడ్డికి పదవి ఇచ్చిందే ప్రజలు అని.. అది మర్చిపోయి రాజులా ఫీలవుతున్నారని విమర్శించారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ తోక కత్తరించేందుకు రెడీగా ఉన్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారని అన్నారు. అసలు కాంగ్రెస్‌కు ప్రజలు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. తెలంగాణ టీడీపీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ నాయుడు.. ఆయన సతీమణి, టీడీపీ నాయకురాలు సుజాతతో పాటు పలువురు నేతలు శనివారం నాడు గులాబీ పార్టీలో చేరారు. పెద్దఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆ నేతలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు కేటీఆర్. వేసిన నామినేషన్ విత్‌డ్రా చేసుకొని మరీ బీఆర్ఎస్‌కు సపోర్ట్ చేస్తున్న ప్రవీణ్‌కు ఆయన అభినందనలు తెలియజేశారు. శ్రీనివాస్ నాయుడు చాలా కాలం నుంచి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని.. ఐదేళ్ల కిందటే రావాల్సిన నాయకుడు ఇప్పుడు వచ్చారని అన్నారు. మన పార్టీ నుంచి గెలిచి మేయర్ అయిన వ్యక్తి ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డే ఏ పనులు చేయట్లేదని.. ఇక మేయర్ మనకు ఏం పనులు చేస్తుందని దుయ్యబట్టారు. ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని గ్యారెంటీ కార్డులు ఇచ్చి అరచేతిలో స్వర్గం చూపించారన్న్ ÷ర్ అయ్యారు. ఆడబిడ్డ పెళ్లికి కేసీఆర్ లక్ష రూపాయలు ఇస్తే.. తులం బంగారం కూడా ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మాట తప్పారని అన్నారు. ఇప్పుడు తులం బంగారం ఇవ్వకపోగా.. మెడలో గొలుసు కూడా లాక్కెళు _న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్రీ బస్ ఇస్తున్నామని చెప్పి భార్యకి ఫ్రీ ఇచ్చి.. భర్త నుంచి డబుల్ ఛార్జీలు వసూలు



చేస్తున్నారని మండిపడ్డారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కేసీఆర్ అమలు చేశారని.. అలాగే కేసీఆర్ కిట్ ఇచ్చారని కొనియాడారు. తమ హయాంలో ఆడపిల్ల పుడితే రూ.13వేలు, అబ్బాయి పుడితే రూ.12వేలు ఇచ్చామని గుర్తు చేశారు. ఇలా ఎన్నో కార్యక్రమాలు కేసీఆర్ హయాంలో జరిగాయని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరలు.. ఇలా అన్ని పథకాలు బంద్ అయ్యాయని ఆగ్రహించారు. ఎన్నికలు వస్తే ఎవరైనా ఏం చేస్తారో చెప్తారు.. కానీ బెదిరిస్తారా? అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ నాశనం చేశారని.. రెండేళ్లలో ఏం మంచిపని చేశారో చెప్పాలన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ పేదల ఇళ్లు కూలగొడుతున్నారన్న్ ÷ర్ అయ్యారు. హైడ్రా, బుల్డోజర్ పేరుతో పేదలపై జులుం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన ఏ ఒక్క హామీనీ ఈ ప్రభుత్వం అమలు చేయలేదని కేటీఆర్ దుయ్యబట్టారు. బీసీ, ఎస్సీ డిక్లరేషన్ అంటూ నోటికొచ్చిన 420 హామీలు ఇచ్చారని మండిపడ్డారు. మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో చనిపోతే ఈ నెల 11న బైపోల్ ఎన్నిక వచ్చిందన్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గోపీనాథ్ భార్య మాగంటి సునీతకు కేసీఆర్ టికెట్ ఇచ్చారని చెప్పారు. భర్త చనిపోయి మాగంటి సునీత ఏడిస్తే.. దాన్ని కూడా కాంగ్రెస్ నాయకులు డ్రామా అంటున్నారని చెప్పారు. ఒక ఆడబిడ్డ ఏడిస్తే కూడా ఇంత అన్యాయంగా మాట్లాడతారా? అని ప్రశ్నించారు. ఆడబిడ్డను అవమానిస్తున్న వారికి బుద్ధి చెప్పాల్సిందేనన్నారు. అధికారంలోకి రాగానే మేయర్, ఇతర నేతలు కాంగ్రెస్‌లో చేరినా ప్రజలు తమతోనే ఉన్నారని చెప్పారు. జూబ్లీహిల్స్ విజయంతోనే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం కావాలని.. కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆకాంక్షించారు. ఆడబిడ్డల ఆశీర్వాదంతో మాగంటి సునీత ఘన విజయం సాధించబోతున్నారని చెప్పారు.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

- కెనడా, ఫ్రాన్స్ ప్రతినిధులకు సిఎం వినతి

**హైదరాబాద్, నవంబర్ 1 ((మనసులో మాట)):):**

తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని కెనడా ప్రతినిధులని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డితో కెనడా హైకమిషనర్ క్రిస్టోఫర్ కూటర్ బృందం సభ్యులు సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఐటీ, ఫార్మా, ఎయిర్‌స్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో కెనడాతో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై చర్చించారు ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను కెనడా హైకమిషనర్‌కు వివరించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కెనడా హైకమిషనర్‌కి సీఎం విజ్ఞప్తి చేశారు. స్టార్టప్స్, ఎడ్యుకేషన్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్‌లోనూ పెట్టుబడుల పెట్టడానికి ముందుకు రావాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో కెనడా మినిస్టర్ ఎడ్ జాగర్ , ట్రేడ్ కమిషనర్ విక్రమ్ జైన్, కారెన్, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఫ్రాన్స్ కాన్సులెట్ జనరల్ మార్క్ లామీ బృందం మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు. ఈ భేటీలో హైదరాబాద్‌లో ఫ్రాన్స్ ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు. హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఫ్రాన్స్ బృంద సభ్యులని సీఎం కోరారు. హైదరాబాద్‌లో ఫ్రెంచ్ బ్యూరో కార్యాలయాన్ని మరింత బలోపేతం చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మోద్ మిక్వా, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నష్టాన్ని అంచనా వేసి ప్రతిపాదనలు పంపండి

- అలసత్వం లేకుంగా పునరావాస చర్యలు చేపట్టండి
- జిల్లా కలెక్టర్లకు చీఫ్ సెక్రెటరీ కె. రామకృష్ణ రావు

**హైదరాబాద్ నవంబర్ 1 (మనసులో మాట):**

ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణంగా మొంథా తుపాను ప్రభావంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మొంథా తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో శుక్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 24 జిల్లాలు ఈ మొంథా తుఫాన్ కు ప్రభావితమయ్యాయని తెలిపారు. జిల్లాలలో జరిగిన పంట నష్టం తో పాటు, రహదారులు, నీటి వనరులు, పశువులు, ప్రాణ నష్టంతో పాటు ఇతర ప్రాథమిక వివరాలను వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా ఇటీవల కాలంలో ఏవిధమైన సూచనలు లేకుండా 25 నుండి 30 సెంటీమీటర్ల వర్షపాతం ఆకస్మికంగా కురుస్తోందని, ఈ నేపథ్యంలో అత్యవసర సమయంలో చేపట్టాల్సిన చర్యలపై జిల్లాల వారీగా ముందస్తు ప్రణాళికలను రూపొందించుకోవాలని సి.ఎస్ సూచించారు. తుఫాన్ ప్రభావంతో ఆయా జిల్లాలలో దెబ్బతిన్న రహదారులు, విద్యుత్ లైన్లు, నీటి వనరులకు తాత్కాలిక పునరుద్ధరణ పనులు ముమ్మరంగా చేపట్టినట్టు అధికారులు పేర్కొన్నారు. ఎక్కడైనా అంగన్వాడీ భవనాలు, పాఠశాల భవనాలు ధ్వంసం అయితే వాటి పునరుద్ధరణకు వెంటనే నిధులు మంజూరు చేస్తున్నట్టు సీఎస్ తెలిపారు. అదే విధంగా తరచుగా ముంపునకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి, శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని, అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. నష్టపరిహారం అందించేందుకు వీలుగా నష్టం వివరాలను సోమవారం వరకు పంపించాల్సిందిగా కోరారు. ఎలాంటి అలసత్వం లేకుండా పునరావాస చర్యలు తీసుకోవాలని కోరారు.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ముఖ్యమంత్రితో సుదర్శన్ రెడ్డి భేటీ

## సలహాదారుడిగా నియమించడం పట్ల కృతజ్ఞతలు



**హైదరాబాద్, నవంబర్ 1 (మనసులో మాట):**

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా (అడ్వైజర్) నియమితులైన పి. సుదర్శన్ రెడ్డి శనివారం జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వ సలహాదారుగా నియమించినందుకు ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి గారు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ భేటీ సందర్భంగా ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, అలాగే ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు కూడా సుదర్శన్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. సుదర్శన్ రెడ్డి ముఖ్యమంత్రిని కలవడం రాష్ట్ర పాలన, అభివృద్ధి అంశాలపై చర్చించడానికి ఒక వేదికగా మారింది.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**వరంగల్, నవంబర్ 1 (మనసులో మాట):**

పర్వతగిరి మండలం రావూరు గ్రామానికి చెందిన పర్వతగిరి సొసైటీ డైరెక్టర్ దొమ్మటి లక్ష్మి నారాయణ కి శుక్రవారం సాయంత్రం ద్వి చక్ర వాహనం నుండి ఇంటికి వస్తుండగా రోడ్డు ప్రమాదం లో స్వల్ప గాయాలు అయ్యాయి. శనివారం వారి నివాసానికి వెళ్లి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, సొసైటీ చైర్మెన్ యం. మనోజ్ గౌడ్ , మాజీ వైస్ ఎంపీపీ, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు రంగు కుమార్, మాజీ ఎంపీటీసీ మాడ్గుల రాజు, మాజీ సర్పంచులు చిన్నపాక శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ గడ్డి యాకయ్య, యువ నాయకులు హరీష్ పరామర్శించారు.

# అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్ చెరు, నవంబర్ 1 (మనసులో మాట):**

సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని గ్రీన్ ఫీల్డ్ కాలనీలో శనివారం నాడు భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు తులసి రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ పూజ నిర్వహించబడింది. ఈ సందర్భంగా పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై, అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలసి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి భక్తి ప్రజలలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తుందని, ఇలాంటి పూజా కార్యక్రమాలు సమాజంలో సద్భావన, నీతి మార్గాలను ప్రోత్సహిస్తాయని పేర్కొన్నారు. స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, స్థానిక నాయకులు, భక్తజనులు పాల్గొన్నారు.

# ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో చేరేందుకు అవగాహన సదస్సు

## నవంబర్ 4న బంధం పల్లిలో ఏర్పాటు

**పెద్దపల్లి, నవంబర్ 1 (మనసులో మాట):**

భారత వాయుసేన లో చేరేందుకు ఆసక్తి ఉన్న యువత కోసం నవంబర్ 4న మంగళవారం రోజున బంధం పల్లిలోని స్వరూప గార్డెన్స్లో ఒక అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 4 మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వింగ్ కమాండర్ షేక్ యాకూబ్ అలీ రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే యువతకు వింగ్ కమాండర్ షేక్ యాకూబ్ అలీ గారు భారత వాయుసేనలో చేరడం ఎలా, వాయుసేనలో అవకాశాలు ఎలా ఉంటాయి, పరీక్ష విధానం, సిలబస్, పూర్తి సెలక్షన్ ప్రాసెస్ గురించి వివరించడం జరుగుతుంది. 16 సంవత్సరాల నుండి 21 సంవత్సరాల వయసు గల, ఇంటర్మీడియట్ చదువుతున్న లేదా ఆపై చదువు పూర్తి చేసుకున్న పురుష, మహిళా అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. భారత వాయుసేనలో చేరేందుకు ఇదొక సువర్ణావకాశంగా భావించి పెద్దపల్లి నుండి అత్యధిక యువత వాయుసేనలో చేరాలని ఆయన ఆకాంక్షించారు.

# దోచుకున్న బీఆర్ఎస్‌కు ఓటు అడిగే హక్కు లేదు

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర విమర్శలు



**జూబ్లీహిల్స్, నవంబర్ 1 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్ల పాటు దోచుకుతిన్న బీఆర్ఎస్ నాయకులకు జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో ఓటు అడిగే హక్కులేదని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, రెహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ ఒకే తానుముక్కలని, గత పార్లమెంటు ఎన్నికల నుంచే వాటి మధ్య పొత్తు ఉందని ఆయన ఆరోపించారు. శనివారం నాడు మాజీ మంత్రి పీజేఆర్ తల్లిదండ్రుల పేరు మీదుగా ఉన్న శివమ్మ, పాపిరెడ్డి హిల్స్ లో మంత్రి పొంగులేటి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గతంలో పీజేఆర్ ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన తర్వాత మళ్లీ అటువంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. ధనిక తెలంగాణాను అప్పుల్లో ముంచిన గత పాలకులు, పేదలకు ఇళ్లు కట్టిస్తే కమీషన్లు రావని కాళేశ్వరం ప్రాజెక్ట్ ను చేపట్టారని ఆయన తీవ్రంగా ఆరోపించారు.

### 20 నెలల పాలనపై విమర్శలు తగవు

పదేళ్లలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేని బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు కేవలం 20 నెలల కాంగ్రెస్ పాలనను సరిపోల్చడం వారి అజ్ఞానానికి నిదర్శనమని పొంగులేటి విమర్శించారు. ఈ ఎన్నికల తర్వాత తాను ప్రత్యేకంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి వచ్చి పేదలకు ఇళ్ల పట్టాలు, ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం మరో రెండు విడతల్లో పేదలకు ఇళ్లు మంజూరు చేస్తూ, ఇళ్ల నిర్మాణానికి రూ. 5 లక్షల చొప్పున అందజేస్తుందని తెలిపారు.

### బీఆర్ఎస్ నేతలకు హితవు

ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు తథ్యమని, అందువల్లే బీఆర్ఎస్ మాజీ మంత్రులు అక్కసుతో మాట్లాడుతున్నారని, వారు తమ భాషను సంస్కరించుకోవాలని మంత్రి హితవు పలికారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ నేతల చెంప చెళ్లుమనేలా కాంగ్రెస్ అభ్యర్థికి మెజార్టీ ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు. ఎన్నికలు అయ్యాక ఈ నియోజకవర్గానికి వచ్చి ఇక్కడ సమస్యలు పరిష్కరిస్తానని, తన పాదయాత్రలో పలువురు ప్రజలు చెప్పిన సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారు. అంతేగాక, అంబేద్కర్ స్టడీ సర్కిల్‌లో కోటి రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరలో పూర్తి చేసి అందరికీ అందుబాటులోకి తెస్తామన్నారు.

### కాంగ్రెస్‌లో చేరిన మైనార్టీ యువత

ఈ సందర్భంగా ఎస్.పి.ఆర్ హిల్స్ ప్రాంతంలో బీఆర్ఎస్ నుంచి వందమంది మైనార్టీ యువకులు, మరో వంద మంది మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు మంత్రికి గజపూల మాల, నృత్యాలతో ఘన స్వాగతం పలికారు.



# అభివృద్ధి, సంక్షేమాలే కాంగ్రెస్ అజెండా

- జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ గెలుపు ఖాయం
- నీలం మధు ముదిరాజ్

**పటాన్ చెరు, సెప్టెంబర్ 1 (మనసులో మాట):**

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాలే ప్రధాన అజెండాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం కృషి చేస్తోందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం ఆయన జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్ డివిజన్ పరిధిలోని వినోబా నగర్, సాయిరామ్ నగర్, సీతా నగర్ కాలనీల్లో పెద్దఎత్తున ప్రచారం నిర్వహించారు.వెల్డింగ్ షాపులు, చికెన్ సెంటర్లు, టైలర్ షాపులు, టిఫిన్ సెంటర్లలో కోలాహలంగా సాగిన ఈ ప్రచారంలో నీలం మధు ముదిరాజ్ స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి ఓటర్లను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆరు గ్యారంటీ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని తెలిపారు.బీసీ బిల్లుపై అసెంబ్లీలో తీర్మానం చేసి బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ నిజమైన సామాజిక న్యాయం అందిస్తోందని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బిఆర్ఎస్, బీజేపీలు అగ్రవర్ణ అభ్యర్థులను నిలబెడుతుంటే, కాంగ్రెస్ పార్టీ మాత్రం బీసీ వర్గాల అభ్యర్థి నవీన్ యాదవ్‌ను బరిలో నిలబెట్టి సామాజిక సమతుల్యతకు నాంది పలికిందని చెప్పారు.బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేసిన బిఆర్ఎస్, బీజేపీలకు తగిన గుణపాఠం నేర్పాల్సిన సమయం ఆసన్నమైందని నీలం పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నందున నవీన్ యాదవ్ గెలిస్తే జూబ్లీహిల్స్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో షేక్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ, సీనియర్ నాయకులు మురారి గాంధీ, బాలకృష్ణ, విగ్నేష్, బాబురావు, సతీష్ యాదవ్, ప్రదీప్ గౌడ్, రామకృష్ణ, ధనరాజ్, గోవర్ధన్, ఓంకార్, సేవాదళ్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, మహిళా కార్యకర్తలు, కాంగ్రెస్ శ్రేణులు, ఎన్ఎంఆర్ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆగ్రోస్ పునరుద్ధరణపై దృష్టి

- వ్యవసాయ శాఖ కార్పొరేషన్లు సమర్థవంతంగా పనిచేయాలి
- మంత్రి తుమ్మల



**హైదరాబాద్, నవంబర్ 1 (మనసులో మాట):**

వ్యవసాయ శాఖ పరిధిలోని అన్ని కార్పొరేషన్లు సమర్థవంతంగా పనిచేసేలా ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు ప్రకటించారు. శనివారం నాడు ఆయన ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఆగ్రోస్) కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా రైతాంగానికి సేవలు అందించిన ఆగ్రోస్ నిరర్థకంగా మారిందని, దాన్ని త్వరలోనే పునరుద్ధరణ చేసి మళ్లీ రైతాంగానికి సేవలు అందించేలా తగిన కార్యాచరణ కోసం క్షేత్రస్థాయిలో పర్యటించినట్లు వెల్లడించారు. ఇటీవల వచ్చిన మోంథా తుఫాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని మంత్రి తుమ్మల హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి రైతుల కష్టాలను చూశారని, నష్టపోయిన ప్రతి ఎకరాకు పది వేల రూపాయల చొప్పున పంట నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. పత్తి రైతులు తేమ శాతం విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని మంత్రి తుమ్మల సూచించారు. రైతులకు మద్దతు ధర దక్కాలంటే పత్తిని జాగ్రత్తగా ఆరబెట్టుకోవాలని, తేమ శాతం నిబంధనల మేరకు ఉండేలా చూసుకోవాలని ఆయన కోరారు.

# అన్నదాతలకు భరోసా ఇవ్వాలి

- పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలి
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జనగాం, నవంబర్ 1 (మనసులో మాట):**

అకాల వర్షాల వల్ల కలిగిన నష్టాల నేపథ్యంలో, క్షేత్ర స్థాయిలో అధికారులు రైతులకు భరోసా కల్పించాలని స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల జరిగిన నష్టాలపై తీసుకోవాల్సిన చర్యల గురించి శనివారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమీక్షా సమావేశం (రివ్యూ) నిర్వహించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ, యుద్ధ ప్రాతిపదికన నష్టాలను వివిధ శాఖల అధికారులు పక్కాగా అంచనా వేయాలన్నారు. పూర్తిగా తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అధికారులు ఆ దిశగా క్షేత్ర స్థాయిలో పరిశీలనలు చేయాలన్నారు. రైతులకు భరోసా కల్పించాలని, కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం కావాలని సూచించారు. కొన్న ధాన్యం మిల్లులకు రవాణా చేసి, మిల్లు యాజమాన్యం త్వరగా బస్తాలను దించుకునేలా అధికారులు పర్యవేక్షణ జరగాలన్నారు. దెబ్బతిన్న పీఆర్ (పంచాయతీ రాజ్), ఆర్ అండ్ బి రోడ్లను, కొట్టుకుపోయిన కల్వర్టులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. నష్టాల అంచనాతో పాటు, యాసంగి సాగుకు రైతులకు ఇబ్బందులు కలగకుండా యాక్షన్ ప్లాన్ ఉండాలని సూచించారు. చాలా గ్రామాలకు రాకపోకలు ఆగిపోయాయని, రోడ్ కనెక్టివిటీని వెంటనే పునరుద్ధరించాలని కోరారు.

### త్వరగా నివేదికలు సమర్పించండి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ, వర్ష ప్రభావం వల్ల జిల్లాలో వాటిల్లిన నష్టాన్ని వివిధ శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలనలు జరిపి త్వరగా నివేదికలను రూపొందించాలన్నారు. పీఆర్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖల అధికారులు క్షేత్ర స్థాయి సందర్శనకి వెళ్లినప్పుడు జరిగిన నష్టాన్ని ఫోటోలతో సహా సమర్పించాలన్నారు. శాశ్వత, తాత్కాలికంగా చేయాల్సిన మరమ్మతులకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీకి సంబంధించి ప్రతీ వార్డును సందర్శించి, జరిగిన నష్టాన్ని అంచనా వేయాలన్నారు. విద్యుత్ కు సంబంధించి పడిపోయిన కరెంట్ పోల్స్, ట్రాన్స్‌ఫార్మర్లను త్వరగా గుర్తించి మరమ్మతులు చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అత్యంత ప్రాధాన్యంగా చేయాల్సిన మరమ్మతుల వివరాలను ఈరోజే అందించాలన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, పీఆర్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ తదితర శాఖలకు సంబంధించి ఇప్పటివరకు చేసిన అంచనా వివరాలను శాసనసభ్యులు, కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్, ఆర్డీఓలు గోపిరామ్, వెంకన్న, డీఆర్‌డీఓ పీడీ, వ్యవసాయ, ఉద్యానవన, పీఆర్, ఇరిగేషన్, మార్కెటింగ్, సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడం కూల్చివేత

- మియాపూర్‌లో హైడ్రా చర్యలు



**మియాపూర్, నవంబర్ 1 (మనసులో మాట):**

ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై హైడ్రా అధికారులు కఠిన చర్యలు తీసుకున్నారు. మియాపూర్‌లోని ప్రభుత్వ భూమిలో (హెచ్ఎండీఏకు చెందిన) అక్రమంగా నిర్మించిన ఐదు అంతస్తుల భవనంలోని ఆక్రమణ భాగాన్ని శనివారం కూల్చివేశారు. అమీన్‌పూర్ పరిధిలో అనుమతులు పొంది, మియాపూర్‌లోని సర్వే నంబర్ 101 ప్రభుత్వ భూమిలోకి చొరబడి అక్రమ కట్టడం జరిగిందని అధికారులు గుర్తించారు. అమీన్‌పూర్‌లోని సర్వే నంబర్ 337, 338లలో హుడా అప్రూవ్డ్ లేఅవుట్‌లో 400 గజాల 126 నెంబర్ ప్లాట్‌ను కొనుగోలు చేసిన భాను కన్‌స్ట్రక్షన్స్ యజమానులు ఆ పక్కనే ఉన్న మియాపూర్ 101 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ స్థలంలోకి చొరబడ్డారు. వీరు 126/డీ, 126/పార్ట్, 126/సీ పేరుతో కొత్త ప్లాట్లను సృష్టించి ప్రభుత్వ భూమిలోని దాదాపు 473 గజాలను తమ ప్లాట్‌లోకి కలుపుకున్నారు. భాను కన్‌స్ట్రక్షన్స్ యజమానులు ఎల్లారెడ్డి అండ్ అదర్స్ ఈ విధంగా మొత్తం దాదాపు 873 గజాల మేర ఐదు అంతస్తుల భవనం నిర్మాణం చేపట్టారు. ఈ అక్రమ నిర్మాణం కోసం భాను కన్‌స్ట్రక్షన్స్ యజమానులు నకిలీ (ఫేక్) ఎల్ఆర్ఎస్ పత్రాలను సృష్టించారని, ఎల్ఆర్ఎస్ కోసం డబ్బులు చెల్లించినట్టు పేర్కొన్న డీడీ కూడా నకిలీదని అధికారులు నిర్ధారించారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో అధికారులు కేసు నమోదు చేశారు. హెచ్ఎండీఏ అధికారులు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన హైడ్రా, స్థానిక రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపింది. ప్రభుత్వ భూమిలోకి జరిగి అక్రమంగా భవనం నిర్మిస్తున్నట్టు నిర్ధారించుకుంది. ముఖ్యంగా, 2014లోనే నకిలీ ఎల్ఆర్ఎస్ పత్రాలను సృష్టించినట్టు తేలింది. అన్ని ఆధారాలు పరిశీలించిన అనంతరం, మియాపూర్ ప్రభుత్వ స్థలంలోకి జరిగి నిర్మించిన 473 గజాల మేర ఉన్న అక్రమ నిర్మాణ భాగాన్ని హైడ్రా అధికారులు శనివారం నాడు కూల్చివేశారు. ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై హైడ్రా కఠిన చర్యలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.

# ఫుడ్ పాయిజన్ బాధితులకు మెరుగైన వైద్య సేవలు



- భవిష్యత్తులో ఇలా జరగకుండా కఠిన చర్యలు
- కలెక్టర్ బి.ఎం. సంతోష్

**ఇటిక్యాల, నవంబర్ 1 (మనసులో మాట):**

ఇటిక్యాల మండలం ధర్మవరం బీసీ బాలుర సంక్షేమ వసతి గృహంలో శుక్రవారం రాత్రి ఫుడ్ పాయిజన్ కారణంగా అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించామని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

### విద్యార్థులను పరామర్శించిన కలెక్టర్

గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను కలెక్టర్ శనివారం ఉదయం పరామర్శించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. పలువురు విద్యార్థులతో మాట్లాడిన ఆయన, చికిత్స అనంతరం వసతి గృహానికి వెళ్లవచ్చు అన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవడం జరుగుతుందని వారి తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు.

### అస్వస్థతకు కారణాలు

వసతి గృహంలో మొత్తం 140 మంది విద్యార్థులకు గాను శుక్రవారం 110 మంది ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. రాత్రి క్యాబేజీ, క్యాలీఫ్లవర్ మొదటిసారి కలిపి వండడంతో ఈ ఆహారం పడక 54 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు చెప్పారు. విషయం తెలిసిన వెంటనే అంబులెన్స్‌లను పంపించి విద్యార్థులను గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించినట్లు పేర్కొన్నారు. తమ అధికార యంత్రాంగం రాత్రంతా ఆసుపత్రిలోనే ఉండి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించిందని తెలిపారు.

### నిర్లక్ష్యంపై విచారణ, చర్యలు

చికిత్స అనంతరం 32 మంది విద్యార్థులు కోలుకోవడంతో వారిని ఉదయం డిశ్చార్జి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మిగిలిన 22 మందిని కూడా వారి ఆరోగ్య పరిస్థితిని బట్టి మధ్యాహ్నం వరకు డిశ్చార్జి చేస్తామన్నారు. ఫుడ్ పాయిజన్‌కు బాయిలర్ ఎగ్ కూడా కారణమనే ఆరోపణలు వస్తుండడంతో, ఆహార శాంపిల్స్‌ను ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కు పంపించి పరీక్షలు చేయిస్తామన్నారు. ఈ సంఘటనపై సమగ్రంగా విచారణ జరిపించి, నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తేలితే బాధ్యులైన వారిని సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు.

### పటిష్ట చర్యలు:

నెల క్రితం తాను ఈ వసతి గృహాన్ని సందర్శించానని, వారానికి కనీసం మూడు విద్యా సంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ సమస్యలు పరిష్కరిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే ఆయా వసతి గృహాల్లో ఫుడ్ కమిటీలను ఏర్పాటు చేశామని, ఆ కమిటీ సభ్యులు భోజనం తిన్నాకే మిగతా విద్యార్థులకు వడ్డించడం జరుగుతుందన్నారు. నాణ్యత లేని కూరగాయలు, సరుకులు సరఫరా చేసే గుత్తేదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని వసతి గృహాలకు ప్రత్యేక అధికారులను నియమించామని, స్థానిక తహసీల్దార్‌లు నెలలో రెండు రోజులు సందర్శిస్తున్నారని తెలిపారు. ఇకనుంచి వారానికోసారి సందర్శించేలా ఆదేశాలు జారీ చేస్తామని, అలసత్వం వహించే అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ ఇందిర, గద్వాల తహసీల్దార్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ అర్బన్ ఎకో పార్క్.. రాష్ట్రానికే తలమానికం

- టూరిస్ట్ హబ్‌గా గుర్తింపు
- మంత్రి కొండా సురేఖ



**నర్సాపూర్, నవంబర్ 1 (మనసులో మాట):**

నర్సాపూర్ నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన అర్బన్ ఎకో పార్క్ మరియు పార్కు కాటేజీలను దేవాదాయ ధర్మాదాయ పర్యాటక శాఖ మంత్రి కొండా సురేఖ శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, తెలంగాణలోని ఒక అరుదైన పార్కును ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని, ఎకో పార్క్ వంటి ప్రాజెక్టులు కొత్త తరానికి స్ఫూర్తినిచ్చే విధంగా ఉంటాయని అన్నారు. ఈ పార్కు యువతీ యువకులకు ప్రకృతి ప్రేమను అలవరించడంలో దోహదపడుతుందని చెప్పారు. పార్కులో ఉన్న అరుదైన మొక్కలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన వేదికలు, లగ్జరీ సదుపాయాలు, పిక్నిక్ స్పాట్స్, ఈవెంట్స్ నిర్వహించుకునే ఫెసిలిటీలు, పచ్చదనం సందర్శకులను ఆకట్టుకుంటాయని తెలిపారు. కుటుంబ సభ్యులతో సహా పర్యావరణాన్ని ఆస్వాదించాలనుకునే ప్రతిఒక్కరూ తప్పకుండా సందర్శించాల్సిన పార్కుగా ఇది రూపుదిద్దుకుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎంపీ రఘునందన్ మాట్లాడుతూ, ఎకో పార్కు చెరువు డంపింగ్ యార్డుగా మారకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలు పిలుస్తున్నాయి అనే నినాదం రావాలని, ప్రకృతిని ప్రేమించాలని, కాలుష్యం తగ్గించాలని పార్కు నిర్వాహకులకు ఆయన సూచించారు. స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, నర్సాపూర్ నియోజకవర్గానికి అడవి ఒక ఆస్తి, వరం అన్నారు. ఈ పార్కు వల్ల నర్సాపూర్‌కు మరింత గుర్తింపు వస్తుందన్నారు. సెలవుల్లో కుటుంబ సభ్యులతో గడపడానికి, ఆహ్లాదంగా ఉండడానికి ఈ పార్కు దోహదపడుతుందని తెలిపారు. నర్సాపూర్‌లో డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని ఆపి, నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఆమె మంత్రికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ సెక్రెటరీ పర్యావరణం, అడవులు, సైన్స్ అండ్ టెక్నాలజీ హమ్మద్ నదీమ్, ప్రధాన అటవీ సంరక్షణ అధికారి సువర్ణ, ముఖ్య అటవీ సంరక్షణ అధికారి ప్రియాంక వర్గీస్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, మృగవాణి గ్రూప్ ఆఫ్ రిసార్ట్స్ ఎండీ విష్ణు చైతన్య రెడ్డి, జిల్లా అటవీ అధికారి జోజీ, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



# బెస్ట్ ప్రాక్టీసెస్‌పై ట్రైనీ ఐఏఎస్‌లకు అవగాహన



**ఆదిలాబాద్, నవంబర్ 1 (మనసులో మాట):**

ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్‌లోని శిక్షణ అధికారులు (ట్రైనీ ఐఏఎస్, ఐఆర్ఎస్, ఐపీఎస్, ఐఈఎస్, ఐఎస్ఎస్) బృందం జిల్లా పర్యటనకు వచ్చింది. ఈ సందర్భంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పర్యటనకు వచ్చిన 16 మంది శిక్షణ అధికారులకు స్వాగతం పలికి, వారిని పరిచయం చేసుకున్నారు. ఈ అధికారుల బృందాన్ని మూడు బృందాలుగా విభజించి నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామం, తాంసి మండలంలోని బండల నాగపూర్, తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామాల్లో పర్యటన నిర్వహించనున్నట్లు తెలిపారు. అదనంగా, ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో కూడా వీరు క్షేత్ర స్థాయి పరిశీలన చేయనున్నారు.

### అధ్యయనం చేయనున్న అంశాలు

ట్రైనీ అధికారులు గ్రామీణ మౌలిక సదుపాయాలు, ఆరోగ్యం, విద్య, పారిశుధ్యం, వ్యవసాయం, జీవనోపాధి తదితర కీలక అంశాలపై అధ్యయనం చేయనున్నట్లు కలెక్టర్ వివరించారు. ఆదిలాబాద్ జిల్లా గురించి వివరిస్తూ, దీనిని తెలంగాణ కశ్మీర్ గా పిలుస్తారని, ఇక్కడ వివిధ మతాలు, కులాల ప్రజలు సామరస్యంగా జీవిస్తున్నారని చెప్పారు. కొమురం భీమ్ను ఆదివాసీలు తమ ఆరాధ్య దైవంగా భావిస్తారని, పత్తి సాగు ప్రధానంగా జరిగే రైతు ఆధారిత జిల్లా అని తెలిపారు. జిల్లాలో అమలవుతున్న ముఖ్యమైన ప్రభుత్వ సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ఆర్ఓఎఫ్ఆర్, రేషన్ కార్డులు తదితర పథకాలపై శిక్షణ అధికారులకు వివరాలు అందజేశారు.

### తదుపరి చర్యలు

క్షేత్ర పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, పర్యటన ముగింపులో తమ అధ్యయన ఫలితాలపై విలువైన సూచనలు ఇవ్వాలని కలెక్టర్ అధికారులను కోరారు. ఈ సమావేశంలో అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, అదనపు ఎస్పీ కాజల్, శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, కోఆర్డినేటర్ స్వామి, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

## ఎస్పీ రోహిత్ రాజు




**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 1 (మనసులో మాట):**

పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పోలీస్ అధికారులను, కోర్టు డ్యూటీ ఆఫీసర్లను ఆదేశించారు. శనివారం నాడు పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని పోలీస్ అధికారులు మరియు కోర్టు డ్యూటీ ఆఫీసర్స్‌తో ఎస్పీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ నెల 15వ తేదీన జరగనున్న స్పెషల్ లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. రాజీపడదగిన కేసులలో ఇరు వర్గాల వారి నిర్ణయాలతో కొన్ని కేసులను ఈ లోక్ అదాలత్‌లో పరిష్కారమయ్యేలా కృషి చేయాలని సూచించారు. చిన్న చిన్న విషయాలకు కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరగడం కన్నా రాజీపడటమే ఉత్తమమని కక్షిదారులకు వివరిస్తూ కేసులను పరిష్కారం దిశగా తీసుకెళ్లాలని తెలిపారు. క్రిమినల్ కేసుల్లోని నిందితులకు కేసుల తీవ్రతను బట్టి త్వరితగతిన శిక్షలు పడేలా చేసి కన్విక్షన్ రేటును పెంచాలని కోరారు. ఎప్పటికప్పుడు కేసుల పురోగతిని పరిశీలిస్తూ వాటి పరిష్కారానికి ఉన్నతాధికారుల సలహాలతో ముందుకు వెళ్లాలన్నారు. బాధితులకు న్యాయం చేకూర్చడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కేసుల పరిష్కారం విషయంలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఎస్పీ కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్, ఇల్లందు డీఎస్పీ చంద్రభాను, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్యస్వామి, సీఐ శ్రీనివాస్ మరియు జిల్లాలోని సీఐలు, ఎస్సైలు, కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల కోసం సెంట్రింగ్ యూనిట్ మంజూరు

## 54 మందికి శిక్షణ పూర్తి



**మహబూబ్ నగర్, నవంబర్ 1 (మనసులో మాట):**

జిల్లాలో పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో సెంట్రింగ్ యూనిట్ నిర్వహణలో శిక్షణ పొందిన 54 మందికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో యూనిట్లను మంజూరు చేశారు. నాక్ లో ఆరు రోజుల పాటు శిక్షణ పొందిన ఈ 54 మందికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో సెంట్రింగ్ యూనిట్ నిర్వహణకు సంబంధించిన శిక్షణ పయోగపడుతుందని కలెక్టర్ అన్నారు. సెంట్రింగ్ యూనిట్ నిర్వహణకు అవసరం బట్టి బ్యాంకుల ద్వారా రుణం ఇప్పించాలని కలెక్టర్ డీఆర్‌డీఓ ను కోరారు.

# వెబ్ సైట్ లో ఖనిజాల సర్వే నివేదిక

### ప్రజలు తమ అభిప్రాయాలు తెలిపే అవకాశం



**సంగారెడ్డి నవంబర్ 1 (మనసులో మాట):**

సంగారెడ్డి జిల్లాలోని చిన్నతరహా ఖనిజాల మైనింగ్, క్వారీ లీజుల మంజూరుకు అవసరమైన పర్యావరణ అనుమతుల జారీకి కీలక పత్రంగా ఉపయోగపడే జిల్లా సర్వే నివేదికను ప్రజాభిప్రాయం కోసం అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు గనులు, భూగర్భశాఖ సహాయ డైరెక్టర్ రఘు బాబు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో కొత్త క్వారీ లీజులు మంజూరు చేయాలన్నా, ఇప్పటికే నడుస్తున్న లీజుల పునరుద్ధరణ చేయాలన్నా పర్యావరణ అనుమతి తప్పనిసరి అని ఆయన పేర్కొన్నారు. ఇందుకోసం రాష్ట్ర స్థాయి పర్యావరణ ప్రభావ అధ్యయన సంస్థ (ఎస్ఈఐఏఏ) పరిశీలనలో, ఈ సర్వే నివేదిక కార్యదీపికగా, రిఫరెన్స్ డాక్యుమెంట్‌గా ఉపయోగపడుతుందని తెలిపారు. కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ మరియు సుప్రీం కోర్టు మార్గదర్శకాల మేరకు రూపొందించిన ఈ నివేదికలో జిల్లా ఖనిజ వనరులు, ఉన్న క్వారీ లీజుల వివరాలు, భౌగోళిక స్వరూపం, వాతావరణం-వర్షపాతం, వాగులు%-%నదులు, అటవీ ప్రాంతాలు వంటి సమగ్ర సమాచారం పొందుపరిచినట్లు తెలిపారు. ప్రజలు ఈ నివేదికపై తమ అభిప్రాయాలు, సూచనలు 21 రోజుల్లోగా సమర్పించవచ్చని తెలిపారు. అనంతరం అందిన సూచనలను పరిశీలించి అంతిమ జిల్లా సర్వే నివేదికను ఎస్ఈఐఏఏకు పంపనున్నట్లు చెప్పారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**కడెం, నవంబర్ 1 (మనసులో మాట):**

కడెం మండలం లక్ష్మీసాగర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ తో కలిసి ప్రారంభించారు. ఈ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్ ప్రభాకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జీపీ భవన నిర్మాణానికి శంకుస్థాపన



**పెంబి, నవంబర్ 1 (మనసులో మాట):**

పెంబి మండలంలోని కోసగుట్ట గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనానికి కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ తో శనివారం శంకుస్థాపన చేశారు. ముందుగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. నిర్మాణ పనులను కలెక్టర్, ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీపీవో శ్రీనివాస్, తహసిల్దార్ లక్ష్మణ్, ఎంపీడీవో రమేష్, ఇతర అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్ర స్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు



**పటాన్ చెరు, నవంబర్ 1 (మనసులో మాట) :**

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని వీరన్నగూడెం గ్రామంలో ఉన్న శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శనివారం కార్తీక మాస శనివారం సందర్భంగా భక్తి శ్రద్ధలతో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించబడ్డాయి. కార్తీక శనివారం కావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయింది. ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి వ్రతాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, ఆలయ కార్యనిర్వాహక అధికారి గుప్తాల ఆధ్వర్యంలో నిర్వహించారు. వ్రతాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ జరిగింది. ఆలయ ప్రాంగణంలో భక్తులు దీపాలు వెలిగించి, శ్రీ వీరభద్ర స్వామి, భద్రకాళీ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.

# ‘ప్రీ ప్రైమరీ’ విజయవంతంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, నవంబర్ 1 (మనసులో మాట):**

ప్రభుత్వం నూతనంగా చేపట్టిన ప్రీ ప్రైమరీ స్కూల్స్ ను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో శనివారం విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రీ ప్రైమరీ టీచర్లకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొని మాట్లాడారు. పెద్దపల్లి జిల్లాలో 60 ప్రీ ప్రైమరీ స్కూల్స్ ఉన్నాయని, వీటిలో విధులు నిర్వహించేందుకు వచ్చిన దరఖాస్తులలో మెరిట్ ఆధారంగా పారదర్శకంగా టీచర్లను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ప్రీ ప్రైమరీ స్కూల్స్ కు ఎంపిక చేసిన టీచర్లు చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు. ప్రీ ప్రైమరీ పాఠశాలలకు వచ్చే పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల కంటే మెరుగ్గా విద్య అందుతుందనే నమ్మకాన్ని టీచర్లు కల్పించాలని తెలిపారు. ప్రతి ప్రీ ప్రైమరీ స్కూల్ లో చేరే విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పిల్లలకు అవసరమైన ఆట వస్తువులు ఇతర పరికరాలను నెల రోజుల లోపు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రీ ప్రైమరీ స్కూల్స్ లో పిల్లలను ఆకర్షించేందుకు వీలుగా పేయింటింగ్స్ వేయడం జరుగుతుందని అన్నారు. ప్రీ ప్రైమరీ స్కూల్స్ కు అవసరమైన ఫర్నిచర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, డిసెంబర్ వరకు ప్రీ ప్రైమరీ స్కూల్స్ లో పూర్తి ఏర్పాట్ల చేసేందుకు కార్యచరణ చేపట్టామని కలెక్టర్ తెలిపారు. 3 నుంచి 6 సంవత్సరాల మధ్య వయసు గల పిల్లలకు బ్రెయిన్ డెవలప్మెంట్ అధికంగా జరుగుతుందని , చిన్నతనంలో పిల్లలకు చక్కగా ప్రేమ, ఆప్యాయతలతో బోధించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు సిలబస్ సంబంధించిన అంశాలతో పాటు మంచి విలువలు నేర్పాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఓపిక, ఉత్సాహం టీచర్లు భవిష్యత్తులో కూడా కొనసాగించాలని అన్నారు. ప్రస్తుత సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 1000 ప్రీ ప్రైమరీ పాఠశాలలను ప్రభుత్వం ప్రారంభించిందని, ఇక్కడ వచ్చే ఫలితాల ఆధారంగా వాటిని విస్తరించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, అకాడమిక్ మానిటరింగ్ అధికారి పిఎం షేక్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధి పనులను పర్యవేక్షించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, నవంబర్ 1 (మనసులో మాట):**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధించి జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వం శాఖలో వినియోగించని బ్యాంకు ఖాతాలలో నిధులు ఏమైనా ఉన్నాయా సరి చూసుకోవాలని, దీనికి సంబంధించి పెద్దపల్లి జిల్లా కు చెందిన 4.5 కోట్ల నిధులను ఉపయోగించని ఖాతాల నుంచి ఆర్.బి.ఐ వెనక్కి తీసుకున్నట్లు ప్రాథమిక సమాచారం అందిందని, వాటిని మళ్ళీ మన బ్యాంకు ఖాతాలలో తీసుకొని వచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రాబోయే శుక్రవారం నాటికి పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ శాఖల పరిధిలో ఉపయోగించని బ్యాంకు ఖాతాలు ఏమైనా ఉంటే వాటి వివరాలు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. డిసెంబర్ చివరి నాటికి పెద్దపెల్లి జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో అవసరమైన మౌలిక వస్తువుల పనులు పూర్తి చేసే దిశగా నిధులు మంజూరు చేయడం జరిగిందని, కలెక్టరేట్ నుంచి దాదాపు 30 కోట్ల నిధులు మంజూరు చేసి పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులు చేపట్టామని అన్నారు. ప్రతి జిల్లా అధికారి రెండు ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసి, అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించాలని, రాబోయే 5 సంవత్సరాలకు సంబంధించి పాఠశాలలో అవసరమైన మేర అభివృద్ధి పనులు జరిగేలా చూడాలని, పాఠశాల అవసరాలకు ఇంకా ఏమైనా పనులు చేపట్టాల్సి ఉంటే ప్రతిపాదనలు అందించాలని అవసరమైన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- అక్రమ రవాణాపై కఠిన చర్యలు
- అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



**సంగారెడ్డి, నవంబర్ 1 (మనసులో మాట):**

మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మార్గదర్శకత్వంలో జిల్లా యంత్రాంగం సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. శనివారం ఎమ్మెన్నార్ వైద్య కళాశాలలో నిర్వహించిన నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యాసంస్థల్లో యాంటి డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. సంగారెడ్డిని మాదకద్రవ్య రహిత జిల్లాగా మలచడం లక్ష్యమని స్పష్టం చేశారు. నషా ముక్త్ భారత్ అభియాన్ ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా సంక్షేమాధికారి కె.లలితా కుమారి తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేందుకు “ మిషన్ పరివర్తన ” కార్యక్రమం ద్వారా పలు అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. మాదకద్రవ్యాలను సేవిస్తున్న లేదా విక్రయిస్తున్నవారి వివరాలను హెల్ప్‌లైన్ : 14446 కు తెలియజేయాలని సూచించారు. అనంతరం నషా ముక్త్ భారత్ కు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాదకద్రవ్యాలు మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నాటక కళా ప్రదర్శన ద్వారా మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు, జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి ఖాసిం బేగ్, వైద్య కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, దివ్యాంగుల శాఖ సిబ్బంది, నషా ముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ఉమేరా పాల్గొన్నారు.

# క్లెయిమ్ చేయని ఆస్తులపై అవగాహన కల్పించాలి

- ఉద్గమ్ పోర్టల్ ప్రాధాన్యత వివరించాలి
- కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, నవంబర్ 1 (మనసులో మాట):**

దీర్ఘకాలంగా క్లెయిమ్ చేయని ఆస్తులు (బ్యాంకు డిపాజిట్లు, బీమా, పీఎఫ్, మ్యూచువల్ ఫండ్స్, షేర్లు) ను క్లెయిమ్ చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి.. బ్యాంకు, భీమా, ఆర్థిక సంస్థల ప్రతినిధులకు సూచించారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో బ్యాంకు, బీమా, నియంత్రణ సంస్థల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. బ్యాంకు ఖాతా ప్రారంభించేటప్పుడు అన్ని వివరాలు పూర్తిగా నింపి.. నామినీ వివరాలు తప్పనిసరిగా రాయాలన్నారు. పలువురు ఉద్యోగ, ఉపాధి రీత్య వివిధ ప్రాంతాల్లో నివసించినప్పుడు వివిధ ఆర్థిక సంస్థల్లో చేసిన ఇన్వెస్ట్మెంట్లు.. క్లెయిమ్ చేయకుండా వదిలేశారన్నారు. దీంతో వారి అడ్రస్ , కుటుంబసభ్యుల వివరాలు తెలియక ఖాతాల్లోనే సొమ్ము ఉండిపోయిందన్నారు. ఆధార్, ఫోన్ వచ్చిన తర్వాత పరిస్థితిలో మార్పు వచ్చిందన్నారు. దేశవ్యాప్తంగా క్లెయిమ్ చేయని ఆస్తులు రెండు లక్షల కోట్లు ఉందని.. వీటిని అర్హులైన పౌరులకు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఉద్గమ్ పోర్టల్ ను ప్రవేశపెట్టిందన్నారు. గుజరాత్ లో అక్టోబర్ 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. మీ డబ్బు మీ హక్కు అనే నినాదంతో దీనిని ప్రారంభించారన్నారు. సంబంధిత బ్యాంకులు, సంస్థల వద్దకు వెళ్లి మీ వద్ద ఉన్న సరైన పత్రాలు సమర్పించి నగదు పొందాలని సూచించారు. డిసెంబర్ 31 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని.. గ్రామాల వారీగా స్టాళ్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఈ కార్యక్రమం గురించి వివరించాలని పేర్కొన్నారు. పదేళ్లు ఖాతాను వినియోగించకుండా ఉంటే డెఫ్ ఫండ్ లోకి వెళ్తుందన్నారు. ఎవరైనా వివరాలు సమర్పిస్తే డీఫ్ నుంచి యాక్టివేట్ చేసి జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని ప్రతినిధులను ఆదేశించారు. నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. క్లీన్ చేయని డిపాజిట్లు, బీమా, పీఎఫ్ వంటి వాటపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. కేవైసీ, ఫోన్ నెంబర్, అడ్రస్, అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ముందు చూపుతో ఆలోచిస్తే ఇలాంటి సమస్యలు రాకుండా ఉంటాయన్నారు. డీజీఎం సోలంకి మాట్లాడుతూ కలెక్టర్ చొరవతో రెండు నెలల్లో కొన్ని ఖాతాలను పరిష్కరించినట్లు పేర్కొన్నారు. ఎస్ఎల్ బీసీ చైర్మన్ శ్రీహరి మాట్లాడుతూ.. క్లెయిమ్ చేయని ఆస్తుల ను అర్హులకు అప్పగించాలనే ఉద్దేశంతో 90 రోజుల క్యాంపెయిన్ ను జిల్లాల వారీగా ప్రారంభించినట్లు వివరించారు. మీ వద్ద ఉన్న వివరాలతో బ్రాంచ్ కి వెళ్లి తెలుసుకోవాలని సూచించారు. యూబీఐ డీజీఎం అపర్ణ రెడ్డి మాట్లాడుతూ క్లెయిమ్ చేయని ఖాతాదారులను కనుక్కునేందుకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆర్బీఐ ఏజీఎం యశ్వంత్ మాట్లాడుతూ.. నామినీ పేరు నమోదు చేయకపోవడంతోనే ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం పై మరింత అవగాహన పెంచాలన్నారు. ఈ సందర్భంగా ఆవరణలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. పలువురికి సెటిల్మెంట్ లెటర్లు అందజేశారు. కార్యక్రమంలో ఆర్బీఐ, నాబార్డ్, ఎస్ ఎల్ బి సి, ఎల్ఐసి, బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

# జీఎస్‌టీ వసూళ్లలో మరో రికార్డు

- అక్టోబర్‌లో రూ.1.96 లక్షల కోట్లు నమోదు!




**దిల్లీ, నవంబర్ 1 (మనసులో మాట):**

వస్తు, సేవల పన్ను వసూళ్లు మరోసారి రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. ఇటీవల జీఎస్‌టీ రేట్లను తగ్గించినప్పటికీ, పండగ కొనుగోళ్లు భారీగా పెరగడంతో అక్టోబర్ నెలలో రూ. 1.96 లక్షల కోట్ల మేర వసూళ్లు నమోదయ్యాయి. ఈ మేరకు ప్రభుత్వం శనివారం అధికారిక గణాంకాలను విడుదల చేసింది.

### వసూళ్లు పెరగడానికి కారణాలు

కిచెన్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ సహా మొత్తం 375 రకాల ఉత్పత్తులపై సెప్టెంబర్ 22 నుంచి జీఎస్‌టీ రేట్లను తగ్గించారు. దసరా నవరాత్రుల ప్రారంభం నుంచి ఈ కొత్త రేట్లు అమల్లోకి వచ్చాయి. ఒకవైపు రేట్లు తగ్గించినా, నవరాత్రులు, దీపావళి పండగల నేపథ్యంలో కొనుగోళ్లు భారీ స్థాయిలో పెరగడం వసూళ్లకు ప్రధానంగా కలిసొచ్చింది. అంతేకాకుండా, దీపావళికి ముందే జీఎస్‌టీ రూపంలో శుభవార్త వింటారంటూ ప్రధాని మోదీ తన స్వాతంత్ర్య దినోత్సవం ప్రసంగంలో పేర్కొనడంతో చాలా మంది వినియోగదారులు కొనుగోళ్లను వాయిదా వేసుకోవడమూ మరో కారణంగా విశ్లేషిస్తున్నారు.

### గణాంకాల వివరాలు

గతేడాది అక్టోబర్‌లో జీఎస్‌టీ రూపంలో రూ. 1.87 లక్షల కోట్లు వసూలు జరగ్గా, ఈ మొత్తం ఈసారి రూ. 1.96 లక్షల కోట్లకు పెరిగింది. గతేడాదితో పోల్చినప్పుడు 4.6 శాతం మేర వృద్ధి కనిపించింది. ఈ ఏడాది ఆగస్టులో ఈ మొత్తం రూ. 1.86 లక్షల కోట్లు కాగా, సెప్టెంబర్‌లో రూ. 1.89 లక్షల కోట్లుగా నమోదైంది. అయితే, గడిచిన నెలలతో పోల్చి చూసినప్పుడు సగటున 9 శాతం వృద్ధి కంటే తక్కువ నమోదు కావడం గమనార్హం. అక్టోబర్ నెల మొత్తం వసూళ్లలో రూ. 1.45 లక్షల కోట్లు దేశీయ వినియోగానికి సంబంధించినవి కాగా, దిగుమతులపై సుంకాల ద్వారా రూ. 50,884 కోట్లు సమకూరాయి. జీఎస్‌టీ రిఫండ్స్ రూ. 26,934 కోట్లు మినహాయించగా, నికర జీఎస్‌టీ వసూళ్లు రూ. 1.69 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.

# కాలుష్య కారక పరిశ్రమలపై దోమడుగు గ్రామస్తుల ఆందోళన



**పటాన్ చెరు, నవంబర్ 1 (మనసులో మాట):**

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగు గ్రామ సమీపంలోని కాలుష్య కారక పరిశ్రమలపై గ్రామస్తులు శనివారం తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ పరిసర ప్రాంతాల్లో నెలకొన్న పలు ఔషధ, రసాయన పరిశ్రమలు యాదేచ్ఛగా కాలుష్య జలాలను విడుదల చేస్తుండటంతో గ్రామ ప్రజల జీవన విధానం దెబ్బతింటోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా హెట్రో డ్రగ్స్ పరిశ్రమ నుంచి వెలువడుతున్న కాలుష్య జలాలు నల్లకుంట, దోమడుగు చెరువు, రాయుని చెరువు లకు చేరడంతో చెరువులన్నీ దుర్వాసనలతో నిండిపోయి, వాటి ఆధారంగా సాగు చేసుకునే రైతులు తీవ్రమైన నష్టాలను ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు.కాలుష్య నీటితో పంటలు ఎండిపోతున్నాయని, ఆ నీటిని త్రాగిన పశువులు, మూగజీవాలు మరణిస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణానికి తీవ్రమైన ముప్పు వాటిల్లే విధంగా పరిశ్రమలు వ్యవహరిస్తున్నాయని ఆరోపిస్తూ, అధికారులు మౌనంగా ఉన్నారని గ్రామస్తులు విమర్శించారు. పరిశ్రమల నుంచి వెలువడే దుర్వాసన కారణంగా చిన్న పిల్లలు, వృద్ధులు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు "కాలుష్య పరిశ్రమలు మూసివేయాలి", "పర్యావరణాన్ని కాపాడండి", "మా జీవనాధారాలను నాశనం చేయొద్దు" అంటూ నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. మహిళలు, యువకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ ఆందోళన కార్యక్రమం దోమడుగు ప్రధాన వీధుల గుండా సాగింది. స్థానిక ప్రజలు పరిశ్రమలపై తక్షణ చర్యలు తీసుకోవాలని, కాలుష్య జలాల విడుదలను పూర్తిగా నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. పర్యావరణ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు తక్షణమే దోమడుగు ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో కాలుష్య వ్యతిరేక పోరాట సమితి సభ్యులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.



# బిలియనీర్ల పవర్ డిన్నర్

## ఎన్విడియా, శాంసంగ్, హ్యుందాయ్ సీఈవోల ఆశ్చర్యకరమైన భేటీ!

**బిజినెస్ బ్యూరో, నవంబర్ 1 (మనసులో మాట):**

ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన ముగ్గురు సీఈవోలు – ఎన్విడియా సీఈవో జెన్సన్ హువాంగ్, శాంసంగ్ ఛైర్మన్ లీ జే యాంగ్, హ్యుందాయ్ ఛైర్మన్ చుంగ్ యుయి-సన్ సియోల్‌లోని ఒక రెస్టారెంట్‌లో డిన్నర్‌కు హాజరు కావడం ఇప్పుడు అంతర్జాతీయ బిజినెస్ వర్గాల్లో సంచలనంగా మారింది. దక్షిణ కొరియాలోని జియోంగ్జులో జరగబోయే ఏపీఈసీ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన ఈ ముగ్గురు టెక్, ఆటో దిగ్గజాలు సియోల్‌లోని ప్రఖ్యాత క్యాన్‌బు చికెన్ రెస్టారెంట్ వద్ద కలిశారు. సాధారణంగా అత్యున్నత స్థాయి భేటీలు ప్రైవేట్ వేదికల్లో జరుగుతుండగా, బహిరంగ రెస్టారెంట్‌లో ఈ బిలియనీర్ల కలయిక అక్కడి ప్రజలను, మీడియాను ఆశ్చర్యపరిచింది. ఏపీఈసీ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన సందర్భంలో సియోల్‌లోని క్యాన్‌బు చికెన్ రెస్టారెంట్ లో వీరు చీజ్ బాల్స్, చీజ్ స్టిక్స్, బోన్‌లెస్ చికెన్, ఫ్రైడ్ చికెన్, మరియు పానీయాలు తీసుకున్నారు.

### హువాంగ్ ఉదారత: అందరి బిల్లులు బిలియనీర్ల ఖాతాలో!

ఈ డిన్నర్ డేట్‌కు సంబంధించిన వార్త సోషల్ మీడియాలో వైరల్ కావడానికి ప్రధాన కారణం జెన్సన్ హువాంగ్ ఉదారత చాటారు. బిలియనీర్లను చూసేందుకు గుమిగూడిన ప్రజల కోసం హువాంగ్ స్వయంగా బయటకు వచ్చి వారికి చీజ్, ఫ్రైడ్ చికెన్‌ను అందించారు. అక్కడివారితో ముచ్చటించి, ఆటోగ్రాఫ్‌లు, సెల్ఫీలు ఇచ్చి అభిమానులను సంతోషపరిచారు. రెస్టారెంట్ నుంచి వెళ్లిపోయే ముందు, అక్కడ ఉన్న కస్టమర్లందరి బిల్లులను తామే చెల్లిస్తామని హువాంగ్ ప్రకటించారు. ఈ ఆకస్మిక నిర్ణయం అక్కడివారందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అలాగే, హోటల్ యజమానులకు కూడా ఆయన బహుమతులు అందజేశారు.

### బిజినెస్ వర్గాల్లో ప్రాధాన్యత

ఈ ముగ్గురు సీఈవోల డిన్నర్ డేట్ సాధారణ కలయికగా కనిపించినా, బిజినెస్ పరంగా దీనికి ఎంతో ప్రాధాన్యత ఉంది ఎన్విడియా – టెక్నాలజీ లీడర్. ప్రపంచ ఏఐ చిప్ మార్కెట్‌లో అగ్రస్థానంలో ఉన్న ఎన్విడియా, భవిష్యత్తు టెక్నాలజీల్లో శాంసంగ్ (మెమొరీ చిప్స్, ఫౌండ్రీ) మరియు హ్యుందాయ్ (ఆటోమేషన్, సెల్ఫ్-డ్రైవింగ్ కార్లు) వంటి సంస్థలతో బలమైన భాగస్వామ్యాలను కలిగి ఉంది. ఈ భేటీ ఏఐ, సెమీకండక్టర్లు, ఆటోమోటివ్ టెక్నాలజీలలో మరింత లోతైన సహకారం కోసం ఒక అనధికారిక చర్చగా భావించవచ్చు. ప్రత్యేకించి, స్మార్ట్ కార్ల తయారీలో ఎన్విడియా గ్రాఫిక్స్ టెక్నాలజీ కీలకం. ప్రస్తుతం వీరి డిన్నర్ డేట్‌కు సంబంధించిన ఫోటోలు, వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి, ఇది వ్యాపార, సాంకేతిక ప్రపంచంలో పవర్ బ్రోకర్ల మధ్య ఉన్న అనూహ్యమైన సంబంధాలను వెల్లడిస్తోంది.



### ఫార్మా బాధిత కుటుంబానికి

# బీజేపీ నాయకుడి అండ

## రూ. 22 లక్షల ఆర్థిక సాయం, ఇద్దరికి ఉద్యోగాల కల్పన

**పటాన్ చెరు, నవంబర్ 1 (మనసులో మాట):**

సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని ఖాజిపల్లి గ్రామంలోని లీ ఫార్మా లిమిటెడ్ కంపెనీలో ఇటీవల ప్రమాదవశాత్తూ కంపెనీలో గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయిన ఆశి శ్రీనివాస్ రావు కుటుంబానికి బొల్లారం మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు కె.జె.ఆర్. ఆనంద్ కృష్ణారెడ్డి అండగా నిలిచారు. ఆనంద్ కృష్ణారెడ్డి కంపెనీ యాజమాన్యంతో చర్చించి, బాధిత కుటుంబానికి రూ. 22 లక్షల ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకున్నారు. ఈ ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్కులను శ్రీనివాస్ రావు కుటుంబ సభ్యులైన భార్య ఆశి వేణు, కుమారుడు ఆశి కళ్యాణరావు, కూతురు ఆశి ఉషలకు అందజేశారు.దీనితో పాటు, కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, మృతుడి కుమారుడు మరియు కూతురికి లీ ఫార్మా కంపెనీలోనే శాశ్వత ఉద్యోగాలు కల్పించేందుకు కంపెనీ యాజమాన్యాన్ని ఒప్పించడం జరిగింది.కె.జె.ఆర్. ఆనంద్ కృష్ణారెడ్డి చేసిన ఈ సహాయానికి బాధిత కుటుంబ సభ్యులు మరియు బంధువులు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ప్రజలు కూడా ఈ చర్యను ప్రశంసిస్తూ ఆయన మానవతా దృక్పథాన్ని అభినందించారు.



# 3నుంచి మెట్రో వేళల్లో మార్పులు



**హైదరాబాద్,నవంబర్ 1 (మనసులో మాట):**

ఈ నెల 3 నుంచి హైదరాబాద్ మెట్రో రైలు ప్రయాణ వేళల్లో మార్పులు చేసినట్టు ఆ సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11గంటల వరకు అన్ని టెర్మినల్స్‌లో అన్ని రోజుల్లో ప్రయాణ సదుపాయం ఉంటుందని మెట్రో రైలు యాజమాన్యం తెలిపింది.ప్రస్తుతం అమల్లో ఉన్న మెట్రో రైలు వేళలు గమనిస్తే.. సోమవారం నుంచి శుక్రవారం: ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11.45 వరకు., శనివారం: ఉదయం 6గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు., ఆదివారం: ఉదయం 7 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు. సర్వీసులు అందుబాటులో ఉంటాయి.

# నీతా అంబానీకి శుభాకాంక్షల వెల్లువ

## 62వ బర్త్ డే విషెస్ చెప్పిన ప్రముఖులు

**ముంబయి, నవంబర్ 1 (మనసులో మాట):**

రిలయన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, ఛైర్‌పర్సన్ నీతా అంబానీ నేడు తమ 62వ పుట్టినరోజును జరుపుకుంటున్నారు. కేవలం రిలయన్స్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ సతీమణిగానే కాకుండా, ఓ శక్తిమంతమైన వ్యాపారవేత్తగా, వితరణశీలిగా ఆమె సమాజంలో తనదైన గుర్తింపును సంపాదించుకున్నారు. రిలయన్స్ ఫౌండేషన్ ద్వారా నీతా అంబానీ చేపట్టిన సేవా కార్యక్రమాలు లక్షలాది మందికి చేరువయ్యాయి. విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి, క్రీడలు, సాంస్కృతిక విభాగాల్లో, అలాగే విపత్తుల వంటి క్లిష్ట సమయాల్లో ఫౌండేషన్ తరఫున ఆమె అందించిన



ఆపన్నహస్తం ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచింది. ఈ సందర్భంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎక్స్ (గతంలో ట్విట్టర్) వేదికగా పోస్ట్ చేస్తూ, వ్యాపారవేత్తగా, తల్లిగా, వితరణశీలిగా ఆమె చేస్తున్న కృషిని కొనియాడింది.నీతా అంబానీకి క్రీడలు, కళలంటే ఎంతో ఆసక్తి. ఆమె కృషి కారణంగానే భారత్‌లో ఒలింపిక్స్ నిర్వహణకు సంబంధించి ఆమె ఒలింపిక్ కమిటీ సభ్యురాలిగా కీలక పాత్ర పోషిస్తున్నారు. అంతేకాకుండా, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లోని అత్యంత విజయవంతమైన ఫ్రాంచైజీలలో ఒకటైన ముంబయి ఇండియన్స్ క్రికెట్ జట్టుకు ఆమె యజమానిగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా ముంబయి ఇండియన్స్ టీమ్ కూడా 'హ్యాపీ బర్త్‌డే మేడమ్' అంటూ తమ శుభాకాంక్షలు తెలియజేసింది. నీతా అంబానీ పుట్టినరోజు సందర్భంగా పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, క్రీడాకారులు కూడా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.



## రోహన్ బోపన్న ఆటకు గుడ్ బై

### ప్రొఫెషనల్ టెన్నిస్‌కు రిటైర్మెంట్

భారత టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న ప్రొఫెషనల్ ఆటకు గుడ్‌బై చెప్పేశాడు. ఈ మేరకు తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో పేర్కొన్నాడు. సుదీర్ఘమైన కెరీర్‌లో తనకు సహకరించిన వాళ్లందరికీ, కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపాడు. ఆయనకు స్టార్ అథ్లెట్లు సానియా మీర్జా, పీవీ సింధు శుభాకాంక్షలు తెలిపారు. 2002లో అరంగేట్రం చేసిన బోపన్న దాదాపు రెండు దశాబ్దాలకు పైగా టెన్నిస్‌లో అనేక టోర్నమెంట్‌ల్లో ఆడాడు. కాగా, 45ఏళ్ల బోపన్న భారత్ తరఫున గతేడాదే తరఫున రిటైర్మెంట్ ప్రకటించినా, ఇప్పటిదాకా ప్రొఫెషనల్ గ్రాండ్‌స్లామ్ అలాగే టోర్నీల్లో కొనసాగాడు. ఇకపై టెన్నిస్‌కు సంబంధించి ఏ టోర్నీలోనూ బోపన్న బరిలో దిగడు.'ఇక గుడ్ బై, కానీ ఇది ముగింపు కాదు. మనకు జీవితాన్నిచ్చిన దానికి వీడ్కోలు ఎలా పలుకుతాం? అయితే 20ఏళ్ల ఈ సుదీర్ఘమైన జర్నీ తర్వాత రాకెట్‌ను వదిలేస్తున్నాను. ఇది రాస్తున్నప్పుడు నా నా హృదయం బరువెక్కింది. భారత్‌లోని కూర్గ్ అనే చిన్న పట్టణంలో మొదలైన నా ప్రయాణం ప్రపంచంలోని అతిపెద్ద టోర్నీల దాకా సాగడం అవాస్తంగా అనిపిస్తాయి. టెన్నిస్ ఒక ఆట మాత్రమే కాదు. నేను ఓడిపోయినప్పుడు నా బలాన్ని, ప్రపంచం నన్ను అనుమానించినప్పుడు నమ్మకాన్ని ఇచ్చింది''నా తల్లిదండ్రులే నా హీరోలు. నాకు మద్దతుగా ఉంటూ వాళ్లు ప్రతీది ఇవ్వడం వల్లే నేను నా కల నెరవేర్చుకోగలిగాను. నా కోసం మీరు చేసిన త్యాగాలు నేను మర్చిపోను. నా సోదరి రష్మీ అన్నింటిలోనూ నన్ను ప్రోత్సహించింది. అలాగే నేను సాధించిన ప్రతి విజయం వెనుక నా భార్య సుప్రియ ప్రేమ, ఓర్పు ఉంది. నేను గత సంవత్సరాల్లో నేను ఆడిన ప్రతి మ్యాచ్‌లోనూ నా కూతురు త్రిధ కోసమే ఆడాను. నువ్వు ప్రాణం' అని బోపన్న ఎమోషనల్ నోట్ పోస్టు చేశాడు.బోపన్న తన కెరీర్‌లో ఇప్పటి వరకూ 26 డబుల్స్ టైటిల్స్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల డబుల్స్ టైటిల్‌ను కూడా అందుకున్నాడు. దీంతో పాటు డబుల్స్‌లో నెం.1 ర్యాంక్ సాధించాడు. 2017లో ఫ్రెంచ్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ ఛాంపియన్‌గానూ చరిత్రకెక్కాడు. 2018 ఆసియా గేమ్స్‌లో బోపన్న- దివిజ్ జోడీ పురుషుల డబుల్స్‌లో గోల్డ్ మెడల్ దక్కించుకుంది.2022 ఆసియా గేమ్స్‌లో మిక్స్‌డ్ డబుల్స్‌లోనూ బోపన్న పసిడి దక్కించుకున్నాడు. 2010, 2023లో యూఎస్ ఓపెన్‌లో డబుల్స్ ఫైనల్ వరకూ చేరుకున్నాడు. ప్రతిష్టాత్మక వింబుల్డన్‌లో మూడుసార్లు (2013, 2015, 2023), ఫ్రెంచ్ ఓపెన్‌లో (2022, 2024) రెండుసార్లు డబుల్స్ సెమీస్?కు అర్హత సాధించాడు. 2012, 2016 ఒలింపిక్స్‌లోనూ బోపన్న భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. అలాగే టెన్నిస్?లో బోపన్న అందించిన సేవలకుగానూ భారత ప్రభుత్వం అతడికి 2018లో అర్జునా అవార్డు ప్రదానం చేసింది.

## ఆసుపత్రి నుంచి శ్రేయాస్ అయ్యర్ డిశ్చార్జ్



టీమిండియా స్టార్ క్రికెటర్ శ్రేయాస్ అయ్యర్ ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డే మ్యాచ్ సమయంలో గాయపడిన విషయం తెలిసిందే. హర్షిత్ రాణా బౌలింగ్‌లో ఆసీస్ ఆటగాడు అలెక్స్ క్యారీ ఇచ్చిన క్యాచ్ పట్టే ప్రయత్నంలో.. శ్రేయాస్ పక్కటెముకలకు బలమైన గాయమైంది. దీంతో వైద్య సిబ్బంది సహాయంతో శ్రేయాస్ గ్రౌండ్ వీడాడు. గాయం తీవ్రం కావడంతో అతన్ని వెంటనే ఆసుపత్రికి తరలించి ఐసీయూలో ట్రీట్మెంట్ అందించారు.తాజాగా శ్రేయాస్ అయ్యర్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. ఈ విషయాన్ని బీసీసీఐ 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. శ్రేయాస్ అయ్యర్ ఆరోగ్యం కుదుటపడిందని.. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారని తెలిపింది. ఈ సందర్భంగా సిడ్నీ డాక్టర్ కొరొష్ హగిగి, అతడి వైద్య బృందానికి, అదేవిధంగా భారత్‌కు చెందిన డాక్టర్ దిన్షా పార్దీవాలాకు బీసీసీఐ ధన్యవాదాలు చెప్పింది. శ్రేయాస్ త్వరగా కోలుకునేలా మెరుగైన చికిత్స అందించినందుకు కృతజ్ఞతలు తెలిపింది. అయితే శ్రేయాస్ అయ్యర్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయినప్పటికీ కొన్నాళ్లు సిడ్నీలోనే ఉండనున్నట్లు బీసీసీఐ వెల్లడించింది. విమాన ప్రయాణం చేయొచ్చునని వైద్యులు చెప్పిన తరువాతే.. శ్రేయాస్ ఇండియాకి తిరిగి రానున్నాడు. ఇక తన హెల్త్‌పై సోషల్ మీడియా వేదికగా శ్రేయాస్ అయ్యర్ రెండ్రోజుల క్రితం స్పందించాడు. ప్రస్తుతం కోలుకుంటున్నాను. రోజురోజుకు మరింత మెరుగ్గా అనిపిస్తుంది. క్లిష్ట సమయంలో అండగా నిలిచిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలని శ్రేయాస్ తెలిపాడు.

# ప్రపంచ కప్ ఫైనల్ విజేతగా నిలిచేనా!?

### ఓపెనింగ్ జోడీపైనే అందరి దృష్టి.. మహిళల ప్రపంచ కప్ 2025 ఫైనల్ మ్యాచ్




మహిళల ప్రపంచ కప్ 2025 ఫైనల్ మ్యాచ్‌లో భారత జట్టు, దక్షిణాఫ్రికా జట్టు మధ్య డివై పాటిల్ స్టేడియంలో తలపడనున్నాయి. హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీలోని టీమిండియా సెమీ-ఫైనల్‌లో చరిత్ర సృష్టించి ఫైనల్‌కు చేరుకుంది. ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో 339 పరుగుల టార్గెట్ ఛేదించి టైటిల్ రేసులోకి వచ్చింది. మహిళల వన్డే చరిత్రలో ఇది అతిపెద్ద రన్ ఛేజింగ్. 7 సార్లు ప్రపంచ ఛాంపియన్ అయిన ఆస్ట్రేలియాను ఓడించి భారత మహిళల జట్టు 3వసారి వన్డే ప్రపంచ కప్ ఫైనల్‌కు చేరుకుంది. దక్షిణాఫ్రికా జట్టు తొలిసారిగా ఫైనల్ చేరింది. టైటిల్ మ్యాచ్‌లో డివై పాటిల్ స్టేడియం పిచ్ రిపోర్ట్ కీలకం కానుంది. రెండు జట్ల ప్లేయింగ్ 11 మరియు మ్యాచ్ ప్రిడిక్షన్ వివరాలు ఇక్కడ అందిస్తున్నాం. సెమీఫైనల్‌లో స్టార్ బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ 127 పరుగులు చేసి భారత్‌కు విజయాన్ని అందించింది. ఫైనల్‌లో కూడా మంధాన, హర్మన్ ప్రీత్, జెమీమా నుంచి ఈ తరహా ప్రదర్శనను ఆశిస్తున్నారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఈ టోర్నమెంట్‌లో రెండు, మూడు మ్యాచ్ లలో కీలక ఇన్నింగ్స్ ఆడినా జట్టు ఓటమిపాలైంది. కానీ ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్‌లో 89 పరుగులు చేసి ఆకట్టుకుంది. ప్రతీకా రావల్ గాయంతో మరో ఓపెనర్ షెఫాలీ వర్మ భారత జట్టులోకి వచ్చింది. అయితే సెమీఫైనల్‌లో ఆమె కేవలం 10 పరుగులు చేసింది. ఫైనల్‌లో గెలవాలంటే షెఫాలీ, మరో ఓపెనర్ స్మృతి మంధానా మంచి ఓపెనింగ్ ఇవ్వడం చాలా ముఖ్యం. వీరిద్దరూ ఎటాకింగ్ బ్యాటింగ్ తో మొదలుపెట్టాలని అంతా ఆశిస్తున్నారు.దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ బ్యాటింగ్ ఇన్నింగ్స్ ప్రారంభించనుంది. మొదట్లోనే భారత బౌలర్లు ఆమెను కట్టడి చేయాలి. లేకపోతే ఆమె సమస్యగా మారవచ్చు. సెమీఫైనల్‌లో ఆమె 169 పరుగులు చేసి చరిత్ర సృష్టించింది. రేణుకా సింగ్, క్రాంతి గౌడ్ మొట్లోనే సఫారీల వికెట్లు తీస్తే ప్రయోజనం ఉంటుంది.నల్లపురెడ్డి చరణి పరుగులు నియంత్రించడంలో సక్సెస్ అవుతోంది. దీప్తి శర్మ సెమీఫైనల్‌లో ఎక్కువ పరుగులు ఇచ్చింది. కానీ టోర్నమెంట్‌లో ఆమె ఆల్ రౌండ్ ప్రదర్శనలో రాణించింది. డివై పాటిల్ స్టేడియం పిచ్ బ్యాటర్లకు అనుకూలంగా ఉంటుంది. కనుక ఫైనల్‌లో హై స్కోరింగ్ నమోదయ్యే అవకాశం ఉంది. ఇక్కడ ఫాస్ట్ బౌలర్ల కంటే స్పిన్నర్లకు ఎక్కువ అనుకూలం. టాస్ గెలిచిన జట్టు మొదట బౌలింగ్ ఎంచుకోవచ్చు. మ్యాచ్ రోజు వర్షం పడే అవకాశం ఉంది. మొదటి ఇన్నింగ్స్‌లో సగటు స్కోరు 220. వాతావరణం విషయానికి వస్తే ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు 25 శాతం వర్షం పడే అవకాశం ఉంది. గంటకు 16 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచనున్నాయి. ఈసారి కొత్త ప్రపంచ ఛాంపియన్ జట్టును చూడనున్నాం. ఇరు జట్లు ఇప్పటివరకు ఒక్క టైటిల్ గెలవలేదు. హర్మన్‌ప్రీత్ కౌర్ అండ్ టీమ్ టైటిల్ గెలిచే అవకాశం 70 శాతం కంటే ఎక్కువ. భారత్ సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాను ఇదే స్టేడియంలో ఓడించింది. హర్మన్‌ప్రీత్, జెమీమా అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. హెడ్ టు హెడ్ గణాంకాల్లో భారత్ ముందంజలో ఉంది. అయితే దక్షిణాఫ్రికాపై ఒత్తిడి కూడా ఎక్కువగా ఉంటుంది. ఆ జట్టు తొలిసారిగా ఫైనల్ ఆడుతోంది. దాంతో భారత మహిళా క్రికెట్ జట్టు ప్రపంచ ఛాంపియన్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.మహిళల ప్రపంచ కప్ 2025 ఫైనల్ నవంబర్ 2న డివై పాటిల్ స్టేడియంలో జరగనుంది. మ్యాచ్ మధ్యాహ్నం 3 గంటలకు స్టార్ట్ అవుతుంది. టాస్ 2:30 గంటలకు వేస్తారు. మ్యాచ్‌ల ప్రత్యక్ష ప్రసారం స్టార్ స్పోర్ట్స్ ఛానెల్‌లో, లైవ్ స్ట్రీమింగ్ జియోహాట్‌స్టార్ యాప్, వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుంది.

క్రికెట్‌లో ఆస్ట్రేలియా ఎంత పవర్‌ఫుల్ జట్టో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. పురుషుల క్రికెట్ అయినా.. మహిళల్లో అయినా ఆస్ట్రేలియా జట్టుకు తిరుగు లేదు. పురుషుల క్రికెట్‌లో ఐసీసీ టైటిళ్లన్నీ గెలవడంతో పాటు అత్యధిక ట్రోఫీలు అందుకున్న ఏకైక టీమ్‌గా ఆసీస్ చరిత్ర సృష్టించింది. ఏకంగా 6 వన్డే ప్రపంచకప్(1987, 1999, 2003, 2007, 2015, 2023)ట్రోఫీలను గెలుచుకున్న ఆస్ట్రేలియా.. ఒక టీ20 ప్రపంచకప్ (2021), వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(2023), రెండు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ(2006, 2009), ఐసీసీ సూపర్ సిరీస్(2005)తో మొత్తం 11 టైటిళ్లను అందుకుంది.ఆస్ట్రేలియా మహిళల జట్టు 13 సార్లు ఐసీసీ టైటిల్స్ అందుకుంది. వన్డే ప్రపంచకప్‌ను(1978, 1982, 1988, 1997, 2005, 2013, 2022) ఏడు సార్లు గెలిచిన ఆసీస్ మహిళల టీమ్.. 6 సార్లు(2010, 2012, 2014, 2018, 2020, 2023) టీ20 ప్రపంచకప్ గెలుచుకుంది. ఇంత ఘనమైన రికార్డ్ ఉన్న ఆస్ట్రేలియా జట్లు గత రెండేళ్లుగా ఐసీసీ టైటిల్ అందుకునేందుకు తడబడుతున్నాయి.భారత్ వేదికగా జరిగిన వన్డే ప్రపంచకప్ 2023 టోర్నీని చివరి సారిగా ఆస్ట్రేలియా పురుషుల జట్టు గెలవగా.. మహిళల టీమ్ అదే ఏడాది జరిగిన టీ20 ప్రపంచకప్‌ను కైవసం చేసుకుంది. ఆ తర్వాత ఐదు ఐసీసీ టోర్నీల్లో ఆస్ట్రేలియా జట్లు బరిలోకి దిగగా.. ఒక్క టోర్నీ కూడా గెలవలేకపోయింది. అయితే ఆసీస్‌కు టైటిల్ శాపం తగలిందని, దాంతో ట్రోఫీని గెలవలేకపోతుందని నెటిజన్లు ఆరోపిస్తున్నారు. పురుషుల వన్డే ప్రపంచకప్ గెలిచిన తర్వాత ఆసీస్ స్టార్ బ్యాటర్ మిచెల్ మార్ష్ ట్రోఫీపై కాలు పెట్టి దిగిన ఫొటో నెట్టింట వైరల్‌గా మారింది. అప్పట్లో ఈ ఫొటోపై తీవ్ర విమర్శలు వచ్చాయి. టైటిల్ కాళ్లు పెట్టడం ఏంటని నెటిజన్లు మండిపడ్డారు. కాళ్లు పెట్టి ట్రోఫీని అవమానించడంతోనే ఆ జట్టుకు మరో ట్రోఫీ దక్కడం లేదని తాజాగా నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. ఈ టోర్నీ తర్వాత జరిగిన టీ20 ప్రపంచకప్ 2024లో ఆస్ట్రేలియా లీగ్ దశలోనే ఇంటిదారి పట్టింది. ఛాంపియన్స్ ట్రోఫీలో సెమీఫైనల్లో ఓటమిపాలైంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో సౌతాఫ్రికా చేతిలో ఖంగుతిన్నది. తాజాగా మహిళల వన్డే ప్రపంచకప్ 2025 సెమీఫైనల్లో భారత్ చేతిలో ఓడింది. సునాయసంగా గెలవాల్సిన ఈ మ్యాచ్‌ను చేజార్చుకుంది. 339 పరుగుల లక్ష్యాన్ని కాపాడుకోలేకపోయిన ఆసీస్.. మూడు ఈజీ క్యాచ్‌లను వదిలేసింది. ఫీల్డింగ్‌కు పెట్టింది పేరు అయిన ఆసీస్.. క్యాచ్‌లు వదిలేయడంతో నెటిజన్లు అవాక్కయ్యారు. ట్రోఫీపై కాలుపెట్టిన పాపమే ఆసీస్‌ను వెంటాడుతుందని అభిప్రాయపడుతున్నారు.

**భారత జట్టు యొక్క ప్లేయింగ్ 11 (అంచనా)**

షెఫాలీ వర్మ, స్మృతి మంధానా, జెమీమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), రిచా ఘోష్ (వికెట్ కీపర్), దీప్తి శర్మ, అమన్‌జోత్ కౌర్, రాధా యాదవ్, క్రాంతి గౌడ్, నల్లపురెడ్డి చరణి, రేణుకా సింగ్.

**దక్షిణాఫ్రికా జట్టు యొక్క ప్లేయింగ్ 11 (అంచనా)**

లారా వోల్వార్ట్ (కెప్టెన్), టాజ్మిన్ బ్రిట్స్, సునే లూస్, అన్నే బాష్, మారిజన్ కాప్, సినోలో జాఫ్తా (వికెట్ కీపర్), ఎనేరీ డర్క్సెన్, క్లో ట్రయాన్, నదీన్ డి క్లార్క్, అయబొంగా ఖాకా, నోన్‌కులులేకో మ్లాబా.

# మూడో టీ20లో విజయంపై భారత్ కసరత్తు

### టీమిండియా కాంబినేషన్‌లో మార్పులు?

### వాషింగ్టన్ సుందర్‌ను ఆడించే ఛాన్స్

### అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించే అవకాశం

### హర్షిత్ రాణా, కుల్దీప్ పై వేటు పడే చాన్స్

ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లోనూ వెనుకంజలో నిలిచిన టీమిండియా మరో ఆసక్తికరపోరుకు సిద్ధమైంది. హోబర్ట్ వేదికగా ఆదివారం జరిగే మూడో టీ20లో ఆతిథ్య ఆసీస్‌తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. ఇరు జట్ల మధ్య తొలి టీ20 వర్షార్పణం కాగా.. రెండో టీ20లో ఆసీస్ 4 వికెట్ల తేడాతో భారత్‌ను చిత్తు చేసింది. చెత్త బ్యాటింగ్ భారత్ 125 పరుగులే చేయగా.. ఆసీస్ మరో 40 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. ఈ గెలుపుతో ఐదు టీ20ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.పరిస్థితులు అంచనా వేయకుండా దూకుడుగా ఆడటం టీమిండియాకు నష్టం చేసింది. పవర్ ప్లేలోనే నాలుగు వికెట్లు కోల్పోవడంతో కోలుకోలేకపోయింది. ఈ క్రమంలోనే మూడో టీ20లో విజయం సాధించి సిరీస్ రేసులో నిలవాలనే పట్టుదలతో టీమిండియా ఉంది. మరోవైపు ఆస్ట్రేలియా మాత్రం మూడో టీ20 కూడా గెలిచి సిరీస్‌పై పట్టు సాధించాలనుకుంటుంది. ఈ క్రమంలోనే ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.రెండో టీ20 ఓటమి నేపథ్యంలో టీమిండియా కాంబినేషన్‌లో మార్పులు చేసే అవకాశం ఉంది. ముఖ్యంగా టాప్ టీ20 బౌలర్ అర్ష్‌దీప్ సింగ్‌ను కాదని హర్షిత్ రాణాను తొలి రెండు టీ20లు ఆడించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. బ్యాటింగ్ డెప్త్ కోసం హర్షిత్ రాణాను ఆడించిన టీమిండియా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. రెండో టీ20లో హర్షిత్ రాణా బ్యాట్‌తో రాణించినా బౌలింగ్‌లో తేలిపోయాడు. ఈ క్రమంలో హర్షిత్ రాణాను తప్పించి అతని స్థానంలో స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌ను ఆడించే ఛాన్స్ ఉంది.రెండో టీ20లో ధారళంగా పరుగులిచ్చిన కుల్దీప్ యాదవ్‌ను తప్పించి అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించవచ్చు. పిచ్‌లు పేస్, బౌన్స్‌కు అనుకూలంగా ఉండటంతో ఇద్దరు స్పెషలిస్ట్ స్పిన్నర్లు అవసరం లేదనే అభిప్రాయం కలుగుతోంది. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి సత్తా చాటుతుండటంతో కుల్దీప్ యాదవ్‌ను బెంచ్‌కు పరిమితం చేయడమే ఉత్తమమనిపిస్తుంది. ఒకవేళ కుల్దీప్ యాదవ్‌ను కొనసాగించాలనుకుంటే హర్షిత్ రాణా స్థానంలో అర్ష్‌దీప్ సింగ్ బరిలోకి దిగుతాడు.బ్యాటింగ్‌లో విఫలమైనా పెద్దగా మార్పులు చేసే అవకాశం లేదు. ఓపెనర్లుగా శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ బరిలోకి దిగనున్నారు. రెండో టీ20లో బ్యాటర్లంతా విఫలమైన వేళ అభిషేక్ శర్మ ఒంటరి పోరాటం చేశాడు. శుభ్‌మన్ గిల్ కూడా చెలరేగాల్సి ఉంది. ఈ ఇద్దరూ పవర్ ప్లే పూర్తయ్యే వరకు క్రీజులో ఉంటే టీమిండియాకు తిరుగుండదు.మూడో స్థానంలో బరిలోకి దిగిన సంజూ శాంసన్ తీవ్రంగా నిరాశపర్చాడు. అతను తన సత్తా చాటాల్సిన అవసరం ఉంది. తొలి టీ20లో చెలరేగిన సూర్యకుమార్ యాదవ్.. రెండో టీ20లో మాత్రం రాణించలేకపోయాడు. అతను కూడా సత్తా చాటాల్సి ఉంది. తిలక్ వర్మ, శివమ్ దూబే, అక్షర్ పటేల్ కూడా చెలరేగాల్సి ఉంది. స్పెషలిస్ట్ పేసర్‌గా బుమ్రా సత్తా చాటగా అతనికి అర్ష్‌దీప్ సింగ్ అండగా నిలవనున్నాడు.

**ఆస్ట్రేలియాతో మూడో టీ20 ఆడే భారత తుది జట్టు(అంచనా)**

శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, సంజూ శాంసన్, శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్/హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్/అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా






# కథ పాతదే అయినా..జాతర కొత్తది

## అభిమానులకు రవితేజ మాస్ జాతర



ఖాకీ కథలు రవితేజకు బాగా అచ్చొచ్చిన జానర్. 'క్రాక్', 'పవర్', 'విక్రమార్కుడు'.. ఇలా ఆయన కెరీర్‌లో పోలీస్ కథలతో కొట్టిన హిట్లు అనేకం. ఇప్పుడాయన 'మాస్ జాతర' కోసం రైల్వే పోలీస్‌గా మారారు. లక్ష్మణ్ భేరి (రవితేజ) నిజాయితీ గల రైల్వే పోలీస్. తన కళ్ల ఎదురుగా అన్యాయం జరిగితే.. అది తన పరిధిలోనిది కాకున్నా దాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకుని మరీ న్యాయం చేసే ప్రయత్నం చేస్తుంటాడు. ఈ క్రమంలోనే వరంగల్‌లో పని చేసే సమయంలో ఓ మంత్రి కొడుక్కి తనదైన శైలిలో బుద్ధి చెప్తాడు. ఆ తర్వాత తను అల్లూరి జిల్లాలోని అడవివరం రైల్వే స్టేషన్‌కు ట్రాన్స్‌ఫర్ అవుతాడు. కొండల మధ్య ఉండే గిరిజన ప్రాంతాన్ని శివుడు (నవీన్ చంద్ర) శాసిస్తుంటాడు. ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లోని రైతులతో శీలావతి రకం గంజాయిని పండించి.. దాన్ని కోల్‌కతాకు స్మగ్లింగ్ చేస్తుంటాడు. లక్ష్మణ్ ఆ ఊర్లోకి అడుగు పెట్టడంతోనే శివుడికి ఎదురు వెళ్లడం మొదలు పెడతాడు. జిల్లా ఎస్పీ నుంచి మొదలు.. మొత్తం రాజకీయ వ్యవస్థ అండగా ఉన్న శివుడ్ని ఓ మామూలు రైల్వే ఎస్సై ఎలా అడ్డుకున్నాడు? అతని గంజాయి సామ్రాజ్యాన్ని ఎలా కూలదోశాడు?ఈ కథలో తులసి (శ్రీలీల), హనుమాన్ భేరి (రాజేంద్ర ప్రసాద్)ల పాత్రలకు ఉన్న ప్రాధాన్యత ఏంటి? అన్నది మిగిలిన కథ.కొత్త దర్శకులు అగ్రతారలతో జట్టు కట్టారంటే చాలు సినీప్రియుల్లో, అభిమానుల్లో ఓ నూతనోత్సాహం కనిపిస్తుంటుంది. తమ అభిమాన కథానాయకుడ్ని ఎంత కొత్తగా తెరపై చూపిస్తారు..? అతనితో ఎలాంటి వినూత్నమైన కథ చెప్పిస్తారనే ఆసక్తి అందరిలోనూ కనిపిస్తుంటుంది. ఈ అంచనాల్ని దృష్టిలో పెట్టుకునే దర్శకుడు భాను భోగవరపు దీంట్లో రవితేజ పాత్రను వింటేజ్ ఎనర్జీతో పవర్‌ఫుల్‌గా తెరపై ఆవిష్కరించారు. రవితేజ నుంచి కోరుకునే ఎంటర్‌టైన్‌మెంట్, మాస్ యాక్షన్ అంశాల్ని మేళవిస్తూనే ఆయన ఒకప్పటి బెంచ్ మార్క్ హిట్స్‌ను గుర్తు చేసుకునేలా కొన్ని హైమూమెంట్స్‌ను అందించే ప్రయత్నం చేశారు. అయితే కథలో కొత్తదనం కనిపించలేదు. రవితేజ ఇప్పటికే ఇలాంటి రొటీన్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చాలా చేసేశాడు కదా అని ప్రేక్షకుడికి అనిపిస్తుంది. రవితేజలోని హైఎనర్జీని రుచి చూపిస్తూ మంచి యాక్షన్ సీక్వెన్స్‌తో ఆయన పాత్రను తెరకు పరిచయం చేసిన తీరు ఆకట్టుకుంటుంది. ఆ వెంటనే తన కుటుంబ నేపథ్యాన్ని..

తాతతో ఉన్న అనుబంధాన్ని.. పెళ్లి కాకపోవడానికి వెనకున్న కారణాల్ని ఫన్నీగా చూపించే ప్రయత్నం చేశారు. శివుడిగా నవీన్‌చంద్ర విలనిజాన్ని.. తన గంజాయి స్మగ్లింగ్ దందాను పరిచయం చేస్తూ కథలో సంఘర్షణకు బీజం వేసిన విధానం ఫర్వాలేదనిపిస్తుంది. హీరో అడవివరంకి ట్రాన్స్‌ఫర్ అవడం.. అక్కడ తనకు శివుడి గ్యాంగ్‌కు మధ్య జరిగే చిన్నపాటి గొడవలతో కథ కాస్త వేగం పుంజుకుంటుంది. శివుడు గంజాయి స్మగ్లింగ్ కోసం రైల్వేని ఉపయోగించుకోవాలని నిర్ణయించుకోవడం.. దాన్ని అడ్డుకునేందుకు హీరో రంగంలోకి దిగడంతో అసలు కథ మొదలవుతుంది. ఈ క్రమంలో ఊరి ప్రజలతో హీరో చేసే యాక్షన్ సీక్వెన్స్ థ్రిల్ పంచుతుంది. హీరోని చంపేందుకు శివుడి మామ రంగంలోకి దిగడం.. ఈ క్రమంలో అడవిలో వాళ్ల మధ్య వచ్చే ఫైట్ సీక్వెన్స్ రోమాంచితంగా ఉంటుంది. శివుడి ఇంటికొచ్చి హీరో చేసే విధ్వంసం కూడా థ్రిల్ పంచుతుంది. ప్రీ క్లైమాక్స్‌లో రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్‌గా హనుమాన్ భేరి పాత్రలో రాజేంద్రప్రసాద్ చేసే యాక్షన్ హంగామా అలరిస్తుంది. ఈ సినిమాని పూర్తిగా రవితేజ తన భుజాలపై మోశారు. వింటేజ్ స్టైల్, శ్వాగ్, ఎనర్జీతో లక్ష్మణ్ భేరిగా తెరపై ఆయన చేసిన సందడి.., ÷ట్స్, పాటల్లో చూపించిన హుషారు.. తనదైన కామెడీ టైమింగ్.. అన్నీ ప్రేక్షకుల్ని అలరిస్తాయి. శ్రీలీల రవితేజతో కలిసి ఆమె వేసిన హుషారైన స్టెప్పులు మెప్పిస్తాయి. అభిమానులు మెచ్చేలా రవితేజను ఎనర్జిటిక్‌గా చూపించడంలో సఫలమయ్యారు.

## పెద్ది మూవీలో జాన్వీ లుక్స్ అదుర్స్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రస్తుతం శ్రీలంకలో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు మేకర్స్. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి కథానాయికగా నటిస్తున్న బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ఫస్ట్ లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో జాన్వీ అచ్చియమ్మాఅనే పాత్రలో కనిపించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇందులో జాన్వీ క్రికెట్ కామెంటేటర్‌గా కనిపించనుంది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా వచ్చే మార్చి 27న విడుదల కానుంది. ' ఆయన టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ కథానాయిక. శివ రాజ్‌కుమార్, దివ్యేందు శర్మ, జగపతిబాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా నుంచి తొలి పాట వినిపించేందుకు చిత్ర బృందం సిద్ధమవుతోంది. ఈ నెల 8న రామోజీ ఫిల్మ్ సిటీలో జరగనున్న ఏఆర్ రెహమాన్ లైవ్ కాన్సెర్ట్‌లోనే ఈ చిత్ర తొలి గీతాన్ని వినిపిచేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు దర్శకుడు బుచ్చిబాబు సామాజిక మాధ్యమాల వేదికగా సంకేతాలు అందించారు. ఆటలతో ముడిపడి ఉన్న బలమైన భావోద్వేగాలు నిండిన కథతో ఈ సినిమా ముస్తాబవుతోంది. దీనికి రెహమాన్ సంగీతమందిస్తుండగా.. రత్నవేలు ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రతిష్ఠాత్మక చిత్రంలో రామ్ చరణ్‌తో పాటు కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. వృద్ధి సినిమాస్ సమర్పణలో సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్, టీ-సిరీస్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.

## రోషన్ నటించిన ఛాంపియన్ టీజర్ విడుదల




నటుడు శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా ప్రదీప్ అద్వైతం తెరకెక్కిస్తున్న చిత్రం 'ఛాంపియన్' స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. స్పోర్ట్స్ నేపథ్యంలో సాగనున్న ఈ సినిమాలో రోషన్ ఫుట్‌బాల్ ఆటగాడిగా కనిపిస్తున్నారు. పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా 'ఛాంపియన్' టీజర్ విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. జాతీయ అవార్డు గ్రహీత ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన రోషన్, అనస్వర రాజన్ ఫస్ట్ లుక్ పోస్టర్స్, గ్లింప్స్ మంచి హైప్ క్రియేట్ చేయగా, తాజాగా రిలీజైన టీజర్ సినిమా స్థాయిని పెంచింది. 'ఛాంపియన్' కథ స్వాతంత్ర్యానికి ముందు హైదరాబాద్‌లో నివసించే ఆర్మీ మాన్, ఫుట్‌బాలర్ అయిన మైఖేల్ సీ. విలియమ్స్ చుట్టూ తిరుగుతుంది. మైదానంలో ప్రత్యర్థులను సవాలు చేస్తూ తన ప్రతిభను ప్రదర్శించే ఈ యంగ్‌మ్యాన్‌కి ఇంగ్లండ్‌లో రాణి ఎలిజబెత్‌ను కలుసుకునే అవకాశం దక్కుతుంది. దేశం కోసం ఆడే అవకాశమొచ్చినా, అతని మనసు మాత్రం తన ప్రేయసి వద్దే ఉంటుంది. కానీ జీవితం అతనికి సవాళ్లు, భావోద్వేగాలు, యుద్ధం, ప్రేమ అన్నీ ఒకేసారి ఎదురుచూపిస్తుంది. ఫుట్‌బాలర్‌గా రోషన్ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించాడు. హైదరాబాదీ యాసలో హిందీ మిక్స్ చేసిన అతని డైలాగ్ డెలివరీ చాలా న్యాచురల్‌గా, క్యారెక్టర్‌కి తగినట్టుగా ఉంది. యాక్షన్ సన్నివేశాల్లో ఎనర్జీ, రొమాంటిక్ సీన్స్‌లో ఫినెస్, ఆత్మవిశ్వాసంతో కూడిన అటిట్యూడ్‌తో రోషన్ ఆకట్టుకున్నాడు. అనస్వర రాజన్ అందంగా కనిపించింది. వీరిద్దరి కెమిస్ట్రీ మనసుకు హత్తుకునేలా ఉంది. దర్శకుడు ప్రదీప్ అద్వైతం స్పోర్ట్స్, డ్రామా, యాక్షన్, రొమాన్స్, వార్ ? ఈ అన్ని ఎలిమెంట్స్‌ను అద్భుతమైన నారేషన్‌తో ఆకట్టుకున్నారు. సినిమాటోగ్రాఫర్ ఆర్. మధీ వండర్‌ఫుల్ విజువల్స్‌ను క్యాప్చర్ చేయగా, మిక్కీ జె. మేయర్ మ్యూజిక్ టెన్షన్, ఎమోషన్ రెండింటినీ అద్భుతంగా బ్లెండ్ చేశారు. 'ఛాంపియన్' టీజర్ హిస్టరీ, స్పోర్ట్స్ డ్రామా, లవ్ స్టోరీ, అద్భుతమైన కంటెంట్‌తో సినిమాపై అంచనాలను పెంచింది. ఈ చిత్రం డిసెంబర్ 25న క్రిస్మస్‌కు విడుదల కానుంది.



## విడుదలకు రెడీగా ఆంధ్ర కింగ్ తాలూకా

ఈ నెలాఖరున 'ఆంధ్ర కింగ్ తాలూకా' చిత్రంతో థియేటర్లలో సందడి చేయనున్నారు కథానాయకుడు రామ్ పోతినేని. ఆయన.. భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన ఈ సినిమాని పి. మహేశ్‌బాబు తెరకెక్కించారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. ఉపేంద్ర కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రంలోని చిన్ని గుండెలో అంటూ సాగే మెలోడీ గీతాన్ని శుక్రవారం విడుదల చేశారు. ఈ పాటకు వివేక్ - మెర్విన్ స్వరాలు సమకూర్చగా.. కృష్ణకాంత్ సాహిత్యమందించారు. మెర్విన్ సోలమన్, సత్య యామిని ఆలపించారు. ఈ పాటలో రామ్ - భాగ్యశ్రీల కెమిస్ట్రీ ఆకర్షణగా నిలిచింది. వినూత్నమైన రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబైన ఈ సినిమా ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉంది. దీన్ని ఈ నెల 28న విడుదల చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే దానికి ఒకరోజు ముందుగానే ఈ నెల 27న తెరపైకి తీసుకొచ్చేందుకు నిర్మాతలు నిర్ణయించినట్లు సమాచారం. త్వరలో దీనిపై స్పష్టత రానుంది.



## భాగ్యం డబుల్ ఫీస్ట్..

టాలీవుడ్ లో మిస్టర్ బచ్చన్ తో ఎంట్రీ ఇచ్చింది భాగ్య శ్రీ బోర్స్. రవితేజ సినిమాతో తెరంగేట్రం చేస్తే కచ్చితంగా ఆమెకు లక్ కలిసి వస్తుందని ఇదివరకు చాలా మంది హీరోయిన్స్ ప్రూవ్ చేశారు. మిస్టర్ బచ్చన్ ఫ్లాప్ అయినా భాగ్య శ్రీకి మంచి క్రేజ్ వచ్చింది. ఇక ఆ సినిమా తర్వాత విజయ్ దేవరకొండతో కింగ్ డమ్ సినిమా చేసింది అమ్మడు. ఐతే కింగ్ డం రిజల్ట్ తో భాగ్య శ్రీకి మరో షాక్ తగిలినట్టు అయ్యింది. సినిమా మీద ఎన్నో ఆశలు పెట్టుకోగా అది కాస్త నిరాశపరచింది. ఐతే ఫలితాలు ఎలా ఉన్నా కూడా భాగ్య శ్రీకి ఆఫర్లు మాత్రం తగ్గట్లేదు. నవంబర్ లో అమ్మడు ఏకంగా రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వస్తుంది. అందులో ఒక పీరియాడికల్ మూవీ కాగా మరొకటి లవ్ స్టోరీ. దుల్కర్ సల్మాన్ తో భాగ్య శ్రీ బోర్స్ నటించిన కాంతా సినిమా నవంబర్ 14న రిలీజ్ అవుతుంది. 1950 బ్యాక్ డ్రాప్ తో ఈ సినిమా వస్తుంది. సినిమా టీజర్ ఇంప్రెస్ చేయగా దుల్కర్ తో భాగ్య శ్రీ స్క్రీన్ ప్రెజన్స్ ఇంపాక్ట్ చూపించేలా ఉంది. ముఖ్యంగా కాంతా లో భాగ్య శ్రీ లుక్స్ అదిరిపోయాయి. ఈ సినిమా తెలుగు, తమిళ్ భాషల్లో రిలీజ్ కాబోతుంది. ఇక ఈ సినిమాతో పాటుగా నవంబర్ 28న రామ్ ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాతో వస్తుంది. ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలో రామ్, భాగ్య శ్రీ ఇద్దరి జోడీ అదిరిపోయింది. ఈ సినిమాలో రామ్ గర్ల్ ఫ్రెండ్ గా భాగ్య శ్రీ లుక్స్ యూత్ ఆడియన్స్ కి సూపర్ గా నచ్చేశాయి. కాంతా, ఆంధ్రా కింగ్ తాలూకా ఈ రెండు సినిమాలతో భాగ్య శ్రీ బోర్స్ తన సత్తా చాటాలని చూస్తుంది. మిస్టర్ బచ్చన్ మిస్ ఫైర్ అయినా కింగ్ డమ్ తో క్యాష్ చేసుకోలేకపోయినా సరే రాబోతున్న రెండు సినిమాల మీద భాగ్య శ్రీ చాలా హోప్స్ తో ఉంది. కాంతా, ఆంధ్రా కింగ్ తాలూకా రెండు వారాల గ్యాప్ లో రెండు సినిమాలతో అమ్మడు వస్తుంది. మరి ఈ సినిమాలతో అయినా అమ్మడు లక్ తెచ్చుకుంటుందా లేదా అన్నది చూడాలి.